SIVA PURANA
VAYUVEEYA SAMHITHA

12



KAUSIKI

శ్రీ శివ మహా పురాణము

వాయువీయ సంహితము

21 – 40 అధ్యాయములు

21 – నిత్య నైమిత్తిక కర్మలు

శ్రీ కృష్ణ ఉవాచః

భగవన్ శ్రోతుమిచ్ఛామి శివా శ్రమనిషేవిణామ్ ।
శివశాస్త్రోదితం కర్మ నిత్యం నైమిత్తికం తథా ॥

శ్రీకృష్ణుడు ఇట్లు పలికెను -

ఓ పూజ్యా! శివభక్తిపూర్ణమైన జీవితమును గడిపే వారిని ఉద్దేశించి శివశాస్త్రములో చెప్పబడిన నిత్యనైమిత్తిక కర్మలను గురించి వినగోరుచున్నాను .

ఉపమన్యురువాచః

ప్రాతరుత్థాయ శయనాద్ధ్యాత్వా దేవం సహాంబయా ।
విచార్య కార్యం నిర్గచ్ఛేద్గృహాదభ్యుదితేఽరుణే ॥
అబాధే విజనే దేశే కుర్యాదావశ్యకం తతః।
కృత్వా శౌచం విధానేన దంతధావనమాచరేత్ ॥
అలాభే దంతకాష్ఠానామష్టమ్యాదిదినేషు చ ।
అపాం ద్వాదశగండూషైః కుర్యాదాస్యవిశోధనమ్ ॥
ఆచమ్య విధివత్పశ్చాద్వారుణం స్నానమాచరేత్ ।
నద్యాం వా దేవఖాతే వా హ్రదే వాథ గృహేఽపి వా ॥
స్నానద్రవ్యాణి తత్తీరే స్థాపయిత్వా బహిర్మలమ్ ।
వ్యాపోహ్య మృదమాలిప్య స్నాత్వా గోమయమాలిపేత్ ॥
స్నాత్వా పునః పునర్వస్త్రం త్యక్త్వా వాథ విశోధ్య చ ।
సుస్నాతో నృపవద్భూయశ్శుద్ధం వాసో వసీత చ ॥
మలస్నానం సుగంధాద్యైస్స్నానం దంతవిశోధనమ్ ।
న కుర్యాద్బ్రహ్మచారీ చ తపస్వీ విధవా తథా ॥
సోపవీతశ్శిఖాం బద్ధ్వా ప్రవిశ్య చ జలాంతరమ్ ।
అవగాహ్య సమాచాంతో జలే న్యస్యే త్త్రిమండలమ్ ॥
సౌమ్యే మగ్నః పునర్మంత్రం జపేచ్ఛక్త్యా శివం స్మరేత్ ।
ఉత్థాయాచమ్య తేనైవ స్వాత్మానమభిషేచయేత్ ॥
గోశృంగేణ సదర్భేణ పాలాశేన దలేన వా ।
పాద్మేన వాథ పాణిభ్యాం పంచకృత్వస్త్రి రేవ వా ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను -

ఉదయమే శయనమునుండి లేచి జగన్మాతతో గూడియున్న దేవునకు నమస్కరించి, చేయదగిన పనిని గురించి ఆలోచించుకొని, అరుణోదయకాలము (తెలతెలవారే సమయము) లో ఇంటి నుండి బయటకు రావలెను (2). జనుల రద్దీ లేని స్థానమునందు ఆవశ్యకమగు శౌచకార్యమును పూర్తి చేసుకొని, తరువాత యథావిధిగా పళ్లను తోముకొన వలెను (3). పళ్లను తోమే పుల్ల దొరకని

సందర్భములలో మరియు అష్టమి మొదలగు తిథుల యందు నీళ్లను పన్నెండు సార్లు పుక్కిలించి నోటిని శుద్ధి చేసుకొనవలెను (4). యథావిధిగా ఆచనమనమును చేసి, తరువాత వారుణస్నానము (నీటితో చేసే స్నానము) ను నదిలో, కొండల మధ్యలో సహజముగా ఏర్పడిన సరస్సులో, చెరువులో లేదా ఇంటిలో చేయవలెను (5). స్నానమునకు ఉపయోగించే పదార్థములను నదీతీరమునందు పెట్టుకొని, మాలిన్యమును ఒడ్డు మీద పోగొట్టుకొని మట్టిని రాసుకొని స్నానమును చేసి గోమయమును రాసుకోవలెను (6). మరల మరల స్నానమును చేసి వస్త్రమును విడిచి, లేదా ఉతుకుకొని, రాజువలె చక్కగా స్నానమును చేసినవాడై శుద్ధమగు వస్త్రమును ధరించవలెను (7). బ్రహ్మచారి, తపశ్శాలి మరియు భర్తృహీన మాలిన్యమును పోగొట్టే స్నానమును సుగంధ ద్రవ్యములతో చేయరాదు, పళ్లను తోముకొనుటకు పుల్లను వాడరాదు (8). యజ్ఞోపవీతమును కలిగి యున్న ఆ సాధకుడు శిఖను ముడి వేసుకొని నీటి లోపలకు ప్రవేశించి మునిగి ఆచమనము చేసి నీటిలో మూడు మండలములను చేయవలెను (9). కల్లోలితము కాని ఆ నీటిలో మునిగి మరల యథాశక్తిగా మంత్రమును జపించి శివుని స్మరించి నీటి పైకి లేచి ఆచమనమును చేసి ఆ నీటితోనే దర్భను కట్టిన ఆవు కొమ్ముతో, పలాశవృక్షముయొక్క ఆకుతో, తామరాకుతో లేదా రెండు చేతులతో అయిదు సార్లు గాని, మూడు సార్లు గాని తనను అభిషేకించు కొనవలెను .

ఉద్యానాదౌ గృహే చైవ వర్ధన్యా కలశేన వా ।

అవగాహనకాలే ఽద్భిర్మంత్రితైరభిషేచయేత్ ॥

అథ చేద్వారుణం కర్తుమశక్తశ్శుద్ధ వాససా ।

ఆర్ద్రేణ శోధయేద్దేహమాపాదతలమస్తకమ్ ॥

ఆగ్నేయం వాథ వా మాంత్రం కుర్యాత్స్నానం శివేన వా ।

శివచింతాపరం స్నానం యుక్తస్యాత్మీయముచ్యతే ॥

స్వసూత్రోక్తవిధానేన మంత్రాచమనపూర్వకమ్ ।

ఆచరేద్బ్రహ్మయజ్ఞాంతం కృత్వా దేవాదితర్పణమ్ ॥

మండలస్థం మహాదేవం ధ్యాత్వాభ్యర్చ్య యథావిధి ।

దద్యాదర్ఘ్యం తతస్తస్మై శివాయాదిత్య రూపిణే ॥

అథ వై తత్స్వ సూత్రోక్తం కృత్వా హస్తౌ విశో ధయేత్ ।

కరన్యాసం తతః కృత్వా సకలీ కృత విగ్రహః ॥

వామహస్తగతాంభోభిర్గంధ సిద్ధార్థకాన్వితైః ।

కుశపుంజేన వాభ్యుక్ష్య మూలమంత్ర సమన్వితైః ॥

ఆపోహిష్ఠాదాభిర్మంత్రైశ్శేషమాఘ్రాయ వై జలమ్ ।

వామనాసాపుటేనైవ దేవం సంభావయేత్సితమ్ ॥

అర్ఘమాదాయ దేహస్థం సవ్యనాసాపుటేన చ ।

కృష్ణవర్ణేన బాహ్యస్థం భావయేచ్చ శిలాగతమ్ ॥

తర్పయేదథ దేవేభ్య ఋషిభ్యశ్చ విశేషతః ।
భూతేభ్యశ్చ పితృభ్యశ్చ దద్యాదర్ఘ్యం యథావిధి ॥

ఉద్యానవనము మొదలగు స్థలములలో గాని, ఇంటిలో గాని స్నానమును చేసే సమయములో మంత్రమును ఉచ్చరిస్తూ వర్ధనీ అనే పాత్రతోగాని, కలశముతో గాని నీటిని పోసుకొన వలెను (12). వారుణస్నానమును చేయుటకు శక్తి లేనివాడైనచో, స్వచ్ఛమగు వస్త్రమును తడిపి దానితో దేహమును కాలినుండి తల వరకు శుద్ధి చేసుకొన వలెను (13). ఆగ్నేయస్నానమును గాని, మంత్రస్నానమును గాని, లేక శివనామస్మరణరూపమగు స్నానమునుగాని చేయవచ్చును. శివుని ధ్యానము చేయుట అనే స్నానము యోగికి ఆత్మీయమగు స్నానమగునని చెప్పబడినది (14). స్వీయగృహ్యసూత్రములో చెప్పిన విధముగా మంత్రములనుచ్చరిస్తూ ఆచమనమును చేసి దేవతర్పణము మొదలగు తర్పణములను చేసి బ్రహ్మయజ్ఞపర్యంతము చేయవలెను (15). మండలమునందున్న మహాదేవుని ధ్యానించి యథావిధిగా పూజించి, తరువాత ఆదిత్యరూపములోనున్న ఆ శివునకు అర్ఘ్యము నీయవలెను (16). లేదా, స్వీయగృహ్యసూత్రములో విధింపబడిన కర్మను చేసి, చేతులను కడుగుకొనవలెను. తరువాత కరన్యాసమును చేసి. సకలీకరణ సంస్కారము చేయబడిన దేహము గలవాడై (17), మూలమంత్రమును మరియు ఆపో హిష్ఠా మయోభువః (ఓ జలములారా! మీరు సుఖమును కలిగించుడు) అను మంత్రములను ఉచ్చరిస్తూ గంధమును మరియు తెల్ల ఆవాలను కలిగియున్న ఎడమ చేతియందలి నీటిని దర్భకట్టతో పైన చల్లుకొని, మిగిలిన నీటిని ఎడమ ముక్కుతో మాత్రమే ఆఘ్రాణించి, దేవుని ధ్యానించవలెను. ఆ జలములలోని పవిత్రతను తెల్లని వర్ణము గలదిగా భావన చేసి లోపలకు గ్రహించి, దేహమునందలి దోషమును నల్లరంగు గలదిగా భావన చేస్తూ ఆ దోషము కుడి ముక్కు గుండా బయటనున్న రాయిని చేరినట్లుగా తలచవలెను (18-20). తరువాత దేవతలకు, విశేషించి ఋషులకు, ప్రాణులకు పితృదేవతలకు యథావిధిగా తర్పణములను మరియు అర్ఘ్యమును ఈయవలెను .

రక్తచందనతోయేన హస్తమాత్రేణ మండలమ్ ।
సువృత్తం కల్పయేద్భూమౌ రక్తచూర్ణాద్యలంకృతమ్ ॥
తత్ర సంపూజయేద్భానుం స్వకీయావరణైస్సహ ।
స్వఖోల్కాయేతి మంత్రేణ సాంగతస్సుఖసిద్ధయే ॥
పునశ్చ మండలం కృత్వా తదంగైః పరిపూజ్య చ ।
తత్ర స్థాప్య హేమపాత్రం మాగధప్రస్థసంమితమ్ ॥
పూరయేద్గంధతోయేన రక్తచందన యోగినా ।
రక్తపుష్పైస్తి లైశ్చైవ కుశాక్షతసమన్వితైః ॥
దూర్వాపామార్గగవ్యైశ్చ కేవలేన జలేన వా ।
జానుభ్యాం ధరణీం గత్వా నత్వా దేవం చ మండలే ॥
కృత్వా శిరసి తత్పాత్రం దద్యాదర్ఘ్యం శివాయ తత్ ।
అథవాంజలినా తోయం సదర్భం మూలవిద్యయా ॥

ఉత్థిపేదంబరస్థాయ శివాయాదిత్య మూర్తయే ।
కృత్వా పునః కరన్యాసం కరశోధన పూర్వకమ్ ॥
బుద్ధ్వేశానాది సద్యాంతం పంచబ్రహ్మమయం శివమ్ ।
గృహీత్వా భసితం మంత్రైర్విమృజ్యాంగాని సంస్పృశేత్ ॥
యాదినాంతైశ్శిరోవక్త్ర హృద్గుహ్యచరణాన్ క్రమాత్ ।
తతో మూలేన సర్వాంగమాలభ్య వసనాంతరమ్ ॥
పరిధాయ ద్విరాచమ్య ప్రోక్ష్యైకాదశమంత్రితైః ।
జలైరాచ్ఛాద్య వాసోఽన్యద్ద్విరాచమ్య శివం స్మరేత్ ॥

నేలపై రక్తచందనమును కలిపిన నీటితో చేయి పరిమాణము గల చక్కని గుండ్ర(ని)ని మండలమును చేసి ఎర్రని చూర్ణము మొదలగు వాటితో అలంకరించ వలెను (22). సాధకుడు సుఖమును పొందుట కొరకై దానియందు తనవైన ఆవరణములతో కూడియున్న సూర్యుని అంగములతో సహా, కషోత్కాయ స్వాహా (పరమేశ్వరుని కొరకు సమర్పించు చున్నాను) అను మంత్రముతో ఆరాధించ వలెను (23). మరల మండలమును చేసి, దానిని చుట్టూ అంగములతో సహా పూజించి, మగధదేశములో ప్రసిద్ధి చెందిన ప్రస్థ అనే పరిమాణము గల బంగరు కలశమును దానియందు స్థాపించి (24), రక్తచందనము, గంధము, ఎర్రని పుష్పములు, నువ్వులు, దర్భలు, అక్షతలు, గడ్డిపరకలు, ఉత్తరేణి పుష్పములు, మరియు ఆవు పాలు మొదలగు గోద్రవ్యములు అను వాటిని కలిపిన నీటితో గాని, లేదా సామాన్యమగు నీటితో గాని దానిని నింపవలెను. నేలమీద మోకాళ్లపై నిలబడి మండలమునందలి దేవునకు నమస్కరించి (25, 26), ఆ కలశమును నెత్తిపై పెట్టుకొని మూలమంత్రమును ఉచ్చరిస్తూ ఆ నీటితో శివునకు అర్ఘ్యమును ఈయవలెను. లేదా, దర్భలతో గూడిన నీటిని దోసిలితో ఈయవచ్చును (27). నీటీని ఆకాశమునందు సూర్యరూపములో నున్న శివుని ఉద్దేశించి పైకి చిమ్మవలెను. మరల చేతులను కడుగుకొని కరన్యాసమును చేసి (28), ఈశానునితో మొదలిడి సద్యోజాతునితో అంతమయ్యే అయిదుగురు బ్రహ్మల రూపములతో నున్న శివుని ధ్యానించి, భస్మను తీసుకొని, దానిని నీటితో తడిపి య, వ, శి, మ, న అనే బీజాక్షరములతో క్రమముగా శిరస్సు, ముఖము, హృదయము, గుహ్యము, పాదములు అనే అవయవములకు పెట్టుకొనవలెను. తరువాత మూలమంత్రమును ఉచ్చరిస్తూ శరీరావయవములను అన్నింటినీ స్పృశించి, మరియొక వస్త్రమును ధరించి, రెండు సార్లు ఆచమనమును చేసి, పదకొండు సార్లు మంత్రించిన నీటిని తనపై చల్లుకొని, మరియొక వస్త్రమును పైన కప్పుకొని, రెండు సార్లు ఆచమనమును చేసి, శివుని స్మరించవలెను .

పునర్న్యస్తకరో మంత్రీ త్రిపుండ్రం భస్మనా లిఖేత్ ।
అవ క్రమాయతం వ్యక్తం లలాటే గంధవారిణా ॥
వృత్తం వా చతురస్రం వా బిందుమర్ధేందుమేవ వా ।
లలాటే యాదృశం పుండ్రం లిఖితం భస్మనా పునః ॥
తాదృశం భుజయోర్మూర్ధ్ని స్తనయోరంతరే లిఖేత్ ।
సర్వాంగో ద్ధూలనం చైవ న సమానం త్రిపుండ్రకైః ॥
తస్మాత్త్రిపుండ్రమేవైకం లిఖేదుద్ధూలనం వినా ।
రుద్రాక్షాన్ ధారయేన్మూర్ధ్ని కంఠే శ్రోత్రే కరే తథా ॥
సువర్ణవర్ణమచ్ఛిన్నం శుభం నాన్యైర్ధృతం శుభమ్ ।
విప్రాదీనాం క్రమాచ్ఛ్రేష్ఠం పీతం రక్త మథాసితమ్ ॥
తదలాభే యథాలాభం ధారణీయమదూషితమ్ ।
తత్రాపి నోత్తరం నీచైర్ధార్యం నీచమథోత్తరైః ॥
నాశుచిర్ధారయేదక్షం సదా కాలేషు ధారయేత్ ।
ఇత్థం త్రిసంధ్యమథవా ద్విసంధ్యం సకృదేవ వా ॥
కృత్వా స్నానాదికం శక్త్యా పూజయేత్పరమేశ్వరమ్ ।
పూజాస్థానం సమాసాద్య బద్ధ్వా రుచిరమాసనమ్ ॥
ధ్యాయేద్దేవం చ దేవీం చ ప్రాఙ్ముఖో వాప్యుదఙ్ముఖః ।
శ్వేతాదీన్నకులీశాంతాం స్తచ్ఛిష్యాన్ ప్రణమేద్గురుమ్ ॥
పునర్దేవం శివం నత్వా తతో నామాష్టకం జపేత్ ।
శివో మహేశ్వరశ్చైవ రుద్రో విష్ణుః పితామహః ॥
సంసారవైద్యస్సర్వజ్ఞః పరమాత్మేతి చాష్టకమ్ ।
అథవా శివమేవైకం జపిత్వైకాదశాధికమ్ ॥
జిహ్వాగ్రే తేజసో రాశిం ధ్యాత్వా వ్యాధ్యా దిశాంతయే ।
ప్రక్షాల్య చరణౌ కృత్వా కరౌ చందన చర్చితౌ ।
ప్రకుర్వీత కరన్యాసం కరశోధన పూర్వకమ్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే నిత్య
నైమిత్తికకర్మ వర్ణనం నామ ఏకవింశోఽధ్యాయః ॥

అతడు మంత్రమునుచ్చరిస్తూ మరల కరన్యాసమును చేసి, భస్మను గంధపు నీటితో కలిపి లలాటమునందు వంకర లేని, పొడవైన, స్పష్టముగా కానవచ్చే త్రిపుండ్రమును పెట్టవలెను (32). లేదా, భస్మను వృత్తాకారముగా గాని, చతురస్రాకారముగా గాని, బిందురూపముగా గాని, చంద్రవంకను పోలియుండునట్లు గాని ధరించవచ్చును. భస్మ లలాటమునందు ఏ విధముగా ధరించబడినదో (33), అదే విధముగా రెండు భుజములయందు తలపై మరియు వక్షఃస్థలము నందు పెట్టు కొనవలెను. శరీరమంతటా భస్మను చల్లుకున్నా అది త్రిపుండ్రముల ధారణమునకు సాటి రాదు (34). కావున, భస్మను చల్లుకొనుటను మాని, త్రిపుండ్రము (మూడు రేఖలు) ను మాత్రమే పెట్టుకొనవలెను. అంతే గాక, శిరస్సు, కంఠము, చెవులు మరియు చేతులు అను స్థానములయందు రుద్రాక్షలను ధరించవలెను (35), బంగరు రంగు గలది, ముక్కలు ఊడిపోనిది, శుభకరమైనది, ఇతరులు ధరించనిది అగు రుద్రాక్షను ధరించవలెను. బ్రాహ్మణులకు పసుపుపచ్చ, క్షత్రియులకు ఎరుపు, వైశ్యులకు నలుపు రంగు గల రుద్రాక్షలు శ్రేష్ఠము (36). ఆ రంగులలో లభించనిచో, ఏవి లభిస్తే వాటినే ధరించవలేను. కాని, అవి దోషములు లేకుండగా నుండవలెను. పై వర్ణములు క్రింది వర్ణములకు చెప్పిన రంగులను ధరించరాదు (37). అశుచిగానున్నవాడు రుద్రాక్షలను ధరించరాదు. రుద్రాక్షలను సర్వకాలములలో ధరించవలెను. పైన చెప్పిన విధముగా మూడు సంధ్యలలో చేయవలెను. లేదా, రెండు సంధ్యలలో, లేదా, ఒక సారియైనూ చేయవలెను (38). స్నానము మొదలగు వాటిని యథాశక్తిగా చేసి, పూజాస్థానములో సుందరమగు ఆసనమును వేసి పరమేశ్వరుని పూజించవలెను (39). తూర్పు ముఖముగా గాని, ఉత్తరముఖముగా గాని, కూర్చుండి పార్వతీపరమేశ్వరులను ధ్యానించవలెను. శ్వేతునితో మొదలిడి నకులీశుని వరకు గల శివుని శిష్యులకు మరియు తన గురువునకు ప్రణమిల్లవలెను (40). మరల శివదేవునకు నమస్కరించి, తరువాత ఎనిమిది నామములను జపించవలెను. శివుడు, మహేశ్వరుడు, రుద్రుడు, విష్ణువు, పితామహుడు (41), సంసారవైద్యుడు, సర్వజ్ఞుడు, పరమాత్మ అనునవి ఎనిమిది నామములు. లేదా, పదకొండు సార్లుగాని, లేక అధికముగా గాని ఒక్క శివనామమును మాత్రమే జపించి (42), వ్యాధి మొదలగునవి తొలగి పోవుట కొరకై నాలుక కొనలో తేజస్సు యొక్క ముద్దను ధ్యానించి, పాదములను కడుగుకొని, చేతులకు గంధమును పూసుకొని, చేతులను కడుగుకొని, కరన్యాసమును చేయవలెను .

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో నిత్యనైమిత్తిక కర్మలను వర్ణించే ఇరువది ఒకటవ ఆధ్యాయము ముగిసినది .

22 - శివశాస్త్రములో చెప్పబడిన నిత్య నైమిత్తిక కర్మలు

ఉపమన్యురువాచః

న్యాసస్తు త్రివిధః ప్రోక్తః స్థిత్యుత్పత్తిలయ క్రమాత్ ।
స్థితిర్న్యాసో గృహస్థానాముత్పత్తిర్బ్రహ్మచారిణామ్ ॥
యతీనాం సంహృతిన్యాసో వనస్థానాం తథైవ చ ।
స ఏవ భర్తృహీనాయాః కుటుంబిన్యాః స్థితిర్భవేత్ ॥
కన్యాయాః పునరుత్పత్తిం వక్ష్యే న్యాసస్య లక్షణమ్ ।
అంగుష్ఠాదికనిష్ఠాంతం స్థితిన్యాస ఉదాహృతః ॥
దక్షిణాంగుష్ఠమారభ్య వామాంగుష్ఠాంతమేవ చ ।
ఉత్పత్తిన్యాస ఆఖ్యాతో విపరీతస్తు సంహృతిః ॥
సబిందుకాన్నకారాదీన్ వర్ణాన్న్యస్యేదను క్రమాత్।
అంగులీషు శివం న్యసేత్తలయోరప్యనామయోః ॥
అస్త్రన్యాసం తతః కృత్వా దశదిక్ష్వస్త్రమంత్రతః ।
నివృత్త్యాది కలాః పంచ పంచభూతస్వరూపిణీః ॥
పంచభూతాధిపైస్సార్ధం తత్తద్బీజసమన్వితాః।
హృత్కంఠతాలుభ్రూమధ్య బ్రహ్మరంధ్రసమాశ్రయాః ॥
తత్తద్బీజేన సంగ్రంథీస్తత్తద్బీజేషు భావయేత్ ।
తాసాం విశోధనార్థాయ విద్యాం పంచాక్షరీం జపేత్ ॥
నిరుధ్వా ప్రాణవాయుం చ గుణ సంఖ్యానుసారతః ।
భూతగ్రంథిం తతశ్ఛింద్యాదస్త్రేణైవాస్త్రముద్రయా ॥
నాడ్యా సుషుమ్నయాత్మానం ప్రేరితం ప్రాణవాయునా ।
నిర్గతం బ్రహ్మరంధ్రేణ యోజయేచ్ఛివతేజసా ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను -

స్థితి, ఉత్పత్తి, లయము అను వరుసను బట్టి న్యాసము మూడు విధములుగా నున్నది. గృహస్థులు మరియు కుటుంబినులు అగు స్త్రీలు స్థితిన్యాసమును, బ్రహ్మచారులు మరియు కన్యలు ఉత్పత్తిన్యాసమును, యతులు సన్న్యాసులు మరియు భర్త లేని స్త్రీలు లయన్యాసమును చేయవలెను. ఇప్పుడు న్యాసము యొక్క లక్షణమును చెప్పెదను. బొటన వేలితో మొదలిడి చిటికెన వేలి వరకు చేసే న్యాసము స్థితిన్యాసమనబడును (1-3). కుడి బొటనవ్రేలితో మొదలిడి ఎడమ బొటనవ్రేలి వరకు ఉత్పత్తిన్యాసమనియు, దీనికి తల్లక్రిందులు అయినచో నియు చెప్పబడినది (4), సం,మం, శ్రీం, వాం,యం అను వర్ణములను వరుసగా అయిదు వ్రేళ్లయందు న్యాసము చేయవలెను. కరతలములయందు మరియు అనామికలయందు శివుని న్యాసము చేయవలెను (5). తరువాత పది దిక్కుల

యందు అస్త్రమంత్రముతో అస్త్రన్యాసమును చేసి, పంచభూతములే స్వరూపముగా కలిగి ఆయా చిహ్నములతో కూడియున్న నివృత్తి మొదలగు కళలను పంచభూతముల అధిష్ఠానదేవతలతో సహా హృదయము, కంఠము, తాలువు, కనుబొమల మధ్య భాగము మరియు బ్రహ్మరంధ్రము అను స్థానములలో పైన చెప్పిన బీజాక్షరములతో జోడించి న్యాసము చేయవలెను (6,7). ఆ బీజములయందు ఆ కళలను భావన చేయవలెను. వాటి శోధనము కొరకై పంచాక్షరీమంత్రమును జపించవలెను (8). తరువాత మూడు సార్లు ప్రాణాయామమును చేసి, అస్త్ర మంత్రమును చెప్పి అస్త్రముద్రతో భూతగ్రంథ (పాంచభౌతికమగు దేహముతో తాదాత్మ్యము) ని ఛేదించవలెను (9). ప్రాణవాయువుచే సుషుమ్నానాడిగుండా పైకి లేవదీయబడిన ఆత్మను బ్రహ్మరంధ్రముగుండా పైకి తీసుకువచ్చి శివతేజస్సుతో జోడించవలెను .

విశోష్య వాయునా పశ్చాద్దేహం కాలాగ్నినా సహ ।
తతశ్చోపరిభావేన కలాస్సంహృత్య వాయునా ॥
దేహం సంహృత్య వై దగ్ధం కలాస్సృష్ట్వా సహోజ్ఞినా ।
ప్లావయిత్వామృతైర్దేహం యథాస్థానం నివేశయేత్ ॥
అథ సంహృత్య వై దగ్ధఃకలాసర్గం వినైవ తు ।
అమృతప్లావనం కుర్యాద్భస్మీభూతస్య వై తతః ॥
తతో విద్యామయే తస్మిన్ దేహే దీపశిఖాకృతిమ్ ।
శివాన్నిర్గతమాత్మానం బ్రహ్మరంధ్రేణ యోజయేత్ ।
దేహస్యాంతః ప్రవిష్టం తం ధ్యాత్వా హృదయపంకజే ।
పునశ్చామృతవర్షేణ సించేద్విద్యామయం వపుః ॥
తతః కుర్యాత్కరన్యాసం కరశోధనపూర్వకమ్ ।
దేహన్యాసం తతః పశ్చాత్మహత్యా ముద్రయా చరేత్ ॥
అంగన్యాసం తతః కృత్వా శివోక్తేన తు వర్త్మనా ।
వర్ణన్యాసం తతః కుర్యాద్ధస్తపాదాదిసంధిషు ॥
షడంగాని తతో న్యస్య జాతిషట్కయుతాని చ ।
దిగ్బంధమాచరేత్పశ్చాదాగ్నేయాది యథాక్రమమ్ ॥
యద్వా మూర్ధాదిపంచాంగం న్యాసమేవ సమాచరేత్ ।
తథా షడంగన్యాసం చ భూతశుద్ధ్యాదికం వినా ॥
ఏవం సమాసరూపేణ కృత్వా దేహాత్మ శోధనమ్ ।
శివభావముపాగమ్య పూజయేత్పరమేశ్వరమ్ ॥

తరువాత దేహమును వాయువుచే శోషింపజేసి (భావనలో) కా◌ాలమనే అగ్నితో దహించవలెను. తరువాత పైకి ప్రసరించే వాయువుతో కళలను ఒకచోటికి తీసుకువచ్చి, దహింపబడిన దేహమును వాటియందు ఉపసంహరించి, కళలచే సముద్రమును స్పృశింప జేసి, అమృతబిందువులతో దేహమును తడిపి ఉజీవింప జేసి, దానిని మరల యథాస్థానములో నుంచవలెను (11, 12). తరువాత ఈ

విధముగా కళలను ఉపసంహరించి దహింపబడిన దేహము గల సాధకుడు కళల సృష్టి లేకుండగనే, భస్మమై యున్న దేహముపై అమృతమును కురిపించవలెను (13). తరువాత శివుని నుండి బయటకు వచ్చి దీపశిఖ యొక్క ఆకారములోనున్న ఆత్మను విద్యతో నిండియున్న ఆ దేహములో బ్రహ్మరంధ్రముతో కలుపవలేను (14). దేహములోపల ప్రవేశించిన ఆ ఆత్మను హృదయపద్మమునందు ధ్యానించి, మరల విద్యతో నిండియున్న దేహమును అమృతవర్షముతో తడుపవలెను (15). తరువాత చేతులను కడుగుకొని కరన్యాసమును చేయవలెను. తరువాత మహతీముద్రతో దేహన్యాసమును చేయవలెను (16). తరువాత అంగన్యాసమును చేసి, శివుడు చెప్పిన విధానములో చేతులు, కాళ్లు మొదలగు వాటి కీళ్లయందు వర్ణముల న్యాసమును చేయవలెను (17). తరువాత ఆరు జాతులతో కూడిన ఆరు అంగముల న్యాసమును చేసి, వరుసగా ఆగ్నేయము మొదలగు దిక్కుల బంధమును చేయవలెను (18). లేదా, శిరస్సు మొదలగు అయిదు అంగముల న్యాసమును మాత్రమే చేయవచ్చును. అదే విధముగా భూతశుద్ధి మొదలగునవి లేకుండగా ఆరు అంగముల న్యాసమును మాత్రమే చేయవచ్చును (19). ఈ విధముగా సంగ్రహముగా దేహశోధనమును మరియు ఆత్మశోధనమును చేసి, శివభావమును పొంది, పరమేశ్వరుని పూజించవలెను .

అథ యస్యాస్త్వవసరో నాస్తి వా మతి విభ్రమః ।
స విస్తీర్ణేన కల్పేన న్యాసకర్మ సమాచరేత్ ॥
తత్రాద్యో మాతృకాన్యాసో బ్రహ్మన్యాసస్తతః పరమ్ ।
తృతీయః ప్రణవన్యాసో హంసన్యాసస్తదుత్తరః ॥
పంచమః కథ్యతే సద్భిర్న్యాసః పంచాక్షరాత్మకః ।
ఏతేష్వేకమనేకం వా కుర్యాత్పూజాదికర్మసు ॥
అకారం మూర్ధ్ని విన్యస్య ఆకారం చ లలాటకే ।
ఇం ఈం చ నేత్రయోస్తద్వత్ ఉం ఊం శ్రవణయోస్తథా॥
ఋం ౠం కపోలయోశ్చైవ ఌం ౡం నాసాపుటద్వయే ।
ఏమైమోష్ఠద్వయోరోమౌం దంతపంక్తిద్వయోః క్రమాత్ ॥
అం జిహ్వాయామథో తాలున్యః ప్రయోజ్యో యథాక్రమమ్ ।
కవర్గం దక్షిణే హస్తే న్యసేత్పంచసు సంధిషు ॥
చవర్గం చ తథా వామహస్తసంధిషు విన్య సేత్ ।
టవర్గం చ తవర్గం చ పాదయోరుభయోరపి ॥
పఫౌ తు పార్శ్వయోః పృష్ఠే నాభౌ చాపి బభౌ తతః ।
న్యసేన్మకారం హృదయే త్వగాదిషు యథాక్రమమ్ ॥
యకారాదిసకారాంతాన్న్యసేత్సప్తసు ధాతుషు ।
హకారం హృదయస్యాంతః క్షకారం భ్రూయుగాంతరే ॥
ఏవం వర్ణాన్ ప్రవిన్యస్య పంచాశద్రుద్రవర్త్మనా ।
అంగవక్త్రకలా భేదాత్పంచ బ్రహ్మాణి విన్యసేత్ ॥

ఆవశ్యకత ఉండి మానసికమగు విభ్రమము లేనివాడు విస్తారమగు ప్రయోగముతో న్యాసకర్మను చక్కగా చేయవలెను (21). న్యాసములలో మొదటిది మాతృకాన్యాసము. రెండవది బ్రహ్మన్యాసము. మూడవది ప్రణవన్యాసము. నాల్గవది హంసన్యాసము (22). అయిదవది పంచాక్షరన్యాసమని సత్పురుషులు చెప్పుచున్నారు. పూజ మొదలగు కర్మలలో వీటిలో ఒకదానిని గాని, లేదా అనేకములను గాని చేయవలెను (23). అకారమును శిరస్సుపై, ఆకారమును లలాటమునందు, ఇం ఈం అను వర్ణములను రెండు కళ్లయందు, అదే విధముగా ఉం ఊం అను వర్ణములను రెండు చెవులయందు (24), ఋం ౠం అను వర్ణములను రెండు చెక్కిళ్లయందు, లుం లూం (అచ్చులు), అను వర్ణములను రెండు ముక్కుపుటములయందు, ఏం ఐం అను వర్ణములను రెండు పెదవులయందు, ఓం ఔం అను వర్ణములను రెండు పలువరుసలయందు (25), అం అను వర్ణమును నాలుకయందు, తరువాత అః అను వర్ణమును తొలువుయందు న్యాసము చేయవలెను. కవర్గను కుడి చేతియందలి అయిదు సంధులయందు (26), అదే విధముగా చవర్గను ఎడమ చేతి సంధుల యందు న్యాసము చేయవలెను. టవర్గ-తవర్గలను రెండు పాదములయందు (27), పకార ఫకారములను రెండు పార్శ్వములయందు, తరువాత బకరమును వీపునందు, భకారమును నాభియందు, మకారమును హృదయమునందు, చర్మము మొదలగు ఏడు ధాతువులయందు వరుసగా యకారమునుండి సకారము వరకు గల వర్ణములను, హకారమును హృదయము లోపల, క్షకారమును కనుబొమల మధ్యలో న్యాసము చేయవలెను (28, 29). ఈ విధముగా ఏబది వర్ణములను రుద్రుడు చెప్పిన మార్గములో న్యాసము చేసి, అయిదు అవయవములు, అయిదు ముఖములు, అయిదు కళలు అనే భేదమునునసరించి సద్యోజాతుడు మొదలగు అయిదు బ్రహ్మలను న్యాసము చేయవలెను .

కరన్యాసాద్యమపి తైః కృత్వా వాథ న వా క్రమాత్ ।
శిరోవదనహృద్గుహ్యపాదేష్వేతాని కల్పయేత్ ॥
తతశ్పూర్వాది వక్త్రాణి పశ్చిమాంతాని కల్పయేత్ ।
ఈశానస్య కలాః పంచ పంచస్వేతేషు చ క్రమాత్ ॥
తతశ్చతుర్షు వక్త్రేషు పురుషస్య కలా అపి ।
చతస్రః ప్రణిధాతవ్యాః పూర్వాదిక్రమయోగతః ॥
హృత్కంఠాంసేషు నాభౌ చ కుక్షౌ పృష్ఠే చ వక్షసి ।
అఘోరస్య కలాశ్చాష్టౌ పాదయోరపి హస్తయోః ॥
పశ్చాత్త్రయోదశకలాః పాయుమేఢ్రోరుజానుషు।
జంఘాస్ఫిక్కటిపార్శ్వేషు వామదేవస్య భావయేత్ ॥
ఘ్రాణే శిరసి బాహ్వోశ్చ కల్పయేత్కల్పవిత్తమః ।
అష్టత్రింశత్కలాన్యాసమేవం కృత్వానుపూర్వశః ॥
పశ్చాత్ప్రణవవిద్ధీమాన్ ప్రణవన్యాసమాచరేత్ ।
బాహుద్వయే కూర్పరయోస్తథా చ మణిబంధయోః ॥

పార్శ్వోదరోరుజంఘేషు పాదయోః పృష్ఠతస్తథా ।
ఇత్థం ప్రణవవిన్యాసం కృత్వా న్యాసవిచక్షణః ॥
హంసన్యాసం ప్రకుర్వీత శివశాస్త్రే యథోదితమ్ ।
బీజం విభజ్య హంసస్య నేత్రయోర్ఘ్రాణయోరపి ॥
విభజ్య బాహునేత్రాస్యలలాటే ఘ్రాణయోరపి ।
కక్షయోస్స్కంధయోశ్చైవ పార్శ్వయోః స్తనయోస్తథా ॥
కట్యోః పాణ్యోర్గుల్ఫయోశ్చ యద్వా పంచాంగవర్త్మనా ।
హంసన్యాసమిమం కృత్వా న్యసేత్పంచాక్షరీం తతః ॥

అంగన్యాస కరన్యాసములను ఆ పంచబ్రహ్మమంత్రములతో చేయవచ్చును, చేయక పోవచ్చును. కాని శిరస్సు, ముఖము, హృదయము, గుహ్యము, పాదములు అను స్థానములయందు ఈ అయిదు బ్రహ్మలను భావనా రూపముగా స్థాపించవలెను (31). తరువాత ఊర్ధ్వ దిక్కుతో మొదలిడి పశ్చిమముతో పూర్తి అయ్యే అయిదు ముఖములలో క్రమముగా ఈశానుని అయిదు కళలను స్థాపించవలెను (32). తరువాత తత్పురుషుని నాలుగు కళలను కూడా తూర్పు దిక్కుతో మొదలు పెట్టి క్రమముగా నాలుగు ముఖములలో స్థాపించవలెను (33). కల్పవేత్తలలో శ్రేష్ఠుడగు సాధకుడు అఘోరుని ఎనిమిది కళలను హృదయము, కంఠము, రెండు భుజములు, నాభి, ఉదరము, వీపు, వక్షఃస్థలము అను స్థానములయందు, తరువాత వామదేవుని పదమూడు కళలను పాదములు, చేతులు, విసర్జనేంద్రియము, జననేంద్రియము, తొడలు, మోకాళ్లు, పిక్కలు, పిరుదులు, నడుము, పార్శ్వములు, ముక్కు, తల, బాహువులు అను స్థానములలో భావించవలెను. ఈ విధముగా ఒక వరుసలో ముప్పది ఎనిమిది కళల న్యాసమును చేసి (34-36), తరువాత ఓంకారస్వరూపమునెరింగిన సాధకుడు రెండు బాహువులు, మోచేతులు, మణికట్లు, పార్శ్వములు, ఉదరము, మోకాళ్లు, పాదములు, వీపు అను స్థానములయందు ప్రణవ న్యాసమును చేయవలెను. న్యాసములో విద్వాంసుడగు సాధకుడు ఈ విధముగా ప్రణవన్యాసమును చేసి (37,38), శివశాస్త్రములో చెప్పబడిన విధముగా హంసన్యాసమును చేయవలెను. హంసమంత్రముయొక్క బీజమును విభాగము చేసి రెండేసి చొప్పున కన్నులు, ముక్కులు, బాహువులు, కక్షములు, భుజ స్కంధములు, పార్శ్వములు, నోరు, లలాటము అను స్థానములయందు న్యాసము చేయవలెను. లేదా, ఈ హంసన్యాసమును అయిదు అంగముల (హృదయము, శిరస్సు, శిఖ, కవచము, కన్నులు) పద్ధతిలో చేసి, తరువాత పంచాక్షరన్యాసమును చేయవలెను.

యథా పూర్వోక్తమార్గేణ శివత్వం యేన జాయతే ।
నాశివశ్శివమభ్య స్యేన్నాశివశ్శివమర్చయేత్ ॥
నాశివస్తు శివం ధ్యాయేన్నాశివః ప్రాప్నుయాచ్ఛివమ్ ।
తస్మాచ్ఛైవీం తనుం కృత్వా త్యక్త్వా చ పశుభావనామ్ ॥
శివోఽహమితి సంచింత్య శైవం కర్మ సమాచరేత్ ।
కర్మయజ్ఞస్తపోయజ్ఞో జపయజ్ఞస్తదుత్తరః ।
ధ్యానయజ్ఞో జ్ఞానయజ్ఞః పంచ యజ్ఞాః ప్రకీర్తితాః ॥
కర్మయజ్ఞరతాః కేచిత్తపోయజ్ఞరతాః పరే ।
జపయజ్ఞరతాశ్చాన్యే ధ్యానయజ్ఞరతాస్తథా ॥
జ్ఞానయజ్ఞరతాశ్చాన్యే విశిష్టాశ్చోత్తరోత్తరమ్ ।
కర్మయజ్ఞో ద్విధా ప్రోక్తః కామాకామవిభేదతః ॥
కామాన్కామీ తతో భుక్త్వా కామాసక్తః పునర్భవేత్ ।
అకామే రుద్రభవనే భోగాన్ భుక్త్వా తతశ్చ్యుతః ॥
తపోయజ్ఞరతో భూత్వా జాయతే నాత్ర సంశయః ।
తపస్వీ చ పునస్తస్మిన్ భోగాన్ భుక్త్వా తతశ్చ్యుతః ॥
జపధ్యానరతో భూత్వా జాయతే భువి మానవః ।
జపధ్యానరతో మర్త్యస్తద్వైశిష్ట్యవశాదిహ ॥
జ్ఞానం లబ్ధ్వాచిరాదేవ శివసాయుజ్యమాప్నుయాత్ ।
తస్మాన్ముక్తో శివాజ్ఞప్తః కర్మయజ్ఞోఽపి దేహినామ్ ॥
అకామః కామసంయుక్తో బంధాయైవ భవిష్యతి ।
తస్మాత్పంచసు యజ్ఞేషు ధ్యానజ్ఞానపరో భవేత్ ॥
ధ్యానం జ్ఞానం చ యస్యాస్తి తీర్ణస్తేన భవార్ణవః ।
హింసాదిదోషనిర్ముక్తో విశుద్ధశ్చిత్తసాధనః ॥

పైన చెప్పిన విధముగా న్యాసమును చేయుటవలన సాధకుని ◌రీరయందు శివత్వవము నిర్మాణమగును. ఈ విధముగా శివుడు కానివాడు శివమంత్రమును జపించరాదు; శివుని పూజించరాదు; శివుని ధ్యానించరాదు; శివుని సన్నిధికి పోరాదు; కావున, సాధకుడు దేహమును శివమయముగా చేసుకొని, పశుభావమును విడనాడి, శివోఽహామ్ (శివుడను నేనే) అని భావన చేసి, శివునకు సంబంధించిన కర్మను చేయవలెను. కర్మయజ్ఞము, తపోయజ్ఞము, జపయజ్ఞము, ధ్యానయజ్ఞము, జ్ఞానయజ్ఞము అను అయిదు యజ్ఞములు కీర్తించబడినవి (42-44). కొందరు కర్మయజ్ఞమునందు, కొందరు తపోయజ్ఞమునందు , మరికొందరు జపయజ్ఞమునందు, కొందరు ధ్యానయజ్ఞమునందు, ఇంకొందరు జ్ఞానయజ్ఞమునందు ప్రీతిని కలిగియుందురు. వీరిలో ముందు చెప్పిన వారికంటే తరువాతి వారు శ్రేష్ఠులు. కామ్యకర్మ మరియు నిష్కామకర్మ అను భేదమును బట్టి కర్మయజ్ఞము రెండు విధములుగా నున్నది (45, 46). కామనలు గలవాడు కామములననుభవించి, మరల కామనలయందు ఆసక్తి గల వాడు అగును.

కామనలు లేనివాడు రుద్రుని భవనములో భోగములను అనుభవించి, తరువాత అచటినుండి జారి (47), తపోయజ్ఞమునందు ప్రీతి గల సాధకునిగా జన్మించును. దీనిలో సందేహము లేదు. ఆతడు తపస్సును చేసి, మరల ఆ రుద్రలోకమునందు భోగముల ననుభవించి, మరల అచటినుండి జారి (48), జపమునందు మరియు ధ్యానమునందు ప్రీతి గల మానవునిగా భూలోకములో జన్మించును. జపమునందు మరియు ధ్యానమునందు ప్రీతి గల ఆ మానవుడు వాటి ప్రభావము వలన ఈ లోకములో జ్ఞానమును పొంది, శీఘ్రకాలములో శివుని సాయుజ్యమును పొందును. కావున, కామన లేకుండగా చేయబడిన కర్మయజ్ఞము కూడా శివుని ఆజ్ఞచే మానవులకు మోక్షమునిచ్చును. కామనలతో చేయబడిన కర్మయజ్ఞము బంధమును మాత్రమే కలిగించును. కావున, సాధకుడు ఈ అయిదు యజ్ఞములలో ధ్యాన జ్ఞాన యజ్ఞములయందు మాత్రమే నిష్ఠను కలిగియుండవలెను (49-51). ఎవని వద్ద ధ్యానము మరియు జ్ఞానము ఉన్నవో, వాడు మనస్సును నియంత్రించి, హింస మొదలగు దోషములనుండి బయటపడి శుద్ధాంతఃకరణుడై సంసార సముద్రమును దాటివేయును.

ధ్యానయజ్ఞః పరస్తస్మాదపవర్గ ఫలప్రదః ।
బహిః కర్మకరా యద్వన్నాతీవ ఫలభాగినః ॥
దృష్ట్వా నరేంద్రభవనే తద్వదత్రాపి కర్మిణః ।
ధ్యానినాం హి వపుస్సూక్ష్మం భవేత్ప్రత్యక్షమైశ్వరమ్ ॥
యథేహ కర్మిణాం స్థూలం మృతిష్మాద్యైః ప్రకల్పితమ్ ।
ధ్యానయజ్ఞ రతాస్తస్మాద్దేవాన్ పాషాణమృన్మయాన్ ॥
నాత్యంతం ప్రతిపద్యంతే శివయాథాత్మ్య వేదనాత్ ।
ఆత్మస్థం యశ్శివం త్యక్త్వా బహిరభ్యర్చయేన్నరః ॥
హస్తస్థం ఫలముత్సృజ్య లిహేత్కూర్పరమాత్మనః ।
జ్ఞానాద్ధ్యానం భవేద్ధ్యానాద్ జ్ఞానంభూయః ప్రవర్తతే ॥
తదుభాభ్యాం భవేన్ముక్తిస్తస్మాద్ధ్యానరతో భవేత్ ।
ద్వాదశాంతే తథా మూర్ధ్ని లలాటే భ్రూయుగాంతరే ॥
నాసాగ్రే వా తథాస్యే వా కంధరే హృదయే తథా ।
నాభౌ వా శాశ్వతస్థానే శ్రద్ధావిద్ధేన చేతసా ॥
బహిర్యాగోపచారేణ దేవం దేవీం చ పూజయేత్ ।
అథవా పూజయేన్నిత్యం లింగే వా కృతకేపి వా ॥
వహ్నౌ వా స్థండిలే వాథ భక్త్యా విత్తానుసారతః ।
అథ వాంతర్బహిశ్చైవ పూజయేత్పరమేశ్వరమ్ ।
అంతర్యాగరతః పూజాం బహిః కుర్వీత వా న వా ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే శివశాస్త్రోక్త నిత్యనైమిత్తిక కర్మవర్ణనం నామ ద్వావింశోఽ ధ్యాయః ॥

కావున, ధ్యానయజ్ఞము శ్రేష్ఠమైనది, మరియు మోక్షము అనే ఫలమును ఇచ్చునది. దీని◌కి భిన్నముగా బాహ్యకర్మను చేయు కర్మరులకు, రాజుగారి కొలువు చేయువారికి లభించే జీతము వలెనే, లభించు ఫలము అల్పమే. ధ్యానమును చేయువారికి ఈశ్వరుని సూక్ష్మ స్వరూపము ప్రత్యక్షమగును (53, 54), కాని కర్మకులకు మట్టి, చెక్క మొదలగు వాటితో తయారు చేయబడిన ఈశ్వరుని రూపమే గోచరించుచుండును అనునదీ మనకు అనుభవములోనున్న విషయమే. కావుననే, ధ్యానయజ్ఞమునందు ప్రీతిగల సాధకులు శివుని స్వరూపమును తెలిసినవారు గనుక, రాతితో మరియు మట్టితో చేసిన దేవతామూర్తులను తదేకనిష్ఠతో కొలవరు. ఏ మానవుడైతే ఆత్మయందు ఉన్న శివుని విడిచిపెట్టి బాహ్యమునందు అర్చించునో (55,56), వాడు తన అరచేతిలోని పండును విడిచిపెట్టి మోచేతిని ఆస్వాదించినట్లు అగును. జ్ఞానము వలన వలన ధ్యానము కుదురును. మరల ధ్యానము వలన జ్ఞానము ముందుకు సాగును (57). అట్లు ఈ రెండింటి వలన ముక్తి కలుగును. కావున, సాధకుడు ధ్యానమునందు ప్రీతి గలవాడు కావలెను. పన్నెండు దళముల హృదయపద్మము, శిరస్సు, లలాటము, కనుబొమల మధ్య భాగము (58), ముక్కు కొన, నోరు, మెడ, వక్షఃస్థలము, నాభి అను స్థానములయందు గాని, లేదా మరియొక స్థిరమగు స్థానమునందు గాని, శ్రద్ధతో నిండిన మనస్సును నిలిపి (59), బాహ్యమగు యజ్ఞరూపముగా కూడ ఉపచారములను చేసి పార్వతీపరమేశ్వరులను పూజించవలెను. లేదా, సాధకుడు నిత్యము లింగమునందు గాని, మూర్తిని చేసి దానియందు గాని (60), అగ్నియందు గాని, వేదిభూమియందు గానీ భక్తితో తన సంపదకు అనురూపముగా పూజను చేయవలెను. లేదా, సాధకుడు మనస్సు లోపల మరియు బాహ్యమునందు కూడ పరమేశ్వరుని పూజించవలెను. మానసికపూజయందు ప్రీతి గల సాధకుడు బాహ్యపూజను చేసినా, చేయకపోయినా పరవా లేదు .

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శివశాస్త్రములో చెప్పబడిన నిత్య నైమిత్తిక కర్మలను వర్ణించే ఇరువది రెండవ అధ్యాయము ముగిసినది .

23 - శివ మానస పూజ

ఉపమన్యురువాచ।

వ్యాఖ్యాం పూజావిధానస్య ప్రవదామి సమాసతః ।
శివశాస్త్రే శివేనైవ శివాయై కథితస్య తు ॥
అంగమభ్యంతరం యాగమగ్నికార్యవసానకమ్ ।
విధాయ వా న వా పశ్చాద్బహిర్యాగం సమాచరేత్ ॥
తత్ర ద్రవ్యాణి మనసా కల్పయిత్వా విశోధ్య చ।
ధ్యాత్వా వినాయకం దేవం పూజయిత్వా విధానతః ॥
దక్షిణే చోత్తరే చైవ నందీశం సుయశాం తథా ।
ఆరాధ్య మనసా సమ్యగాసనం కల్పయేద్బుధః ॥
ఆరాధనాదికైర్యుక్తస్సింహ యోగాసనాదికమ్ ।
పద్మాసనం వా విమలం తత్త్వత్రయసమన్వితమ్ ॥
తస్యోపరి శివం ధ్యాయేత్సాంబం సర్వమనోహరమ్ ।
సర్వలంక్షణసంపన్నం సర్వావయవశోభనమ్ ॥
సర్వాతిశయసంయుక్తం సర్వాభరణభూషితమ్ ।
రక్తాస్యపాణిచరణం కుందచంద్రస్మితాననమ్ ॥
శుద్ధస్ఫటికసంకాశం ఫుల్లపద్మ త్రిలోచనమ్ ।
చతుర్భుజముదారాంగం చారుచంద్రకళాధరమ్ ॥
వరదాభయహస్తం చ మృగటంకధరం హరమ్ ।
భుజంగహారవలయం చారునీలగలాంతరమ్ ॥
సర్వోపమానరహితం సానుగం సపరిచ్ఛదమ్ ।
తతస్సంచింతయేత్తస్య వామభాగే మహేశ్వరీమ్ ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను -

శివశాస్త్రములో శివుడు స్వయముగా పార్వతికి చెప్పిన పూజావిధానమును సంగ్రహముగా వ్యాఖ్యానించెదను (1). దీనికి మానసపూజ అంగము. సాధకుడు దానిని చేసిన తరువాత అగ్నికార్యము వరకు పూర్తి చేసుకొని, లేదా అగ్నికార్యమును చేయకుండగా గాని, బాహ్య పూజను చేయవలెను (2). వివేకియగు సాధకుడు మానసపూజయందు మనస్సులోననే పూజాద్రవ్యములను భావన చేసి, వాటిని శుద్ధి చేసి, వినాయకదేవుని ధ్యానించి యథావిధిగా పూజించి, దక్షిణమునందు నందీశుని, ఉత్తరమునందు సుయశను ఆరాధించి మానసికముగా చక్కని ఆసనమును కల్పించవలెను (3,4). ఈ విధముగా ఆరాధన మొదలగు వాటితో కూడియున్న సాధకుడు సింహాసనము, యోగాసనము మొదలగు అసనములను గానీ, లేదా స్వచ్ఛమైనది మరియు భూమి నీరు అగ్ని అనే మూడు తత్త్వములతో కూడినది అగు పద్మాసనమును గాని భావన చేయవలెను (5). దానిపై జగన్మాతతో కూడియున్నవాడు, సర్వాధికమగు సౌందర్యము కలవాడు,

సకల లక్షణములతో ఒప్పారువాడు, సమస్తములగు అవయవములందు శోభ కలవాడు, సర్వశ్రేష్ఠమగు ప్రకాశముతో నున్నవాడు, సమస్తములగు అభరణములతో అలంకరించుకున్నవాడు, ఎర్రని ముఖము చేతులు మరియు కాళ్లు గలవాడు, మల్లెపూవువలె చంద్రుని వలె స్వచ్ఛమైన చిరునగవుతో కూడిన ముఖము గలవాడు, స్వచ్ఛమగు స్ఫటికమువలె చక్కగా ప్రకాశించువాడు, వికసించిన పద్మముల వంటి మూడు కన్నులు గలవాడు , నాలుగు భుజములు గలవాడు, అందమగు అవయవములు గలవాడు, చక్కని చంద్రకళను ధరించినవాడు, చేతులయందు వరదముద్రను, అభయముద్రను, లేడిని మరియు పరశువును దాల్చినవాడు, పాపములను హరించువాడు, పాము చుట్టలే హారములుగా గలవాడు, నీలవర్ణముతో సుందరమగు కంఠపు లోపలి భాగము గలవాడు, దేనితోనైననూ పోల్చ శక్యము కానివాడు, అనుచరులతో మరియు సాధనసామగ్రితో కూడియున్నవాడు అగు శివుని ధ్యానించవలెను. తరువాత ఆయనకు ఎడమవైపున మహేశ్వరిని ధ్యానించవలెను.

ప్రఫుల్లోత్పలపత్రాభాం విస్తీర్ణాయతలోచనామ్ ।
పూర్ణచంద్రాభవదనాం నీలకుంచితమూర్ధజామ్ ॥
నీలోత్పలదలప్రఖ్యాం చంద్రార్ధకృత శేఖరామ్ ।
అతివృత్తఘనోత్తుంగస్నిగ్ధపీనపయోధరామ్ ॥
తనుమధ్యాం పృథుశ్రోణీం పీతసూక్ష్మవరాంబరామ్ ।
సర్వాభరణసంపన్నాం లలాటతిలకోజ్జ్వలామ్ ॥
విచిత్రపుష్పసంకీర్ణ కేశపాశోపశోభితామ్ ।
సర్వతోఽనుగుణాకారాం కించిల్లజ్జానతాననామ్ ॥
హేమారవిందం విలసద్దధానాం దక్షిణే కరే ।
దండవచ్చాపరం హస్తం న్యస్యాసీనాం మహాసనే ॥
పాశవిచ్ఛేదికాం సాక్షాత్సచ్చిదానందరూపిణీమ్ ।
ఏవం దేవం చ దేవీం చ ధ్యాత్వాసనవరే శుభే ॥
సర్వోపచారవద్భక్త్యా భావపుష్పైస్సమర్చయేత్ ।
అథవా పరికల్ప్యైవం మూర్తిమన్యతమాం విభోః ॥
శైవీం సదాశివాఖ్యాం వా తథా మాహేశ్వరీం పరామ్ ।
షడ్వింశకాభిధానాం వా శ్రీ కంఠా ఖ్యామథాపి వా ॥
మంత్రన్యాసాదికాం చాపి కృత్వా స్వస్యాం తనౌ యథా ।
అస్యాం మూర్తౌ మూర్తిమంతం శివం సదసతః పరమ్ ॥
ధ్యాత్వా బాహ్యే క్రమేణైవ పూజాం నిర్వర్తయేద్ధియా ।
సమిదాజ్యాదిభిః పశ్చాన్నాభౌ హోమం చ భావయేత్ ॥
భ్రూమధ్యే చ శివం ధ్యాయేచ్ఛుద్ధదీపశిఖాకృతిమ్ ।
ఇత్థమంగే స్వతంత్రే వా యోగే ధ్యానమయే శుభే ॥

అగ్నికార్యావసానం చ సర్వత్రైవ సమో విధిః ।

అథ చింతామయం సర్వం సమాప్యారాధన క్రమమ్ ॥

లింగే చ పూజయేద్దేవం స్థండిలే వానలేఽపి వా ॥

ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే శివ మానసపూజావర్ణనం నామ త్రయోవింశో ఽధ్యాయః ॥

పూర్తిగా వికసించిన కలువ రేకులవలె విశాలమగు పొడవైన కన్నులు గలది, పూర్ణచంద్రునివంటి ముఖము గలది, నల్లని గిరజాల జుట్టు గలది (11), నల్లకలువ రేకువలె ప్రకాశించునది, చంద్రవంక శిరోభూషణముగా గలది, సుందరమగు వక్షఃస్థలము గలది (12), సన్నని నడుము గలది, విశాలమగు కటిభాగము గలది, పచ్చని నాణ్యమైన శ్రేష్ఠమగు వస్త్రము గలది, సకలములగు ఆభరణములతో ఒప్పారునది, లలాటమునందు తిలకముతో ప్రకాశించునది (13), రంగురంగుల పుష్పములతో అంతటా అలంకరించబడిన జడతో శోభిల్లునది, అన్ని విధములుగా శివునకు అనురూపమైన ఆకారము గలది, సిగ్గుతో కొద్దిగా వంచబడిన ముఖము గలది (14), ప్రకాశించే బంగరు పద్మమును కుడిచేతియందు పట్టుకున్నది, మరియొక చేతిని పెద్ద ఆసనముపై దండమును వలె పెట్టి కూర్చున్నది (15), సంసారబంధమును పోగొట్టునది, సాక్షాత్తుగా సచ్చిదానంద పరంబ్రహ్మస్వరూపిణి అగు పార్వతిని ధ్యానించవలెను. ఈ విధముగా శ్రేష్ఠమగు ఆసనమునందు ఉపవిష్టులై యున్న పార్వతీపరమేశ్వరులను ధ్యానించి (16), భక్తితో సకలములగు ఉపచారములతో మరియు భావనాత్మకములగు పుష్పములతో చక్కగా పూజించవలెను. లేదా, సర్వవ్యాపకుడగు శివుని అనేకరూపములలో ఏదో ఒక రూపమును భావన చేసి, దానికి శివుడు అని గాని, సదాశివుడు అని గాని నామమును భావించి, అదే విధముగా మహేశ్వరి, పరాశక్తి, షడ్వింశక (ఇరువది ఆరు తత్త్వముల మాయాశక్తి), శ్రీకంఠా అను నామములలో ఒక నామముతో పార్వతిని భావన చేసి (17, 18), తన దేహములో కూడ మంత్రన్యాసము మొదలగు వాటిని కూడ చేసి, ఆ మూర్తి యందు కార్యకారణములకు అతీతమైన శివుని స్వరూపమును (19) ధ్యానించి, బాహ్యపూజలో చేసే వరుసలోనే మానసిక పూజలను చేయవలెను. తరువాత సమిధలు, నేయి మొదలగు ద్రవ్యములతో నాభియందు హోమమును కూడ భావన చేయవలెను (20). స్వచ్ఛమగు దీపజ్వాలను పోలియున్న శివుని కనుబొమల మధ్యలో ధ్యానించవలెను. ఈ విధముగా తన దేహావయవమునందు గాని, బాహ్యమందు మూర్తియందు గాని శుభకరమగు ధ్యానయోగమును చేయవలెను (21). అగ్నికార్యము పూర్తియగు వరకు అన్ని వికల్పములలో విధి సమానము. తరువాత భావనారూపమగు ఆరాధనను అంతనూ పూర్తి చేసి (22), లింగమందు గాని, వేదిభూమియందు గాని, అగ్నియందు గాని శివుని పూజించవలెను.

శ్రీ శివమహాపురాణమునందలి వాయవీయసంహితలో ఉత్తరఖండయందు శివమానసపూజను వర్ణించే ఇరువది మూడవ అధ్యాయము ముగిసినది .

24 - శాస్త్రోక్తమగు శివపూజా విధానము

ఉపమన్యురువాచ।

ప్రోక్షయేన్మూలమంత్రేణ పూజాస్థానం విశుద్ధయే ।
గంధచందనతో యేన పుష్పం తత్ర వినిక్షిపేత్ ॥
అస్త్రేణో త్సార్య వై విఘ్నానవగుంఠ్య చ వర్మణా ।
అస్త్రం దిక్షు ప్రవిన్యస్య కల్పయేదర్చనా భువమ్ ॥
తత్ర దర్భాన్ పరిస్తీర్య క్షాలయేత్ప్రోక్షణాదిభిః ।
సంశోధ్య సర్వపాత్రాణి ద్రవ్యశుద్ధిం సమాచరేత్ ॥
ప్రోక్షణీమర్ఘ్యపాత్రం చ పాద్యపాత్రమతః పరమ్ ।
తథైవాచమనీయస్య పాత్రం చేతి చతుష్టయమ్ ॥
ప్రక్షాల్య ప్రోక్ష్య వీక్ష్యాథ క్షిపేత్తేషు జలం శివమ్ ।
పుణ్య ద్రవ్యాణి సర్వాణి యథాలాభం వినిక్షిపేత్ ॥
రత్నాని రజతం హేమ గంధపుష్పాక్షతాదయః ।
ఫలపల్లవదర్భాంశ్చ పుణ్య ద్రవ్యాణ్యనేకధా ॥
స్నానో దకే సుగంధాది పానీయే చ విశేషతః ।
శీతలాని మనోజ్ఞాని కుసుమాదీని నిక్షిపేత్ ॥
ఉశీరం చందనం చైవ పాద్యే తు పరికల్పయేత్ ।
జాతికంకోల కర్పూరబహుమూలతమాలకాన్ ॥
క్షిపేదాచమనీయే చ చూర్ణయిత్వా విశేషతః ।
ఏలాం పాత్రేషు సర్వేషు కర్పూరం చందనం తథా ॥
కుశాగ్రాణ్య క్షతాంశ్చైవ యవవ్రీహితిలానపి ।
ఆజ్యసిద్ధార్థపుష్పాణి భసితం చార్ఘ్యపాత్రకే ॥

ఉపమన్యుపు ఇట్లు పలికెను -

పూజాస్థానముయొక్క విశేషశుద్ధి కొరకై మూలమంత్రముతో చందనపరిమళము గల నీటిని చల్లి, ఆ స్థానములో పుష్పమునుంచవలెను (1). అస్త్రమంత్రముతో విఘ్నములను పారద్రోలి, కవచమంత్రముతో ఆ స్థానమునకు అన్ని వైపులనుండియు వస్త్రముతో ముసుగును వేసి, అస్త్రమంత్రమును దిక్కులన్నింటియందు న్యాసము చేసి, ఆ పూజాస్థానమును సంసిద్ధము చేయవలెను (2). అచట దర్భలను పరిచి, నీటిని చల్లుట మొదలగు క్రియలతో కడుగవలెను. పాత్రలనన్నింటిని చక్కగా కడిగి, ద్రవ్యములను శుద్ధి చేయవలెను (3). ప్రోక్షణిపాత్ర, అర్ఘ్యపాత్ర, పాద్యపాత్ర, ఆచమనీయపాత్ర అనే నాలుగు పాత్రలను (4) కడిగి, నీటిని చల్లి, పరిశీలించి, తరువాత వాటిలో శుభకరమగు నీటిని పోయవలెను. వాటి యందు దొరికిన మేరకు రత్నములు, వెండి, బంగారము, గంధము, పుష్పములు, అక్షతలు, పండ్లు, చిగుళ్లు, దర్భలు మొదలగు పవిత్రద్రవ్యములను అన్నింటినీ అనేక విధములుగా వేయవలెను (5,6).

స్నానజలమునందు సుగంధము మొదలగు వాటిని వేయవలెను. అచమనీయమును ఇచ్చే నీరు విశేషించి చల్లగా నుండవలెను. దానియందు ఆహ్లాదకరమగు పుష్పములు మొదలగు వాటిని వేయవలెను (7), పాద్య జలమునందు వట్టివేరును, చందనమును వేయవలెను. ఆచమనీయపాత్రయందు జాజికాయ, కంకోలము, కర్పూరము, బహుమూలము, తమలపాకులు అనువాటిని బాగా పొడి చేసి వేయవలెను. పాత్రలన్నింటిలో ఏలకులను వేయవలెను. అర్ఘ్యపాత్రలో కర్పూరము, చందనము, దర్భచిగుళ్లు, అక్షతలు, బియ్యము, ధాన్యము, నువ్వులు, నెయ్యి, ఆవాలు, పుష్పములు, భస్మ అనువాటిని కూడ వేయవలెను .

కుశపుష్పయవవ్రీహి బహుమూలతమాలకాన్।
ప్రక్షిపేత్ప్రోక్షణీపాత్రే భసితం చ యథాక్రమమ్ ॥
సర్వత్ర మంత్రం విన్యస్య వర్మణా వేష్ట్య బాహ్యతః ।
పశ్చాదస్త్రేణ సంరక్ష్య ధేనుముద్రాం ప్రదర్శయేత్ ॥
పూజాద్రవ్యాణి సర్వాణి ప్రోక్షణీ పాత్రవారిణా ।
సంప్రోక్ష్య మూలమంత్రేణ శోధయేద్విధివత్తతః ॥
పాత్రాణాం ప్రోక్షణీమేకామలాభే సర్వకర్మసు ।
సాధయేదర్ఘ్యమద్భిస్తత్సామాన్యం సాధకోత్తమః ॥
తతో వినాయకం దేవం భక్ష్యభోజ్యాదిభిః క్రమాత్।
పూజయిత్వా విధానేన ద్వారపార్శ్వేఽథ దక్షిణే ॥
అంతఃపురాధిపం సాక్షాన్నందినం సమ్యగర్చయేత్ ।
చామీకరాచలప్రఖ్యం సర్వాభరణభూషితమ్ ॥
బాలేందుముకుటం సౌమ్యం త్రినేత్రం చ చతుర్భుజమ్ ।
దీప్తశూలమృగీటంకతిగ్మవేత్రధరం ప్రభుమ్ ॥
చంద్రబింబాభవదనం హరివక్త్రమథాపి వా ।
ఉత్తరే ద్వారపార్శ్వస్య భార్యాం చ మరుతాం సుతామ్ ॥
సుయశాం సువ్రతామంబాపాదమండన తత్పరామ్ ।
పూజయిత్వా ప్రవిశ్యాంతర్భవనం పరమేష్ఠినః ॥
సంపూజ్య లింగం తైర్ద్రవ్యైర్నిర్మాల్యమపనోదయేత్ ।
ప్రక్షాల్య పుష్పం శిరసి న్యసేత్తస్య విశుద్ధయే ॥

ప్రోక్షణిపాత్రలో క్రమముగా దర్భలు, పుష్పములు, ధాన్యము, బియ్యము, బహుమూలము, తమలపాకులు మరియు భస్మ అనువాటిని వేయవలెను (11). పాత్రలన్నింటికీ మంత్రన్యాసమును చేసి, చుట్టూ కవచమంత్రముతో వస్త్రమును చుట్టి, తరువాత అస్త్రమంత్రముతో రక్షణను కల్పించి, ధేనుముద్రను ప్రదర్శించవలెను (12). మూలమంత్రమును ఉచ్చరిస్తూ పూజాద్రవ్యములనన్నింటిని ప్రోక్షణిపాత్రయందలి నీటితో యథావిధిగా సంప్రోక్షించి శుద్ధి చేయవలెను (13). ఈ పాత్రలు అన్నీ లభించని పక్షములో ఉత్తముడగు సాధకుడు

పూజలన్నింటియందు ప్రోక్షణీపాత్రను ఒక్కదానిని పెట్టి అర్ఘ్యము మొదలగు ఉపచారములన్నింటికీ దానినే సమానముగా వినియోగించవలెను (14). తరువాత వినాయకదేవుని భక్ష్యములు, భోజ్యములు మొదలగు ఉపచారములతో క్రమముగా యథావిధిగా పూజించి, తరువాత ద్వారమునకు కుడి ప్రక్కన (15) సాక్షాత్తుగా అంతఃపురమునకు అధిపతి, బంగరు పర్వతమువలె ప్రకాశించువాడు, సకలములగు ఆభరణములను అలంకరించుకున్నవాడు, కిరీటముపై చంద్రవంకను దాల్చినవాడు, ప్రసన్నమైనవాడు, ముక్కంటి, నాలుగు భుజములు గలవాడు, ప్రకాశించే శూలమును లేడిని పరశువును మరియు వాడి బెత్తమును ధరించినవాడు, సమర్థుడు, చంద్రబింబమును పోలిన మోమువాడు, వానరముఖము గల వాడు అగు నందీశ్వరుని చక్కగా అర్చించవలెను. ద్వారమునకు కుడి వైపున నందీశ్వరుని భార్య, మరుత్తుల కుమార్తె, గొప్ప వ్రతము గలది, పార్వతీదేవి యొక్క పాదములను అలంకరించుటలో నిమగ్నమై యుండునది అగు సుయశను పూజించి, పరమేశ్వరుని భవనము లోపలికి ప్రవేశించి (16-19), ఆ ద్రవ్యములతో లింగమును పూజించి, నిర్మాల్యమును తొలగించవలెను. విశేషశుద్ధి కొరకై లింగమును కడిగి దానిపై పుష్పమును ఉంచవలెను .

పుష్పహస్తో జపేచ్ఛక్త్యా మంత్రం మంత్ర విశుద్ధయే ।
ఐశాన్యాం చండమారాధ్య నిర్మాల్యం తస్య దాపయేత్ ॥
కల్పయేదాసనం పశ్చాదాధారాది యథాక్రమమ్ ।
ఆధారశక్తిం కల్యాణీం శ్యామాం ధ్యాయేదధో భువి ॥
తస్యాః పురస్తాదుత్కంఠమనంతం కుండలాకృతిమ్ ।
ధవలం పంచఫణినం లేలిహానమివాంబరమ్ ॥
తస్యోపర్యాసనం భద్రం కంఠీరవచతుష్పదమ్ ।
ధర్మో జ్ఞానం చ వైరాగ్య మైశ్వర్యం చ పదాని వై ॥
ఆగ్నేయాదిశ్వేతరక్తపీతశ్యామాని వర్ణతః ।
అధర్మాదీని పూర్వాదీన్యుత్తరాంతాన్యను క్రమాత్ ॥
రాజావర్తమణి ప్రఖ్యాన్యస్య గాత్రాణి భావయేత్ ।
అస్యోర్ధ్వచ్ఛాదనం పద్మమాసనం విమలం సితమ్ ॥
అష్టపత్రాణి తస్యాహురణిమాదిగుణాష్టకమ్ ।
కేసరాణి చ వామాద్యా రుద్రా వామాదిశక్తిభిః ॥
బీజాన్యపి చ తా ఏవ శక్తయోంతర్మనోన్మనీః ।
కర్ణికా పరవైరాగ్యం నాలం జ్ఞానం శివాత్మకమ్ ॥
కందశ్చ శివధర్మాత్మా కర్ణికాంతే త్రిమండలే ।
త్రిమండపర్యాత్మాది తత్త్వత్రితయమాసనమ్ ॥
సర్వాసనోపరి సుఖం విచిత్రాస్తరణాస్తృతమ్ ।
ఆసనం కల్పయేద్దివ్యం శుద్ధవిద్యాసముజ్జ్వలమ్ ॥

మంత్రశుద్ధి కొరకై పుష్పమును చేతియందుంచుకొని మంత్రరమును యథాశక్తిగా జపించవలెను. ఈశాన్య దిక్కునందు చండుని ఆరాధించి నిర్మాల్యమును ఆయనకు సమర్పించవలెను (21). తరువాత దేవునకు ఆసనమును కల్పించవలెను. మూలాధారముతో మొదలిడి వరుసగా షట్ చక్రములను ధ్యానించవలెను. వెన్నెముకకు దిగువ పృథివీతత్త్వము నందు మంగళకారిణి, నల్లనిది అగు ఆధారశక్తిని ధ్యానించవలెను. (22). ఆధారపద్మమునకు ఎదురుగా పడగలను పైకి ఎత్తి ఉన్నవాడు, చుట్ట చుట్టుకొని ఉన్నవాడు, తెల్లని వాడు, అయిదు పడగలు గలవాడు, ఆకాశమునుండి ఆస్వాదించుచున్నాడా అన్నట్లు ఉన్నవాడు అగు అనంతుని భావించవలెను (23). ఆయనపై మంగళకరమైనది, ఆగ్నేయము మొదలగు నాలుగు మూలలలో క్రమముగా తెలుపు ఎరుపు పసుపు మరియు నలుపు అనే రంగులు గల ధర్మము జ్ఞానము వైరాగ్యము మరియు ఈశ్వరభావము అనే నాలుగు తత్త్వములే సింహపు కోళ్లుగా గలది అగు ఆసనమును, తూర్పుతో మొదలిడి ఉత్తరము వరకు వరుసగా అధర్మము అజ్ఞానము రాగము మరియు బంధము అను నాలుగింటినీ భావన చేయవలెను (24, 25). ఆ అనంతుని అవయవములు రాజావర్తమణి (గొప్ప మణులలో ఒకటి) వలె ప్రకాశించుచున్నట్లు భావన చేయవలెను. ఈ ఆసనము యొక్క పైభాగమును స్వచ్ఛమగు తెల్లని పద్మము కప్పియుంచును (26). అణిమ (శరీరము దూది వలె తేలికగా నగుట) మొదలుగు ఎనిమిది సిద్ధులు దాని రేకులనియు, వామా మొదలగు శక్తులతో కూడిన వామదేవుడు మొదలగు రుద్రులే దాని కేసరములు అనియు చెప్పెదరు (27). మనోన్మని మొదలగు శక్తులే దాని లోపలనుండే బీజములు. శ్రేష్ఠమగు వైరాగ్యమే దాని కర్ణిక (దుదు). శివస్వరూపమగు జ్ఞానమే దాని తూడు (28). దాని దుంప శివధర్మమే స్వరూపముగా గలది. కర్ణిక కొనయందు అగ్ని-సూర్య-చంద్ర అనే మూడు మండలములు గలవు. ఆ మూడు మండలములపై ఆత్మ, విద్య, శివుడు అనే మూడు తత్త్వముల రూపములో మూడు ఆసనములు గలవు (29), అసనములన్నింటి పైన సుఖకరమైనది, రంగురంగుల తివాచీ పరిచి యున్నది, శుద్ధవిద్యతో గొప్పగా ప్రకాశించునది అగు దివ్యాసనమును కల్పించవలెను .

ఆవాహనం స్థాపనం చ సన్నిరోధం నిరీక్షణమ్ ।
నమస్కారం చ కుర్వీత బద్ధ్వా ముద్రాః పృథక్ పృథక్ ॥
పాద్యమాచమనం చార్ఘ్యం గంధం పుష్పం తతః పరమ్ ।
ధూపం దీపం చ తాంబూలం దత్త్వాథ స్వాపయేచ్ఛివౌ ॥
అథవా పరికల్ప్యైవమాసనం మూర్తిమేవ చ ।
సకలీకృత్య మూలేన బ్రహ్మభిశ్చాపరైస్తథా ॥
ఆవాహయేత్తతో దేవ్యా శివం పరమకారణమ్ ।
శుద్ధస్ఫటికసంకాశం దేవం నిశ్చలమక్షరమ్ ॥
కారణం సర్వలోకానాం సర్వలోకమయం పరమ్ ।
అంతర్బహిః స్థితం వ్యాప్య హ్యణో రణు మహత్తరమ్ ॥

భక్తానామ ప్రయత్నేన దృశ్యమీశ్వరమవ్యయమ్ ।

బ్రహ్మేంద్రవిష్ణురుద్రాద్యైరపి దేవైరగోచరమ్ ॥

వేదసారం చ విద్వద్భిరగోచరమితి శ్రుతమ్ ।

ఆదిమధ్యాంతరహితం భేషజం భవరోగిణామ్ ॥

శివతత్త్వమితి ఖ్యాతం శివార్థం జగతి స్థిరమ్ ।

పంచోపచారవద్భక్త్యా పూజయేల్లింగముత్తమమ్ ॥

లింగమూర్తేర్మహేశస్య శివస్య పరమాత్మనః ।

స్నానకాలే ప్రకుర్వీత జయశబ్దాదిమంగలమ్ ॥

ఆవాహనము, ప్రతిష్ఠ, సన్నిరోధనము (మనస్సును పరమేశ్వరునిపై నిలుపుట), నిరీక్షణము (చూచుట), నమస్కారము అను ఉపచారములను వేర్వేరుగా ముద్రలను బంధించి చేయవలెను (31). తరువాత పాద్యము, ఆచమనము, అర్ఘ్యము, గంధము, పుష్పము, ధూపము, దీపము, తాంబూలము అను వాటిని ఇచ్చి తరువాత పార్వతీపరమేశ్వరులను స్థాపించవలెను (32). లేదా, ఆసనమును మరియు శివమూర్తిని మాత్రమే కల్పించి, మూలమంత్రముతో, పంచబ్రహ్మమంత్రములతో మరియు ఇతరమంత్రములతో సకలీకరణమును చేసి (33), తరువాత సర్వకారణకారణుడు, దేవితో కూడియున్నవాడు అగు శివుని ఆవాహన చేయవలెను. స్వచ్ఛమగు స్ఫటికమువలె ప్రకాశించువాడు, చలనము లేనివాడు, వినాశము లేనివాడు, సర్వలోకములకు కారణమైనవాడు, సర్వలోకస్వరూపుడు, పరంబ్రహ్మ లోపల బయట వ్యాపించి యున్నవాడు, సూక్ష్మమైన దానికంటే సూక్ష్మమైనవాడు, గొప్పదానికంటే గొప్పవాడు, భక్తులకు అనాయాసముగా కనబడువాడు, జగన్నాథుడు, వికారములు లేనివాడు, బ్రహ్మ ఇంద్రుడు విష్ణువు రుద్రుడు మొదలగు దేవతలకు కూడ గోచరించనివాడు, వేదముల సారతత్త్వమైనవాడు, విద్వాంసులకు కూడ గోచరించనివాడనీ వేదములలో వర్ణింపబడినవాడు, ఆదిమధ్యాంతములు లేనివాడు, సంసారబంధము అనే రోగము గలవారికి వైద్యుడు, శివతత్త్వము అని ప్రఖ్యాతిని గాంచినవాడు, మంగళముల కొరకై జగత్తునందు స్థిరముగా నుండువాడు అగు శివదేవుని ఉత్తమమగు లింగరూపములో భక్తిపూర్వకముగా గంధము, ధూపము, దీపము, పుష్పము, నైవేద్యము అనే అయిదు ఉపచారములతో పూజించవలెను (34-38), మహేశ్వరుడు, పరమాత్మ యగు శివుని లింగమూర్తికి అభిషేకమును చేసే సమయములో జయశబ్దము మొదలగు మంగళధ్వనులను చేయవలెను .

పంచగవ్యఘృతక్షీరదధిమధ్వాది పూర్వకైః ।

మూలైః ఫలానాం సారైశ్చ తిలసర్షపసక్తుభిః ॥

బీజైర్య వాదిభిశ్చ స్తైశ్చూర్ణైర్మాషాదిసంభవైః।

సంస్నాప్యాలిప్య పిష్టాద్యైస్నాపయే దుష్ణవారిభిః ॥

ఘర్షయేద్బిల్వపత్రాద్యైర్లేప గంధాపనుత్తయే ।

పునస్సంస్నాప్య సలిలైశ్చ క్రవర్త్యుపచారతః ॥

సుగంధామలకం దద్యాద్ధరిద్రాం చ యథాక్రమమ్ ।
తతస్సంశోధ్య సలిలైర్లింగం బేరమథాపి వా ॥
స్నాపయేద్గంధతో యేన కుశపుష్పోదకేన చ ।
హిరణ్యరత్నతోయైశ్చ మంత్రసిద్ధైర్యథాక్రమమ్ ॥
అసంభవే తు ద్రవ్యాణాం యథా సంభవసంభృతైః ।
కేవలైర్మంత్రతోయైర్వా స్నాపయే చ్ఛ్రద్ధయా శివమ్ ॥
కలశేనాథ శంఖేన వర్ధన్యా పాణినా తథా ।
సకుశేన సపుష్పేణ స్నాపయేన్మంత్రపూర్వకమ్॥
పవమానేన రుద్రేణ నీలేన త్వరితేన చ ।
లింగసూక్తాది సూక్తైశ్చ శిరసాథర్వణేన చ ॥
ఋగ్భిశ్చ సామభిశ్శైవైర్బ్రహ్మభిశ్చాపి పంచభిః ।
స్నాపయేద్దేవదేవేశం శివేన ప్రణవేన చ ॥
యథా దేవస్య దేవ్యాశ్చ కుర్యాత్స్నానాదికం తథా ।
న తు కశ్చిద్విశేషోఽస్తి తత్ర తౌ సదృశౌ యతః ॥

పంచగవ్యము (అయిదు గోవు యొక్క ద్రవ్యముల కలయిక), నెయ్యి, పాలు, పెరుగు, తేనె, దుంపలు, పండ్ల రసములు, నువ్వులు, అవాలు, పిండి (40), గింజలు, బియ్యము, మినుపపిండి మొదలగు ప్రశస్తములగు పదార్థములతో అభిషేకమును చేసి, పిండి మొదలగు వాటిని పూసి వేడి నీటితో స్నానమును చేయించవలెను (41). పైన పూసిన గంధమును తొలగించుటకై మారేడు పత్రి మొదలగు వాటితో రాపిడి చేయవలెను. చక్రవర్తికి ఉపచారమును చేసిన పద్ధతిలో మరల నీటితో చక్కగా స్నానమును చేయించి (42), సుగంధముతో కూడిన ఉసిరికను, పసుపును వరుసగా ఈయవలెను. తరువాత లింగమును, లేదా శివుని మూర్తిని నీటితో శుద్ధి చేసి (43), గంధపు నీటితో, దర్భలను మరియు పుష్పములను వేసిన నీటితో, బంగారమును మరియు రత్నమును వేసిన నీటితో, మంత్రోచ్చారణముచే పవిత్రమైన నీటితో వరుసగా అభిషేకమును చేయవలెను (44). ఈ ద్రవ్యముల నన్నింటినీ సంపాదించుట సంభవము కానిచో, దొరికినంత వరకు సంపాదించి అభిషేకించవలెను. లేదా, శివుని మంత్రశుద్ధములైన నీటితో మాత్రమే శ్రద్ధతో అభిషేకించవచ్చును (45). కలశముతో గాని, శంఖముతో గాని, వర్ధనీ పాత్రతో గాని, దర్భను పుష్పమును పట్టుకొనియున్న చేతితో గాని, మంత్రపూర్వకముగా అభిషేకించవలెను (46). పవమానసూక్తము, రుద్రాధ్యాయము, నీల సూక్తము, త్వరితమంత్రము, లింగసూక్తము మొదలగు సూక్తములు, అథర్వశీర్షము (47), ఋక్కులు, సామలు, శివమంత్రములు, పంచబ్రహ్మమంత్రములు అను వాటిని పఠిస్తూ దేవదేవుడగు శివుని అభిషేకించవలెను. శివనామముతో మరియు ఓంకారముతో కూడ అభిషేకించవలెను (48). శివునకు ఏ విధముగా అభిషేకము చేయబడినదో, అదే విధముగా పార్వతికి కూడా స్నానము మొదలగు ఉపచారములను చేయవలెను. వారిద్దరు ఒకరి నొకరు పోలినవారు గనుక, ఈ అంశములో భేదము ఏమియు లేదు .

ప్రథమం దేవముద్దిశ్య కృత్వా స్నానాదికాః క్రియాః ।
దేవ్యై పశ్చాత్ప్రకుర్వీత దేవదేవస్య శాసనాత్ ॥
అర్ధనారీశ్వరే పూజ్యే పౌర్వాపర్యం న విద్యతే।
తత్ర తత్రోపచారాణాం లింగే వాన్యత్ర వాక్యవిత్ ॥
కృత్వాఽభిషేకం లింగస్య శుచినా తు సుగంధినా ।
సమ్మృజ్య వాససా దద్యాదంబరం చోపవీతకమ్ ॥
పాద్యమాచమనం చార్ఘ్యం గంధం పుష్పం చ భూషణమ్ ।
ధూపం దీపం చ నైవేద్యం పానీయం ముఖశోధనమ్ ॥
పునరాచమనీయం చ ముఖవాసం తతః పరమ్ ।
ముకుటం చ శుభం భద్రం సర్వరత్నైరలంకృతమ్ ॥
భూషణాని పవిత్రాణి మాల్యాని వివిధాని చ ।
వ్యజనే చామరే ఛత్రం తాలవృంతం చ దర్పణమ్ ॥
దత్త్వా నీరాజనం కుర్యాత్సర్వమంగలనిస్స్వనైః ।
గీతనృత్యాదిభిశ్చైవ జయశబ్దసమన్వితః ॥
హైమే చ రాజతే తామ్రే పాత్రే వా మృన్మయే శుభే ।
పద్మకైశ్శోభితైః పుష్పైర్బీజైర్దధ్యక్షతాదిభిః ॥
త్రిశూలశంఖయుగ్మాబ్జనంద్యావర్తైః కరీషజైః ।
శ్రీ వత్సస్వస్తికాదర్శవజ్రైర్వహ్న్యాది చిహ్నితైః ॥
అష్టౌ ప్రదీపాన్ పరితో విధాయైకం తు మధ్యమే ।
తేషు వామాదికాశ్చాన్యాః పూజ్యాశ్చ నవ శక్తయః ॥

ముందుగా శివుని ఉద్దేశించి స్నానము మొదలగు క్రియలను చేసి, తరువాత పార్వతికి. చేయవలెనని దేవదేవుని శాసనము (50). లింగమునందు గానీ, లేదా మూర్తి మొదలగు వాటియందు కానీ అర్ధనారీశ్వరుని పూజించే సందర్భములో ఉపచారముల విషయములో ఈ విధమగు ముందు వెనుకల ప్రసక్తి ఉండదు (51). లింగమునకు పరిమళభరితమగు స్వచ్ఛజలముతో అభిషేకమును చేసి, వస్త్రముతో తుడిచి, వస్త్రము, యజ్ఞోపవీతము (52), పాద్యము, ఆచమనము, అర్ఘ్యము, గంధము, పుష్పము, అలంకారము, ధూపము, దీపము, నైవేద్యము, నోటిని కడుగుకొనుటకు నీరు (53), మరల ఆచమనము, తాంబూలము అను వాటిని ఇచ్చి, తరువాత శోభాయుతము, మంగళకరము మరియు సకలరత్నములతో అలంకరింపబడినది అగు కిరీటమును (54), పవిత్రములగు అలంకారములను, అనేకవిధములగు పుష్పమాలలను, రెండు విసన కర్రలను, రెండు వింజామరలను, గొడుగును, తాటీయాకు విసిన కర్రను మరియు అద్దమును (55) ఇచ్చి, సాధకుడు జయశబ్దమునుచ్చరిస్తూ అన్ని విధముల మంగళధ్వనులతో మరియు పాటలు నాట్యములు మొదలగు వాటితో నీరాజనమునీ యవలెను (56). బంగరు, వెండి, రాగి లేదా శోభాయుక్తమగు మట్టి పాత్రలో ప్రకాశించే పద్మములను, పుష్పములను, బీజములను, పెరుగును,

అక్షతులు మొదలగు వాటిని వేసి (57), దానిపై త్రిశూలము, రెండు శంఖములు, పద్మము, నంద్యావర్తమనే శంఖము, పిడకల మంట, శ్రీవత్సము, స్వస్తికము, అద్దము, వజ్రము, అగ్ని మొదలగు బొమ్మలను చిత్రించవలెను (58). మధ్యలో ఒకటి, చుట్టూ ఎనిమిది దీపములను ఏర్పాటు చేసి, వాటియందు వామా మొదలగు తొమ్మిది శక్తులను భావన చేసి, పూజించవలెను .

కవచేన సమాచ్ఛాద్య సంరక్ష్యాస్త్రేణ సర్వతః ।
ధేనుముద్రాం చ సందర్శ్య పాణిభ్యాం పాత్రముద్ధరేత్ ॥
అథవారోపయేత్పాత్రే పంచ దీపాన్ యథాక్రమమ్ ।
విదిక్ష్వపి చ మధ్యే చ దీపమేకమథాపి వా ॥
తతస్తత్పాత్రముద్ధృత్య లింగాదేరుపరి క్రమాత్ ।
త్రిః ప్రదక్షిణయోగేన భ్రమయేన్మూలవిద్యయా ॥
దద్యాదర్ఘ్యం తతో మూర్ధ్ని భసితం చ సుగంధితమ్ ।
కృత్వా పుష్పాంజలిం పశ్చాదుపహారాన్ని వేదయేత్ ॥
పానీయం చ తతో దద్యాద్దత్త్వా వాచమనం పునః ।
పంచసౌగంధికోపేతం తాంబూలం చ నివేదయేత్ ॥
ప్రోక్షయేత్ప్రోక్షణీయాని గాననాట్యాని కారయేత్ ।
లింగాదౌ శివయోశ్చింతాం కృత్వా శక్త్యా జపేచ్ఛివమ్ ॥
ప్రదక్షిణం ప్రణామం చ స్తవం చాత్మసమర్పణమ్ ।
విజ్ఞాపనం చ కార్యాణాం కుర్యాద్వినయపూర్వకమ్ ॥
అర్ఘ్యం పుష్పాంజలిం దత్త్వా బద్ధ్వా ముద్రాం యథావిధి ।
పశ్చాత్ క్షమాపయేద్దేవముద్వాస్యాత్మని చింతయేత్ ॥
పాద్యాదిముఖవాసాంతమర్ఘ్యాద్యం చాతిసంకటే ।
పుష్పవిక్షేపమాత్రం వా కుర్యాద్భావ పురస్సరమ్ ॥
తావతైవ పరో ధర్మో భావేన సుకృతో భవేత్ ।
అసంపూజ్య న భుంజీత శివమా ప్రాణసంచరాత్ ॥
యది పాపస్తు భుంజీత స్వైరం తస్య న నిష్కృతిః ।
ప్రమాదేన తు భుంక్తే చేత్తదుద్గీర్య ప్రయత్నతః ॥
స్నాత్వా ద్విగుణమభ్యర్చ్య దేవం దేవీముపోష్య చ ।
శివస్యాయుతమభ్యస్యే ద్బ్రహ్మచర్యపురస్సరమ్ ॥
పరేద్యుశ్శక్తితో దత్త్వా సువర్ణాద్యం శివాయ చ ।
శివభక్తాయ వా కృత్వా మహాపూజాం శుచిర్భవేత్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే శాస్త్రోక్త
శివపూజనవర్ణనం నామ చతుర్వింశోఽధ్యాయః ॥

ఆ పాత్రకు కవచమంత్రముతో ఆచ్ఛాదనమును, అస్త్రమంత్రముతో అన్ని దిక్కుల యం◌ందు రక్షణను కల్పించి, ధేనుముద్రను చక్కగా చూపించి, చేతులతో దానిని పైకి ఎత్తవలెను. లేదా, పాత్రకు నాలుగు దిక్కులలో నాలుగు, మధ్యలో ఒకటి వెరసి అయిదు దీపములను వరుసగా ఏర్పాటు చేయవలెను. లేదా ఒక దీపమును ఏర్పాటు చేయవలెను. తరువాత ఆ పాత్రను పైకి ఎత్తి, మూలమంత్రమును పఠిస్తూ లింగము మొదలగు వాటికి పైన వరుసగా మూడుసార్లు ప్రదక్షిణ విధానములో త్రిప్పవలెను. తరువాత అర్ఘ్యమును ఇచ్చి శిరస్సుపై సుగంధముతో కూడిన భస్మను పెట్టి, తరువాత దోసెడు పూలను, బహుమానములను సమర్పించవలెను. తరువాత పానీయమును ఇచ్చి, మరల ఆచమనమును సమర్పించి, అయిదు సుగంధద్రవ్యములతో కూడిన తాంబూలమును ఈయవలెను. ప్రోక్షణ చేయవలసిన పదార్థములపై ప్రోక్షణను చేసి, గానమును నాట్యమును చేయించవలెను. లింగము మొదలగు వాటియందు పార్వతీ పరమేశ్వరులను ధ్యానించి యథాశక్తిగా శివమంత్రమును జపించవలెను. ప్రదక్షిణము, నమస్కారము, స్తోత్రపాఠము, ఆత్మసమర్పణము, చేసిన పూజాకార్యములను విన్నవించుట అనే క్రియలను వినయపూర్వకముగా చేయవలెను. అర్ఘ్యమును, దోసెడు పూలను ఇచ్చి, యథావిధిగా ముద్రను బంధించి, తరువాత క్షమాపణను చెప్పి, దేవునకు ఉద్వాసన చెప్పి, మనస్సులో ధ్యానించవలెను. మిక్కిలి సంకటము వచ్చినప్పుడు పాద్యముతో మొదలిడి తాంబూలము వరకు గాని, అర్ఘ్యముతో మొదలిడి గానీ, లేదా భక్తిపురస్సరముగా పూవులను సమర్పించుట అను కార్యమునైననూ చేయవలెను. అంత మాత్రము చేతనే భక్తి ప్రభావముచే గొప్ప ధర్మమును చక్కగా ఆచరించినట్లే యగును. దేహములో ప్రాణములు ఉన్నంతవరకు శివుని పూజించకుండగా భుజించరాదు. పాపియగు వ్యక్తి అట్లు యథేచ్ఛగా భుజించినచో, వానికి నిష్కృతి లేదు. పొరపాటునే అట్లు భుజించినచో, దానిని ప్రయత్న పూర్వకముగా వమనము చేసి, స్నానమును చేసి, పార్వతీపరమేశ్వరులకు రెండు రెట్లు పూజను చేసి, ఉపవాసమును చేసి, బ్రహ్మచర్యపూర్వకముగా శివమంత్రమును పదివేలు జపము చేయవలెను. మరునాడు యథాశక్తిగా శివభక్తునకు బంగారము మొదలగు వాటిని ఇచ్చి, శివునకు పెద్ద పూజను చేసి, పరిశుద్ధుడు కావలెను.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శాస్త్రోక్తమగు శివపూజా విధిని వర్ణించే ఇరువది నాలుగవ అధ్యాయము ముగిసినది.

25 – శివభక్తియొక్క మహిమ

ఉపమన్యురువాచః

అనుక్తం చాత్ర పూజాయాః క్రమలోపభయాదివ ।
యత్తదన్య త్ప్రవక్ష్యామి సమాసాన్న తు విస్తరాత్ ॥
హవిర్ని వేదనాత్పూర్వం దీపదానాదనంతరమ్ ।
కుర్యాదావరణాభ్యర్చాం ప్రాప్తే నీరాజనేఽథ వా ॥
తత్రేశానాదిపద్యాంతం హృదాద్యస్త్రాంతమేవ చ ।
శివస్య వా శివాయాశ్చ ప్రథమావరణే యజేత్ ॥
ఐశాన్యాం పూర్వభాగే చ దక్షిణే చోత్తరే తథా ।
పశ్చిమే చ తథాగ్నేయ్యామైశాన్యాం నైరృతే తథా ॥
వాయవ్యాం పునరైశాన్యాం చతుర్దిక్షు తతః పరమ్ ।
గర్భావరణమాఖ్యాతం మంత్రసంఘాతమేవ వా ॥
హృదయాద్యస్త్ర పర్యంతమథవాపి సమర్చయేత్ ।
తద్బహిః పూర్వతశ్శక్రం యమం దక్షిణతో యజేత్ ॥
వరుణం వారుణే భాగే ధనదం చోత్తరే బుధః ।
ఈశమైశేఽనలం స్వీయే నైరృతే నిరృతిం యజేత్ ॥
మారుతే మారుతం విష్ణుం నైరృతే విధిమైశ్వరే ।
బహిః పద్మస్య వజ్రాద్యాన్యబ్జాంతాన్యాయుధాన్యపి ॥
ప్రసిద్ధ రూపాణ్యాశాసు లోకేశానాం క్రమాద్య జేత్ ।
దేవం దేవీం చ సంప్రేక్ష్య సర్వావరణదేవతాః ॥
బద్ధాంజలిపుటా ధ్యేయాస్సమాసీనా యథాసుఖమ్ ।
సర్వావరణదేవానాం స్వాభిధాన్నైమోయుతైః ॥
పుష్పైస్సంపూజనం కుర్యాన్నత్వా సర్వాన్ యథాక్రమమ్ ।
గర్భావరణమేవాపి యజేత్స్వావరణేన వా ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను ః

క్రమము తప్పునేమో యను భయముతో నా యన్నట్లు నేను ఇదివరలో పూజావిశేషములను కొన్నింటిని చెప్పలేదు. వాటిని, మరియు ఇతరములగు విశేషములు ఏవి గలవో వాటిని విస్తారముగా గాక, సంగ్రహముగా చెప్పెదను, దీపమును ఇచ్చిన తరువాత హవిస్సును నివేదించుటకు ముందు గాని, లేదా నీరాజనము వచ్చినప్పుడు గాని ఆవరణపూజను చేయవలెను. దానిలో శివుని లేదా పార్వతి యొక్క మొదటి అవరణలో ఈశానునితో మొదలిడి సద్యోజాతుని వరకు, మరియు హృదయముతో మొదలిడి అస్త్రము వరకు పూజించవలెను, ఈశాన్యము, తూర్పు, దక్షిణము, ఉత్తరము, పశ్చిమము, ఆగ్నేయము, ఈశాన్యము, నైరృతి, వాయవ్యము, మరల ఈశాన్యము, తరువాత నాలుగు దిక్కులు అను స్థానములలో గర్భావరణపూజ గాని, మంత్రసంఘాతపూజ గాని నిర్దేశించబడినది. లేదా,

హృదయముతో మొదలిడి అస్త్రము వరకు పూజించవలెను. విద్వాంసుడగు సాధకుడు దానికి బయట తూర్పునందు ఇంద్రుని, దక్షిణమునందు యముని, పశ్చిమమునందు వరుణుని, ఉత్తరమునందు కుబేరుని, ఈశాన్యమునందు ఈశానుని, ఆగ్నేయమునందు అగ్నిని, నైరృతియందు నిరృతిని, వాయవ్యమునందు వాయుదేవుని, నైరృతియందు విష్ణువును, ఈశాన్యమునందు బ్రహ్మను, పద్మమునకు బయట వజ్రముతో మొదలిడి పద్మము వరకు గల లోకపాలకుల ప్రసిద్ధమైన రూపములు గల ఆయుధములను వరుసగా పూజించవలెను. ఆవరణదేవతలు అందరు పార్వతీపరమేశ్వరులను చూస్తూ చేతులను జోడించుకొని సుఖముగా కూర్చుండి యున్నట్లు ధ్యానించవలేను. ఆవరణదేవతలందరికీ వారి పేర్లకు నమః అను పదమును జోడించి క్రమమును తప్పకుండగా నమస్కరించి పుష్పములతో చక్కగా పూజించవలెను. స్వీయమగు ఆవరణమంత్రముతో కూడియున్న గర్భావరణమును కూడ పూజించవచ్చును.

యోగే ధ్యానే జపే హోమే బాహ్యే వాభ్యంతరేఽపి వా ।
హవిశ్చ షడ్విధం దేయం శుద్ధం ముద్గాన్నమేవ చ ॥
పాయసం దధిసంమిశ్రం గౌడం చ మధునాప్లుతమ్ ।
ఏతేష్వనేకమేకం వా నానావ్యంజనసంయుతమ్ ॥
గుడఖండాన్వితం దద్యాన్మథితం దధి చోత్తమమ్ ।
భక్ష్యాణ్యపూపముఖ్యాని స్వాదుమంతి ఫలాని చ ॥
రక్తచందనపుష్పాఢ్యం పానీయం చాతిశీతలమ్ ।
మృదు ఏలారసాక్తం చ ఖండం పూగఫలస్య చ ॥
దలాని నాగవల్ల్యాశ్చ యుక్తాని ఖదిరాదిభిః ।
గౌరాణి స్వర్ణవర్ణాని విహితాని శివాని చ ।
శైలమేవ సితం చూర్ణం నాతిరూక్షం న దూషితమ్ ॥
కర్పూరం చాథ కంకోలం జాత్యాది చ నవం శుభమ్ ।
ఆలేపనం చందనం స్యాన్మూలకాష్ఠం రజోమయమ్ ॥
కస్తూరికా కుంకుమం చ రసో మృగమదాత్మకః ।
పుష్పాణి సురభీణ్యేవ పవిత్రాణి శుభాని చ ॥
నిర్గంధాన్యుగ్రగంధాని దూషితాన్యుషితాని చ ।
స్వయమేవావశీర్ణాని న దేయాని శివార్చనే ॥
వాసాంసి చ మృదూన్యేవ తపనీయవయాని చ ।
విద్యుద్వలయకల్పాని భూషణాని విశేషతః ॥

యోగము, ధ్యానము, జపము, హోమము, బాహ్యపూజ, ఆభ్యంతరపూజ అను కర్మలలో ఆరు విధముల హవిస్సును ఈయవలెను. పెసలను కలిపి ఉడికించిన శుద్ధమగు అన్నము, పెరుగును కలిపిన పాయసము, బెల్లముతో చేసిన హవిస్సు, తేనెతో తడుపబడిన తినుబండారము అను వాటిలో ఒకదానిని గాని, అనేకములను గాని వివిధములగు పచ్చళ్లను జత చేసి సమర్పించవలెను. బెల్లపు

ముక్కలను వేసి చిలికిన శ్రేష్ఠమగు పెరుగును, అప్పములు మొదలగు భక్ష్యములను, రుచిగానుండే పళ్లను, ఎర్రచందనముతో మరియు పుష్పములతోకూడి నిండుగా ప్రకాశించుచున్న మిక్కిలి చల్లని పానీయమును, ఏలకుల రసముతో తడిసి మెత్తగానుండే వక్కపొడిని, కవిరి మొదలగు వాటితో కూడిన తమలపాకులను ఈయవలెను. బంగారమువలే పచ్చని రంగు గల ఆకులు శాస్త్ర సమ్మతములు మరియు మంగళకరములు. శిలాజిత్తును, చెడిపోని సున్నమును కూడ ఈయవలెను. సున్నము మిక్కిలి పొడిగా నుండరాదు. కర్పూరమును, కంకోలమును, శుభకరములైన కొంగ్రొత్త జాజికాయలు మొదలగు వాటిని ఈయవలెను. మూలకాష్ఠపు పొడితో కూడిన చందనమును ఆలేపనము (శరీరమునకు రాసుకొనే చూర్ణము) కొరకు ఈయవలెను. కస్తూరిమృగముయొక్క నాభినుండి వచ్చిన సుగంధద్రవ్యముయొక్క సారమగు. కస్తూరిని, కుంకుమను, పరిమళభరితములు పవిత్రములు మంగళకరములు అగు పుష్పములను సమర్పించవలెను, సువాసన లేనివి, ఘాటైన వాసన గలవి, పాడైనవి, నిలవ ఉన్నవి మరియు వాటంతటఅవి రాలినవి అగు పుష్పములు శివపూజకు పనికి రావు. కోమలములగు వస్త్రములను మాత్రమే సమర్పించవలెను. మెరుపు తీగవలె ప్రకాశించే బంగరు ఆభరణములను విశేషముగా సమర్పించవలెను.

సర్వాణ్యేతాని కర్పూరనిర్యాసాగురుచందనైః ।
ఆధూపితాని పుష్పాఘైర్వాసితాని సమంతతః ॥
చందనాగురుకర్పూరకాష్ఠగుగ్గులు చూర్ణకైః ।
ఘృతేన మధునా చైవ సిద్ధో ధూపః ప్రశస్యతే ॥
కపిలాసంభవేనైవ ఘృతేనాతిసుగంధినా ।
నిత్యం ప్రదీపితా దీపాశ్శస్తాః కర్పూరసంయుతాః ॥
పంచగవ్యం చ మధురం పయో దధి ఘృతం తథా ।
కపిలాసంభవం శంభోరిష్టం స్నానే చ పానకే ॥
ఆసనాని చ భద్రాణి గజదంతమయాని చ ।
సువర్ణరత్నయుక్తాని చిత్రాణ్యాస్తరణాని చ ॥
మృదూపధానయుక్తాని సూక్ష్మతూలమయాని చ ।
ఉచ్చావచాని రమ్యాణి శయనాని సుఖాని చ ॥
నద్యాస్సముద్రగామిన్యా నదాద్వాంభస్సమాహృతమ్ ।
శీతం చ వస్త్రపూతం తద్విశిష్టం స్నానపానయోః ॥
ఛత్రం శశినిభం చారు ముక్తాదామవిరాజితమ్ ।
నవరత్నచితం దివ్యం హేమదండమనోహరమ్ ॥
చామరే చ సితే సూక్ష్మే చామీకరపరిష్కృతే ।
రాజహంసద్వయాకారే రత్నదండోపశోభితే ॥
దర్పణం చాపి సుస్నిగ్ధం దివ్యగంధానులేపనమ్ ।
సమంతా ద్రత్నసంఛన్నం ప్రగ్వరైశ్చాపి భూషితమ్ ॥

ఈ పదార్థములకు అన్నింటికీ కర్పూరము, గుగ్గిలము, అగరు మరియు చందనములతో ధూపమును వేసి, వాటి చుట్టూ పుష్పముల సమూహములను ఉంచి పరిమళభరితములుగా చేయవలెను, చందనము, అగరు, కర్పూరము, మూలకాషము, మరియు గుగ్గిలము అనువాటి పొడిని నేతితో మరియు తేనెతో కలిపి దానితో ధూపమును వేసినచో, అదీ ప్రశస్తముగా నుండును. కపిలగోవుయొక్క పాల నుండి పుట్టిన మిక్కిలి పరిమళభరితమైన నేయికి కర్పూరమును కలిపి దానితో మాత్రమే నిత్యము దీపములను పెట్టుట ప్రశస్తము. పంచగవ్యములు, తియ్యనీ పాలు, పెరుగు, కపిలగోవు పాలనుండి వచ్చిన నేయ్యి అనునవి శివునకు అభిషేకమునకు మరియు ఆచమనమునకు కూడ ప్రీతికరములైనవి. ఏనుగు దంతముతో చేసినవి, బంగారము మరియు రత్నములు గలవి అగు భద్రాసనములు, రంగురంగుల తివాచీలు, మెత్తని తలగడలు గలవీ, సున్నితమైన దూదితో తయారైనవి, మిక్కిలి విలువైనవి, సుఖకరమైనవి, సుందరమైనవి అగు శయ్యలు ప్రశస్తమైనవి. సముద్రములో కలిసే నదీ నుండి గాని, లేదా నదము నుండి గాని తెచ్చిన చల్లని వడగట్టిన నీరు స్నానమునకు మరియు త్రాగుటకు శ్రేష్ఠము. చంద్రుని బోలి సుందరముగా నున్నది, ముత్యాల హారములతో ప్రకాశించునది, తొమ్మిది రత్నములు పొదిగినది, బంగరు దండముతో మనోహరముగా నున్నది అగు దివ్యమైన గొడుగును, తెల్లనివి, నాజూకైనవీ, బంగారముతో చేసినవి, రాజహంసల జంటవలె శోభిల్లునవి, రత్నములు పొదిగిన దండములు గలవి అగు రెండు వింజామరలను, మిక్కిలి నునుపైనది, దివ్యగంధము యొక్క అనులేపనము గలది, అంతటా రత్నములు పొదిగినది, మంచి మాలలతో కూడ అలంకరించబడినది అగు అద్దమును కూడ సమర్పించవలెను.

గంభీరనినదశ్శంభో హంసకుందేందుసన్నిభః ।
ఆస్యపృష్ఠాదిదేశేషు రత్నచామీకరాచితః ॥
కాహలాని చ రమ్యాణి నానానాదకరాణి చ ।
సువర్ణనిర్మితాన్యేవ మౌక్తికాలంకృతాని చ ॥
భేరీమృదంగమురజతి మిచ్ఛపటహాదయః ।
సముద్రకల్పసన్నాదాః కల్పనీయాః ప్రయత్నతః ॥
భాండాన్యపి చ రమ్యాణి పత్రాణ్యపి చ కృత్స్నశః ।
తదాధారాణి సర్వాణి సౌవర్ణాన్యేవ సాధయేత్ ॥
ఆలయం చ మహేశస్య శివస్య పరమాత్మనః ।
రాజావసథవత్కల్ప్యం శిల్పశాస్త్రోక్తలక్షణమ్ ॥
ఉచ్చ ప్రాకారసంభిన్నం భూధరాకారగోపురమ్ ।
అనేకరత్నసంఛన్నం హేమద్వారకపాటకమ్ ॥
తప్తజాంబూనదమయం రత్నస్తంభశతావృతమ్ ।
ముక్తా దామవితానాఢ్యం విద్రుమద్వారతోరణమ్ ॥

చామీకరమయైర్దివ్యైర్ముకుటైః కుంభలక్షణైః ।

అలంకృతశిరో భాగమస్త్ర రాజేన చిహ్నితమ్ ॥

రాజన్యార్హనివాసైశ్చ రాజవీథ్యాదిశోభితైః ।

ప్రోచ్ఛ్రితప్రాంశుశిఖరైః ప్రాసాదైశ్చ సమంతతః ॥

ఆస్థానస్థానవర్యైశ్చ స్థితైర్దిక్షు విదిక్షు చ ।

అత్యంతాలంకృతప్రాంతమంతరావరణైరివ ॥

గంభీరమగు ధ్వని గలది, హంసను మల్లెపువ్వును చంద్రుని పోలియున్నది, ముఖము వెనుకభాగము మొదలగు స్థానములయందు రత్నములతో మరియు బంగారముతో అలంకరింపబడినది అగు శంఖము సమర్పింప బడవలెను. సుందరమైనవి, అనేకములగు నాదములను చేయునవి, బంగారముతో నిర్మించబడినవి, ముత్యములతో అలంకరించ బడినవి అగు బాకాలను, భేరీలు, మద్దెలలు, డోళ్లు, తిమిచ్ఛములు, తప్పెటలు మొదలగు సముద్రధ్వనిని బోలిన చక్కని ధ్వనిని చేసే వాద్యములను ప్రయత్న పూర్వకముగా ఏర్పాటు చేయవలెను. పూజకు ఉపయోగించే భాండములు, పాత్రలు, వాటి ఆధారములు అన్నియు బంగారముతో చేసినవై ఉండవలెను. మహేశ్వరుడగు శివపరమాత్మ యొక్క ఆలయము శిల్పశాస్త్రములో చెప్పిన లక్షణములు కలదియై రాజు యొక్క ప్రాసాదమును పోలియుండవలెను. ఎత్తైన ప్రాకారములతో కూడియున్నది, పర్వతమును పోలిన గోపురము గలది, అనేకములగు రత్నములు పొదిగినది, బంగారముతో చేయబడిన ద్వారములు మరియు తలుపులు గలది, పుటము పెట్టిన బంగారముతో నిండియున్నది, రత్నములు పొదిగిన వంద స్తంభములు గలది, ముత్యాల హారములతో కూడిన వితానము (చందువ) తో గొప్పగా ప్రకాశించునది, పగడములతో చేసిన ది, బంగారముతో చేసిన కుండ ఆకారము గల కిరీటములతో అలంకరింపబడిన శిఖరము గలది, అస్త్రములలో రాజగు త్రిశూలము చిహ్నముగా గల శిఖరము గలది, రాజులు నివసించుటకు తగినవి, రాజమార్గములు మొదలగు వాటితో ప్రకాశించునవి, మిక్కిలి ఎత్తైన పొడుగాటి శిఖరములు గలవి అగు ప్రాసాదములతో మరియు గొప్ప ఆస్థానప్రదేశములతో నాలుదిక్కులు మాత్రమే గాక మూలలు కూడ అంతటా నిండి యున్నది, లోపలి ఆవరణములతో మరింత అలంకరింపబడిన ప్రాంతములు గలది అగు ఆలయమును నిర్మించవలెను.

ఉత్తమస్త్రీ సహస్రైశ్చ నృత్య గీతవిశారదైః ।

వేణువీణా విదగ్ధైశ్చ పురుషైర్బహుభిర్వృతమ్ ॥

రక్షితం రక్షిభిర్వీరైర్గజవాజిరథాన్వితైః ।

అనేక పుష్పవాటీభిరనేకైశ్చ సరోవరైః ॥

దీర్ఘికాభిరనేకాభిర్దిగ్విదిక్షు విరాజితమ్ ।

వేదవేదాంత తత్త్వజ్ఞైశ్శివశాస్త్ర పరాయణైః ॥

శివా శ్రమరతైర్భక్తైశ్శివశాస్త్రో క్తలక్షణైః ।

శాంతైస్స్మితముఖైస్స్ఫీ తైస్సదాచారపరాయణైః ॥

శైవైర్మాహేశ్వరైశ్చైవ శ్రీమద్భి స్సేవితం ద్విజైః ।
ఏవమంతర్బహిర్వాథ యథాశక్తి వినిర్మితైః ॥
స్థానే శిలామయే దాంతే దారవే చేష్టకామయే ।
కేవలం మృన్మయే వాపి పుణ్యారణ్యేఽథవా గిరౌ ॥
నద్యాం దేవాలయేఽన్యత్ర దేశే వాథ గృహే శుభే ।
ఆఢ్యో వాథ దరిద్రో వా స్వకాం శక్తిమవంచయన్ ।
ద్రవ్యైర్న్యాయార్జితైరేవ భక్త్యా దేవం సమర్చయేత్ ॥
అథాన్యాయార్జితైశ్చాపి భక్త్యా చేచ్ఛివమర్చయేత్ ।
న తస్య ప్రత్యవాయోఽస్తి భావవశ్యో యతః ప్రభుః ॥
న్యాయార్జి తైరపి ద్రవ్యైరభక్త్యా పూజయేద్యది ।
న తత్ఫలమవాప్నోతి భక్తిరేవాత్ర కారణమ్ ॥
భక్త్యా విత్తానుసారేణ శివముద్దిశ్య యత్కృతమ్ ।
అల్పే మహతి వా తుల్యం ఫలమాఢ్యదరిద్రయోః ॥

వేలాది ఉత్తమస్త్రీలతో, నాట్యమునందు మరియు గానమునందు నిష్ణాతులు మరియు వేణువాదనమునందు వీణావాదనమునందు పండితులు అగు అనేకులగు పురుషులతో కూడియున్నది, ఏనుగులు గుర్రములు మొదలగు వాటితో గూడిన వీరులగు రక్షకభటులచే రక్షించబడినది, నాలుగు దిక్కులలో మాత్రమే గాక అవాంతరదిక్కుల యందు కూడ అనేకములగు పుష్పవాటికలతో సరస్సులతో మరియు దిగుడుబావులతో ప్రకాశించునది; వేదవేదాంతముల సారమునెరింగినవారు, శివశాస్త్రమునందు నిష్ఠ గలవారు, శివాశ్రమమునందు ప్రీతి గలవారు, భక్తులు, శివశాస్త్రమునందు చెప్పబడిన లక్షణములు గలవారు, చిరునగవుతో కూడిన మోము గలవారు, సంతోషము గలవారు, సదాచారమునందు శ్రద్ధ గలవారు , శోభాయుక్తులు అగు శైవులచే మాహేశ్వరులచే మరియు బ్రాహ్మణులచే సేవించబడినది, ఈ విధముగా లోపల మరియు బయట యథాశక్తిగా నిర్మించబడిన భవనములతో కూడినది అగు శివాలయమును నిర్మించవలెను. రాతినేలపై దంతముతో గాని, చెక్కతో గానీ, ఇటుకలతో గాని, లేదా కేవలము మట్టితో గాని దేవాలయమును పవిత్రమగు అరణ్యమునందు గాని, పర్వతమునందు గాని, నదీతీరమునందు గాని నిర్మించవలెను. దేవాలయమునందు గాని మరియొక స్థానమునందు గానీ, లేదా శుభకరమగు గృహమునందు గాని శివుని ఆరాధించవలెను. సాధకుడు ధనవంతుడైనా, బీదవాడైనా, తన శక్తివంచన లేకుండగా న్యాయముగా సంపాదించిన సొమ్ముతో మాత్రమే భక్తిపూర్వకముగా శివుని చక్కగా పూజించవలెను. సాధకుడు అన్యాయముతో సంపాదించిన ధనముతోనైననూ శివుని భక్తితో ఆరాధించినచో, వానికి ప్రత్యవాయము లేదు. ఏలయనగా, ఆ ప్రభుడు భక్తికి వశుడగును. సాధకుడు న్యాయముగా ఆర్జించిన ధనముతో పూజించిననూ భక్తి లేనిచో, ఆ పూజయొక్క ఫలము ఆతనికి దక్కదు. పూజాఫలము లభించుటలో ప్రముఖకారణము భక్తి మాత్రమే. సాధకుడు ధనవంతుడైనా, దరిద్రుడైనా, పూజ

చిన్నదైనా, పెద్దది అయినా, తన ఆర్థికమగు శక్తిని అనుసరించి శివుని ఉద్దేశించి భక్తితో చేసినచో, దానికి ఫలము సమానము.

భక్త్యా ప్రచోదితః కుర్యాదల్పవిత్తోపి మానవః ।

మహావిభవసారోపి న కుర్యాద్భక్తివర్జితః ॥

సర్వస్వమపి యో దద్యాచ్ఛివే భక్తివివర్జితః ।

న తేన ఫలభాక్ స స్యాద్భక్తిరేవాత్ర కారణమ్ ॥

న తత్తపోభిరత్యుగ్రైర్న చ సర్వైర్మహామఖైః ।

గచ్ఛేచ్ఛివపురం దివ్యం ముక్త్వా భక్తిం శివాత్మికామ్ ॥

గుహ్యా ద్గుహ్యతరం కృష్ణ సర్వత్ర పరమేశ్వరే ।

శివే భక్తిర్న సందేహస్తయా భక్తో విముచ్యతే ॥

శివమంత్రజపో ధ్యానం హోమో యజ్ఞస్తపః శ్రుతమ్ ।

దానమధ్యయనం సర్వే భావార్థం నాత్ర సంశయః ॥

భావహీనో నరస్సర్వం కృత్వాపి న విముచ్యతే ।

భావయుక్తః పునస్సర్వమకృత్వాపి విముచ్యతే ॥

చాంద్రాయణసహస్రైశ్చ ప్రాజాపత్య శతైస్తథా ।

మాసోపవాసైశ్చాన్యైశ్చ శివభక్తస్య కిం పునః ॥

అభక్తా మానవాశ్చాస్మింల్లోకే గిరిగుహాసు చ ।

తపంతి చాల్పభోగార్థం భక్తో భావేన ముచ్యతే ॥

సాత్త్వికం ముక్తిదం కర్మ సత్త్వే వై యోగినః స్థితాః ।

రాజసం సిద్ధిదం కుర్యుః కర్మిణో రజసావృతాః ॥

అసురా రాక్షసాశ్చైవ తమోగుణ సమన్వితాః ।

ఐహికార్థం యజంతీశం నరాశ్చాన్యేఽపి తాదృశాః ॥

మానవుడు తక్కువ ధనము గలవాడే అయినానూ, భక్తిచే ప్రేరేపించబడిన వాడై పూజను చేయవలెను. గొప్ప సంపదయొక్క సారము గల మానవుడైననూ భక్తి లేనివాడైనచో, పూజను చేయుటకు అర్హుడు కాడు. ఎవడైతే భక్తి లేనివాడై శివునకు సర్వస్వమును సమర్పించునో, వానికి దాని ఫలము లభించదు. కర్మఫలవిషయములో భక్తి మాత్రమే ప్రధానకారణమగుచున్నది. మానవుడు మిక్కిలి తీవ్రమగు తపస్సులచేత గాని, గొప్ప యజ్ఞములనన్నింటినీ చేయుట చేతగాని, ఆ దివ్యమగు శివపురమును పొందలేడు. శివునియందు భక్తి వలన మాత్రమే మానవునకు అది లభించును. ఓ శ్రీకృష్ణా! పరమేశ్వరుడగు శివునకు సంబంధించిన విషయములన్నింటిలో భక్తి సర్వశ్రేష్ఠమనుటలో సందేహము లేదు. భక్తుడు భక్తిచే మోక్షమును పొందును. ఇది పరమరహస్యము. శివమంత్రమును జపించుట, ధ్యానము, హోమము, యజ్ఞము, తపస్సు, వేదవిజ్ఞానము, దానము, అధ్యయనము అనే ఈ సర్వము అంతఃకరణశుద్ధి మరియు భక్తి కొరకు మాత్రమే. ఈ విషయములో సందేహము లేదు. అంతఃకరణశుద్ధి లేని మానవుడు సర్వకర్మలను చేసిననూ మోక్షమును పొందలేడు.

భక్తి గల మానవుడు దేనినీ చేయకపోయిననూ మోక్షమును పొందును. శివభక్తునకు వేయి చాంద్రాయణవ్రతములతో గానీ, వంద ప్రాజాపత్య క్రతువులతో గానీ, మాసము రోజుల ఉపవాసములతో గాని, ఇతర వ్రతములతో గాని, ఏమి ప్రయోజనము? ఈ లోకములో భక్తి లేని మానవులు అల్పభోగముల కొరకై పర్వతగుహలలో తపస్సును చేయుచున్నారు. భక్తుడు భక్తి భావముచేతనే మోక్షమును పొందును. సాత్త్విక కర్మ మోక్షమునిచ్చును. యోగులు సత్త్వగుణ ప్రధానులై యుందురు. రజోగుణముచే కప్పి వేయబడిన బుద్ధి గల కర్మఠులు సిద్ధులను ఇచ్చే రాజస కర్మను చేయుదురు. తమోగుణముతో నిండియుండే అసురులు (భోగలాలసులు) మరియు రాక్షసులు (క్రూరచరితులు) ఇహలోకసుఖముల కొరకై ఈశ్వరుని పూజించెదరు. సామాన్యులగు మానవులు కూడ అట్టి వారే.

తామసం రాజసం వాపి సాత్త్వికం భావమేవ చ ।
ఆశ్రిత్య భక్త్యా పూజాద్యం కుర్వన్ భద్రం సమశ్నుతే ॥
యతః పాపార్ణవాత్త్రాతుం భక్తిర్నౌరివ నిర్మితా ।
తస్మాద్భక్త్యుపపన్నస్య రజసా తమసా చ కిమ్ ॥
అంత్యజో వాధమో వాపి మూర్ఖో వా పతితోఽపి వా ।
శివం ప్రపన్నశ్చేత్కృష్ణ పూజ్యస్సర్వసురాసురైః ॥
తస్మాత్సర్వ ప్రయత్నేన భక్త్యైవ శివమర్చయేత్ ।
అభక్తానాం క్వచిదపి ఫలం నాస్తి యతస్తతః ॥
వక్ష్యామ్యతిరహస్యం తే శృణు కృష్ణ వచో మమ ।
వేదైశ్శాస్త్రైర్వేదవిద్భిర్విచార్య సువినిశ్చితమ్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే
శివభక్తిమహిమవర్ణనం నామ పంచవింశోఽ ధ్యాయః ॥

తామసము గాని, రాజసము గాని, సాత్త్వికము గాని అగు మనో భావము◌నాశ్రయించి పూజ మొదలగు వాటిని భక్తితో చేయు మానవుడు మంగళమును పొందును. పాపము అనే సముద్రమును దాటుటకు భక్తి నౌకవలె నిర్మించబడినది. కావున, భక్తి గలవానికి రజస్త మోగుణములతో పని యేమి? ఓ కృష్ణా! అంత్యజుడు గాని, అధముడు గాని, మూర్ఖుడు గాని, పతితుడే అయినా గాని, శివుని శరణు పొందినచో, అట్టివాడు సర్వదేవతలకు మరియు రాక్షసులకు పూజ్యుడు అగును. కావున, సకలప్రయత్నమును చేసి భక్తితో శివుని పూజించవలెను. ఏలయనగా, భక్తి లేనివారికి ఏ కాలమునందైనూ ఫలము లభించదు. ఓ శ్రీకృష్ణా! నీకు మిక్కిలి రహస్యము, వేదవేత్తలు వేదశాస్త్రములను నిష్కర్ష చేసి చెప్పినది అగు వచనమును చెప్పెదను. వినుము.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శివభక్తిమహిమను వర్ణించే ఇరువది అయిదవ అధ్యాయము ముగిసినది.

26 - రాజప్రాసాదములో శివుని పూజించే విధానము

ఉపమన్యురువాచః

బ్రహ్మఘ్నో వా సురాపో వా స్తేయీ వా గురుతల్పగః ।
మాతృహా పితృహా వాపి వీరహా భ్రూణహాపి వా ॥
సంపూజ్యామంత్రకం భక్త్యా శివం పరమకారణమ్ ।
తైస్తైః పాపైః ప్రముచ్యేత వర్షైర్ద్వాదశభిః క్రమాత్ ॥
తస్మాత్సర్వప్రయత్నేన పతితోఽపి యజేచ్ఛివమ్ ।
భక్తశ్చేన్నాపరః కశ్చిద్భిక్షాహారో జితేంద్రియః ॥
కృత్వాపి సుమహత్పాపం భక్త్యా పంచాక్షరేణ తు ।
పూజయేద్యది దేవేశం తస్మాత్పాపాత్ప్రముచ్యతే ॥
అబ్భక్షా వాయుభక్షాశ్చ యే చాన్యే వ్రతకర్శితాః ।
తేషామేతైర్వ్రతైర్నాస్తి శివలోకసమాగమః ॥
భక్త్యా పంచాక్షరేణైవ యశ్శివం సకృదర్చయేత్ ।
సోపి గచ్ఛేచ్ఛివస్థానం శివమంత్రస్య గౌరవాత్ ॥
తస్మాత్తపాంసి యజ్ఞాశ్చ సర్వే సర్వస్వదక్షిణాః ।
శివమూర్త్యర్చనస్యైతే కోట్యంశేనాపి నో సమాః ॥
బద్ధో వాప్యథ ముక్తో వా పశ్చాత్పంచాక్షరేణ చేత్ ।
పూజయన్ముచ్యతే భక్తో నాత్ర కార్యా విచారణా ॥
అరుద్రో వా సరుద్రో వా సూక్తేన శివమర్చయేత్ ।
యస్సకృత్పతితో వాపి మూఢో వా ముచ్యతే నరః ॥
షడక్షరేణ వా దేవం సూక్తమంత్రేణ పూజయేత్ ।
శివభక్తో జితక్రోధో హ్యలబ్ధో లబ్ధ ఏవ చ ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను-

బ్రహ్మహత్యను చేసినవాడు గాని, మద్యపానమును చేసినవాడు గాని, చోరీని చేసిన వాడుగాని, గురుభార్యాసంగమమును చేసినవాడు గాని, తల్లిదండ్రులను హింసించినవాడు గానీ, వీరపురుషుని అన్యాయముగా సంహరించినవాడు గాని, శిశుహంతకుడు గాని, సర్వకారణకారణుడగు శివుని, మంత్రము లేకున్ననూ, పన్నెండు సంవత్సరములు వరుసగా భక్తితో చక్కగా పూజించినచో, అయా పాపములనుండి విముక్తుడగును. కావున, పతితుడు కూడా సర్వప్రయత్నమును చేసి, భిక్షాహారమును భుజిస్తూ ఇంద్రియములను జయించి శివుని పూజించవలెను. భక్తుడు మాత్రమే ఇట్లు చేయగలడు. భక్తుడు కానివాడు ఇట్లు చేయలేడు మహాపాపమును చేసిన మానవుడైననూ పంచాక్షరమంత్రముతో భక్తి పూర్వకముగా దేవదేవుడగు శివుని పూజించినచో, ఆ పాపమునుండి

విముక్తుడగును. నీటిని మాత్రమే త్రాగి, లేదా వాయువును మాత్రమే భుజించి తపస్సు చేయువారు, ఈ విధమగు వ్రతములచే శరీరములను కృశింపజేయు ఇతరులు ఈ వ్రతములచే శివలోకమును పొందలేరు. ఎవడైతే భక్తితో పంచాక్షరమంత్రమును జపించి ఒక్కసారి శివుని పూజించునో, వాడు కూడ శివమంత్రముయొక్క మహిమచే శివస్థానమును పొందును. కావున, తపస్సులు, సర్వసంపదను దక్షిణగా ఇచ్చే అన్ని యజ్ఞములు కూడ శివమూర్తియొక్క పూజలోని కోటి వంతుతో నైననూ సమానము కావు. బద్ధుడు గాని, ముక్తుడు గాని పంచాక్షరమంత్రముతో పూజించు భక్తుడు ముక్తుడగుననుటలో సందేహము లేదు. రుద్ర సూక్తమును ఉపదేశము పొందినవాడు గాని, పొందనీ వాడు గాని, పతితుడు గాని, మూర్ఖుడు గాని, ఏ మానవుడైతే ఒక్కసారి రుద్రసూక్తముతో శివుని పూజించునో, వాడు ముక్తిని పొందును, శివభక్తుడు మంత్రోపదేశమును పొందినా, పొందకపోయినా, కోపమును జయించి, శివుని ఆరు అక్షరముల మంత్రముతో గాని, రుద్రసూక్తముతో గాని పూజించవలెను.

అలబ్ధాల్లబ్ధ ఏవాత్ర విశిస్టో నాత్ర సంశయః ।
స బ్రహ్మాంగేన వా తేన సహంసేన విముచ్యతే ॥
తస్మాన్నిత్యం శివం భక్త్యా సూక్తమంత్రేణ పూజయేత్ ।
ఏకకాలం ద్వికాలం వా త్రికాలం నిత్యమేవ వా ॥
యేఽర్చయంతి మహాదేవం విజ్ఞేయాస్తే మహేశ్వరాః ।
జ్ఞానేనాత్మ సహాయేన నార్చితో భగవాన్ శివః ॥
స చిరం సంసరత్యస్మిన్ సంసారే దుఃఖసాగరే ।
దుర్లభం ప్రాప్య మానుష్యం మూఢో నార్చయతే శివమ్ ॥
నిష్ఫలం తస్య తజ్జన్మ మోక్షాయ న భవేద్యతః ।
దుర్లభం ప్రాప్య మానుష్యం యేఽర్చయంతే పినాకినమ్ ॥
తేషాం హి సఫలం జన్మ కృతార్థాస్తే నరోత్తమాః ।
భవభక్తిపరా యే చ భవప్రణత చేతసః ॥
భవసంస్మరణోద్యుక్తా న తే దుఃఖస్య భాగినః ।
భవనాని మనోజ్ఞాని విభ్రమాభరణాః స్త్రియః ॥
ధనం చాతృప్తిపర్యంతం శివపూజావిధేః ఫలమ్ ।
యే వాంఛంతి మహాభోగాన్ రాజ్యం చ త్రిదశాలయే ॥
తే వాంఛంతి సదా కాలం హరస్య చరణాంబుజమ్ ।
సౌభాగ్యం కాంతిమద్రూపం సత్త్వం త్యాగార్ద్రభావతా ॥
శౌర్యం వై జగతి ఖ్యాతిశ్శివామర్చయతో భవేత్ ।
తస్మాత్సర్వం పరిత్యజ్య శివైకాహితమానసః ॥
శివపూజావిధిం కుర్యాద్యదీచ్ఛేచ్ఛివమాత్మనః ।
త్వరితం జీవితం యాతి త్వరితం యాతి యౌవనమ్ ॥

మంత్రోపదేశమును పొందకపోవుటకంటె పొందుటయే శ్రేష్ఠమనుటలో సందేహము లేదు. హంసమంత్రముతో కూడినది, వేదమునకు అంగమైనది అగు శివమంత్రముయొక్క ప్రభావముచే సాధకుడు ముక్తిని పొందును. కావున, ప్రతి దినము ఒకసారి, రెండు సార్లు, మూడు సార్లు లేదా నిరంతరముగా శివుని భక్తితో రుద్రసూక్తమును పఠిస్తూ పూజించవలెను. మహాదేవుని అర్చించువారు మహేశ్వరస్వరూపులేనని తెలియవలెను. ఎవడైతే అంతఃకరణమును శుద్ధిచేసి తనకు సహాయపడే జ్ఞానమును పొంది శివభగవానుని పూజించడో, అట్టి వ్యక్తి దుఃఖసముద్రమనదగిన ఈ సంసారములో చిరకాలము తిరుగాడును. మూర్ఖుడగు ఏ మానవుడు దుర్లభమగు మానవజన్మను పొందియు శివుని పూజించడో, మోక్షమునకు సహాయపడని వాని ఆ జన్మ వ్యర్థము. ఎవరైతే దుర్లభమగు మనుష్య జన్మను పొంది, పినాకధారియగు శివుని పూజించేదరో, కృతార్థులగు అట్టి మానవ శ్రేష్ఠుల జన్మ సఫలము. ఎవరైతే శివభక్తిపరాయణులో, శివునియందు వినయభావముతో నిండిన మనస్సును కలిగియుందురో, శివుని ధ్యానించుటకు సంసిద్ధముగా నుండే మనస్సును కలిగియుందురో, వారు దుఃఖమును పొందరు. సుందరమగు భవనములు, హావభావములే ఆభరణములుగా గల స్త్రీలు, తృప్తి కలిగే వరకు ధనము అనునవి శివుని పూజించుట వలన లభించే ఫలములు. ఎవరైతే దేవలోకములో గొప్ప భోగములను, రాజ్యమును కోరుకొనెదరో, వారు సర్వకాలములలో శివుని పాదపద్మములను కోరెదరు. సౌభాగ్యము, ప్రకాశించే రూపము, బలము, త్యాగము, దయ, శౌర్యము, కీర్తి అనునవి ఈ జగత్తులో శివుని పూజించువానికి కలుగును. కావున, తమకు మంగళము కావాలని కోరే జనులు సర్వమును విడిచి పెట్టి, శివునియందు మాత్రమే ఏకాగ్రము చేయబడిన మనస్సు గలవారై శివుని పూజను నిర్వర్తించవలెను. జీవితము తొందరగా గడిచి పోవును. యౌవనము శీఘ్రముగా కరిగిపోవును.

త్వరితం వ్యాధిరభ్యేతి తస్మాత్పూజ్యః పినాకధృక్ ।

యావన్నాయాతి మరణం యావన్నా క్రమతే జరా ॥

యావన్నేంద్రియవైకల్యం తావత్పూజయ శంకరమ్ ।

న శివార్చనతుల్యోఽస్తి ధర్మోఽన్యో భువనత్రయే ॥

ఇతి విజ్ఞాయ యత్నేన పూజనీయస్సదాశివః ।

ద్వారయాగం జవనికాం పరివారబలి క్రియామ్ ॥

నిత్యోత్సవం చ కుర్వీత ప్రాసాదే యది పూజయేత్ ।

హవిర్నివేదనాదూర్ధ్వం స్వయం చానుచరోఽపి వా ॥

ప్రాసాదపరివారేభ్యో బలిం దద్యాద్యథాక్రమమ్ ।

నిర్గమ్య సహ వాదిత్రైస్తదాశాభిముఖః స్థితః ॥

పుష్పం ధూపం చ దీపం చ దద్యాదన్నం జలైస్సహ ।

తతో ధ్యాయన్మహాపీఠే తిష్ఠన్ బలిముదఙ్ముఖః ॥

తతో నివేదితం దేవే యత్తదన్నాదికం పురా ।

తత్సర్వం సావ శేషం వో చండాయ వినివేదయేత్ ॥

వ్యాధి తొందరగా రావచ్చును. కావున, పినాకధారియగు శివుని పూజించవలెను. మరణము వచ్చే లోపులో, ముసలితనము ఆక్రమించే లోపులో, ఇంద్రియముల పటుత్వము తగ్గే లోపులో శంకరుని పూజించుము. ముల్లోకములలో శివార్చనతో సమానమగు ధర్మము మరియొకటి లేదు. ఈ సత్యమును తెలుసుకొని సదాశివుని ప్రయత్నపూర్వకముగా పూజించవలెను. శివుని రాజప్రాసాదములో పూజించే పక్షములో ద్వారయాగము, తెర లోపల పూజ , శివపరివారమునకు ఆహారమును ఇచ్చే క్రియ మరియు నిత్యోత్సవము అను కర్మలను కూడ చేయవలెను. హవిస్సును నివేదన చేసిన తరువాత పూజను చేసిన వ్యక్తి స్వయముగా గాని, లేదా అతని అనుచరుడు గాని, ప్రాసాదములోని పరిచారకుల కుటుంబములకు వరుసను అతిక్రమించకుండగా ఆహారమునీయవలెను. మేళతాళములతో బయటకు వచ్చి, శివుని దిక్కు (ఉత్తరము) వైపునకు తిరిగి నిలబడి, పుష్పమును, ధూపమును, దీపమును, నీటితో సహా అన్నమును సమర్పించవలెను. తరువాత మహాపీఠమునందు ఉత్తరముఖముగా నిలబడి ధ్యానిస్తూ ఆహారమును సమర్పించవలెను. ముందుగా శివునకు ఏయే అన్నము మొదలగు పదార్థములు నివేదన చేయబడినవో, వాటిని అన్నింటిని గాని, లేదా మిగిలిన పదార్థములను గాని తరువాత చండీశ్వరునకు నివేదించవలెను.

హుత్వా చ విధివత్పశ్చాత్పూజాశేషం సమాపయేత్ ।
కృత్వా ప్రయోగం విధి వద్యావన్మంత్రజపం తతః ॥
నిత్యోత్సవం ప్రకుర్వీత యథోక్తం శివశాసనే ।
విపులే తైజసే పాత్రే రక్తపద్మోపశోభితే ॥
అస్త్రం పాశుపతం దివ్యం తత్రావాహ్య సమర్చయేత్ ।
శిరస్యారోప్య తత్పాత్రం ద్విజస్యాలంకృతస్య చ ॥
న్యస్తాస్త్ర వపుషా తేన దీప్తయష్టిధరస్య చ ।
ప్రాసాదపరివారేభ్యో బహిర్మంగలనిస్స్వనైః ॥
నృత్యగేయాదిభిశ్చైవ సహ దీపధ్వజాదిభిః ।
ప్రదక్షిణత్రయం కృత్వా న ద్రుతం చావిలంబితమ్ ॥
మహాపీఠం సమావృత్య త్రిః ప్రదక్షిణయోగతః ।
పునః ప్రవిష్టో ద్వారస్థో యజమానః కృతాంజలిః ।
ఆదాయాభ్యంతరం నీత్వా హ్యస్త్రముద్వాసయేత్తతః ॥
ప్రదక్షిణాదికం కృత్వా యథాపూర్వోదితం క్రమాత్ ।
ఆదాయ చాష్టపుష్పాణి పూజామథ సమాపయేత్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే ప్రాసాదే
శివపూజా విధివర్ణనం నామ షడ్వింశోఽ ధ్యాయః ॥

తరువాత యథావిధిగా హోమమును చేసి, మిగిలిన పూజను పూర్తి చేయవలెను. తరువాత యథావిధిగా మంత్రజపము వరకు పూజా ప్రయోగమును చేసి, శివశాస్త్రములో చెప్పిన విధముగా నిత్యోత్సవమును చేయవలెను. విశాలమైనది, ఎర్రని పద్మముతో శోభిల్లునది అగు బంగరు పాత్రలో దివ్యమగు పాశుపతాస్త్రమును ఆవాహన చేసి, చక్కగా పూజించవలెను. అలంకరించుకొని, మండే కాగడాను పట్టుకున్న ఒక బ్రాహ్మణుని తలపై ఆ అస్త్రపాత్రను పెట్టవలెను. అపుడు ప్రాసాదములో పరివారముతో సహా వారందరు మేళతాళములతో, నాట్యములను చేయుచూ, పాటలు పాడుతూ, దీపములు, పతాకలు మొదలగు వాటిని పట్టుకొని బయటకు వచ్చి, కంగారు పడకుండగా సావధానముగా ప్రాసాదమునకు మూడు ప్రదక్షిణములను చేసి, మహాపీఠమునకు మూడుసార్లు ప్రదక్షిణమును చేసి, మరల భవనము లోనికి ప్రవేశించ వలెను. యజమానుడు చేతులను జోడించి ద్వారము వద్ద నిలబడి లోపలికి ఆ పాత్రను తీసుకొని మరల తీసుకువెళ్లి, తరువాత అస్త్రమునకు ఉద్వాసన చెప్పవలెను. తరువాత ప్రదక్షిణము మొదలగు వాటిని పూర్వము చెప్పిన విధముగనే క్రమము తప్పకుండగా చేసి, ఎనిమిది పుష్పములను తీసుకొని సమర్పించి పూజను ముగించవలెను.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో రాజప్రాసాదమునందు శివపూజను చేసే విధిని వర్ణించే ఇరువది ఆరవ అధ్యాయము ముగిసినది.

27 – అగ్ని కార్యము

ఉపమన్యురువాచః

అథాగ్నికార్యం వక్ష్యామి కుండే వా స్థండిలేఽపి వా ।
వేద్యాం వా హ్యాయసే పాత్రే మృన్మయే వా నవే శుభే ॥
ఆధాయాగ్నిం విధానేన సంస్కృత్య చ తతః పరమ్ ।
తత్రారాధ్య మహాదేవం హోమకర్మ సమాచరేత్ ॥
కుండం ద్విహస్తమానం వా హస్తమాత్రమథాపి వా ।
వృత్తం వా చతురస్రం వా కుర్యాద్వేదిం చ మండలమ్ ॥
కుండం విస్తారవన్నిమ్నం తన్మధ్యేఽష్టదలాంబుజమ్ ।
చతురంగులముత్సేధం తస్య ద్వ్యంగులమేవ వా ॥
వితస్తిద్విగుణోన్నత్యా నాభిమంతః ప్రచక్షతే ।
మధ్యం చ మధ్యమాంగుల్యా మధ్య మోత్తమపర్వణోః ॥
అంగులైః కథ్యతే సద్భిశ్చతుర్వింశతిభిః కరః ।
మేఖలానాం త్రయం వాపి ద్వయమేకమథాపి వా ॥
యథాశోభం ప్రకుర్వీత శ్లక్ష్ణమిష్టం మృదా స్థిరమ్ ।
అశ్వత్థపత్రవద్యోనిం గజాధరవదేవ వా ॥
మేఖలామధ్యతః కుర్యాత్పశ్చిమే దక్షిణేఽపి వా ।
శోభనామగ్నితః కించిన్నిమ్నాామున్నీలికాం శనైః ॥
అగ్రేణ కుండాభిముఖీం కించిదుత్సృజ్య మేఖలామ్ ।
నోత్సేధనియమో వేద్యాస్సా మార్ద్రీ వాథ సైకతీ ॥
మండలం గోశకృత్తోయైర్మానం పాత్రస్య నోదితమ్ ।
కుండం చ మృన్మయం వేదిమాలిపేద్గోమయాంబునా ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను –

ఇపుడు అగ్ని కార్యమును గురించి చెప్పెదను. కుండమునందు గాని, ఎత్తైన నేలపై గాని, వేదిపై గాని, శుభకరమగు కొంగొత్త మట్టిపాత్రయందు గాని అగ్నిని యథావిధిగా ఉంచి తరువాత సంస్కారములను చేసి, దానియందు మహాదేవుని ఆరాధించి హోమకర్మను చేయవలెను. కుండము ఒక చేయి లేక రెండు చేతుల పరిమాణమును కలిగి ఉండవలెను. వేది వృత్తాకారముగా గాని, చతురస్రాకారముగా గానీ ఉండవలెను. మండలమును కూడ నిర్మించవలెను, కుండము విశాలముగా లోతుగా నుండవలెను. దాని మధ్యలో నాలుగు, లేక రెండు అంగుళముల ఎత్తు గల ఎనిమిది దళముల పద్మమును నిర్మించవలెను. కుండమునకు లోపల రెండు జానల ఎత్తులో నాభి గలదని మహర్షులు చెప్పుచున్నారు. మధ్య వ్రేలియొక్క మధ్య మరియు పై పర్వల మధ్యగల పొడవుతో సమానమైన మధ్య భాగము కుండమునకు ఉండును. ఇరువై నాలుగు అంగుళములు ఒక కరము అనే మానమును సత్పురుషులు చెప్పుచున్నారు.

కుండమునకు మూడు, లేక రెండు, లేక ఒక మేఖల (మొలత్రాడు) ఉండవలెను, శోభతో కూడియున్నది, సన్ననిది, మనోహరమైనది, స్థిరమైనది మరియు రావి ఆకును గాని ఏనుగుయొక్క క్రింది పెదవిని గాని పోలియున్నది అగు యోనిని మట్టితో చేయవలెను. కుండమునకు పశ్చిమము నందు గాని, దక్షిణమునందు గాని మేఖలకు మధ్యలో అగ్ని వలన శోభించేది, కొంచెము లోతైనది, స్వల్పముగా తెరిచియున్నది, అగ్రభాగము కుండమునకు అభిముఖముగా గలది, మేఖలను కొంచెము విడిచి ఉండునది అగు యోనిని నిర్మించవలెను. వేది యొక్క ఎత్తు విషయములో నియమము ఏదియూ లేదు. వేదిని మట్టితో గాని, ఇసుకతో గాని చేయవలెను. మండలమును గోమయముతో నీటిని కలిపి చేయవలెను. పాత్రకు పరిమాణము చెప్పబడలేదు. కుండమును, మట్టితో చేసిన వేదిని కూడ గోమయముతో నీటిని కలిపి అలకవలెను.

ప్రక్షాల్య తాపయేత్పాత్రం ప్రోక్షయేదన్య దంభసా ।
స్వసూత్రోక్తప్రకారేణ కుండాదౌ విలిఖేత్తతః ॥
సంప్రోక్ష్య కల్పయేద్దర్భైః పుష్పైర్వా వహ్నివిష్టరమ్ ।
అర్చనార్థం చ హోమార్థం సర్వద్రవ్యాణి సాధయేత్ ॥
ప్రక్షాల్య క్షాలనీయాని ప్రోక్షణ్యా ప్రోక్ష్య శోధయేత్ ।
మణిజం కాష్ఠజం వాథ శ్రోత్రియాగారసంభవమ్ ॥
అన్యం వాభ్యర్చితం వహ్నిం తతస్త్వాధారమానయేత్ ।
త్రిః ప్రదక్షిణమావృత్య కుండాదేరుపరి క్రమాత్ ॥
వహ్నిబీజం సముచ్చార్య త్వాదధీతాగ్నిమాసనే ।
యోనిమార్గేణ వా తద్వదాత్మనస్సంముఖేన వా ॥
యోనిప్రదేశగస్సర్వం కుండం కుర్యాద్విచక్షణః ।
స్వనాభ్యంతం స్థితం వహ్నిం తద్రంధ్రాద్విస్ఫులింగవత్ ॥
నిర్గమ్య పావకే బాహ్యే లీనం బింబాకృతిం స్మరేత్ ।
ఆజ్యసంస్కారపర్యంతమన్వాధాన పురస్సరమ్ ॥
స్వసూత్రోక్త క్రమాత్కుర్యాన్మూలమంత్రేణ మంత్రవిత్ ।
శివమూర్తిం సమభ్యర్చ్య తతో దక్షిణపార్శ్వతః ॥
న్యస్య మంత్రం ఘృతే ముద్రాం దర్శయేద్ధేనుసంజ్ఞితామ్ ।
స్రుక్స్రువౌ తైజసౌ గ్రాహ్యౌ న కాంస్యాయససైసకౌ ॥
యజ్ఞదారుమయౌ వాపి స్మార్తౌ వా శిల్పసమ్మతౌ ।
పర్ణే వా బ్రహ్మవృక్షాదేరచ్ఛిద్రే మధ్య ఉత్థితే ॥

పాత్రను కడిగి వేడి చేయవలెను. ఇతరవస్తువులపై నీటిని చల్లవలెను. తరువాత తన గృహ్యసూత్రములో చెప్పిన విధముగా కుండము మొదలగు వాటియందు రేఖలను వ్రాయవలెను. దానిపై నీటిని చల్లి దర్భలతో గాని, పుష్పములతో గాని అగ్నికి ఆసనమును కల్పించవలెను. అర్చన మరియు హోమముల కొరకు ద్రవ్యములను అన్నింటినీ సిద్ధము చేసుకొనవలెను.

కడగవలసిన వస్తువులను కడిగి ప్రోక్షణిపాత్రయందలి నీటిని చల్లి శుద్ధి చేయవలెను. తరువాత సూర్యకాంతమణినుండి పుట్టినది గాని, కట్టెను రాపిడి చేయుట వలన పుట్టినది గాని, లేదా ఆహితాగ్ని యొక్క అగ్నిహోత్రశాలయందు ఉన్నది గాని, లేదా ఇతరమైన పూజార్హమగు అగ్నిని ఆధారపాత్రతో సహా తీసుకు రావలెను. ఆ అగ్నిని కుండము మొదలగు వాటిపైన వరుసగా మూడుసార్లు త్రిప్పి, అగ్నిబీజము (రమ్) ను చక్కగా ఉచ్చరించి, అగ్నిని యోనిమార్గము గుండా గాని, లేదా ముఖమునకు ఎదురుగా గాని, ఆసనమునందు ఉంచవలెను. విద్వాంసుడగు సాధకుడు యోనిస్థానమునందున్నవాడై కుండమునకంతకూ అగ్నితో సంయోగము కలుగునట్లు చేయవలెను. తన నాభియందున్న అగ్ని ఆ నాభిరంధ్రమునుండి అగ్నికణము రూపములో బయటకు వచ్చి, బాహ్యమునందున్న అగ్నితో లీనమై బింబముయొక్క ఆకారమును పొందినట్లు భావన చేయవలెను. మంత్రవేత్తయగు సాధకుడు తన గృహ్యసూత్రములో చెప్పిన క్రమములో అగ్నిపై సమిధను ఉంచుటతో మొదలిడి ఆజ్యసంస్కారము వరకు మూలమంత్రముతో చేయవలెను. తరువాత శివుని మూర్తినీ కుడి వైపున చక్కగా పూజించి, మంత్రన్యాసమును చేసి, నేతికి ధేనుముద్రను చూపించవలెను. బంగారముతో చేసిన స్రుక్- స్రువములను గ్రహించవలెను. కంచు, ఇనుము, సీసములతో చేసినవి పనికి రావు, స్రుక్ - స్రువములు యజ్ఞమునకు సంబంధించిన కట్టెతో చేసినవి గాని, స్మృతివిహితములై యోగ్యమగు ఆకారములో చేయబడినవి గాని అయి ఉండవలెను. పలాశము మొదలగు వృక్షముయొక్క, చిల్లులు లేని మధ్యలో ఎత్తుగా నుండే రెండు ఆకులనైననూ ఉపయోగించవచ్చును.

సమ్మృజ్య దర్భైస్తౌ వహ్నౌ సంతాప్య ప్రోక్షయేత్పునః ।

పారార్షర్చ్య స్వసూత్రోక్తక్రమేణ శివపూర్వకైః ॥

జుహుయాదష్టభిర్బీజైరగ్నిసంస్కారసిద్ధయే ।

భ్రుం స్తుం బ్రుం శ్రుం క్రమే ణైవ పుం డ్రుం ద్రుమిత్యతః పరమ్ ॥

బీజాని సప్త సప్తానాం జిహ్వానామనుపూర్వశః ।

త్రిశిఖా మధ్యమ జిహ్వా బహురూపసమాహ్వయా ॥

రక్తాగ్నేయీ నైరృతీ చ కృష్ణాన్యా సుప్రభా మతా ।

అతిరిక్తా మరుజ్జిహ్వా స్వనామానుగుణ ప్రభా ॥

స్వబీజానంతరం వాచ్యా స్వాహాంతం చ యథా క్రమమ్ ।

జిహ్వామంత్రై స్తు తైర్హుత్వాజ్యం జిహ్వాస్వేకైకశః క్రమాత్ ॥

రం వహ్నయేతి స్వాహేతి మధ్య హుత్వాహుతిత్రయమ్ ।

సర్పిషా వా సమిద్భిర్వా పరిషేచనమాచరేత్ ॥

ఏవం కృతే శివాగ్నిస్స్యాత్ స్మరేత్తత్ర శివాసనమ్ ।

తత్రావాహ్య యజేద్దేవమర్ధనారీశ్వరం శివమ్ ॥

దీపాంతం పరిషిచ్యాథ సమిద్ధోమం సమాచరేత్ ॥

తాః పాలాశ్యః పరా వాపి యాజ్ఞియా ద్వాదశాంగులాః ।

అవక్రా న స్వయం శుష్కాస్సత్వచో నిర్వ్రణాస్సమాః ॥

దశాంగులా వా విహితాః కనిష్ఠాంగులిసంమితాః ।

ప్రాదేశమాత్రా వాలాభే హో తవ్యాస్సకలా అపి ॥

దూర్వాపత్రసమాకారాం చతురంగులమయతామ్ ।

దద్యాదాజ్యాహుతిం పశ్చాదన్నమక్షప్రమాణతః ॥

వాటిని దర్భలతో తుడిచి అగ్నియందు వేడి చేసి, మరల నీటిని చల్లి, సర్వోత్కృష్టుడగు మహర్షిచే రచించబడుటచే పూజింపదగిన తన గృహ్యాసూత్రములో చెప్పిన క్రమములో అగ్నిసంస్కారము సిద్ధించుట కొరకై, శివబీజము (ఓమ్) మరియు భ్రుం ఝుం బ్రుం శ్రుం పుం ద్రుం ద్రుం అనే ఏడు, వెరసి ఎనిమిది బీజాక్షరములతో హోమమును చేయవలెను. ఈ ఏడు బీజములు క్రమముగా అగ్నియొక్క ఏడు జిహ్వాలకు సంబంధించినవి. మూడు జ్వాలలు గల మధ్యమజిహ్వాకు బహురూప అని పేరు. అగ్నేయమునందలి జిహ్వాకు రక్త అనియు, నైరృతిజిహ్వాకు కృష్ణ అనియు, వాయవ్య జిహ్వాకు సుప్రభ అనియు, దాని ప్రక్కన పశ్చిమమునందలి జిహ్వాకు మరుజిహ్వా అనియు పేర్లు. ఈ సుప్రభ అనే జిహ్వా తన పేరుకు తగ్గ కాంతిని కలిగియుండును. ప్రతి జిహ్వాయొక్క నామమును దాని బీజాక్షరమునకు జోడించి స్వాహాతో అంతము చేసినచో, అది ఆ జిహ్వాకు చెందిన మంత్రము అగును. వాటితో క్రమముగా జిహ్వాలు అన్నింటికి నేతితో హోమము చేసి, రం వహ్నయే స్వాహా అని మధ్యలో మూడు ఆహుతులను నేతితో గాని, సమిధలతో గాని హోమము చేసి పరిషేచనమును చేయవలెను. ఇట్లు చేయుటచే, ఆ అగ్ని శివునకు సంబంధించినది అగును. దానియందు శివునకు ఆసనమును భావన చేయవలెను. దానియందు అర్ధనారీశ్వరుడగు శివుని ఆవాహన చేసి, దీపారాధన వరకు పూజించవలెను. తరువాత అగ్ని చుట్టూ నీటిని చల్లి, సమిధలతో హోమమును చేయవలెను. పలాశవృక్షము, లేక ఇతరమగు యజ్ఞసంబంధి వృక్షమునకు సంబంధించినవి, పన్నెండు లేక పది అంగుళముల పొడవు గలవి, లేదా చిటికెన వ్రేలితో సమానమగు చుట్టు కొలత గలవీ, లేదా బొటనవ్రేలునకు మరియు చూపుడు వేలునకు మధ్యలో ఇమిడే పరిమాణము గలవి, వంకరగా లేనివి, స్వయముగా ఎండిపోయినవి కానివి, బెరడు గలవి, బొడిపెలు లేనివి, సరిసమానముగా నున్నవి అగు సమిధలు విధింపబడినవి. ఇట్టివి దొరకనిచో, వేటినైననూ హోమము చేయవచ్చును. తరవాత గడ్డిపరకవలే సన్నని నాలుగు అంగుళముల పొడవు ఉండే ధారతో నేతిని హోమము చేసి, పదహారు మాషముల పరిమాణము గల అన్నపు ముద్దలను హోమము చేయవలెను.

లాజాంస్తథా సర్షపాంశ్చ యవాంశ్చైవ తిలాంస్తథా ।

సర్పిషాక్తాని భక్ష్యాణి లేహ్యాచోష్యాణి సంభవే ॥

దశైవాహుతయస్తత్ర పంచ వా త్రితయం చ వా ।

హోతవ్యాశ్శక్తితో దద్యాదేకమేవాథ వాహుతిమ్ ॥

స్రువేణాజ్యం సమిధా వా స్రుచా శేషాన్ కరేణ వా ।

తత్ర దివ్యేన హోతవ్యం తీర్థేనార్షేణ వా తథా ॥

ద్రవ్య ణైకేన వాఽలాభే జుహుయాచ్ఛ్రద్ధయా పునః।
ప్రాయశ్చిత్తాయ జుహుయాన్మంత్రయిత్వాహుతిత్రయమ్ ॥
తతో హోమావశిష్టేన ఘృతేనాపూర్య వై స్రుచమ్ ।
నిధాయ పుష్పం తస్యాగ్రే స్రువేణాధోముఖేన తామ్ ॥
సదర్భేణ సమాచ్ఛాద్య మూలేనాంజలినోత్థితః ।
వౌషడంతేన జుహుయాద్ధారాం తు యవసంమితామ్ ॥
ఇత్థం పూర్ణాహుతిం కృత్వా పరిషించేచ్చ పూర్వవత్ ।
తత ఉద్వాస్య దేవేశం గోపయేత్తు హుతాశనమ్ ॥

పేలాలు, అవాలు, బియ్యము, నువ్వులు అను వాటిని నేతితో తడిపి, వీలైనచో తినుబండారములను లేహ్యములను (తేనే మొదలగునవి) మరియు చోష్యము (పెరుగు మొదలగు జుర్రదగిన పదార్థములు) లను కలిపి, పదిగాని, అయిదు గాని, మూడు గాని, లేదా ఒకే ఒక ఆహుతిని గాని శక్తిని మించకుండగా హోమము చేయవలెను. నేతిని స్రువముతో గాని, సమిధతో గాని హోమము చేయవలెను. మిగిలిన ద్రవ్యములను స్రుక్కుతో గాని, చేతితోగాని హోమము చేయవలెను. చేతితో చేసే పక్షములో దేవతీర్థము (వ్రేళ్ల కొనలు) తో గాని, ఋషితీర్థము (చిటికెన వేలు మరియు దర్భ వ్రేలు అను వాటి మొదలు) తోగాని హోమమును చేయవలెను. వివిధద్రవ్యములు దొరకనిచో, ఒకే ద్రవ్యముతో చేయవలెను. కాని శ్రద్ధతో హోమమును చేయవలెను. ప్రాయశ్చిత్తము కొరకై అభిమంత్రించిన మూడు ఆహుతులను హోమము చేయవలెను. తరువాత హోమము చేయగా మిగిలిన నేతితో సుక్కును నింపి, దాని కొనయందు పుష్పమునుంచి, దానిని దర్భతో కూడి క్రిందకు ముఖముగల స్రువముతో సరిసమానముగా కప్పి, లేచి నిలబడి అరచేతిలో పట్టుకొని, ఓం నమశ్శివాయ వౌషట్ అను మంత్రముతో బియ్యపు గింజతో సమానమగు లావుగల ధారతో పూర్ణాహుతిని హోమము చేసి, పూర్వమునందు వలెనే పరిషేచనము చేసి, తరువాత దేవదేవుడగు శివునకు ఉద్వాసన చెప్పి అగ్నిని రక్షించవలెను.

తమప్యుద్వాస్య వా నాభౌ యజేత్సంధాయ నిత్యశః ।
అథవా వహ్నిమానీయ శివశాస్త్రోక్తవర్త్మనా ॥
వాగీశగర్భసంభూతం సంస్కృత్య విధివద్యజేత్ ।
అన్వాధానం పునః కృత్వా పరిధీన్ పరిధాయ చ ॥
పాత్రాణి ద్వంద్వరూపేణ నిక్షిప్యేష్ట్వా శివం తతః ।
సంశోధ్య ప్రోక్షణీ పాత్రం ప్రోక్ష్య తాని తదంభసా ॥
ప్రణీతిపాత్రమైశాన్యాం విన్యస్యాపూరితం జలైః ।
ఆజ్యసంస్కారపర్యంతం కృత్వా సంశోధ్య స్రుక్స్రువౌ ॥
గర్భాధానం పుంసవనం సీమంతోన్నయనం తతః ।
కృత్వా పృథక్ పృథగ్ఘుత్వా జాతమగ్నిం విచింతయేత్ ॥
త్రిపాదం సప్తహస్తం చ చతుఃశృంగం ద్విశీర్షకమ్ ।
మధుపింగత్రినయనం సకపర్దేందు శేఖరమ్ ॥

రక్తం రక్తాంబరాలేపం మాల్యభూషణభూషితమ్ ।
సర్వలక్షణసంపన్నం సోపవీతం త్రిమేఖలమ్ ॥
శక్తిమంతం స్రుక్స్రువౌ చ దధానం దక్షిణే కరే ।
తోమరం తాలవృంతం చ ఘృతపాత్రం తథేతరైః ॥
జాతం ధ్యాత్వైవమాకారం జాతకర్మ సమాచరేత్ ।
నాలాపనయనం కృత్వా తతస్సంశోధ్య సూతకమ్ ॥
శివాగ్నే రుచినామాస్య కృత్వాహుతి పురస్సరమ్ ।
పిత్రోర్విసర్జనం కృత్వా చౌలోపనయనాదికమ్ ॥
ఆప్తోర్యామావసానాంతం కృత్వా సంస్కారమస్య తు ।
ఆజ్యధారాదిహోమం చ కృత్వా స్విష్టకృతం తతః ॥

అ అగ్నికి కూడా ఉద్వాసనను చెప్పి, లేదా తన నాభియందు మరల భావనారూపముగా ఉంచుకొని నిత్యపూజను చేయవలెను. లేదా, శివశాస్త్రములో చెప్పబడిన విధముగా వాగీశ్వరియొక్క గర్భమునుండి పుట్టిన అగ్నిని తీసుకువచ్చి, యథావిధిగా సంస్కరించి పూజించవలెను. మరల అస్వాధానము (అగ్నిపై సమిధను ఉంచుట) ను చేసి, పరిధులను (మేడి చెట్టు పుల్లలను) చుట్టూ ఉంచి, రెండేసి పాత్రలను ఉంచి, తరువాత శివుని ఆరాధించి, ప్రోక్షణిపాత్రను శుద్ధి చేసి, దానిలోని నీటినీ ఆ పాత్రలపై చల్లి, ప్రణీతి పాత్రను ఈశాన్యమునందు ఉంచి, నీటితో నింపి, ఆజ్యసంస్కారము వరకు పూర్తిచేసి, స్రుక్- స్రువములను శుద్ధి చేసి, గర్భాధానము, పుంసవనము, సీమంతోన్నయనము (గర్భమునందలి శిశువునకు చేసే సంస్కారములు) అను సంస్కారములను చేసి, ప్రతి సంస్కారమునకు వేర్వేరుగా హోమములను చేసి, వాగీశ్వరీశివులకు అగ్ని జన్మించినట్లుగా భావన చేయవలెను . అగ్నికి మూడు పాదములు (ప్రాతః - మధ్యంది న - సాయం సవనములు) ఏడు చేతులు (ఛందస్సులు), నాలుగు కొమ్ములు (వేదములు), రెండు తలలు (ప్రాయణీయ - ఉదయనీయములు), తేనెవలె పింగళవర్ణము గల మూడు కన్నులు, చంద్రవంక అలంకరించబడిన జటాజూటము గలవు. ఎర్రనివాడు, ఎర్రని వస్త్రములు మరియు ఆలేపనము గలవాడు, పుష్పమాలలను మరియు ఆభరణములను అలంకరించుకున్నవాడు, సకల లక్షణములు సమృద్ధిగా గలవాడు, యజ్ఞోపవీతము మరియు మూడు మొలనూళ్లు గలవాడు , శక్తి గలవాడు, కుడిచేతియందు సుక్స్రువములను, మిగిలిన చేతులలో ఇనుప గుదియను, తాటియాకు విసిసకర్రను మరియు నేతిచెంబును పట్టుకున్నవాడు అగు అగ్ని ఈ ఆకారముతో అప్పుడే జన్మించినట్లుగా భావన చేసి జాతకర్మను చేయవలెను. తరువాత బొడ్డును కోసి, పురిటి శుద్ధిని చేసి, శివునకు సంబంధించిన ఈ అగ్నికి ఆహుతులనిచ్చి, రుచి అని పేరు పెట్టి, తల్లిదండ్రులకు ఉద్వాసన చెప్పి, ఈ అగ్నికి చౌలము (పుట్టువెంట్రుకలను తీయుట), ఉపనయనములతో మొదలు పెట్టి, ఆప్తోర్యామముతో అంతమయ్యే సంస్కారకర్మలను చేసి, నేతిధార మొదలగు హోమములను చేసి, తరువాత స్విష్టకృత్ అనే హోమమును చేయవలెను.

రమిత్యనేన బీజేన పరిషించేత్తతః పరమ్ ।
బ్రహ్మవిష్ణుశివేశానాం లోకేశానాం తథైవ చ ॥
తదస్త్రాణాం చ పరితః కృత్వా పూజాం యథాక్రమమ్ ।
ధూపదీపాదిసిద్ధ్యర్థం వహ్నిముద్ధృత్య కృత్యవిత్ ॥
సాధయిత్వాజ్య పూర్వాణి ద్రవ్యాణి పునరేవ చ ।
కల్పయిత్వాసనం వహ్నౌ తత్రావాహ్య యథా పురా ॥
సంపూజ్య దేవం దేవీం చ తతః పూర్ణాంతమాచరేత్ ।
అథవా స్వాశ్రమోక్తం తు వహ్నికర్మ శివార్పణమ్ ॥
బుద్ధ్వా శివాశ్రమీ కుర్యాన్న చ తత్రాపరో విధిః ।
శివాగ్నేర్భస్మ సంగ్రాహ్యమగ్నిహోత్రోద్భవం తు వా ॥
వైవాహోగ్నిభవం వాపి పక్వం శుచి సుగంధి చ ।
కపిలాయాశ్శకృచ్ఛస్తం గృహీతం గగనే పతత్ ॥
న క్లిన్నం నాతికఠినం న దుర్గంధం న శోషితమ్ ।
ఉపర్యధః పరిత్యజ్య గృహ్ణీయాత్పతితం యది ॥
పిండీకృత్య శివాగ్న్యాదౌ తత్ క్షిపేన్మూలమంత్రతః ।
అపక్వమతిపక్వం చ సంత్యజ్య భసితం సితమ్ ॥
ఆదాయ వా సమాలోడ్య భస్మాధారే వినిక్షిపేత్ ।
తైజసం దారవం వాపి మృన్మయం శైలమేవ వా ॥
అన్యద్వా శోభనం శుద్ధం భస్మాధారం ప్రకల్పయేత్ ।
సమే దేశే శుభే శుద్ధే ధనవద్భస్మ నిక్షిపేత్ ॥

తరువాత రమ్ అనే బీజాక్షరముతో పరిషేచనమును చేయవలెను. కర్మవిధానమును తెలిసిన సాధకుడు బ్రహ్మ, విష్ణువు, శివుడు, ఈశానుడు, లోకపాలకులు అను వారికి, మరియు వారి అస్త్రములకు చుట్టూ వరుసగా పూజను చేసి, ధూపము దీపము మొదలగునవి సిద్ధించుటకై నిప్పును పైకి తీసి, మరల పూర్వమునందు వలెనే నేయ్యి మొదలగు ద్రవ్యములను సంపాదించుకొని, అగ్నియందు ఆసనమును భావనారూపముగా కల్పించి, దానియందు పూర్వమునందు వలెనే పార్వతీపరమేశ్వరులను ఆవాహన చేసి, చక్కగా పూజించి, తరువాత పూర్ణాహుతిని చేయవలెను. లేదా, శివా శ్రమి (శివారాధనకు అంకితమైన జీవితమును గడిపే సన్న్యాసి) తన ఆశ్రమమునకు విధించబడిన అగ్నికర్మను తెలుసుకొని ఆచరించి శివునకు అర్పించవలెను. దీనికి మరియొక విధానము లేదు. శివాగ్నియందు గాని, అగ్నిహోత్రమునందు గాని, వివాహాగ్నియందు గానీ, తయారై ఉన్న భస్మను సంగ్రహించుకొనవలెను. పక్వము, శుచియైనది, సుగంధము గలది, తడిగా లేనిది, మిక్కిలి గట్టిగా లేనిది, దుర్గంధము లేనిది, ఎండిపోనిది అగు కపిలగోవుయొక్క గోమయమును క్రింద పడుటకు ముందే గాలిలో పట్టుకున్నచో, అది భస్మను చేయుటకు ప్రశస్తమైనది. ఒకవేళ క్రింద పడినచో, దాని క్రింది భాగమును మరియు పై భాగమును తీసివేసి మిగిలిన దానిని

గ్రహించవలెను. దానిని పిండములుగా చేసి, మూలమంత్రముతో శివాగ్ని మొదలగు అగ్నులలో ఒకదానియందు వేయవలెను. కాలని వాటిని మరియు అధికముగా కాలినవాటిని విడిచిపెట్టి, తెల్లని భస్మను తీసుకొని పొడిచేసి, భస్మపాత్రయందు ఉంచవలెను. అందమైనది, శుభకరమైనది, బంగారము చెక్క మట్టి రాయి మొదలగు వాటితో చేసినది అగు పాత్రయందు భస్మను దాచుకొనవలెను. ఆ భస్మను శుభకరము, పరిశుద్ధము అగు సమతల ప్రదేశమునందు ధనమును వలె దాచుకొనవలెను.

న చాయుక్తకరే దద్యాన్నైవాశుచితలే క్షిపేత్ ।
న సంస్పృశేచ్చ నీచాంగైర్నోపేక్షత న లంఘయేత్ ॥
తస్మాద్భసితమాదాయ వినియుంజీత మంత్రతః ।
కాలేషూక్తేషు నాన్యత్ర నాయోగేభ్యః ప్రదాపయేత్ ॥
భస్మసంగ్రహణం కుర్యాద్దేవేఽనుద్వాసితే సతి ।
ఉద్వాసితే కృతే యస్మాచ్చండభస్మ ప్రజాయతే ॥
అగ్నికార్యే కృతే పశ్చాచ్ఛివశాస్త్రోక్తమార్గతః ।
స్వసూత్రోక్త ప్రకారాద్వా బలికర్మ సమాచరేత్ ॥
అథ విద్యాసనం న్యస్య సుప్రలిప్తే తు మండలే ।
విద్యా కోశం ప్రతిష్ఠాప్య యజేత్పుష్పాదిభిః క్రమాత్ ॥
విద్యాయాః పురతః కృత్వా గురోరపి చ మండలమ్ ।
తత్రాసనవరం కృత్వా పుష్పాద్యైర్గురుమర్చయేత్ ॥
తతోనుపూజయేత్పూజ్యాన్ భోజయేచ్చ బుభుక్షితాన్ ।
తతస్స్వయం చ భుంజీత శుద్ధమన్నం యథాసుఖమ్ ॥
నివేదితం చ వా దేవే తచ్ఛేషం చాత్మశుద్ధయే ।
శ్రద్ధధానో న లోభేన న చండాయ సమర్పితమ్ ॥
గంధమాల్యాది యచ్చాన్యత్తత్రాప్యేష సమో విధిః ।
న తు తత్ర శివోఽస్మీతి బుద్ధిం కుర్యాద్విచక్షణః ॥
భుక్త్వాచమ్య శివం ధ్యాత్వా హృదయే మూలముచ్చరేత్ ।
కాలశేషం నయేద్యోగ్యైశ్శివశాస్త్ర కథాదిభిః ॥

దానిని అయోగ్యుని చేతికి ఈయరాదు; అశుచియగు స్థలములో పెట్టరాదు; నీచమగు అవయవములు దానికి తాకరాదు; దానిని అశ్రద్ధ చేయరాదు; దానిని దాటరాదు. దానినుండి భస్మను తీసుకొని నిర్దేశించబడిన కాలములయందు మాత్రమే మంత్రముతో పెట్టుకొనవలెను; ఇతరసమయములలో పెట్టుకొనరాదు. అయోగ్యులకు భస్మను ఈయరాదు. శివునకు ఉద్వాసనను చెప్పక ముందే భస్మను తీసుకొనవలెను. ఏలయనగా, శివునకు ఉద్వాసనను చెప్పిన తరువాత అది చండీశ్వరుని సొత్తు అయిపోవును. అగ్ని కార్యమును చేసిన తరువాత శివశాస్త్రములో గాని, తన గృహ్యాసూత్రములో గాని చెప్పిన విధముగా బలికర్మను చేయవలెను. తరువాత చక్కగా అలికిన మండలమునందు విద్యాసనమును ఉంచి, విద్యా కోశమును ప్రతిష్ఠించి, పుష్పములు మొదలగువాటితో క్రమముగా పూజించవలెను. విద్యా కోశమునకు ఎదురుగా గురువుయొక్క మండలమును కూడా చేసి, దానియందు శ్రేష్ఠమగు అసనమును ఉంచి, పుష్పములు మొదలగు వాటితో గురువును పూజించవలెను. ఆ తరువాత పూజారులను పూజించి, ఆకలి గొన్నవారికి భోజనములను పెట్టవలెను. తరువాత సాధకుడు తాను కూడ శివునకు నివేదన చేసిన శుద్ధమగు అన్నమును, లేదా శివప్రసాదమును సుఖముగా శ్రద్ధతో భుజించవలెను; ఆబతో తినరాదు. చండీశ్వరునకు సమర్పించిన అన్నమును తినరాదు. గంధము, మాలలు మొదలగు వాటి విషయములో కూడ చండీశ్వరుని భాగమును స్వీకరించరాదనే ఈ విధి సమానము. విద్వాంసుడు వాటి విషయములో, నేనే శివుడును అనే బుద్ధిని చేయరాదు. సాధకుడు భోజనమును చేసి, ఆచమనమును చేసి, శివుని హృదయములో ధ్యానించి, మూలమంత్రమును ఉచ్చరించవలెను. మిగిలిన సమయమును శివశాస్త్రమునకు సంబంధించిన యోగ్యమగు చర్చలతో గడుపవలెను.

రాత్రౌ వ్యతీతే పూర్వాంశే కృత్వా పూజాం మనోహరామ్ ।
శివయోశ్శయనం త్వేకం కల్పయేదతిశోభనమ్ ॥
భక్ష్యభోజ్యాంబరాలేపపుష్పమాలాదికం తథా ।
మనసా కర్మణా వాపి కృత్వా సర్వం మనోహరమ్ ॥
తతో దేవస్య దేవ్యాశ్చ పాదమూలే శుచిస్స్వపేత్ ।
గృహస్థో భార్యయా సార్ధం తదన్యేఽపి తు కేవలాః ॥
ప్రత్యూషసమయం బుద్ధ్వా మాత్రామాద్యముదీరయేత్ ।
ప్రణమ్య మనసా దేవం సాంబం సగణమవ్యయమ్ ॥
దేశకాలోచితం కృత్వా శౌచాద్యమపి శక్తితః ।
శంఖాదినినదైర్దివ్యైర్దేవం దేవీం చ బోధయేత్ ॥
తతస్తత్సమయాన్నిద్రైః పుష్పైరతిసుగంధిభిః ।
నిర్వర్త్య శివయోః పూజాం ప్రారభేత పురోదితమ్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే
అగ్నికార్యవర్ణనం నామ సప్తవింశోఽ ధ్యాయః ॥

రాత్రియందు పూర్వభాగము గడచిన తరువాత పూజను చేసి, పార్వతీపరమేశ్వరులకు మిక్కిలి సుందరము మరియు మనోహరము అగు శయ్యను ఒకదానిని ఏర్పాటు చేయవలెను. భక్ష్యములు, భోజ్యములు, వస్త్రములు, అలేపనములు, పుష్పమాలలు మొదలగు వాటిని అన్నింటినీ మనోహరముగా వాస్తవముగా గాని, మానసికముగా గాని ఏర్పాటు చేయవలెను. తరువాత సాధకుడు పార్వతీపరమేశ్వరుల పాదముల చెంత శుచియై, గృహస్థుడైనచో భార్యతో గూడి, గృహస్తులు కానివారు ఒంటరిగను పరుండవలెను. తెల్లవారుజామున లేచి, మొదటి మాత్ర (అకారము)ను ఉచ్చరించి, జగన్మాతతో మరియు గణములతో కూడియున్నవాడు, వినాశము లేనివాడు అగు శివదేవునకు మనస్సులో నమస్కరించి, దేశకాలములకు తగిన పనులను చేసి , శౌచము మొదలగు వాటిని పూర్తి చేసుకొని, శక్తిని బట్టి శంఖము మొదలగువాటి దివ్య ధ్వనులతో పార్వతీపరమేశ్వరులను మేలుకొలుప వలెను. తరువాత ఆ సమయములో వికసించిన, అతిశయించిన సుగంధము గల పుష్పములతో పార్వతీపరమేశ్వరులను పూజించి, పూర్వములో చెప్పబడిన కర్మను ఆరంభించవలెను.

శ్రీ శివ మహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో అగ్నికార్యమును వర్ణించే ఇరువది ఏడవ అధ్యాయము ముగిసినది.

28 – శివధర్మములోని నైమిత్తిక కర్మలు

ఉపమన్యురువాచః

అతః పరం ప్రవక్ష్యామి శివాశ్రమనిషేవిణామ్ ।

శివశాస్త్రోక్తమార్గేణ నైమిత్తిక విధిక్రమమ్ ॥

సర్వేష్వపి చ మాసేషు పక్షయోరుభయోరపి ।

అష్టమ్యాం చ చతుర్దశ్యాం తథా పర్వణి చ క్రమాత్ ॥

అయనే విషువే చైవ గ్రహణేషు విశేషతః ।

కర్తవ్యా మహతీ పూజా హ్యధికా వాపి శక్తితః ॥

మాసి మాసి యథాన్యాయం బ్రహ్మకూర్చం ప్రసాధ్య తు ।

స్నాపయిత్వా శివం తేన పిబేచ్ఛేషముపోషితః ॥

బ్రహ్మహత్యాదిదోషాణామతీవ మహతామపి ।

నిష్కృతిర్బ్రహ్మకూర్చస్య పానాన్నాన్యా విశిష్యతే ॥

పౌషే తు పుష్యనక్షత్రే కుర్యాన్నీరాజనం విభోః ।

మాఘ మఘాఖ్యే నక్షత్రే ప్రదద్యాత్ ఘృతకంబలమ్ ॥

ఫాల్గునే చోత్తరాంతే వై ప్రారభేత మహోత్సవమ్ ।

చైత్ర చిత్రాపౌర్ణమాస్యాం దోలాం కుర్యాద్యథావిధి ॥

వైశాఖ్యాం తు విశాఖాయాం కుర్యాత్పుష్పమహాలయమ్ ।

జ్యేష్ఠే మూలాఖ్య నక్షత్రే శీతకుంభం ప్రదాపయేత్ ॥

ఆషాఢే చోత్తరాషాఢే పవిత్రారోపణం తథా ।

శ్రావణే ప్రాకృతాన్యాపి మండలాని ప్రకల్పయేత్ ॥

శ్రవిష్ఠాఖ్యే తు నక్షత్రే పౌష్ఠపద్యాం తతః పరమ్ ।

ప్రోక్షయేచ్చ జలక్రీడాం పూర్వాషాఢాశ్రయే దినే ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను –

ఈ పైన శివా శ్రమజీవనమును గడుపువారికి శివశాస్త్రములో చెప్పబడిన మార్గము◌లలో చేయదగిన నైమిత్తిక కర్మల విధిని మరియు క్రమమును చెప్పెదను. అన్ని మాసములయందు రెండు పక్షములలో క్రమముగా అష్టమి, చతుర్దశి, పూర్ణిమ మరియు అమావాస్య అనే తిథులలో, ఉత్తరాయణ – దక్షిణాయన సంక్రమణ కాలములయందు, విషువత్ (రాత్రింబగళ్లు సమానముగా నుండు రోజు) నాడు, విశేషించి గ్రహణసమయములలో శక్తిని బట్టి మహాపూజను చేయవలెను సాధకుడు ప్రతి మాసమునందు ఉపవాసమును చేసి, యథాశాస్త్రముగా బ్రహ్మకూర్చ (పంచగవ్యములు) ను తయారు చేసి, దానితో శివునకు అభిషేకమును చేసి, ఆ శేషమును త్రాగవలెను. బ్రహ్మహత్య మొదలగు మహాదోషములకైననూ బ్రహ్మకూర్చ పానమును మించిన మరియొక గొప్ప నిష్కృతి లేదు. పుష్యమాసములో పుష్యమి నక్షత్రము నాడు సర్వవ్యాపకుడగు శివునకు నీరాజనము నీయవలెను. మాఘమాసములో మఖానక్షత్రము నాడు నేతిని, కంబళీని దానము చేయవలెను. ఫాల్గునమాసములో ఉత్తరఫల్గునీ నక్షత్రము నాడు

మహోత్సవము నారంభించి, చైత్రమాసములో చిత్రానక్షత్రముతో కూడిన పూర్ణిమనాడు యథావిధిగా డోలోత్సవము (ఉయ్యాల పండుగ) ను చేయవలెను. వైశాఖమాసములో విశాఖ నక్షత్రము నాడు పుష్పములతో పెద్ద ఆలయమును నిర్మించవలెను. జ్యేష్ఠమాసములో మూలా నక్షత్రము నాడు చల్లని నీటిని నింపిన కడవను దానము చేయవలెను. ఆషాఢమాసములో ఉత్తరాషాఢ నక్షత్రము నాడు పవిత్రారోపణము అనే ఉత్సవమును చేయవలెను. శ్రావణమాసములో మండలములను చేయవలెను, ఆ తరువాత ధనిష్ఠ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్రలయందు శివునకు సంప్రోక్షణమును, పూర్వాషాఢ నక్షత్రము నాడు జలక్రీడను చేయవలెను.

ఆశ్వయుజ్యాం తతో దద్యాత్పాయసం చ నవోదనమ్ ।
అగ్నికార్యం చ తేనైవ కుర్యాచ్ఛతభిషగ్దినే ॥
కార్తిక్యాం కృత్తికాయోగే దద్యాద్దీపసహస్రకమ్ ।
మార్గశీషే తథార్ద్రాయాం ఘృతేన స్నాపయేచ్ఛివమ్ ॥
అశక్తస్తేషు కాలేషు కుర్యాదుత్సవమేవ వా ।
ఆస్థానే వా మహాపూజామధికం వా సమర్చనమ్ ॥
ఆవృత్తేఽపి చ కల్యాణే ప్రశస్తేష్వపి కర్మసు ।
దౌర్మనస్యే దురాచారే దుస్స్వప్నే దుష్టదర్శనే ॥
ఉత్పాతే వాశుభేన్యస్మిన్ రోగే వా ప్రబలేఽథ వా ।
స్నానపూజాజపధ్యానహోమదానాదికాః క్రియాః ॥
నిమిత్తానుగుణాః కార్యాః పురశ్చరణపూర్వికాః ।
శివానలే చ విహతే పునస్సంధానమాచరేత్ ॥
య ఏవం శర్వధర్మిష్ఠో వర్తతే నిత్యముద్యతః ।
తస్యైకజన్మనా ముక్తిం ప్రయచ్ఛతి మహేశ్వరః ॥
ఏతద్యథోత్తరం కుర్వన్నిత్యనైమిత్తికేషు యః ।
దివ్యం శ్రీకంఠనాథస్య స్థానమాద్యం స గచ్ఛతి ॥
తత్ర భుక్త్వా మహాభోగాన్ కల్పకోటీశతం నరః ।
కాలాంతరే చ్యుతస్తస్మాదౌమం కౌమారమేవ చ ॥
సంప్రాప్య వైష్ణవం బ్రాహ్మం రుద్రలోకం విశేషతః ।
తత్రోషిత్వా చిరం కాలం భుక్త్వా భోగాన్ యథోదితాన్ ॥
పునశ్చోర్ధ్వం గతస్తస్మాదతీత్య స్థానపంచకమ్ ।
శ్రీకంఠాత్ జ్ఞానమాసాద్య తస్మాచ్ఛైవపురం వ్రజేత్ ॥

తరువాత ఆశ్వయుజ మాసములో పాయసమును, కొత్త బియ్యముతో వండిన అన్నమును దానము చేయవలెను. శతభిషక్ నక్షత్రము నాడు వాటితోనే అగ్నికార్యమును చేయవలెను. కార్తీక మాసములో కృత్తికా నక్షత్రము నాడు వేయి దీపములను వెలిగించ వలెను. మార్గశీర్ష మాసములో అర్ద్రా నక్షత్రము నాడు శివునకు నేయితో అభిషేకమును చేయవలెను. ఆయా కాలములలో శక్తి లేని

సాధకుడు మండపములో ఉత్సవమును గాని, మహాపూజను గాని, లేదా విశేషపూజలను గాని చేయవలెను. మంగళములు పునరావృత్తమైనప్పుడు, ప్రశస్తమగు కర్మలయందు, మనస్సు వికలముగా నున్నప్పుడు, చేయకూడని పని జరిగినప్పుడు, చెడు కల వచ్చినప్పుడు, దుష్టులను చూచినప్పుడు, ఉత్పాతములు కలిగినప్పుడు, ఇతరములగు అశుభములు కలిగినప్పుడు, పెద్ద వ్యాధి వచ్చినప్పుడు, స్నానము పూజ జపము ధ్యానము హోమము దానము మొదలగు కర్మలను, ఆయా నిమిత్తములకు అనురూపముగా పురశ్చరణపూర్వకముగా చేయవలెను. శివాగ్ని విచ్ఛిన్నము (ఆరిపోవుట) అయినచో, మరల అగ్న్యాధానమును చేయవలెను. ఎవడైతే ఈ విధముగా నిత్యము సావధానతతో శివధర్మమును పాటించునో, వానికి మహేశ్వరుడు ఒకే జన్మలో మోక్షమునిచ్చును, ఎవడైతే నిత్య నైమిత్తిక కర్మలను క్రమమును తప్పకుండగా చేయునో, అతడు శ్రీకంఠనాథుని దివ్యము, ఆద్యము అగు స్థానమును పొందును. ఆ జీవుడు ఆచట వంద కోటి కల్పములు మహాభోగముల ననుభవించి, కాలాంతరము నందు అచటనుండి జారి, ఉమా-కుమార-విష్ణు-బ్రహ్మలోకములను, మరియు విశేషించి రుద్రలో కమును పొంది, అచట చిరకాలము ఉండి శాస్త్రములో చెప్పబడిన భోగములను అనుభవించి, మరల అచటనుండి పైకి వెళ్లి, అ అయిదు లోకములను అతిక్రమించి, విషకంఠుడగు శివుని నుండి జ్ఞానమును పొంది, దాని ప్రభావముచే శివపురమును పొందును.

అర్ధచర్యారతశ్చాపి ద్విరావృత్త్యైవమేవ తు ।
పశ్చాత్ జ్ఞానం సమాసాద్య శివసాయుజ్యమాప్నుయాత్ ॥
అర్ధార్ధచరితో యస్తు దేహీ దేహక్షయాత్పరమ్ ।
అండాంతం వోర్ధ్వమవ్యక్త మతీత్య భువనద్వయమ్ ॥
సంప్రాప్య పౌరుషం రౌద్రస్థానమతీంద్రజాపతేః ।
అనేకయుగసాహస్రం భుక్త్వా భోగాననేకధా ॥
పుణ్యక్షయే క్షితిం ప్రాప్య కులే మహతి జాయతే ।
తత్రాపి పూర్వసంస్కారవశేన స మహాద్యుతిః ॥
పశుధర్మాన్ పరిత్యజ్య శివధర్మరతో భవేత్ ।
తద్ధర్మగౌరవాదేవ ధ్యాత్వా శివపురం వ్రజేత్ ॥
భోగాంశ్చ వివిధాన్ భుక్త్వా విద్యేశ్వరపదం వ్రజేత్ ।
తత్ర విద్యేశ్వరైస్సార్ధం భుక్త్వా భోగాన్ బహూన్ క్రమాత్ ॥
అండస్యాంతర్బహిర్వాథ సకృదావర్తతే పునః ।
తతో లబ్ధ్వా శివజ్ఞానం పరాం భక్తిమవాప్య చ ॥
శివసాధర్మ్య మాసాద్య న భూయో విని వర్తతే ।
యశ్చాతీవ శివే భక్తో విషయాసక్తచిత్తవత్ ॥
శివధర్మానసౌ కుర్వన్న కుర్వన్నాపి ముచ్యతే ।
ఏకావృత్తో ద్విరావృత్తస్త్రిరావృత్తో నివర్తకః ॥

స పునశ్చక్రవర్తీ స్యాచ్ఛివధర్మాధికారవాన్ ।

తస్మాచ్ఛివాశ్రితో భూత్వా యేన కేనాపి హేతునా ॥

శివధర్మే మతం కుర్యాచ్ఛ్రేయసే చేత్కృతోద్యమః ।

నాత్ర నిర్బంధయిష్యామో వయం కేచన కేనచిత్ ॥

ఈ కర్మలలో సగము కర్మలయందు మాత్రమే శ్రద్ధ గలవాడైననూ ఈ విధముగా రెండు సార్లు మరల జన్మించి, తరువాత జ్ఞానమును పొంది, శివుని సాయుజ్యమును పొందును. ఏ మానవుడైతే సగములో సగము చేయునో, అతడు మరణించిన తరువాత బ్రహ్మాండము యొక్క అంతము వరకు పైకి వెళ్ళి, అవ్యక్తమును దాటి, పార్వతీపతియొక్క పౌరుషము (తత్పురుషలో కము) మరియు రౌద్రము అనే రెండు లోకములను పొంది, అనేక వేల యుగములు అనేకవిధములుగా భోగములననుభవించి, ఆ పుణ్యము ఖర్చు కాగానే, భూలోకమును పొంది గొప్ప కులములో జన్మించును. అక్కడ కూడ అతడు పూర్వ సంస్కారప్రభావముచే గొప్ప తేజస్సు గలవాడై, అజ్ఞానలక్షణములను విడిచి పెట్టి, శివ ధర్మమునందు ప్రీతి గలవాడగును. ఆ ధర్మముయొక్క గరిమచేతనే ఆతడు శివుని ధ్యానించి, శివపురమును పొందును. అచట అతడు వివిధభోగముల ననుభవించి, విద్యేశ్వర స్థానమును పొందును. అక్కడ అతడు విద్యేశ్వరులతో కలిసి బహుభోగములను క్రమముగా అనుభవించి, బ్రహ్మాండమునకు లోపల గాని, బయట గాని ఒకేసారి మరలివచ్చి (జన్మించి), తరువాత శివజ్ఞానమును పరాభక్తిని పొంది, శివుని సమానధర్మములు గల స్థాయిని పొందును. అపుడాతనికి పునరావృత్తి లేదు. ఎవడైతే విషయభోగములయందు జనులకు ఉండే ప్రీతితో సమానముగా శివునియందు అతిశయించిన భక్తి కలిగియుండునో, ఆతడు శివధర్మములను ఆచరించినా, ఆచరించ పోయినా, మోక్షమును పొందును. ఆతడు ఒకటి, రెండు లేక మూడు సార్లు మరల జన్మించిననూ, తరువాత మరలి రాడు. అతడు ఆ పర్యాయములలో చక్రవర్తియై జన్మించి, శివధర్మమును నిర్ణయించే అధికారమును కలిగి యుండును. కావున, మానవుడు శ్రేయస్సును పొందవలేననే ఉద్యమము కలవాడైనచో, ఏదో ఒక కారణముచే శివుని ఆశ్రయించి, శివధర్మమునందు. శ్రద్ధను కలిగియుండవలెను. ఈ విషయములో మేము ఎవరమైననూ ఏ విధముగానైననూ నిర్బంధము చేయబోము.

నిర్బంధేభ్యోఽ తివాదిభ్యః ప్రకృత్యైతన్న రోచతే ।
రోచతే వా పరేభ్యస్తు పుణ్యసంస్కారగౌరవత్ ॥
సంసారకరణం యేషాం న ప్రరోఢుమలం భవేత్ ।
ప్రకృత్యనుగుణం తస్మాద్విమృశ్యైతదశేషతః ॥
శివధర్మేఽ ధికుర్వీత యదీచ్ఛేచ్ఛివమాత్మనః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే నైమిత్తిక
శివధర్మవర్ణనం నామ అష్టావింశోఽధ్యాయః ॥

పుణ్య సంస్కారముయొక్క గరిమచే మాకు స్వభావము చేతనే నిర్బంధము గాని, అతి◌ిహాదము గానీ రుచించవు. అవి ఇతరులకు రుచించు గాక ! ఎవరిలోనైతే సంసారమునకు కారణమగు అజ్ఞానము బలముగా నాటుకొనుటకు సమర్థము కాలేదో, ఆ కారణముచే వారు తమకు మంగళమును కోరువారైనచో, స్వభావమునకు అనురూపముగా ఈ విషయమునంతనూ విమర్శ చేసి శివధర్మము నందు అధికారమును సంపాదించవలెను.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శివధర్మములోని నై◌ైమిత్తిక కర్మలను వర్ణించే ఇరువది ఎనిమిదవ అధ్యాయము ముగిసినది.

29 - కామ్య కర్మ నిరూపణము

శ్రీకృష్ణ ఉవాచః

భగవన్స్త్వన్ముఖాదేవ శ్రుతం శ్రుతిసమం మయా ।
స్వాశ్రితానాం శివప్రోక్తం నిత్యనైమిత్తికం తథా ॥
ఇదానీం శ్రోతుమిచ్ఛామి శివధర్మాధికారిణామ్ ।
కామ్యమప్యస్తి చేత్కర్మ వక్తుమర్హసి సాంప్రతమ్ ॥

శ్రీ కృష్ణుడు ఇట్లు పలికెను-

ఓ పూజ్యా! వేదముతో సమానమైనది, శివునిచే తన భక్తుల కొరకు చెప్పబడి◌ినది అగు నిత్యనైమిత్తికస్వరూపమును నేను నీ నోటినుండియే వినియున్నాను. శివధర్మము నందు అధికారము గల వ్యక్తులకు కామ్యకర్మలు కూడ గలవా? ఉన్నచో ఆ వివరములను నేను ఇప్పుడు వినగోరుచున్నాను. కావున , నీవా విషయమును ఇప్పుడు చెప్పదగుదువు.

ఉపమన్యురువాచః

అస్త్యైహికఫలం కించిదాముష్మికఫలం తథా ।
ఐహికాముష్మికం చాపి తచ్చ పంచవిధం పునః ॥
కించిత్క్రియామయం కర్మ కించిత్కర్మ తపోమయమ్ ॥
జపధ్యానమయం కించిత్కించిత్సర్వమయం తథా ।
క్రియామయం తథా భిన్నం హోమదానార్చన క్రమాత్ ॥
సర్వశక్తిమతామేవ నాన్యేషాం సఫలం భవేత్ ।
శక్తిశ్చాజ్ఞా మహేశస్య శివస్య పరమాత్మనః ॥
తస్మాత్కామ్యాని కర్మాణి కుర్యాదాజ్ఞాధరో ద్విజః ।
అథ వక్ష్యామి కామ్యం హి చేహాముత్ర ఫలప్రదమ్ ॥
శైవైర్మాహేశ్వరైశ్చైవ కార్యమంతర్బహిః క్రమాత్ ।
శివో మహేశ్వరశ్చేతి నాత్యంతమిహ భిద్యతే ॥
యథా తథా న భిద్యంతే శైవా మాహేశ్వరా అపి ।
శివాశ్రితా హి తే శైవా జ్ఞానయజ్ఞరతా నరాః ॥
మాహేశ్వరాస్సమాఖ్యాతా కర్మయజ్ఞరతా భువి ।
తస్మాదాభ్యంతరే కుర్యుశ్శైవా మాహేశ్వరా బహిః ॥

ఉపమన్యువు ఇట్లు చెప్పెను -

కొన్ని కర్మలు ఈ లోకమునందలి ఫలములను ఇచ్చును; అదే విధముగా మరికొన్ని◌ి పరలోక ఫలములనిచ్చును; ఇంకో కొన్ని కర్మలు ఈ రెండు రకముల ఫలములనిచ్చును. ఈ కర్మలను మరో దృష్టికోణములో అయిదు రకములుగా విభజించవచ్చును. కొన్ని కర్మలు కేవలము క్రియారూపముగా నుండును; కొన్ని కర్మలు తపస్సు రూపములో నుండును, కొన్ని కర్మలు జపము మరియు ధ్యానము

అనే రూపములో నుండును; కొన్నింటిలో ఇవి అన్నీ కలిసి ఉండును. మరల క్రియా ప్రధానమగు కర్మలో క్రమముగా హోమము, దానము మరియు పూజ అనే విభాగము గలదు. ఈ కర్మలు సకలశక్తులు గలవారికి మాత్రమే సఫలమగును; అట్లు కొనివారికి సఫలము కావు. శక్తి అనగా మహేశ్వరుడగు శివపరమాత్మ యొక్క ఆజ్ఞయే. కావున శివుని ఆజ్ఞను శిరసావహించి బ్రాహ్మణుడు కామ్య కర్మలను చేయవలెను. ఇహపరలోకములలో ఫలములనిచ్చే కామ్యకర్మలను ఇప్పుడు చెప్పెదను. వీటిని శైవులు మానసికముగను, మాహేశ్వరులు బాహ్యమునందు చేయవలెను. ఏ విధముగానైతే శివునకు, మహేశ్వరునకు అత్యంతభేదము లేదో, అదే విధముగా శైవులకు మాహేశ్వరులతో భేదము లేదు. ఈ లోకములో జ్ఞానయజ్ఞమునందు ప్రీతిగల శివ భక్తులగు మానవులు శైవులన బడుదురు. కర్మయజ్ఞమునందు ప్రీతి గలవారు మాహేశ్వరులనబడుదురు. కావున శైవులు మానసికముగను, మాహేశ్వరులు బాహ్యమునందు శివుని ఆరాధించెదరు.

న తు ప్రయోగో భిద్యేత వక్ష్యమాణస్య కర్మణః ।
పరీక్ష్య భూమిం విధివద్గంధవర్ణరసాదిభిః ॥
మనోభిలషితే తత్ర వితానవితతాంబరే ।
సుప్రలిప్తే మహీపృష్ఠే దర్పణోదరసంనిభే ॥
ప్రాచీముత్పాదయేత్పూర్వం శాస్త్ర దృష్టేన వర్త్మనా ।
ఏకహస్తం ద్విహస్తం వా మండలం పరికల్పయేత్ ॥
ఆలిఖేద్విమలం పద్మమష్టపత్రం సకర్ణికమ్ ।
రత్న హేమాదిభిశ్చూర్ణైర్యథాసంభవ సంభృతైః ॥
పంచావరణసంయుక్తం బహుశోభాసమన్వితమ్ ।
దలేషు సిద్ధయః కల్ప్యాః కేసరేషు సశక్తికాః ॥
రుద్రా వామాదయస్త్వష్టౌ పూర్వాదిదలతః క్రమాత్ ।
కర్ణికాయాం చ వైరాగ్యం బీజేషు నవ శక్తయః ॥
కందే శివాత్మకో ధర్మో నాలే జ్ఞానం శివాశ్రయమ్ ।
కర్ణికోపరి చాగ్నేయం మండలం సౌరమైందవమ్ ॥

చెప్పబోయే కర్మ విషయములో వీరిద్దరు చేయదగిన ప్రయోగములో భేదము లేదు. భూమిని యథావిధిగా గంధము, రంగు, రుచి మొదలగు అంశములలో పరీక్షించి, దానియందు మనస్సునకు నచ్చిన స్థానములో ఆకాశమునందు చందువను ఏర్పాటు చేసి, నేలను అలికి అద్దమువలె తయారు చేయవలెను. శాస్త్రములో చెప్పిన విధముగా ముందు తూర్పు దిక్కును గుర్తు పెట్టవలెను. అచట ఒకటి లేక రెండు చేతుల పరిమాణము గలది, అయిదు ఆవరణములు గలది అగు మండలమును అనేకములగు శోభలు గలదిగా చేయవలెను. దొరికిన మేరకు రత్నములు బంగారము మొదలగు వాటి పొడులను సంపాదించుకొని, వాటితో దానియందు స్వచ్ఛమైన ఎనిమిది రేకుల పద్మమును కర్ణికతో సహా వ్రాయవలెను. క్రమముగా తూర్పుతో మొదలిడి దళములయందు అష్టసిద్ధులను, కేసరములయందు వామ మొదలగు ఎనిమిది శక్తులతో కూడిన

రుద్రులను, కర్ణికయందు వైరాగ్యమును, బీజములయందు తొమ్మిది శక్తులను, పద్మముయొక్క దుంపయందు శైవధర్మమును, తూడునందు శివునకు సంబంధించిన జ్ఞానమును స్థాపించవలెను.

శివవిద్యాత్మతత్త్వాఖ్యం తత్త్వత్రయమతః పరమ్ ।

సర్వాసనోపరి సుఖం విచిత్రకుసుమాన్వితమ్ ॥

పంచావరణసంయుక్తం పూజయేదంబయా సహ ।

శుద్ధస్ఫటికసంకాశం ప్రసన్నం శీతలద్యుతిమ్ ॥

విద్యుద్వలయసంకాశజటాముకుట భూషితమ్ ।

శార్దూలచర్మవసనం కించిత్ స్మితముఖాంబుజమ్ ॥

రక్తపద్మదలప్రఖ్యపాద పాణితలాధరమ్ ।

సర్వలక్షణసంపన్నం సర్వాభరణభూషితమ్ ॥

దివ్యాయుధవరైర్యుక్తం దివ్యగంధానులేపనమ్ ।

పంచవక్త్రం దశభుజం చంద్రఖండశిఖామణిమ్ ॥

ఈ మండలములకు పైన శివ-విద్యా- ఆత్మ తత్త్వములనే మూడు తత్త్వములను, పూర్ణపద్మాసనమునకు పైన రంగురంగుల పుష్పములతో మరియు అయిదు ఆవరణలతో కూడి సుఖముగా నున్న శివుని పార్వతితో సహా పూజించవలెను. స్వచ్ఛమగు స్ఫటికమువలె ప్రకాశించువాడు, ప్రసన్నుడు, చల్లని కాంతులు గలవాడు, మెరుపు చుట్టవలె ప్రకాశించే జటామండలమును కిరీటముతో అలంకరించుకున్నవాడు, పెద్దపులి చర్మమును వస్త్రముగా ధరించినవాడు, చిరునవ్వుతో కూడియున్న ముఖపద్మము గలవాడు, ఎర్రని పద్మమువలె ప్రకాశించే అరికాళ్లు అరచేతులు మరియు పెదవులు గలవాడు, సకలలక్షణములతో నొప్పారువాడు, సకలాభరణములను అలంకరించుకున్నవాడు, దివ్యములు మరియు శ్రేష్ఠములు అగు ఆయుధములతో కూడియున్నవాడు, దివ్యమగు గంధమును పూసుకున్నవాడు, అయిదు ముఖములు పది చేతులు గలవాడు, చంద్రవంకను చూడామణిగా పెట్టుకున్నవాడు అగు శివుని ధ్యానించవలెను.

అస్య పూర్వముఖం సౌమ్యం బాలార్కసదృశప్రభమ్ ।

త్రిలోచనారవిందాఢ్యం కృతబాలేందు శేఖరమ్ ॥

దక్షిణం నీలజీమూత సమానరుచిరప్రభమ్ ।

భ్రుకుటీకుటిలం ఘోరం రక్తవృత్తేక్షణత్రయమ్ ॥

దంష్ట్రా కరాలం దుర్ధర్షం స్ఫురితాధరపల్లవమ్ ।

ఉత్తరం విద్రుమ ప్రఖ్యం నీలాలకవిభూషితమ్ ॥

సవిలాసం త్రినయనం చంద్రాభరణ శేఖరమ్ ।

పశ్చిమం పూర్ణచంద్రాభం లోచన త్రితయోజ్జ్వలమ్ ॥

చంద్రరేఖాధరం సౌమ్యం మందస్మితమనోహరమ్ ।

పంచమం స్ఫటిక ప్రఖ్యమందు రేఖాసముజ్జ్వలమ్ ॥

అతీవ సౌమ్యముత్ఫుల్లలోచన త్రితయోజ్జ్వలమ్ ।
దక్షిణే శూలపరశువజ్రఖడ్గానలో జ్జ్వలమ్ ॥
సవ్యే చ నాగనారాచఘంటాపాశాం కుశోజ్జ్వలమ్ ।
నివృత్త్యాజానుసంబద్ధమానాభేశ్చ ప్రతిష్ఠయా ॥
ఆకంఠం విద్యయా తద్వదాలలాటం తు శాంతయా ।
తదూర్ధ్వం శాంత్యతీతాఖ్యకలయా పరయా తథా ॥
పంచాధ్వవ్యాపినం సాక్షాత్కలాపంచకవిగ్రహమ్ ।
ఈశానముకుటం దేవం పురుషాఖ్యం పురాతనమ్ ॥
అఘోరహృదయం తద్వద్వామగుహ్యం మహేశ్వరమ్ ।
సద్యపాదం చ తన్మూర్తిమష్టత్రింశత్కలామయమ్ ॥

ఆయన తూర్పువైపు ముఖము సౌమ్యముగా, బాలసూర్యుని పోలిన కాంతి గలదై, పద్మములను బోలిన మూడు నేత్రములతో సంపన్నమై, చంద్రవంక శిరోభూషణముగా కలిగి యుండును. దక్షిణముఖము నల్లని మేఘములతో సమానమగు కాంతిని కలిగి, వంకర తిరిగిన కనుబొమలు గలదై, భయంకరముగా, ఎర్రని గిరగిర తిరిగే మూడు కన్నులు గలదై, కోరలతో కురూపముగా, అదిరే చిగురుటాకు వంటి క్రింది పెదవి కలిగి సహింప శక్యము కానిదిగా నుండును. ఉత్తరముఖము పగడము వలె ప్రకాశిస్తూ, నల్లని ముంగురులతో అలంకరింపబడి, వయ్యారము గలదై, మూడు కన్నులతో, చంద్రుని శిరోభూషణముగా కలిగియుండును. పశ్చిమముఖము పూర్ణచంద్రుని వలె ప్రకాశిస్తూ, మూడు కన్నులతో గొప్పగా వెలిగిపోతూ, చంద్రవంకను దాల్చినదై, సౌమ్యముగా చిరునవ్వుతో మనస్సును దోచివేయును. అయిదవ ముఖము స్ఫటికము వలె ప్రకాశిస్తూ, చంద్రవంకతో వెలిగిపోతూ, మిక్కిలి సౌమ్యముగా, పూర్తిగా వికసించిన మూడు కన్నులతో గొప్పగా ప్రకాశించుచుండును. కుడి చేతిలో శూలము, పరశువు, వజ్రము, కత్తి మరియు అగ్ని గొప్పగా ప్రకాశించుచుండును, ఎడమ చేతిలో పాము, బాణము, గంట, పాశము, మరియు అంకుశము ప్రకాశించుచుండును. మోకాళ్ల వరకు నివృత్తి కళ, బొడ్డు వరకు ప్రతిష్ఠాకళ, కంఠము వరకు విద్యాకళ, అదే విధముగా, లలాటము వరకు శాంతకళ, ఆ పైన సర్వోత్తమమగు శాంత్యతీతకళ ఉండును. శివుడే సాక్షాత్తుగా అయిదు మార్గములను వ్యాపించి యుండే అయిదు కళలతో నిండిన దేహము గలవాడు. ఆ పురాతనుడగు మహేశ్వరదేవునకు ఈశానుడు కిరీటము కాగా, తత్పురుషుడు ముఖము, అఘోరుడు హృదయము, వామదేవుడు గుహ్యము, సద్యోజాతుడు పాదము అగుచున్నారు. శివునకు ముప్పది ఎనిమిది తత్త్వములే (కళ, కాలము, నియతి, విద్య , రోగము, ప్రకృతి, గుణము, పంచభూతములు, పంచతన్మాత్రలు, పది ఇంద్రియములు, మనోబుద్ధ్యహంకారములు, శబ్దరూపరసస్పర్శగంధములు, శక్తి, చైతన్యము) స్వరూపము. అట్టి శివుని ధ్యానించవలెను.

మాతృకామయమీశానం పంచబ్రహ్మమయం తథా ।

ఓంకారాఖ్యమయం చైవ హంసశక్త్యా సమన్వితమ్ ॥

తథేచ్ఛాత్మికయా శక్త్యా సమారూఢాంకమండలమ్ ।

జ్ఞానాఖ్యయా దక్షిణతో వామతశ్చ క్రియాఖ్యయా ॥

తత్త్వత్రయమయం సాక్షాద్విద్యామూర్తిం సదాశివమ్ ।

మూర్తిం మూలేన సంకల్ప్య సకలీకృత్య చ క్రమాత్ ॥

సంపూజ్య చ యథా న్యాయమర్ఘాంతం మూలవిద్యయా ।

మూర్తిమంతం శివం సాక్షాచ్ఛక్త్యా పరమయా సహ ॥

తత్రావాహ్య మహాదేవం సదసద్వ్యక్తి వర్జితమ్ ।

పంచోపకరణం కృత్వా పూజయేత్పరమేశ్వరమ్ ॥

బ్రహ్మభిశ్చ షడంగైశ్చ తతో మాతృకయా సహ ।

ప్రణవేన శివేనైవ శక్తియుక్తేన చ క్రమాత్ ॥

శాంతేన వా తథాన్యైశ్చ వేదమంత్రైశ్చ కృత్స్నశః ।

పూజయేత్పరమం దేవం కేవలేన శివేన వా ॥

పాద్యాదిముఖవాసాంతం కృత్వా ప్రస్థాపనం వినా ।

పంచావరణపూజాం తు హ్యారభేత యథాక్రమమ్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే కామ్యకర్మ వర్ణనం నామ ఏకోనత్రింశత్తమోఽధ్యాయః ॥

వర్ణమాలయే స్వరూపముగా గలవాడు, జగత్తును నియంత్రించువాడు, పంచబ్రహ్మమ స్వరూపుడు, ఓంకారస్వరూపుడు, హంసశక్తితో కూడినవాడు, అదే విధముగా ఇచ్ఛాశక్తిచే అధిష్టించబడిన అంకమండలము గలవాడు, కుడివైపున జ్ఞానశక్తితో, ఎడమవైపున క్రియాశక్తితో కూడియున్నవాడు, మూడు తత్త్వములే స్వరూపముగా గలవాడు, సాక్షాత్తుగా విద్యయే స్వరూపముగా గలవాడు అగు సదాశివుని ధ్యానించవలెను. మూలమంత్రముతో క్రమముగా మూర్తిని కల్పించి, సకలీకరణము అనే క్రియను చేసి, మూలమంత్రముతో అర్ఘ్యము వరకు యథావిధిగా చక్కగా పూజించవలెను, పరాశక్తితో కూడియున్నవాడు, సాక్షాత్తుగా మూర్తిరూపములో నున్నవాడు, మంగళస్వరూపుడు, కార్యకారణరూపములకు అతీతమైనవాడు, పరమేశ్వరుడు అగు మహాదేవుని ఆ మూర్తియందు అవాహన చేసి, అయిదు ఉపచారములతో పూజించవలెను. పంచబ్రహ్మమంత్రములు, ఆరు అంగమంత్రములు, మాతృకామంత్రము, ఓంకారము, శక్తిమంత్రముతో గూడియున్న శివమంత్రము, శాంతిమంత్రములు, మరియు ఇతరవేదమంత్రములను క్రమముగా పఠించి, ఆ పరమేశ్వరుని పూర్ణముగా పూజించవలెను; లేదా, కేవలము శివమంత్రముతోనైననూ పూజించవలెను, పాద్యముతో మొదలిడి, తాంబూలము వరకు పూజను చేసి, ఉద్వాసనను చెప్పకుండగా, క్రమముగా అయిదు ఆవరణముల పూజను ఆరంభించవలెను.

30 - కామ్యకర్మల నిరూపణము

తత్రాదౌ శివయోః పార్శ్వే దక్షిణే వామతః క్రమాత్ ।
గంధాద్యైరర్చయేత్పూర్వం దేవౌ హేరంబషణ్ముఖౌ ॥
తతో బ్రహ్మాణి పరిత ఈశానాది యథాక్రమమ్ ।
సశక్తికాని సద్యాంతం ప్రథమావరణే యజేత్ ॥
షడంగాన్యపి తత్రైవ హృదయాదీన్యను క్రమాత్ ।
శివస్య చ శివాయాశ్చ వాహ్న్యాది సమర్చయేత్ ॥
తత్ర వామాదికాన్ రుద్రానష్టౌ వామాదిశక్తిభిః ।
అర్చయేద్వా న వా పశ్చాత్పూర్వాది పరితః క్రమాత్ ॥
ప్రథమావరణం ప్రోక్తం మయా తే యదునందన ।
ద్వితీయావరణం ప్రీత్యా ప్రోచ్యతే శ్రద్ధయా శృణు ॥
అనంతం పూర్వదిక్పత్రే తచ్ఛక్తిం తస్య వామతః ।
సూక్ష్మం దక్షిణదిక్పత్రే సహ శక్త్యా సమర్చయేత్ ॥
తతః పశ్చిమదిక్పత్రే సహ శక్త్యా శివోత్తమమ్ ।
తథైవోత్తరదిక్పత్రే చైకనేత్రం సమర్చయేత్ ॥
ఏకరుద్రం చ తచ్ఛక్తిం పశ్చాదీశదలేర్చయేత్ ।
త్రిమూర్తిం తస్య శక్తిం చ పూజయేదగ్నిదిద్దలే ॥
శ్రీకంఠం నైర్ఋతే పత్రే తచ్ఛక్తిం తస్య వామతః ।
తథైవ మారుతే పత్రే శిఖండీశం సమర్చయేత్ ॥
ద్వితీయావరణే చేజ్యాస్సర్వతశ్చక్రవర్తినః ।
తృతీయావరణే పూజ్యాశ్శక్తిభిశ్చాష్టమూర్తయః ॥

కామ్యకర్మయందు మొట్టమొదట పార్వతీపరమేశ్వరులకు కుడి వైపున విఘ్నేశ్వరుని, ఎడమవైపున కుమారస్వామిని వరుసగా గంధము మొదలగు వాటితో పూజించవలెను. తరువాత ఈశానునితో మొదలిడి వరుసగా సద్యోజాతుని వరకు శక్తులతో కూడియున్న పంచబ్రహ్మలను మొదటి అవరణలో పూజించవలెను, హృదయము మొదలగు ఆరు అంగములను మరియు పార్వతీపరమేశ్వరులను కూడ అక్కడనే ఆగ్నేయదిక్కుతో నారంభించి వరుసగా పూజించవలెను. తరువాత అచటనే వామ మొదలగు శక్తులతో కూడిన ఎనిమిది రుద్రులను తూర్పు దిక్కుతో మొదలిడి చుట్టూ అర్చించవలెను. ఈ రుద్రుల అర్చన మాత్రము వైకల్పికము (మానవచ్చును). ఓ శ్రీ కృష్ణా! నేను నీకు మొదటి అవరణమును గురించి చెప్పితిని. నేను రెండవ ఆవరణమును గురించి ప్రీతి పూర్వకముగా చెప్పుచున్నాను. శ్రద్ధతో వినుము. తూర్పు దిక్కునందలి దళములో అనంతుని, ఆయనకు ఎడమ భాగములో ఆయన శక్తిని, దక్షిణదిక్కునందలి దళములో శక్తితో కూడిన సూక్ష్మదేవుని పూజించవలెను. తరువాత పశ్చిమదిక్కునందలి దళములో శక్తితో కూడిన శివోత్తముని, అదేవిధముగా ఉత్తరదిక్కునందలి దళములో ఏకనేత్రుని పూజించవలెను. తరువాత ఈశాన్యదిక్కునందలి దళములో ఏకరుద్రుని, ఆయన

శక్తిని పూజించవలెను. ఆగ్నేయ దిక్కునందలి దళములో త్రిమూర్తిని మరియు ఆయన శక్తిని పూజించవలెను. నైరృతిదిక్కునందలి దళములో శ్రీకంఠుని, ఆయనకు ఎడమభాగమునందు ఆయన శక్తిని, అదే విధముగా వాయవ్య దిక్కునందలి దళములో శిఖండీశుని పూజించవలెను. రెండవ ఆవరణలో చక్రవర్తులనందరీని కూడ పూజించవలెను. మూడవ ఆవరణలో శక్తులతో కూడిన అష్టమూర్తులను పూజించవలెను.

అష్టసు క్రమశో దిక్షు పూర్వాదిపరతః క్రమాత్ ।
భవశ్శర్వస్తథేశానో రుద్రః పశుపతిస్తతః ॥
ఉగ్రో భీమో మహాదేవ ఇత్యష్టౌ మూర్తయః క్రమాత్ ।
అనంతరం తతశ్చైవ మహాదేవాదయః క్రమాత్ ।
శక్తిభిస్సహ సంపూజ్యాస్తత్రైకాదశ మూర్తయః ॥
మహాదేవశ్శివో రుద్రశ్శంకరో నీలలోహితః ।
ఈశానో విజయో భీమో దేవదేవో భవోద్భవః ॥
కపర్దీశశ్చ కథ్యంతే తథైకాదశ శక్తయః ।
తత్రాష్టౌ ప్రథమం పూజ్యా వాహ్నేయాది యథాక్రమమ్ ॥
దేవదేవః పూర్వపత్రే ఈశానం చాగ్నిగోచరే ।
భవోద్భవస్తయోర్మధ్యే కపాలీశస్తతః పరమ్ ॥
తస్మిన్నావరణే భూయో వృషేంద్రం పురతో యజేత్ ।
నందినం దక్షిణే తస్య మహాకాలం తథోత్తరే ॥
శాస్తారం వహ్నిదిక్పత్రే మాతౄర్దక్షిణదిగ్దలే ।
గజాస్యం నైరృతే పత్రే షణ్ముఖం వారుణే పునః ॥
జ్యేష్ఠాం వాయుదలే గౌరీముత్తరే చండమైశ్వరే ।
శాస్తృనందీశయోర్మధ్యే మునీంద్రం వృషభం యజేత్ ॥
మహాకాలస్యోత్తరతః పింగలం తు సమర్చయేత్ ।
శాస్తృమాతృసమూహస్య మధ్యే భృంగీశ్వరం తతః ॥
మాతృవిఘ్నేశమధ్యే తు వీరభద్రం సమర్చయేత్ ।
స్కందవిఘ్నేశయోర్మధ్యే యజేద్దేవీం సరస్వతీమ్ ॥

తూర్పుతో మొదలిడి చుట్టూ వరుసగా ఎనిమిది దిక్కులయందు భవుడు, శర్వుడు, ఈశానుడు, రుద్రుడు, పశుపతి, ఉగ్రుడు, భీముడు, మహాదేవుడు అను అష్టమూర్తులను, తరువాత శక్తులతో కూడియున్న మహాదేవుడు మొదలగు పదకొండు మూర్తులను చక్కగా పూజించవలెను. మహాదేవుడు, శివుడు, రుద్రుడు, శంకరుడు, నీలలోహితుడు, ఈశానుడు, విజయుడు, భీముడు, దేవదేవుడు, భవోద్భవుడు మరియు కపర్దీశుడు అనువారు ఏకాదశ రుద్రమూర్తులు. వీరికి పదకొండు శక్తులు కూడ గలవు. ముందుగా వారిలో ఎనమండుగురిని ఆగ్నేయదిక్కుతో మొదలిడి క్రమమును తప్పకుండగా పూజించవలెను. తూర్పుదళమునందు దేవదేవుని, ఆగ్నేయదళమునందు ఈశానుని, వారి మధ్యలో

భవోద్భవునీ, తరువాత కపాలీశుని పూజించవలెను. ఆ ఆవరణలో మరల తూర్పునందు వృషభరాజును, ఆయనకు దక్షిణమునందు నందిని అదే విధముగా ఉత్తరమునందు మహాకాలుని పూజించవలెను. అగ్నేయదిక్కునందలి దళములో శాస్త (అయ్యప్ప) ను, దక్షిణదిక్కునందలి దళములో మాతృకలను, నైరృతిదిక్కునందలి దళములో గజాననుని, పశ్చిమదిక్కునందు మరల కుమారస్వామిని, వాయవ్య దిక్కునందు జ్యేష్ఠాదేవిని, ఉత్తరమునందు గౌరిని, ఈశాన్యమునందు చండుని, శాస్తకు నందీశ్వరునకు మధ్యలో వృషభమహర్షిని పూజించవలెను. మహాకాలునకు ఉత్తరమునందు పింగలుని, తరువాత శాస్తకు మరియు మాతృకలకు మధ్యలో భృంగీశ్వరుని చక్కగా పూజించవలెను. మాతృకలకు మరియు విఘ్నేశ్వరునకు మధ్యలో వీరభద్రుని, కుమారస్వామికి మరియు విఘ్నేశ్వరునకు మధ్యలో సరస్వతీదేవిని చక్కగా పూజించవలెను.

జ్యేష్ఠాకుమారయోర్మధ్యే శ్రియం శివపదార్చితామ్ ।
జ్యేష్ఠాగణాంబయోర్మధ్యే మహామోటీం సమర్చయేత్ ॥
గణాంబాచండయోర్మధ్యే దేవీం దుర్గాం ప్రపూజయేత్ ।
అత్రైవావరణే భూయశ్శివానుచరసంహతిమ్ ॥
రుద్రప్రమథభూతాఖ్యాం వివిధాం చ సశక్తికామ్ ।
శివాయాశ్చ సఖీవర్గం యజేద్ధ్యాత్వా సమాహితః ॥
ఏవం తృతీయావరణే వితతే పూజితే సతి ।
చతుర్థావరణం ధ్యాత్వా బహిస్తస్య సమర్చయేత్ ॥
భానుః పూర్వదలే పూజ్యో దక్షిణే చతురాననః ।
రుద్రో వరుణదిక్పత్రే విష్ణురుత్తరదిగ్దలే ॥
చతుర్ణామపి దేవానాం పృథగావరణాన్యథా ।
తస్యాంగాని షడేవాదౌ దీప్తాద్యాభిశ్చ శక్తిభిః ॥
దీప్తా సూక్ష్మా జయా భద్రా విభూతిర్విమలా క్రమాత్ ।
అమోఘా విద్యుతా చైవ పూర్వాది పరితః స్థితాః ॥
ద్వితీయావరణే పూజ్యాశ్చతస్రో మూర్తయః క్రమాత్ ।
పూర్వాద్యుత్తరపర్యంతాశ్శక్తయశ్చ తతః పరమ్ ॥
అదిత్యో భాస్కరో భానూ రవిశ్చేత్యనుపూర్వశః ।
అర్కో బ్రహ్మా తథా రుద్రో విష్ణుశ్చైతే వివస్వతః ॥
విస్తారా పూర్వదిగ్భాగే సుతరాం దక్షిణే స్థితాః ।
బోధనీ పశ్చిమే భాగే అప్యాయిన్యుత్తరే పునః ॥
ఉషాం ప్రభాం తథా ప్రాజ్ఞాం సంధ్యామపి తతః పరమ్ ।
ఐశానాదిషు విన్యస్య ద్వితీయావరణే యజేత్ ॥

జ్యేష్ఠాదేవికి కుమారస్వామికి మధ్యలో శివుని పాదములను అర్చించే శ్రీదేవిని, జ్యేయేష్ఠాదేవికి గౌరిదేవికి మధ్యలో మహామోటిని చక్కగా పూజించవలెను. గౌరిదేవికి చండీశ్వరునకు మధ్యలో దుర్గాదేవిని విశేషముగా పూజించవలెను. ఈ

ఆవరణలోననే మరల రుద్రగణములు, ప్రమథగణములు, మరియు భూతగణములు అనే పేర్లను కలిగి వివిధ రూపములతో మరియు శక్తులతో కూడియున్న శివుని అనుచరవర్గమును పూజించవలెను. సాధకుడు ఏకాగ్రమగు మనస్సు గలవాడై పార్వతీదేవి యొక్క సఖీగణమును ధ్యానించి పూజించవలెను. ఈ విధముగా విస్తారమగు మూడవ అవరణములో పూజను చేసి, దానికి బయట నాల్గవ అవరణమును ధ్యానించి పూజించవలెను. తూర్పుదళమునందు సూర్యుని, దక్షిణమునందు బ్రహ్మను, పశ్చిమదిక్కునందలి దళమునందు రుద్రుని, ఉత్తరదిగ్దలమునందు విష్ణువును పూజించవలెను. తరువాత ఆ నలుగురు దేవతల యొక్క వేర్వేరు ఆవరణములు గలవు. మొదటి అవరణములో ముందుగా దీప్త మొదలగు శక్తులతో కూడియున్న ఆరు అంగములను పూజించవలెను. దీప్త, సూక్ష్మ జయ, భద్ర, విభూతి, విమల, అమోఘ, విద్యుత్ అను శక్తులు తూర్పుతో మొదలు పెట్టి చుట్టూ వరుసగా నున్నవి. రెండవ ఆవరణలో తూర్పుతో మొదలిడి ఉత్తరము వరకు క్రమముగా నలుగురు మూర్తులను, తరువాత వారి శక్తులను పూజించవలెను. ఆదిత్యుడు, భాస్కరుడు, భానుడు, రవి అనే నాలుగు సూర్యుని మూర్తులను మరియు అర్కుడు, బ్రహ్మ, రుద్రుడు, మరియు విష్ణువు అనే నాలుగు మూర్తులను అదే క్రమములో పూజించవలెను. తూర్పుదిక్కునందు విస్తర, దక్షిణమునందు సుతర, పశ్చిమమునందు బోధన మరియు ఉత్తరమునందు ఆప్యాయిని అను దేవతలు గలరు. వారిని పూజించిన తరువాత రెండవ ఆవరణములో ఉష, ప్రభ, ప్రాజ్ఞ, సంధ్య అను దేవతలను ఈశాన్యము మొదలగు మూలలయందు న్యాసము చేసి పూజించ వలెను.

సోమమంగారకం చైవ బుధం బుద్ధిమతాం వరమ్ ।
బృహస్పతిం బృహద్బుద్ధిం భార్గవం తేజసాం నిధిమ్ ॥
శనైశ్చరం తథా రాహుం కేతుం ధూమ్రం భయంకరమ్ ।
సమంతతో యజేదేతాంస్తృతీయావరణే క్రమాత్ ॥
అథవా ద్వాదశాదిత్యాన్ ద్వితీయావరణే యజేత్ ।
తృతీయావరణే చైవ రాశీన్ ద్వాదశ పూజయేత్ ॥
సప్త సప్తగణాంశ్చైవ బహిస్తస్య సమంతతః ।
ఋషీన్ దేవాంశ్చ గంధర్వాన్ పన్నగానప్సరోగాణాన్ ॥
గ్రామణీశ్చ తథా యక్షాన్ యాతుధానాంస్తథా హయాన్ ।
సప్తచ్ఛందోమయాంశ్చైవ వాలఖిల్యాంశ్చ పూజయేత్ ॥
ఏవం తృతీయావరణే సమభ్యర్చ్య దివాకరమ్ ।
బ్రహ్మాణమర్చయేత్పశ్చాత్త్రిభిరావరణైస్సహ ॥
హిరణ్య గర్భం పూర్వస్యాం విరాజం దక్షిణే తతః ।
కాలం పశ్చిమదిగ్భాగే పురుషం చోత్తరే యజేత్ ॥
హిరణ్య గర్భః ప్రథమో బ్రహ్మా కమలసన్నిభః ।
కాలో జాత్యంజన ప్రఖ్యః పురుషః స్ఫటికోపమః ॥

త్రిగుణో రాజస్తశ్చైవ తామసస్సాత్త్వికస్తథా ।
చత్వార ఏతే క్రమశః ప్రథమావరణే స్థితాః ॥
ద్వితీయావరణే పూజ్యాః పూర్వాదిపరతః క్రమాత్ ।
ససత్కుమారస్సనకస్సనందశ్చ సనాతనః ॥

చంద్రుడు, అంగారకుడు, బుద్ధిమంతులలో శ్రేష్ఠుడగు బుధుడు, గొప్ప బుద్ధిశాలియగు బృహస్పతి, తేజస్సులకు నిధియగు శుక్రుడు, శని, రాహువు, బూడిదరంగుతో భయమును గొల్పే కేతువు అను ఈ గ్రహములను మూడవ ఆవరణములో చుట్టూ వరుసగా పూజించవలెను. లేదా, రెండవ ఆవరణములో పన్నెండుగురు ఆదిత్యులను, మూడవ ఆవరణలో పన్నెండు రాశులను పూజించవలెను. మూడవ ఆవరణమునకు బయట చుట్టూ అంతటా నలభై తొమ్మిది మరుద్గణములను, ఋషులను, దేవతలను, గంధర్వులను, నాగులను, అప్సరసల గణములను, గ్రామదేవతలను, యక్షరాక్షసులను, వేదరూపములగు ఏడు గుర్రములను (సూర్యుని ఏడు కిరణములను), వాలఖిల్య మహర్షులను పూజించవలెను . ఈ విధముగనే, మూడవ ఆవరణములో సూర్యుని పూజించి, తరువాత మూడు ఆవరణములతో కూడియున్న బ్రహ్మను పూజించవలెను. తరువాత తూర్పుదిక్కునందు హిరణ్యగర్భుని, దక్షిణమునందు విరాట్ పురుషుని, పశ్చిమ దిక్కునందు కాలపురుషుని, ఉత్తర దిక్కునందు పురుషుని పూజించవలెను. వీరిలో మొదటివాడగు హిరణ్యగర్భుడు పద్మమును బోలియుండే బ్రహ్మయే. కాలపురుషుడు పుట్టుక తోడనే కాటుకవలె నల్లనివాడు. పురుషుడు స్ఫటికమును బోలియుండును. త్రిగుణాత్మకమగు ప్రధానము, సాత్త్వికము, రాజసము మరియు తామసము అనే నాలుగు తత్త్వములు మొదటి ఆవరణములో వరుసగా నుండును. రెండవ ఆవరణములో తూర్పుతో మొదలిడి వరుసగా సనత్కుమార, సనక, సనందన, సనాతనులను పూజించవలెను.

తృతీయావరణే పశ్చాదర్చయేచ్చ ప్రజాపతీన్ ।
అష్టౌ పూర్వాంశ్చ పూర్వాదౌ త్రీన్ ప్రాక్ పశ్చాదనుక్రమాత్ ॥
దక్షో రుచిర్భృగుశ్చైవ మరీచిశ్చ తథాంగిరాః ।
పులస్త్యః పులహశ్చైవ క్రతురత్రిశ్చ కశ్యపః ॥
వసిష్ఠశ్చేతి విఖ్యాతాః ప్రజానాం పతయస్త్విమే ।
తేషాం భార్యాశ్చ తైస్సార్ధం పూజనీయా యథాక్రమమ్ ॥
ప్రసూతిశ్చ తథాఽఽ కూతిః ఖ్యాతిస్సంభూతిదేవ చ ।
ధృతిస్స్మృతిః క్షమా చైవ సన్నతిశ్చానసూయకా ॥
దేవమాతారుంధతీ చ సర్వాః ఖలు పతివ్రతాః ।
శివార్చనరతా నిత్యం శ్రీమత్యః ప్రియదర్శనాః ॥
ప్రథమావరణే వేదాంశ్చతురో వా ప్రపూజయేత్ ।
ఇతిహాసపురాణాని ద్వితీయావరణే పునః ॥
తృతీయావరణే పశ్చాద్ధర్మశాస్త్రపురస్సరాః ।
వైదిక్యో నిఖిలా విద్యాః పూజ్యా ఏవ సమంతతః ॥

తరువాత మూడవ ఆవరణములో పదకొండు ప్రజాపతులను పూజించవలెను. తూర్పుతో మొదలిడి ఎనిమిది దిక్కులలో ఎనమండుగురిని, తరువాత మరల తూర్పు, దక్షిణము మరియు పశ్చిమము అను దిక్కులలో మిగిలిన ముగ్గురిని పూజించవలెను . ఈ పదకొండుగురు ప్రజాపతులు దక్షుడు, రుచి, భృగువు, మరీచి, అంగిరసుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, అత్రి, కశ్యపుడు, వసిషుడు అను పేర్లతో ప్రఖ్యాతిని చెందినారు. వారితో బాటు వారి భార్యలను వరుసలో పూజించవలెను. ప్రసూతి, ఆకూతి, ఖ్యాతి, సంభూతి, ధృతి, స్మృతి, క్షమ, సన్నతి, అనసూయ , దేవతల తల్లియగు అదితి, అరుంధతి అనే ఋషిపత్నులు అందరు పతివ్రతలు, నిత్యము శివుని పూజించుటలో ప్రీతి గలవారు. శోభను వెదజల్లే అ ఋషిపత్నుల దర్శనము ప్రీతిని కలిగించును. ఆవరణపూజను మరియొక విధముగా కూడ చేయవచ్చును. మొదటి ఆవరణములో నాలుగు వేదములను, రెండవ ఆవరణములో ఇతిహాసపురాణములను పూజించవలెను. తరువాత మూడవ ఆవరణములో ధర్మశాస్త్రములతో మొదలు బెట్టి, చుట్టూ వైదికవిద్యలను అన్నింటినీ పూజించవలెను.

పూర్వాదిపరతో వేదాస్తదన్యే తు యథారుచి ।
అష్టధా వా చతుర్ధా వా కృత్వా పూజాం సమంతతః ॥
ఏవం బ్రహ్మాణమభ్యర్చ్య త్రిభిరావరణైర్యుతమ్ ।
దక్షిణే పశ్చిమే పశ్చాద్రుద్రం సావరణం యజేత్ ॥
తస్య బ్రహ్మషడంగాని ప్రథమావరణం స్మృతమ్ ।
ద్వితీయావరణే చైవ విద్యేశ్వరమయం తథా ।
తృతీయావరణే భేదో విద్యతే స తు కథ్యతే ॥
చతస్రో మూర్తయస్తస్య పూజ్యాః పూర్వాదితః క్రమాత్ ॥
త్రిగుణస్సకలో దేవః పురస్తాచ్ఛివసంజ్ఞకః ।
రాజసో దక్షిణే బ్రహ్మా సృష్టికృత్పూజ్యతే భవః ॥
తామసః పశ్చిమే చాగ్నిః పూజ్యస్సంహారకో హరః ।
సాత్త్వికస్సుఖకృత్సౌమ్యే విష్ణుర్విశ్వపతిర్మృడః ॥
ఏవం పశ్చిమదిగ్భాగే శంభోః షడ్వింశకం శివమ్ ।
సమభ్యర్చ్యోత్తరే పార్శ్వే తతో వైకుంఠమర్చయేత్ ॥

తూర్పు దిక్కుతో మొదలిడి నాలుగు వేదములను క్రమముగా నాలుగు దిక్కులలో పూ◌ాజించవలెను. ఇతరములగు విద్యలను నాలుగు గాని, ఎనిమిది గాని భాగములుగా చేసి చుట్టూ పూజించవలెను. ఈ విధముగా దక్షిణమునందు మూడు ఆవరణములతో కూడియున్న బ్రహ్మను పూజించి, తరువాత పశ్చిమమునందు ఆవరణములతో కూడియున్న రుద్రుని పూజించవలెను. ఆరు వేదాంగములు (లేదా, సద్యోజాతాది అయిదుగురు బ్రహ్మలు మరియు హృదయము) రుద్రుని మొదటి ఆవరణమని చెప్పబడినది. ఎనిమిది విద్యేశ్వరులు ఆయనకు రెండవ ఆవరణము అగుదురు. మూడవ ఆవరణములో భేదము గలదు.

ఆ వివరములు చెప్పబడుచున్నవి. తూర్పుదిక్కుతో మొదలు బెట్టి వరుసగా ఆయనయొక్క నాలుగు రూపములను పూజించవలెను. మూడు గుణములు కలిగి సగుణస్వరూపుడై శివుడని ప్రఖ్యాతిని గాంచిన దేవుని తూర్పునందు, రజోగుణస్వరూపుడే సృష్టిని చేయు బ్రహ్మను దక్షిణమునందు పూజించవలెను. జగద్రూపముగా ప్రకటమగువాడు, తమోగుణ ప్రధానుడు, కాలాగ్నిరూపములో జగత్తును ఉపసంహరించువాడు అగు హరుని పశ్చిమమునందు, సత్త్వగుణ ప్రధానుడు, సుఖమునిచ్చువాడు అగు విష్ణువును ఉత్తరదిక్కునందు పూజించవలెను. జగత్తును పాలించే మృడుడు ఈయనయే. ఈ విధముగా పశ్చిమదిక్కునందు ఇరువది ఆరు తత్త్వముల శంభుని శివరూపమును చక్కగా పూజించి, తరువాత ఉత్తరదిక్కునందలి పార్శ్వమునందు విష్ణువును పూజించవలెను.

వాసుదేవం పురస్కృత్వా ప్రథమావరణే యజేత్ ।
అనిరుద్ధం దక్షిణతః ప్రద్యుమ్నం పశ్చిమే తతః ॥
సౌమ్యం సంకర్షణం పశ్చాద్వ్యత్యస్తౌ వా యజేదిమౌ ।
ప్రథమావరణం ప్రోక్తం ద్వితీయావరణం శుభమ్ ॥
మత్స్యః కూర్మో వరాహశ్చ నరసింహోఽథ వామనః ।
రామశ్చాన్యతమః కృష్ణో భవానశ్వముఖోఽపి చ ॥
తృతీయావరణే చక్రం పూర్వభాగే సమర్చయేత్ ।
నారాయణాఖ్యం యామ్యేఽస్త్రం క్వచిదవ్యాహతం యజేత్ ॥
పశ్చిమే పాంచజన్యం చ శార్ఙ్గం ధనురథోత్తరే ।
ఏవం త్ర్యావరణైస్సాక్షాద్విశ్వాఖ్యం పరమం హరిమ్ ॥
మహావిష్ణుం సదావిష్ణుం మూర్తీకృత సమర్చయేత్ ।
ఇత్థం విష్ణోశ్చతుర్వ్యూహ క్రమాన్మూర్తిచతుష్టయమ్ ।
పూజయిత్వా చ తచ్ఛ క్తీశ్చతస్రః పూజయేత్క్రమాత్ ॥
ప్రభామాగ్నేయదిగ్భాగే నైరృతే తు సరస్వతీమ్ ।
గణాంబికాం చ వాయవ్యే లక్ష్మీం రౌద్రే సమర్చయేత్ ॥
ఏవం భాన్వాదిమూర్తీనాం తచ్ఛక్తీ నామనంతరమ్ ।
పూజాం విధాయ లోకేశాంస్తత్రైవావరణే యజేత్ ॥
ఇంద్రమగ్నిం యమం చైవ నిరృతిం వరుణం తథా ।
వాయుం సోమం కుబేరం చ పశ్చాదీశానమర్చయేత్ ॥
ఏవం చతుర్థావరణం పూజాయిత్వా విధానతః ।
ఆయుధాని మహేశస్య పశ్చాద్బాహ్యం సమర్చయేత్ ॥

మొదటి ఆవరణములో తూర్పునందు వాసుదేవుని, దక్షిణమునందు అనిరుద్ధుని, పశ్చిమమునందు ప్రద్యుమ్నుని, ఉత్తరమునందు సంకర్షణుని స్థాపించి పూజించవలెను. లేదా, ప్రద్యుమ్నుని ఉత్తరమునందు, సంకర్షణుని పశ్చిమమునందు పూజించవచ్చును. ఇంతవరకు మొదటి ఆవరణము

చెప్పబడినది. ఇప్పుడు శుభకరమగు రెండవ ఆవరణము చెప్పబడుచున్నది. మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన అవతారములు, ముగ్గురు రాములలో ఎవరో ఒకరు, శ్రీకృష్ణుడవగు నీవు, హయగ్రీవుడు రెండవ ఆవరణములో పూజించబడెదరు. మూడవ ఆవరణములో చక్రమును తూర్పునందు, ఎక్కడనైననూ మొక్కవోని నారాయణాస్త్రమును దక్షిణమునందు పూజించవలెను. పశ్చిమమునందు పాంచజన్యమును, తరువాత ఉత్తరమునందు శార్ఙ్గధనస్సును పూజించవలెను. ఈ విధముగా మూడు ఆవరణములతో కూడియున్నవాడు, సాక్షాత్తుగా విశ్వము (జగత్తు) అనే నామము గలవాడు, సర్వోత్కృష్టుడు, పాపహారి, సర్వదా సర్వత్ర వ్యాపించి యున్నవాడు అగు శ్రీ మహావిష్ణువు యొక్క మూర్తులను వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, సంకర్షణ అనే నాలుగు వ్యూహముల క్రమములో చేసి, ఆ నాలుగు మూర్తులను శ్రద్ధగా పూజించవలెను . తరువాత ఆగ్నేయదిక్కునందు ప్రభా అనే శక్తిని , నైరృతియందు సరస్వతిని, వాయవ్యమునందు గణాంబికను, ఈశాన్యమునందు లక్ష్మిని పూజించవలెను. ఈ విధముగా భాను మొదలగు మూర్తులను, వారి శక్తులను పూజించి, అదే ఆవరణమునందు ఇంద్రుడు, అగ్ని, యముడు, నిరృతి, వరుణుడు, వాయువు, చంద్రుడు, కుబేరుడు, ఈశానుడు అనే లోకపాలకులను పూజించవలెను. ఈ విధముగా నాల్గవ ఆవరణమును యథావిధిగా పూజించి, తరువాత దానికి బయట మహేశ్వరుని ఆయుధములను పూజించవలెను.

శ్రీమత్త్రిశూలమీశానే వజ్రం మాహేంద్రదిఙ్ముఖే ।
పరశుం వహ్నిదిగ్భాగే యామ్యే సాయకమర్చయేత్ ॥
నైరృతే తు యజేత్ఖడ్గం పాశం వారుణగోచరే ।
అంకుశం మారుతే భాగే పినాకం చోత్తరే యజేత్ ॥
పశ్చిమాభిముఖం రౌద్రం క్షేత్రపాలం సమర్చయేత్ ।
పంచమావరణం చైవం సంపూజ్యానంతరం బహిః ॥
సర్వావరణదేవానాం బహిరా పంచమేఽథ వా ।
పంచమే మాతృభిస్సార్ధం మహోక్షం పురతో యజేత్ ॥
తతస్సమంతతః పూజ్యాస్సర్వా వై దేవయోనయః ।
ఖేచరా ఋషయస్సిద్ధా దైత్యా యక్షాశ్చ రాక్షసాః ॥
అనంతాద్యాశ్చ నాగేంద్రా నాగైస్తత్తత్కులోద్భవైః ।
డాకినీభూతవేతాల ప్రేతభైరవనాయకాః ॥
పాతాలవాసినశ్చాన్యే నానాయోనిసముద్భవాః ।
నద్యస్సముద్రా గిరయః కాననాని సరాంసి చ ॥
పశవః పక్షిణో వృక్షాః కీటాద్యాః క్షుద్రయోనయః ।
నరాశ్చ వివిధాకారా మృగాశ్చ క్షుద్రయోనయః ॥
భువనాన్యంతరండస్య తతో బ్రహ్మాండకోటయః ।
బహిరండాన్యసంఖ్యాని భువనాని సహాధిపైః ॥

బహిరండాన్యసంఖ్యాని భువనాని సహాధిపైః ॥

బ్రహ్మాండా ధారకా రుద్రా దశదిక్షు వ్యవస్థితాః ।

యద్గౌణం యచ్చ మాయేయం యద్వా శాక్తం తతః పరమ్ ॥

యత్కించిదస్తి శబ్దస్య వాచ్యం చిదచిదాత్మకమ్ ।

తత్సర్వం శివయోః పార్శ్వే బుద్ధ్వా సామాన్యతో యజేత్ ॥

శోభాయుక్తమగు త్రిశూలమును ఈశాన్యమునందు, తూర్పునందు వజ్రము◌ును, ఆగ్నేయమునందు పరశువును, దక్షిణమునందు బాణమును, నైర్ఋతియందు కత్తిని, పశ్చిమమునందు పాశమును, వాయవ్యమునందు అంకుశమును, ఉత్తరమునందు పినాకమనే ధనస్సును పూజించవలెను. తరువాత పశ్చిమము వైపు తిరిగి కూర్చున్న భయంకరాకారుడగు ఈ విధముగా అయిదవ ఆవరణమును పూజించి, తరువాత దానికి బయట గాని , లేదా సకల-ఆవరణదేవతలకు బయట గాని, లేదా, అయిదవ ఆవరణము లోపలనే గాని, తూర్పు దిక్కునందు మాతృకలతో కూడియున్న నందీశ్వరుని పూజించవలెను. తరువాత చుట్టూ సకలదేవయోనులను, ఆకాశమునందు సంచరించే ఋషులను, సిద్ధులను, దైత్యులను, యక్షులను, రాక్షసులను, ఆయా వంశములలో జన్మించిన నాగులతో కూడియున్న అనంతుడు మొదలగు సర్పరాజులను, డాకినీలను, భూతములను, భేతాళులను, ప్రేతములను, భైరవనాయకులను, పాతాళములో నివసించే వివిధయోనులలో పుట్టిన ప్రాణులను, నదులను, సముద్రములను, పర్వతములను, అడవులను, సరస్సులను, పశువులను, పక్షులను, చెట్లను, కీటకములు మొదలగు అల్పప్రాణులను, అనేకములగు ఆకారములు గల మానవులను, నీచయోనులలో జన్మించిన మృగములను , బ్రహ్మాండము లోపలనుండే భువనములను, తరువాత కోట్లాది బ్రహ్మాండములను, బ్రహ్మాండమునకు బయటనుండే అసంఖ్యాకములగు భువనములను, వాటి పాలకులను, పదిదిక్కులలో నున్నవారై బ్రహ్మాండమును నిలబెట్టే రుద్రులను పూజించవలెను. ఏది సత్త్వరజస్తమోగుణముల నుండి పుట్టినదో, ఏది మాయాకార్యమో, ఏది శక్తికార్యమో, ఏది వీటికి అతీతమో, శబ్దములకు గోచరమయ్యే చేతనాచేతనాత్మకమగు ఏ సర్వపదార్థములు గలవో ఆ సర్వము పార్వతీపరమేశ్వరుల పార్శ్వముల యందు ఉన్నదానినిగా తెలుసుకొని, దానిని సామాన్యరూపముగా ఆరాధించవలెను.

కృతాంజలిపుటాస్సర్వే చింత్యాస్స్మితముఖాస్తథా ।

ప్రీత్యా సంప్రేక్షమాణాశ్చ దేవం దేవీం చ సర్వదా ॥

ఇత్థమావరణాభ్యర్చాం కృత్వా విక్షేపశాంతయే ।

పునరభ్యర్చ్య దేవేశం పంచాక్షరముదీరయేత్ ॥

నివేదయేత్తతః పశ్చాచ్ఛివయోరమృతోపమమ్ ।

సువ్యంజనసమాయుక్తం శుద్ధం చారుమహాచరుమ్ ॥

ద్వాత్రింశదాఢకైర్ముఖ్యమధమం త్వాఢకావరమ్ ।

సాధయిత్వా యథాసంపచ్ఛ్రద్ధయా వినివేదయేత్ ॥

తతో నివేద్య పానీయం తాంబూలం చోపదంశకైః ।
నీరాజనాదికం కృత్వా పూజాశేషం సమాపయేత్ ॥
భోగోపయోగ్య ద్రవ్యాణి విశిష్టాన్యేవ సాధయేత్ ।
విత్తశాఠ్యం న కుర్వీత భక్తిమాన్ విభవే సతి ॥
శతస్యోపేక్షకస్యాపి వ్యంగం చైవానుతిష్ఠతః ।
న ఫలంత్యేవ కర్మాణి కామ్యానీతి సతాం కథా ॥
తస్మాత్సమ్యగుపేక్షాం చ త్యక్త్వా సర్వాంగయోగతః ।
కుర్యాత్కామ్యాని కర్మాణి ఫలసిద్ధిం యదీచ్ఛతి ॥
ఇత్థం పూజాం సమాప్యాథ దేవం దేవీం ప్రణమ్య చ।
భక్త్యా మనస్సమాధాయ పశ్చాత్ స్తోత్రముదీరయేత్ ॥
తతః స్తోత్రముపాస్యాంతే త్వష్టోత్తరశతావరామ్ ।
జపేత్పంచాక్షరీం విద్యాం సహస్రోత్తరముత్సుకః ॥

వారందరు చేతులను జోడించి చిరునవ్వుతో కూడిన ముఖములు గలవారై, సర్వకాలములలో పార్వతీపరమేశ్వరులను ప్రీతియుక్తముగా చూచుచున్నట్లు భావన చేయవలెను. ఈ విధముగా ఆవరణపూజను చేసి, మనస్సులోని అలజడి తగ్గుట కొరకై మరల ఆ దేవదేవుని పూజించి, పంచాక్షరమంత్రమును జపించవలెను. ఆ తరువాత వివిధములగు కూరలతో పచ్చళ్లతో కూడియున్న సుందరమగు పరిశుద్ధమైన అమృతమువంటి అన్నముతో నిండిన కుంభమును పార్వతీ పరమేశ్వరులకు నైవేద్యము పెట్టవలెను. ముప్పది రెండు తూము (నాలుగు కుంచములు) ల బియ్యముతో వండిన అన్నము ప్రథమపక్షము. కనీసము ఒక తూము బియ్యము అధమ పక్షము. సాధకుడు అన్నకుంభమును తన సంపదకు తగ్గట్లుగా తయారు చేసి శ్రద్ధతో నైవేద్యము పెట్టవలెను. తరువాత త్రాగు నీటిని, పరిమళద్రవ్యములతో కూడిన తాంబూలమును, నీరాజనము మొదలగు వాటిని సమర్పించి, మిగిలిన పూజను ముగించవలెను. ఈ పూజలో నాణ్యముగల పదార్థములను మాత్రమే వినియోగించవలెను. భక్తిగల సాధకుడు సంపద గలవాడైనచో, కక్కుర్తి పడి డబ్బు ఖర్చుకు వెనుకాడరాదు. డబ్బు ఉండి కూడ లోటు చేయువానికి, శ్రద్ధ లేనివానికి, లోపపూర్ణముగా కర్మను చేయువానికి కామ్యకర్మలు ఫలించవని మహాత్ములు చెప్పుచున్నారు. కావున, సాధకుడు ఫలసిద్ధిని కోరువాడైనచో, ఉపేక్ష చేసే స్వభావమును ప్రక్కన బెట్టి, కర్మాంగములనన్నింటినీ చక్కగా అనుష్ఠించవలెను. ఈ విధముగా పూజను పూర్తి చేసి, తరువాత పార్వతీపరమేశ్వరులకు భక్తితో నమస్కరించి, తరువాత ఏకాగ్రచిత్తముతో స్తోత్రమును పఠించవలేను. స్తోత్రమును పఠించిన తరువాత ఉత్సాహవంతుడగు సాధకుడు పంచాక్షరమంత్రమును వెయ్యి నూట యెనిమిది సార్లు జపించవలెను .

విద్యాపూజాం గురోః పూజాం కృత్వా పశ్చాద్యథాక్రమమ్ ।
యథోదయం యథాశ్రాద్ధం సదస్యానపి పూజయేత్ ॥
తత ఉద్వాస్య దేవేశం సర్వైరావరణైస్సహ ।
మండలం గురవే దద్యాద్యా గోపకరణైస్సహ ॥
శివా శ్రితేభ్యో వా దద్యాత్సర్వమేవానుపూర్వశః ।
అథవా తచ్ఛివాయైవ శివక్షేత్రే సమర్పయేత్ ॥
శివాగ్నౌ వా యజేద్దవం హోమద్రవ్యైశ్చ సప్తభిః ।
సమభ్యర్చ్య యథాన్యాయం సర్వావరణదేవతాః ॥
ఏష యోగేశ్వరో నామ త్రిషు లోకేషు విశ్రుతః ।
న తస్మాదధికః కశ్చిద్యోగోఽస్తి భువనే క్వచిత్ ॥
న తదస్తి జగత్యస్మిన్నసాధ్యం యదనేన తు ।
ఐహికం వా ఫలం కించిదాముష్మికఫలం తు వా ॥
ఇదమస్య ఫలం నేదమితి నైవ నియమ్యతే ।
శ్రేయోరూపస్య కృత్స్నస్య తదిదం శ్రేష్ఠసాధనమ్ ॥
ఇదం హి శక్యతే వక్తుం పురుషేణ యదర్చ్యతే ।
చింతామణేరివైతస్మాత్తత్తేన ప్రాప్యతే ఫలమ్ ॥
తథాపి క్షుద్రముద్దిశ్య ఫలం నైతత్ప్రయోజయేత్ ।
లఘ్వర్థీ మహతో యస్మాత్స్వయం లఘుతరో భవేత్ ॥
మహద్వా ఫలమల్పం వా కృతం చేత్కర్మ సిధ్యతి ।
మహాదేవం సముద్దిశ్య కృతం కర్మ ప్రయుజ్యతామ్ ॥

తరువాత వరుసగా విద్యను, గురువును క్రమము తప్పకుండగా పూజించి, సాధకుుడు తన సంపదకు మరియు శ్రద్ధకు తగ్గట్లుగా సభాసదులను కూడ పూజించవలెను. తరువాత ఆవరణములన్నింటితో సహా దేవదేవుని ఉద్వాసన చెప్పి, పూజలో ఉపయోగించిన పదార్థములతో బాటు మండలమును గురువునకు ఈయవలెను. లేదా, ఆ సర్వమును ఒక వరుసలో శివభక్తులకు ఈయవలెను. లేదా , దానిని శివక్షేత్రమునందు శివునికే సమర్పించవచ్చును. ఈ పూజకు బదులుగా, ఆవరణదేవతలనందరినీ యథావిధిగా చక్కగా పూజించిన పిదప శివాగ్ని యందు ఆ పరమేశ్వరుని ఏడు రకముల హోమద్రవ్యములతో ఆరాధించవచ్చును. ఈ పూజ యోగేశ్వరము అను పేరిట ముల్లోకములలో ప్రసిద్ధిని బడసినది. ఈ లోకములో దీనిని మించిన యోగము ఏదీ ఎక్కడైననూ లేదు. ఈ జగత్తులో దీనిచే సాధింప శక్యము గానిది ఇహలోకఫలము గాని, పరలోకఫలము గాని, ఏదీ లేదు. ఇదీ దీనికి ఫలము, ఇది కాదు అనే వ్యవస్థను చేయుట సంభవము కాదు. సకలములగు హితములను పొందుటకు ఇది శ్రేష్ఠమైన సాధనము. మానవుడు ఏ ఫలమును ఉద్దేశించి ఈ విధముగా ఆరాధించునో, చింతామణి (సర్వకామములనీడేర్చే మణి లేక మంత్రము) వంటి దీనివలన వానికి ఆ సర్వము సిద్ధించునని నిశ్చితముగా చెప్పవచ్చును. అయినప్పటికీ, ఈ యోగమును అల్పమగు ఫలము కొరకు అనుష్ఠించ రాదు. ఏలయనగా, గొప్పదానినుండి. తక్కువ ఫలమును కోరే వ్యక్తి

తాను కూడ చాల చులకన యగును. మహాదేవుని ఉద్దేశించి చిన్న కర్మను చేసినా, పెద్ద కర్మను చేసినా, అది తప్పక ఫలించును. కావున, సాధకుడు కర్మలను మహాదేవుని ఉద్దేశించి చేయవలెను .

తస్మాదనన్య లభ్యేషు శత్రుమృత్యుంజయాదిషు ।
ఫలేషు దృష్టాదృష్టేషు కుర్యాదేతద్విచక్షణః ॥
మహత్స్వపి చ పాపేషు మహారోగభయాదిషు ।
దుర్భిక్షాదిషు శాంత్యర్థం శాంతిం కుర్యాదనేన తు ॥
బహునా కిం ప్రలాపేన మహా వ్యాపన్నివారకమ్ ।
ఆత్మీయమస్త్రం శైవానామిదయాహ మహేశ్వరః ॥
తస్మాదితః పరం నాస్తి పరిత్రాణమహాత్మనః ।
ఇతి మత్వా ప్రయుంజానః కర్మేదం శుభమశ్నుతే ॥
స్తోత్రమాత్రం శుచిర్భూత్వా యః పఠేత్సుసమాహితః ।
సోప్యభీష్టతమాదర్ధా దష్టాంశ ఫలమాప్నుయాత్ ॥
అర్థం తస్యానుసంధాయ పర్వణ్యనశనః పఠేత్ ।
అష్టమ్యాం వా చతుర్దశ్యాం ఫలమర్ధం సమాప్నుయాత్ ॥
యస్త్వర్థమనుసంధాయ పర్వాదిషు తథా వ్రతీ ।
మాసమేకం జపేత్ స్తోత్రం సకృత్స్న ఫలమాప్నుయాత్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే శైవానాం
కామ్యకర్మవర్ణనం నామ త్రింశోఽధ్యాయః ॥.

కావున, శత్రువులను జయించుట, మృత్యువును జయించుట మొదలగు కంటికి కానవచ్చుచు ఫలముల కొరకు మాత్రమే గాక, కంటికి కానరాని (స్వర్గము మొదలగు) ఫలముల కొరకు, ఇతరములగు ఉపాయములచే లభించని ఫలముల కొరకు కూడ వివేకియగు సాధకుడు ఈ యోగమును అనుష్టించ వలెను. మహాపాపములనుండి, మహారోగము మొదలగు భయములనుండి విముక్తిని పొందుటకు, కరువు మొదలగునవి తొలగి పోవుటకు, ఈ యోగముతో శాంతిని చేయవలెను. ఇన్ని మాటలేల? ఇది శివభక్తులకు పెద్ద ఆపదలను నివారించే తన అస్త్రమని మహేశ్వరుడు చెప్పినాడు. కావున, మానవుడు తనను రక్షించుకొనుటకు ఇంతకు మించిన ఉపాయము లేదని తెలుసుకొని ఈ కర్మను ఆచరించు వ్యక్తి శుభమును పొందును. ఎవడైతే పరిశుద్ధుడై ఏకాగ్రమగు చిత్తముతో కేవలము స్తోత్రమును మాత్రమే పఠించునో, వాడు కూడ తనకు అత్యంతప్రియమగు వస్తువులో ఎనిమిదవ భాగమును పొందును. సాధకుడు పూర్ణిమ, అమావాస్య, చతుర్దశి, అష్టమి అను తిథులలో ఒకనాడు ఉపవాసమును చేసి అర్థముపై మనస్సును నిలిపి స్తోత్రమును పఠించినచో, వానికి సగము ఫలము లభించును. ఎవడైతే పూర్ణిమ మొదలగు తిథులలో వ్రతనియమమును పాటిస్తూ వరుసగా నెలరోజులు స్తోత్రమును అర్థముపై మనస్సును నిలిపి పఠించునో, వానికి పూర్ణఫలము లభించును .

31 - శివ మహా స్తోత్రము

ఉపమన్యురువాచః

స్తోత్రం వక్ష్యామి తే కృష్ణ పంచావరణమార్గతః ।

యోగేశ్వరమిదం పుణ్యం కర్మ యేన సమాప్యతే ॥

జయ జయ జగదేకనాథ శంభో ప్రకృతిమనోహర నిత్యచిత్స్వభావ ।

అతిగతకలుషప్రపంచ వాచామపి మనసాం పదవీమతీతతత్త్వమ్ ॥

స్వభావనిర్మలాభోగ జయ సుందరచేష్టిత ।

స్వాత్మతుల్యమహాశక్తే జయ శుద్ధగుణార్ణవ ॥

అనంతకాంతిసంపన్న జయాసదృశవిగ్రహ ।

అతర్క్యమహిమాధార జయానాకులమంగల ॥

నిరంజన నిరాధార జయ నిష్కారణో దయ ।

నిరంతరపరానంద జయ నిర్వృతికారణ ॥

జయాతిపరమైశ్వర్య జయతికరుణాస్పద ।

జయ స్వతంత్రసర్వస్వ జయాసదృశవైభవ ॥

జయావృతమహావిశ్వ జయానావృత కేనచిత్ ।

జయోత్తర సమస్తస్య జయాత్యంత నిరుత్తర ॥

జయాద్భుత జయాక్షుద్ర జయాక్షత జయావ్యయ ।

జయామేయ జయామాయ జయాభావ జయామల ॥

మహాభుజ మహాసార మహాగుణ మహాకథ ।

త్వదధీనమిదం కృత్స్నం జగద్ధి ససురాసురమ్ ॥

నమః పరమదేవాయ నమః పరమహేతవే ।

నమశ్శివాయ శాంతాయ నమశ్శివతరాయ తే ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను-

ఓ శ్రీకృష్ణా ! నేను నీకు పంచావరణమార్గముచే చేయబడే స్తోత్రమును చెప్పెదను. యోగేశ్వరము అనబడే (పైన చెప్పిన) ఈ కర్మ ఈ స్తోత్రముతో పరిసమాప్తమగును. జగత్తునకు అద్వితీయ ప్రభువగు ఓ శంభో! నీకు జయమగుగాక! స్వభావముచేతనే మనస్సును హరించువాడా ! శాశ్వతచైతన్యమే స్వరూపముగా గలవాడా ! సమస్తదోషములను అతిక్రమించినవాడా! నీ రూపము వాక్కులకు మాత్రమే గాక మనస్సునకు కూడ అందనిది. నీకు జయమగుగాక ! స్వభావముచే దోషరహితమగు రూపము గలవాడా ! సుందరమగు లీలలు గలవాడా! నీ గొప్ప శక్తితో తులదూగేది నీవు మాత్రమే. సకలకల్యాణగుణములకు నిధానమైనవాడా ! నీకు జయమగుగాక ! అంతు లేని కాంతితో సంపన్నమైనవాడా ! సాటిలేని విగ్రహము గలవాడా ! ఊహకు అందని మహిమకు నిలయమైనవాడా ! శాంతిరూపమగు మంగళములకు నివాసమైన వాడా ! నీకు జయమగుగాక! దోషములు లేని వాడా ! ఆధారము లేనివాడా ! (సర్వమునకు ఆధారమైనవాడా!)

కారణము లేకుండగనే ప్రకటమగువాడా ! ఏకరసమగు పరమానందమే స్వరూపముగా గలవాడా! మోక్షమునకు హేతువు అయిన వాడా! నీకు జయమగుగాక ! సర్వాతిశయమగు ఈశ్వరభావము గలవాడా! పరమదయానిధీ ! సర్వము స్వాధీనమునందు గలవాడా ! సాటిలేని వైభవము గలవాడా! నీకు జయమగుగాక ! విశాలమగు జగత్తునంతనూ విరాడ్రూపముగా వ్యాపించి యున్నవాడా ! నిన్ను కప్పివేయునది ఏదీ లేదు. సర్వమునకు అతీతమైనవాడా ! నిన్ను అతిక్రమించునది ఏదీ లేదు. నీకు జయమగుగాక ! ఆశ్చర్యమును గొల్పువాడా ! అల్పత్వము లేనివాడా ! వికారములు లేనివాడా! వినాశము లేనివాడా ! ఇంద్రియగోచరము కానివాడా పుట్టుక లేనివాడా ! దోషములు లేనివాడా ! నీకు జయమగుగాక ! గొప్ప భుజములు గలవాడా ! గొప్ప సారస్వరూపము గలవాడా ! గొప్ప గుణములు గలవాడా ! గొప్ప గాథలు కలవాడా ! గొప్ప బలము గలవాడా ! గొప్ప మాయ గలవాడా ! గొప్ప ఆనందస్వరూము గలవాడా! నీవు గొప్ప యుద్ధవీరుడవు . ఓ శివా ! పరమప్రకాశస్వరూపుడవు, సర్వకారణకారణుడవు, శాంత స్వరూపుడవు, పరమమంగళస్వరూపుడవు అగు నీకు నమస్కారము .

త్వదధీనమిదం కృత్స్నం జగద్ధి ససురాసురమ్ ।

అతస్త్వద్విహితామాజ్ఞాం క్షమతే కోఽతివర్తితుమ్ ॥

అయం పునర్జనో నిత్యం భవదేకసమాశ్రయః ।

భవానతోఽనుగృహ్యాస్మై ప్రార్థితం సంప్రయచ్ఛతు ॥

జయాంబికే జగన్మాతర్జయ సర్వజగన్మయి ।

జయానవధికైశ్వర్యే జయానుపమవిగ్రహే ॥

జయ వాఙ్మనసాతీతే జయాచిద్ధ్వాంతభంజికే ।

జయ జన్మజరాహీనే జయ కాలోత్తరోత్తరే ॥

జయానేకవిధానస్థే జయ విశ్వేశ్వరప్రియే ।

జయ విశ్వసురారాధ్యే జయ విశ్వవిజృంభిణి ॥

జయ మంగలదివ్యాంగి జయ మంగలదీపికే ।

జయ మంగలచారిత్రే జయ మంగలదాయిని ॥

నమః పరమకల్యాణగుణ సంచయమూర్తయే ।

త్వత్తః ఖలు సముత్పన్నం జగత్త్వయ్యేవ లీయతే ॥

త్వద్వినాతః ఫలం దాతుమీశ్వరోపి న శక్నుయాత్ ।

జన్మప్రభృతి దేవేశి జనోయం త్వదుపాశ్రితః ॥

అతోఽస్య తవ భక్తస్య నిర్వర్తయ మనోరథమ్ ।

పంచవక్త్రో దశభుజశ్శుద్ధస్ఫటికసన్నిభః ॥

వర్ణబ్రహ్మకలాదేహో దేవస్సకలనిష్కలః ।

శివమూర్తిసమారూఢశ్శాంత్య తీతస్సదాశివః ।

భక్త్యా మయార్చితో మహ్యం ప్రార్థితం శం ప్రయచ్ఛతు ॥

దేవతలతో మరియు రాక్షసులతో కూడియున్న ఈ జగత్తు అంతయు నీ అధీనములో నున్నది. కావున, నీవు విధించిన ఆజ్ఞను అతిక్రమించే సామర్థ్యము ఎవనికి గలదు? ఈ జనుడు (నేను) సర్వకాలములలో నిన్ను మాత్రమే ఆశ్రయించుకొని ఉన్నాడు. కావున, నీవు వీనిని అనుగ్రహించి, వీడు కోరుదానిని ఇచ్చెదవుగాక ! జగత్తునకు తల్లియగు ఓ పార్వతీ దేవీ ! నీకు జయమగుగాక! నీవే సకలజగద్రూపముగా ప్రకటమగుచున్నావు. నీ ఐశ్వర్యమునకు హద్దులు లేవు. నీ రూపమునకు సాటి లేదు. నీకు జయమగుగాక ! నీవు వాక్కునకు మరియు మనస్సునకు అతీతమైన దానవు. నీవు జడత్వము అనే చీకటిని పోగొట్టెదవు. నీకు పుట్టుక గాని, ముదుసలి తనము గాని లేవు. నీవు కాలమునకు అతీతులగు బ్రహ్మాదులకు కూడ అతీతమైనదానవు. నీకు జయమగుగాక ! అనేక ప్రకారములలో ప్రకటమగుదానా ! విశ్వేశ్వరుని ప్రియురాలా ! సకలదేవతలచే కొలువబడుదానా ! జగద్రూపముగా విజృంభించు దానా ! నీకు జయమగుగాక ! మంగళకరములు మరియు ప్రకాశమయములు అగు అవయవములు గల దానా ! మంగళములను ప్రకాశింప జేయుదానా ! మంగళకరమగు లీలలు గలదానా! మంగళములను ఇచ్చుదానా ! నీకు జయమగుగాక ! పరమమంగళప్రదములగు గుణముల సముదాయమే స్వరూపముగా గల నీకు నమస్కారము. నీనుండి పుట్టిన ఈ జగత్తు నీయందే విలీనమగుచున్నది. కావున, నీవు లేనిదే ఈశ్వరుడైననూ ఫలముల నీయజాలడు. ఓ దేవదేవీ! ఈ జనుడు (నేను) పుట్టిన నాటినుండి నిన్ను ఆశ్రయించుకొని యున్నాడు. కావున, నీ భక్తుడగు వీని మనోరథము నీడేర్చుము. అయిదు ముఖములు గలవాడు, పది భుజముల వాడు, స్వచ్ఛమగు స్ఫటికమును పోలియున్నవాడు, వర్ణములు (అక్షరములు) అయిదుగురు బ్రహ్మలు మరియు కళలే దేహముగా గలవాడు, ప్రకాశస్వరూపుడు, సగుణుడు మరియు నిర్గుణుడు, శివరూపమును దాల్చినవాడు, శాంత్యతీతకళయందు విరాజిల్లువాడు అగు సదాశివుని నేను భక్తితో ఆరాధించి ప్రార్థించుచున్నాను. ఆయన నాకు సుఖమునిచ్చు గాక !

సదాశివాంకమారూఢా శక్తిరిచ్ఛా శివాహ్వయా ।
జననీ సర్వలోకానాం ప్రయచ్ఛతు మనోరథమ్ ॥
శివయోర్దయితౌ పుత్రౌ దేవౌ హేరంబషణ్ముఖౌ ।
శివానుభావౌ సర్వజ్ఞౌ శివజ్ఞానామృతాశినౌ ॥
తృప్తౌ పరస్పరం స్నిగ్ధౌ శివాభ్యాం నిత్యసత్కృతౌ ।
సత్కృతౌ చ సదా దేవౌ బ్రహ్మాద్యైస్త్రిదశైరపి ॥
సర్వలోకపరిత్రాణం కర్తుమభ్యుదితౌ సదా ।
స్వేచ్ఛావతారం కుర్వంతౌ స్వాంశభేదైరనేకశః ॥
తావిమౌ శివయోః పార్శ్వే నిత్యమిత్థం మయార్చితౌ ।
తయోరాజ్ఞాం పురస్కృత్య ప్రార్థితం మే ప్రయచ్ఛతామ్ ॥
శుద్ధస్ఫటికసంకాశమీశానాఖ్యం సదాశివమ్ ।
మూర్ధాభిమానినీ మూర్తిశ్శివస్య పరమాత్మనః ॥

శివార్చనరతం శాంతం శాంత్యతీతం ఖమాస్థితమ్ ।
పంచాక్షరాంతిమం బీజం కలాభిః పంచభిర్యుతమ్ ॥
ప్రథమావరణే పూర్వం శక్త్యా సహ సమర్చితమ్ ।
పవిత్రం పరమం బ్రహ్మ ప్రార్థితం మే ప్రయచ్ఛతు ॥
బాలసూర్య ప్రతీకాశం పురుషాఖ్యం పురాతనమ్ ।
పూర్వవక్త్రాభిమానం చ శివస్య పరమేష్ఠినః ॥
శాంత్యాత్మకం మరుత్సంస్థం శంభోః పాదార్చనే రతమ్ ।
ప్రథమం శివబీజేషు కలాసు చ చతుష్కలమ్ ॥
పూర్వభాగే మయా భక్త్యా శక్త్యా సహ సమర్చితమ్ ।
పవిత్రం పరమం బ్రహ్మ ప్రార్థితం మే ప్రయచ్ఛతు ॥

సదాశివుని అంకమునధిష్టించి యుండునది, ఇచ్ఛాశక్తిస్వరూపిణి, శివా అను పేరు గలది, సర్వలోకములకు తల్లి అగు పార్వతి నా మనోరథమునీడేర్చు గాక ! పార్వతీపరమేశ్వరుల ముద్దుబిడ్డలు, ప్రకాశస్వరూపులు, శివునితో సమానమగు ప్రభావము గలవారు, సర్వమునెరింగిన వారు, శివజ్ఞానము అనే అమృతమునాస్వాదించి తృప్తిని చెందువారు, ఒకరినొకరు ప్రేమించువారు, పార్వతీపరమేశ్వరులచే సర్వదా ఆదరించ బడువారు, ఇంతేగాక సర్వకాలములలో బ్రహ్మ మొదలగు దేవతలచే గూడ ఆరాధింపబడే దేవులు, సర్వదా సర్వలోకములను రక్షించుటకు సంసిద్ధముగా నుండువారు, తమ అంశలలోని భేదములను బట్టి అనేకవిధములగు అవతారములను స్వేచ్ఛగా స్వీకరించువారు, నిత్యము పార్వతీపరమేశ్వరుల ప్రక్కన వెలుగొందువారు అగు ఈ గణపతి కుమారస్వాములను నేను ఈ విధముగా పూజించుచున్నాను. వారు ఆ పార్వతీపరమేశ్వరుల అజ్ఞను పురస్కరించుకొని, నా మనోరథమునీడేర్చెదరు గాక ! స్వచ్ఛమగు స్ఫటికమువలె ప్రకాశించు వాడు, ఈశానుడు అని ప్రసిద్దిని గాంచినవాడు అగు సదాశివుని ఆరాధించుచున్నాను. ఈ ఈశానుడు శివపరమాత్మయొక్క శిరస్సునకు అధిష్టాన దేవత. శివుని పూజించుటయందు ప్రీతి గలవాడు, శాంతస్వరూపుడు, శాంత్యతీతకళాస్వరూపుడై ఆకాశతత్త్వమునందు వెలుగొందు వాడు, పంచాక్షరమంత్రముయొక్క ఆఖరి బీజాక్షరమే స్వరూపముగా గలవాడు, అయిదు కళలతో కూడియున్నవాడు, ముందుగా మొదటి ఆవరణములో శక్తితో సహా చక్కగా పూజించబడువాడు, పావనుడు అగు పరంబ్రహ్మ నా మనోరథమునీడేర్చు గాక ! ఉదయించే సూర్యుని వలె ప్రకాశించువాడు, తత్పురుషుడు అని ప్రసిద్ధిని గాంచిన ఆదిపురుషుడు, శివపరమాత్మయొక్క తూర్పు ముఖమునకు అధిష్టానదేవత, శాంతికళాస్వరూపుడై వాయుతత్త్వమునందు ఉండువాడు, శంభుని పాదములను పూజించుటయందు ప్రీతి గలవాడు, పంచాక్షరమంత్రములో మొదటి బీజము స్వరూపముగా గలవాడు, కళలలోని నాలుగు కళలతో కూడియున్నవాడు, తూర్పుదిక్కునందు శక్తితో సహా నాచే పూజించబడినవాడు, పావనుడు అగు పరంబ్రహ్మ నా మనోరథమునీడేర్చు గాక !

అంజనాద్రి ప్రతీకాశమఘోరం ఘోరవిగ్రహమ్ ।

దేవస్య దక్షిణం వక్త్రం దేవదేవపదార్చకమ్ ॥

విద్యాపాదం సమారూఢం వహ్నిమండలమధ్యగమ్ ।

ద్వితీయం శివబీజేషు కలాస్వష్టకలాన్వితమ్ ॥

శంభోర్దక్షిణదిగ్భాగే శక్త్యా సహ సమర్చితమ్ ।

పవిత్రం మధ్యమం బ్రహ్మ ప్రార్థితం మే ప్రయచ్ఛతు ॥

కుంకుమక్షోదసంకాశం వామాఖ్యం పరవేషధృక్ ।

వక్త్రముత్తరమీశస్య ప్రతిష్ఠాయాం ప్రతిష్ఠితమ్ ॥

వారిమండలమధ్యస్థం మహాదేవార్చనే రతమ్ ।

తురీయం శివబీజేషు త్రయోదశకలాన్వీతమ్ ॥

దేవస్యోత్తరదిగ్భాగే శక్త్యా సహ సమర్చితమ్ ।

పవిత్రం పరమం బ్రహ్మ ప్రార్థితం మే ప్రయచ్ఛతు ॥

శంఖకుందేందుధవళం సద్యాఖ్యం సౌమ్యలక్షణమ్ ।

శివస్య పశ్చిమం వక్త్రం శివపాదార్చనే రతమ్ ॥

నివృత్తిపదనిష్ఠం చ పృథివ్యాం సమవస్థితమ్ ।

తృతీయం శివబీజేషు కలాభిశ్చాష్టభిర్యుతమ్ ॥

దేవస్య పశ్చిమే భాగే శక్త్యా సహ సమర్చితమ్ ।

పవిత్రం పరమం బ్రహ్మ ప్రార్థితం మే ప్రయచ్ఛతు ॥

కాటుక కొండను పోలియుండువాడు, భయంకరాకారుడు, దేవదేవుని దక్షిణముఖము స్వరూపముగా గలవాడు, దేవదేవుని పాదములనర్చించువాడు, విద్యా కళను అధిష్ఠించి యుండువాడు, అగ్నిమండలమునకు మధ్యలో నుండువాడు, పంచాక్షరమంత్రబీజములలో రెండవ బీజము స్వరూపముగా గలవాడు, కళలలో ఎనిమిది కళలతో కూడియున్నవాడు, శంభునకు దక్షిణదిక్కునందు శక్తితో సహా చక్కగా పూజించబడినవాడు, పావనుడు, అయిదు బ్రహ్మలలో మధ్యముడు అగు అఘోరుడు నా కోరికను తీర్చుగాక! కుంకుమ పొడివలె ప్రకాశించువాడు, వామదేవుడని ప్రసిద్ధిని గాంచినవాడు, గొప్ప వేషమును దాల్చినవాడు, శివుని ఉత్తరముఖము స్వరూపముగా గలవాడు, ప్రతిష్టాకళయందు ప్రతిష్ఠించబడి యుండువాడు, జలమండలమునకు మధ్యలో నుండువాడు, మహాదేవుని పూజించుటయందు ప్రీతి. గల వాడు, పంచాక్షరమంత్రబీజములలో నాల్గవది స్వరూపముగా గలవాడు, పదమూడు కళలతో కూడియున్నవాడు, శివునకు ఉత్తరదిక్కునందు శక్తితో సహా చక్కగా పూజించబడినవాడు, పావనుడు అగు పరంబ్రహ్మ నా అభీష్టమును ఇచ్చుగాక ! శంఖము మల్లెలు చంద్రుడు వలె తెల్లనివాడు, సద్యోజాతుడు అను పేరుతో ప్రసిద్ధిని బడసినవాడు, ప్రసన్నమగు లక్షణములు గలవాడు, శివుని పశ్చిమముఖము స్వరూపముగా గలవాడు, శివుని పాదములను కొలుచుటయందు ప్రీతి గలవాడు, నివృత్తికళను అధిష్టించి యుండువాడు, పృథివీతత్త్వమునందు ఉండువాడు, పంచాక్షరమంత్రము యొక్క మూడవ బీజము స్వరూపముగా గలవాడు, ఎనిమిది

కళలతో కూడియుండు వాడు, శివుని పశ్చిమభాగములో శక్తితో సహా చక్కగా పూజించబడినవాడు, పావనుడు అగు పరబ్రహ్మ నా మనోరథమునీడేర్చు గాక !

శివస్య తు శివాయాశ్చ హృన్మూర్తీ శివభావితే ।
తయోరాజ్ఞాం పురస్కృత్య తే మే కామం ప్రయచ్ఛతామ్ ॥
శివస్య చ శివాయాశ్చ శిఖామూర్తీ శివా శ్రితే ।
సత్కృత్య శివయోరాజ్ఞాం తే మే కామం ప్రయచ్ఛతామ్ ॥
శివస్య చ శివాయాశ్చ వర్మణీ శివభావితే ।
సత్కృత్య శివయోరాజ్ఞాం తే మే కామం ప్రయచ్ఛతామ్ ॥
శివస్య చ శివాయాశ్చ నేత్రమూర్తీ శివా శ్రితే ।
సత్కృత్య శివయోరాజ్ఞాం తే మే కామం ప్రయచ్ఛతామ్ ॥
అస్త్రమూర్తీ చ శివయోర్నిత్యమర్చనతత్పరే ।
సత్కృత్య శివయోరాజ్ఞాం తే మే కామం ప్రయచ్ఛతామ్ ॥
వామో జ్యేష్ఠస్తథా రుద్రః కాలో వికరణస్తథా ।
బలో వికరణశ్చైవ బలప్రమథనః పరః ॥
సర్వభూతస్య దమనస్తాదృశాశ్చాష్ట శక్తయః ।
ప్రార్థితం మే ప్రయచ్ఛంతు శివయోరేవ శాసనాత్ ॥
అథానంతశ్చ సూక్ష్మశ్చ శివశ్చాప్యేకనేత్రకః ।
ఏకరుద్రాఖ్యమూర్తిశ్చ శ్రీకంఠశ్చ శిఖండకః ॥
తథాష్టౌ శక్తయస్తేషాం ద్వితీయావరణేఽర్చితాః ।
తే మే కామం ప్రయచ్ఛంతు శివయోరేవ శాసనాత్ ॥
భవాద్యా మూర్తయశ్చాష్టౌ తాసామపి చ శక్తయః ।
మహాదేవాదయశ్చాన్యే తథైకాదశ మూర్తయః ॥
శక్తిభిస్సహితాస్సర్వే తృతీయావరణే స్థితాః ।
సత్కృత్య శివయోరాజ్ఞాం దిశంతు ఫలమీప్సితమ్ ॥

పార్వతీపరమేశ్వరుల హృదయమూర్తులు శివభావముతో కూడినవై వారిద్దరి ఆజ్ఞనుపురస్కరించుకొని నా మనోరథమునీడేర్చు గాక ! పార్వతీపరమేశ్వరుల శిఖామూర్తులు శివుని ఆశ్రయించి ఉన్నవై వారిద్దరి ఆజ్ఞను ఆదరించి, నా మనోరథమునీడేర్చుగాక ! పార్వతీపరమేశ్వరుల కవచమూర్తులు శివభావముతో కూడియున్నవై వారిద్దరి ఆజ్ఞను ఆదరించి, నా మనోరథమునీడేర్చు గాక ! పార్వతీపరమేశ్వరుల నేత్రమూర్తులు శివుని ఆశ్రయించి ఉన్నవై, వారిద్దరి ఆజ్ఞను ఆదరించి, నా మనోరథమునీడేర్చు గాక ! పార్వతీపరమేశ్వరుల అస్త్ర మూర్తులు నిత్యము వారిద్దరి పూజయందు ప్రీతి గలవై వారిద్దరి ఆజ్ఞను సత్కరించి, నా మనోరథమునీడేర్చు గాక ! వామదేవుడు (సుందరుడగు దేవుడు), జ్యేష్ఠుడు (ఆదిపురుషుడు), రుద్రుడు (దుఃఖములను పోగుట్టువాడు), కాలుడు (మృత్యుస్వరూపుడు), కలవికరణుడు (ఆనందస్వరూపుడు మరియు జగన్నిర్మాత), బలుడు (శక్తి స్వరూపుడు), బలవికరణుడు (శత్రుసైన్యములను హింసించువాడు),

బల ప్రమథనుడు (ప్రళయములో శక్తులను ఉపసంహరించు వాడు), సర్వభూతదమనుడు (సర్వప్రాణులను శిక్షించువాడు) అనే ఎనిమిది మూర్తులు, అటువంటి ఎనిమిది శక్తులు పార్వతీపరమేశ్వరుల శాసనముచే నా మనోరథమునీడేర్చు గాక ! తరువాత అనంతుడు, సూక్ష్ముడు, శివుడు, ఏకనేత్రుడు, ఏకరుద్రుడు, శ్రీకంఠుడు, శిఖండకుడు అనే ఎనిమిది విద్యేశ్వరులు మరియు వారి ఎనిమిది శక్తులు రెండవ ఆవరణములో పూజించబడినవి. వారు పార్వతీపరమేశ్వరుల శాసనముచే మాత్రమే నా మనోరథమునీడేర్చుగాక ! భవుడు మొదలగు ఎనిమిది మూర్తులు, వారి శక్తులు, మరియు మహాదేవుడు మొదలగు పదకొండు ఇతర మూర్తులు, మరియు వారి శక్తులు అందరు మూడవ ఆవరణములో నున్నారు. వారు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను ఆదరించి మనోరథమునీడేర్చు గాక !

వృషరాజో మహాతేజా మహామేఘసమస్వనః ।
మేరుమందర కైలాసహిమాద్రిశిఖరోపమః ॥
సితాభ్రశిఖరాకారః కకుదా పరిశోభితః ।
మహాభోగీంద్రకల్పేన వాలేన చ విరాజితః ॥
రక్తాస్యశృంగచరణో రక్తప్రాయవిలోచనః ।
పీవరోన్నతసర్వాంగస్సుచారుగ మనోజ్ఞ్వలః ॥
ప్రశస్తలక్షణః శ్రీమాన్ ప్రజ్వలన్మణిభూషణః ।
శివప్రియశ్శివాసక్తశ్శివయోర్ధ్వ జవాహనః ॥
తథా తచ్చరణన్యాసవితా పరవిగ్రహః ।
గోరాజపురుషః శ్రీమాన్ శ్రీమచ్ఛూలవరాయుధః ॥
తయోరాజ్ఞాం పురస్కృత్య స మే కామం ప్రయచ్ఛతు ॥
నందీశ్వరో మహాతేజా నగేంద్రతనయాత్మజః ।
సనారాయణకైర్దేవైర్నిత్యమభ్యర్చ్య వందితః ॥
శర్వస్యాంతః పురద్వారి సార్ధం పరిజనైః స్థితః ।
సర్వేశ్వరసమ ప్రఖ్యస్సర్వాసురవిమర్దనః ॥
సర్వేషాం శివధర్మాణామధ్యక్షత్వేఽభిషేచితః ।
శివప్రియశ్శివాసక్తః శ్రీమాన్ శూలవరాయుధః ॥
శివా శ్రితేషు సంసక్తస్త్వనురక్తశ్చ తైరపి ।
సత్కృత్య శివయోరాజ్ఞాం స మే కామం ప్రయచ్ఛతు ॥

వృషభములకు రాజు, గొప్ప తేజస్సుగలవాడు, మేఘము వలె గంభీరమగు ధ్వనినీ చేయువాడు, మేరువు మందరము కైలాసము హిమవత్పర్వతము అనే పర్వతముల శిఖరములను బోలియుండువాడు, తెల్లని మేఘముల అగ్రభాగమును పోలియుండువాడు, మూపురముతో ప్రకాశించువాడు, గొప్ప సర్పరాజును పోలియున్న తోకతో ప్రకాశించువాడు, ఎర్రని నోరు కొమ్ములు పాదములు గలవాడు, ఇంచుమించు ఎర్రనీ కన్నులు గలవాడు,

బలిసి ఎత్తుగానున్న సకల- అవయవములు గలవాడు, మిక్కిలి అందమైన నడకతో గొప్పగా ప్రకాశించువాడు, ప్రశస్తమగు లక్షణములు గలవాడు, శోభాయుతుడు, వెలిగిపోయే మణులు పొదిగిన అలంకారములు గలవాడు, శివునకు ప్రియమైనవాడు, పార్వతియందు భక్తి గలవాడు, పార్వతీపరమేశ్వరులకు పతాకమునందలి చిహ్నము మాత్రమే గాక వాహనము కూడా అయినవాడు, వారిద్దరు తమ పాదములను ఉంచుటచే పవిత్రమైన నడుము గలవాడు, గోవులకు రాజపురుషుని వంటివాడు, ప్రకాశించే గొప్ప శూలము ఆయుధముగా గలవాడు అగు నందీశ్వరుడు వారిద్దరి ఆజ్ఞను పురస్కరించుకొని నా మనో రథమునీడేర్చుగాక ! గొప్ప తేజశ్శాలి, పార్వతీదేవికి పుత్రునితో సమానమైనవాడు, నిత్యము నారాయణుడు మొదలగు దేవతలచే చక్కగా పూజించి నమస్కరించ బడువాడు, శివుని అంతఃపురముయొక్క ద్వారము వద్ద తన అనుచరులతో కూడి నిలబడి యుండువాడు, సర్వేశ్వరుడగు శివునితో సమానమగు కాంతి గలవాడు, రాక్షసులనందరినీ సంహరించినవాడు, శివవ్రతమును పాటించే భక్తులందరికీ అధ్యక్షస్థానములో అభిషేకించబడినవాడు, శివుని శరణు పొందిన వారియందు ప్రీతి గలవాడు, వారిచే కూడ ప్రేమించుబడువాడు అగు నందీశ్వరుడు వారిద్దరి ఆజ్ఞను సత్కరించి, నాకు అభీష్టమునిచ్చుగాక !

మహాకాలో మహాబాహుర్మహాదేవ ఇవాపరః ।
మహాదేవాశ్రితానాం తు నిత్యమేవాభిరక్షతు ॥
శివప్రియశ్శివాసక్తశ్శివయోరర్చకస్సదా ।
సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు కాంక్షితమ్ ॥
సర్వశాస్త్రార్థతత్త్వజ్ఞశ్శాస్తా విష్ణోః పరా తనుః ।
మహామోహాత్మతనయో మధుమాంసాసవ ప్రియః ॥
తయోరాజ్ఞాం పురస్కృత్య స మే కామం ప్రయచ్ఛతు ॥
బ్రహ్మాణీ చైవ మాహేశీ కౌమారీ వైష్ణవీ తథా ।
వారాహీ చైవ మాహేంద్రీ చాముండా చండవిక్రమా ॥
ఏతా వై మాతరస్సప్త సర్వలోకస్య మాతరః ।
ప్రార్థితం మే ప్రయచ్ఛంతు పరమేశ్వరశాసనాత్ ॥
మత్తమాతంగవదనో గంగోమాశంకరాత్మజః ।
ఆకాశదేహో దిగ్బాహుసోమసూర్యాగ్నిలోచనః ॥
ఐరావతాదిభిర్దివ్యైర్దిగ్గజైర్నిత్యమర్చితః ।
శివజ్ఞానమదోద్భిన్న స్త్రిదశానామవిఘ్న కృత్ ॥
విఘ్న కృచ్చాసురాదీనాం విఘ్నేశశ్శివభావితః ।
సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు కాంక్షితమ్ ॥
షణ్ముఖశ్శివసంభూతశ్శక్తి వజ్రధరః ప్రభుః ।
అగ్నేశ్చ తనయో దేవో హ్యపర్ణాతనయః పునః ॥
గంగాయాశ్చ గణాంబాయాః కృత్తికానాం తథైవ చ ।
విశాఖేన చ శాఖేన నైగమేయేన చావృతః ॥

ఇంద్రజిచ్చేంద్రసేనానీస్తారకాసురజిత్తథా ।
శైలానాం మేరుముఖ్యానాం వేధకశ్చ స్వతేజసా ॥
తప్తచామీకరప్రఖ్యశ్శతపత్రదలేక్షణః ।
కుమారస్సుకుమారాణాం రూపోదాహరణం మహత్ ॥
శివప్రియశ్శివాసక్తశ్శివ పాదార్చకస్సదా ।
సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు కాంక్షితమ్ ॥

గొప్ప బాహువులు గలవాడు, రెండవ మహాదేవుని వలె నుండువాడు అగు మహాకాలుడు మహాదేవుని ఆశ్రయించుకొని యున్న భక్తులను సర్వదా సర్వత్ర రక్షించుగాక ! శివునకు ప్రియుడు, పార్వతియందు భక్తి గలవాడు, నిత్యము పార్వతీపరమేశ్వరులను పూజించువాడు అగు ఆ మహాకాలుడు వారిద్దరి ఆదేశమును సత్కరించి, నా మనోరథమునీడేర్చు. గాక ! సకలశాస్త్రముల సారభూతమగు అర్థమునెరింగినవాడు, సర్వులను శాసించువాడు, విష్ణువుయొక్క రెండవ స్వరూపము, మహామోహస్వరూపిణియగు కద్రువయొక్క పుత్రుడు, మద్యము మాంసము మరియు ఆసవములను ఇష్టపడువాడు అగు శేషుడు వారిద్దరి ఆజ్ఞను. పురస్కరించుకొని, నా మనోరథమునీడేర్చు గాక ! బ్రహ్మాణి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, మాహేంద్రి, భయంకరమగు పరాక్రమముగల చాముండ అనే ఈ ఏడురు సర్వలోకములకు తల్లులు. వీరు పరమేశ్వరుని ఆదేశముచే నా మనోరథమునీడేర్చెదరు గాక ! మదించిన ఏనుగుయొక్క ముఖము గలవాడు, గంగ పార్వతి మరియు శివుల పుత్రుడు, ఆకాశమే దేహముగా గలవాడు, దిక్కులే భుజములుగా గలవాడు, చంద్రుడు సూర్యుడు మరియు అగ్ని కన్నులుగా గలవాడు,. ఐరావతము మొదలగు దేవలోకమునకు సంబంధించిన దిగ్గజములచే నిత్యము పూజించబడువాడు, శివజ్ఞానమనే మదము స్రవించే కపోలము గలవాడు, దేవతలకు విఘ్నములను కలిగించనివాడు, రాక్షసులు మొదలగు వారికి విఘ్నములను కలిగించువాడు, శివభక్తి పూరితుడు అగు విఘ్నేశ్వరుడు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను సత్కరించి, నా మనోరథమునీడేర్చు గాక !ఆరు మోములవాడు, శివుని పుత్రుడు, శక్తిని వజ్రమును ధరించువాడు, సర్వసమర్థుడు, అగ్నికి కూడ పుత్రుడు, ప్రకాశస్వరూపుడు, మరల పార్వతికి పుత్రుడు, గంగకు గణాంబకు మరియు కృత్తికలకు కూడ పుత్రుడు, విశాఖుడు శాఖుడు మరియు నైగమేయుడు అనువారిచే చుట్టువారబడి యుండువాడు, ఇంద్రుని జయించినవాడు, ఇంద్రుని సేనలను నడిపినవాడు, తారకాసురుని జయించినవాడు, తన బలముచే మేరువు మొదలగు పర్వతములను పగులగొట్టినవాడు, పుటము పెట్టిన బంగారమువలె ప్రకాశించువాడు, కలువ రేకులవంటి కన్నులవాడు, సుకుమారుల రూపమునకు గొప్ప దృష్టాంతము అయినవాడు, శివునకు ప్రియమైనవాడు, పార్వతియందు ప్రీతి గలవాడు, సర్వదా శివుని పాదములను పూజించువాడు అగు కుమారస్వామి పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను సత్కరించి, నా మనోరథమునీడేర్చు గాక !

జ్యేష్ఠా వరిష్ఠా వరదా శివయోర్యజనే రతా ।
తయోరాజ్ఞాం పురస్కృత్య సా మే దిశతు కాంక్షితమ్ ॥
త్రైలోక్యవందితా సాక్షాదుల్కాకారా గణాంబికా ।
జగత్సృష్టివివృద్ధ్యర్థం బ్రహ్మణాఽ భ్యర్థితా శివాత్ ॥
శివాయాః ప్రవిభక్తాయా భ్రువోరంతరనిస్సృతా ।
దాక్షాయణీ సతీ మేనా తథా హైమవతీ హ్యుమా ॥
కౌశిక్యాశ్చైవ జననీ భద్రకార్యాల్యాస్తథైవ చ ।
అపర్ణాయాశ్చ జననీ పాటలాయాస్తథైవ చ ॥
శివార్చనరతా నిత్యం రుద్రాణీ రుద్రవల్లభా ।
సత్కృత్య శివయోరాజ్ఞాం సా మే దిశతు కాంక్షితమ్ ॥
చండస్సర్వగణేశానశ్శంభోర్వదన సంభవః ।
సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు కాంక్షితమ్ ॥
పింగలో గణపః శ్రీమాన్ శివాసక్తశ్శివప్రియః ।
ఆజ్ఞయా శివయోరేవ స మే కామం ప్రయచ్ఛతు ॥
భృంగీశో నామ గణపశ్శివారాధనతత్పరః ।
ప్రయచ్ఛతు స మే కామం పత్యురాజ్ఞాపురస్సరమ్ ॥
వీరభద్రో మహాతేజా హిమకుందేందుసన్నిభః ।
భద్రకాళీప్రియో నిత్యం మాతౄణాం చాభిరక్షితా ॥
యజ్ఞస్య చ శిరోహర్తా దక్షస్య చ దురాత్మనః ।
ఉపేంద్రేంద్రయమదీనాం దేవానామంగతక్షకః ॥
శివస్యానుచరః శ్రీమాన్ శివశాసన పాలకః ।
శివయోశ్శాసనాదేవ స మే దిశతు కాంక్షితమ్ ॥

సర్వశ్రేష్ఠురాలు, వరములనిచ్చునది, పార్వతీపరమేశ్వరుల ఆరాధనయందు ప్రీతి గలది అగు జ్యేష్ఠాదేవి వారిద్దరి ఆజ్ఞను పురస్కరించుకొని నా మనోరథమునీడేర్చుగాక ! ముల్లోకములలో నమస్కరించ బడునది, సాక్షాత్తుగా తోకచుక్కను పోలియుండునది, జగత్తులో ప్రజాసృష్టి వర్ధిల్లుట కొరకై శివుని సకాశమునుండి బ్రహ్మచే అభ్యర్థించబడినది, శివుని నుండి వేరుపడిన పార్వతియొక్క కనుబొమల మధ్యనుండి బయటకు వచ్చినది, దాక్షాయణి సతీదేవి మేనాదేవి హైమవతి ఉమ అను రూపములలో ప్రసిద్ధిని గాంచినది, కౌశికీ భద్రకాళి అపర్ణ మరియు పాటల అను దేవీమూర్తులకు తల్లి, నిత్యము శివుని పూజించుటయందు ప్రీతి గలది, రుద్రుని భార్య, రుద్రునకు ప్రియురాలు అగు ఆ గణాంబిక పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను సత్కరించి, నా మనోరథమునీడేర్చు గాక ! సకలగణములకు ప్రభువు, శంభుని ముఖమునుండి పుట్టినవాడు అగు చండుడు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను సత్కరించి, నా మనోరథమునీడేర్చుగాక ! గణాధ్యక్షుడు, పార్వతియందు భక్తి గలవాడు, శివునకు ప్రియమైనవాడు అగు శ్రీమాన్ పింగళుడు వారిద్దరి ఆజ్ఞ చేతనే నా మనోరథమునీడేర్చు గాక !శివుని ఆరాధించుటయందు తత్పరత గల భృంగీశ్వరుడనే గణాధ్యక్షుడు తన ప్రభువగు

శివుని ఆజ్ఞను పురస్కరించుకొని, నా మనోరథము నీడేర్చు గాక ! గొప్ప తేజశ్శాలి, మంచును మల్లెలను చంద్రుని పోలి యుండువాడు, భద్రకాళికి ప్రియమైనవాడు, సర్వదా మాతృమూర్తులను అన్ని విధములుగా రక్షించువాడు, యజ్ఞపురుషునియొక్క మరియు దుర్బుద్ధియగు దక్షునియొక్క తలలను దునిమనవాడు, విష్ణువు ఇంద్రుడు యముడు మొదలగు దేవతలకు దేహశుద్ధిని చేసినవాడు, శివుని అనుచరుడు, శివుని ఆజ్ఞను పాలించువాడు అగు శ్రీమాన్ వీరభద్రుడు పార్వతీపరమేశ్వరుల శాసనముచే మాత్రమే నా మనోరథమునీడేర్చు గాక !

సరస్వతీ మహేశస్య వాక్సరోజసముద్భవా ।
శివయోః పూజనే సక్తా సా మే దిశతు కాంక్షితమ్ ॥
విష్ణోర్వక్షఃస్థితా లక్ష్మీ శివయోః పూజనే రతి ।
శివయోశ్శాసనాదేవ సా మే దిశతు కాంక్షితమ్ ॥
మహామోటీ మహాదేవ్యాః పాదపూజాపరాయణా ।
తస్యా ఏవ నియోగేన సా మే దిశతు కాంక్షితమ్ ॥
కౌశికీ సింహమారూఢా పార్వత్యాః పరమా సుతా ।
విష్ణోర్నిద్రా మహామాయా మహామహిషమర్దినీ ॥
నిశుంభశుంభసంహర్త్రి మధుమాంసాసవప్రియా ।
సత్కృత్య శాసనం మాతుస్సా మే దిశతు కాంక్షితమ్ ॥

మహేశ్వరుని పద్మమువంటి ముఖమునుండి ఉద్భవించి, పార్వతీపరమేశ్వరుల ఆరాధనయందు ప్రీతిగల ఆ సరస్వతి నా మనోరథము నీడేర్చు గాక ! (8 5) విష్ణువుయొక్క వక్షఃస్థలమునందు నివసిస్తూ పార్వతీపరమేశ్వరుల పూజయందు ప్రీతిగల లక్ష్మి వారిద్దరి ఆదేశముచే మాత్రమే నా మనోరథమునీడేర్చు గాక ! (86) మహాదేవియగు పార్వతి యొక్క పాదములను పూజించుటయే ఏకైకకర్తవ్యముగా గల ఆ మహామోటీదేవి, పార్వతీదేవి యొక్క ఆదేశము వలన మాత్రమే నా మనోరథమునీడేర్చు గాక ! (87) పార్వతీదేవియొక్క కుమార్తెలలో శ్రేష్ఠురాలు, సింహమునధిష్టించి యుండునదీ, విష్ణువును నిద్రారూపములో ఆవేశించి యున్నది, మహామాయ, మహిషుడనే మహారాక్షసుని సంహరించినది, శుంభనిశుంభులను సంహరించినది, మద్యము మాంసము మరియు ఆసవము అనువాటియందు ప్రీతిగలది అగు ఆ కౌశికీదేవి పార్వతీమాతయొక్క ఆదేశమును సత్కరించి, నా మనోరథమునీడేర్చు గాక !

రుద్రా రుద్రసమప్రఖ్యాః ప్రమథాః ప్రథితౌజసః ।

భూతా ఖ్యాశ్చ మహావీర్యా మహాదేవసమప్రభాః ॥

నిత్యముక్తా నిరుపమా నిర్ద్వంద్వా నిరుపప్లవాః।

సశక్తయస్సానుచరాస్సర్వలోక నమస్కృతాః ॥

సర్వేషామేవ లో కానాం సృష్టిసంహరణక్షమాః ।

పరస్పరానురక్తాశ్చ పరస్పరమను వ్రతాః ॥

పరస్పరమతిస్నిగ్ధాః పరస్పరనమస్కృతాః ।

శివ ప్రియతమా నిత్యం శివలక్షణలక్షితాః ॥

సౌమ్యా ఘోరాస్తథా మిశ్రాశ్చాంతరాలద్వయాత్మికాః ।

విరూపాశ్చ సురూపాశ్చ నానారూపధరాస్తథా ॥

సత్కృత్య శివయోరాజ్ఞాం తే మే కామం దిశంతు వై।

దేవ్యాః ప్రియసఖివర్గో దేవీలక్షణలక్షితః ॥

సహితో రుద్రకన్యాభిశ్శక్తిభిశ్చాప్యనేకశః।

తృతీయావరణే శంభోర్భక్త్యా నిత్యం సమర్చితః ॥

సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు మంగలమ్ ।

దివాకరో మహేశస్య మూర్తిర్దీప్తసుమండలః ॥

నిర్గుణో గుణసంకీర్ణస్తథైవ గుణకేవలః ।

అవికారాత్మకశ్చాద్య ఏకస్సామాన్య విక్రియః ॥

అసాధారణకర్మా చ సృష్టిస్థితిలయక్రమాత్ ।

ఏవం త్రిధా చతుర్ధా చ విభక్తాః పంచధా పునః ॥

చతుర్థావరణే శంభోః పూజితస్సానుగైస్సహా ।

శివప్రియశ్శివాసక్తశ్శివపాదార్చనే రతః ॥

సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు మంగలమ్ ॥

రుద్రదేవునితో సమానమగు కాంతి గల రుద్రగణములు, ప్రసిద్ధిని గాంచిన బలము గల ప్రమథగణములు మరియు మహాదేవునితో సమానమగు కాంతిగల భూతగణములు అను ఈ గణములు గొప్ప పరాక్రమము గలవి (90). సర్వకాలములలో ముక్తిని పొంది యుండువారు, సాటిలేని వారు, తమతో సమ ఉజ్జీ లేనివారు, ఆపదలనెరుంగని వారు, శక్తులతో మరియు అనుచరులతో కూడియున్నవారు, సర్వలోకములచే నమస్కరించ బడువారు (91), సకలలోకములను నిశ్చయముగా సృష్టించి సంహరించే సామర్థ్యము గలవారు అగు ఈ గణములలో ఒకరిపై నొకరికీ ప్రేమ, స్నేహము మరియు భక్తి గలవు. కావుననే, వారు ఒకరినొకరు నమస్కరించెదరు. శివునకు అత్యంత ప్రీతిపాత్రులగు వీరు నిత్యము శివుని లక్షణములచే చిహ్నించబడి యుందురు (92,93). వీరిలో కొందరు ప్రసన్నమగు రూపమును కలిగియుండగా, మరికొందరు భయంకరమగు రూపమును కలిగియుందురు. మరికొందరు ఈ రెండింటి మిశ్రమరూపమును కలిగియుందురు. మరికొందరి రూపము ఈరెండింటి మధ్యలో నుండును.

కొందరు వికృతమగు రూపమును కలిగియుండగా, మరికొందరు చక్కని రూపమును కలిగియుందురు. ఇంతేగాక, వారు అనేకరూపములను దాల్చుచుందురు (94). వారు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను సత్కరించి, నా మనోరథమునీడేర్చెదరు గాక ! పార్వతీదేవి యొక్క ప్రియసఖురాండ్ర వర్గము దేవీచిహ్నములతో కూడియుండును (9 5). వారికి రుద్రకన్యలు, అనేకశక్తులు తోడుగా నుందురు. వారు శంభుని మూడవ ఆవరణములో నిత్యము భక్తితో చక్కగా ఆరాధించ బడుదురు (96). ఈ వర్గము పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను సత్కరించి, నా మనోరథమునీడేర్చు గాక ! మహేశ్వరుని మూర్తి, ప్రకాశించే చక్కని మండలము గలవాడు, నిర్గుణుడైననూ సకలగుణములతో నిండియుండువాడు, కేవలము సద్గుణస్వరూపుడు, వికారములు తన స్వరూపము గలవాడు, ఆదిపురుషుడు, అద్వితీయుడు అగు సూర్యభగవానుని ప్రకటరూపమే ఈ సర్వప్రాణిసాధారణమగు జగత్తు (97,98), ఆయన వరుసగా సృష్టి, స్థితి మరియు లయము అనే అసాధారణమగు కర్మలను చేయుచుండును. ఈ విధముగా ఆయన మూడుగా, నాలుగు రూపములుగా, అయిదు రూపములుగా, మరల అసంఖ్యాకములగు రూపములలో తనను తాను విభజించుకొను చున్నాడు (99). ఆయన శంభుని నాల్గవ ఆవరణములో అనుచరులతో సహా పూజించ బడినాడు. శివునకు ప్రియుడు, పార్వతియందు భక్తి గలవాడు, శివుని పాదములను పూజించుటయందు ప్రీతి గలవాడు అగు ఆ సూర్యుడు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను శిరసా వహించి, నాకు కల్యాణకరమగు మార్గమును చూపుగాక!

దివాకరషడంగాని దీప్తాద్యాశ్చాష్టశక్తయః ॥
ఆదిత్యో భాస్కరో భానూ రవిశ్చేత్యనుపూర్వశః ।
అర్కో బ్రహ్మా తథా రుద్రో విష్ణుశ్చాదిత్యమూర్తయః ॥
విస్తరా సుతరా బోధిన్యాప్యాయిన్యపరాః పునః।
ఉషా ప్రభా తథా ప్రాజ్ఞా సంధ్యా చేత్యపి శక్తయః ॥
సోమాదికేతుపర్యంతా గ్రహాశ్చ శివభావితాః ।
శివయోరాజ్ఞయా నున్నా మంగలం ప్రదిశంతు మే ॥
అథవా ద్వాదశాదిత్యస్తథా ద్వాదశ శక్తయః।
ఋషయో దేవగంధర్వాః పన్నగాప్సరసాం గణాః ॥
గ్రామణ్యశ్చ తథా యక్షా రాక్షసాశ్చాసురాస్తథా ।
సప్తసప్తగణాశ్చైతే సప్తచ్ఛందోమయా హయాః ॥
వాలఖిల్యాదయశ్చైవ సర్వే శివపదార్చకాః ।
సత్కృత్య శివయోరాజ్ఞాం మంగలం ప్రదిశంతు మే ॥
బ్రహ్మాథ దేవదేవస్య మూర్తిర్భూమండలాధిపః ।
చతుష్షష్టిగుణైశ్వర్యో బుద్ధితత్త్వే ప్రతిష్ఠితః ॥
నిర్గుణో గుణసంకీర్ణస్తథైవ గుణకేవలః ।
అవికారాత్మకో దేవస్తతస్సాధారణః పురః ॥

అసాధారణకర్మా చ సృష్టిస్థితిలయక్రమాత్।

భువం త్రిధా చతుర్ధా చ విభక్తః పంచధా పునః ॥

చతుర్థావరణే శంభోః పూజితశ్చ సహానుగైః ।

శివప్రియశ్శివాసక్తశ్శివపాదార్చనే రతః ॥

సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు మంగలమ్ ।

సూర్యభగవానుని ఆరు అంగములు (ఋతువులు), దీప్త మొదలగు ఎనిమిది శక్తులు (101), క్రమముగా ఆదిత్యుడు, భాస్కరుడు, భానుడు, రవి, అర్కుడు, బ్రహ్మ రుద్రుడు మరియు విష్ణువు అనే ఈ ఆదిత్యమూర్తులు (102), విస్తర, సుతర, బోధిని, ఆప్యాయిని మరియు ఉష, ప్రభ, ప్రాజ్ఞ మరియు సంధ్య అనే శక్తులు (103), చంద్రునితో మొదలిడి కేతువు వరకు గల శివభక్తిపూర్ణులగు గ్రహములు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞచే ప్రేరితులై నాకు మంగళములనిచ్చెదరు గాక ! (104) ఈ వరుసను ఇంకో విధముగా పన్నెండుగురు ఆదిత్యులు, వారి పన్నెండుశక్తులు అనికూడా చెప్పవచ్చును. ఋషులు, దేవతలు, గంధర్వులు, నాగులు, అప్సరసల గణములు (105), గ్రామదేవతలు, యక్షులు, రాక్షసులు, అసురులు, నలభై తొమ్మిది మరుత్తుల గణము, వేదరూపములగు ఏడు గుర్రములు (106), వాలఖిల్య మొదలగు ఋషిగణములు అందరు శివుని పాదములను పూజించువారే. వీరు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను సత్కరించి, నాకు మంగళమునిచ్చెదరు గాక ! (107) భూమండలమునకు అధిపతియగు బ్రహ్మగారు ఆ దేవదేవుని మూర్తియే. అరువది నాలుగు గుణముల ఐశ్వర్యము గల ఆయన బుద్ధితత్త్వమునధిష్ఠించి యుండును (108). నిర్గుణడైననూ సకలగుణములతో నిండియుండువాడు, కేవలము సద్గుణ స్వరూపుడు, వికారములు లేని స్వరూపము గలవాడు అగు బ్రహ్మగారి యెదుట ఇతరులు సర్వులు సామాన్యులు మాత్రమే (109). ఆయన వరుసగా భూమియొక్క సృష్టి స్థితి మరియు లయము అనే అసాధారణమగు కర్మలను చేయుచుండును. ఈ విధముగా ఆయన మూడుగా, నాలుగు రూపములుగా, అయిదు రూపములుగా, మరల అసంఖ్యాకములగు రూపములలో తనను తాను విభజించుకొను చున్నాడు (110). ఆయన శంభుని నాల్గవ ఆవరణములో తన అనుచరులతో కూడి పూజించ బడినాడు. శివునకు ప్రియుడు, పార్వతియందు భక్తి గలవాడు, శివుని పాదములను పూజించుటయందు శ్రద్ధ గలవాడు అగు (111) ఆ బ్రహ్మగారు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను శిరసావహించి, నాకు మంగళమునిచ్చును గాక!

హిరణ్య గర్భో లోకేశో విరాట్ కాలశ్చ పూరుషః ॥

సనత్కుమారస్సనకసనందశ్చ సనాతనః।

ప్రజానాం పతయశ్చైవ దక్షాద్యా బ్రహ్మసూనవః ॥

ఏకాదశ సపత్నీకా ధర్మస్సంకల్ప ఏవ చ ।

శివార్చనరతాశ్చైతే శివభక్తిపరాయణాః ॥

శివా జ్ఞావశగాస్సర్వే దిశంతు మమ మంగలమ్ ।

చత్వారశ్చ తథా వేదాస్సేతిహాసపురాణకాః ॥

ధర్మశాస్త్రాణి విద్యాభిర్వైదికీభిస్సమన్వితాః ।
పరస్పరావిరుద్ధార్థాశ్శివ ప్రకృతిపాదకాః ॥
సత్కృత్య శివయోరాజ్ఞాం మంగలం ప్రదిశంతు మే ।
అథ రుద్రో మహాదేవశ్శంభోర్మూర్తిర్గరీయసీ ॥
వాహ్నేయమండలాధీశః పౌరుషైశ్వర్యవాన్ ప్రభుః ।
శివాభిమానసంపన్నో నిర్గుణస్త్రిగుణాత్మకః ॥
కేవలం సాత్త్వికశ్చాపి రాజసశ్చైవ తామసః ।
అవికారరతః పూర్వం తతస్తు సమవిక్రియః ॥
అసాధారణకర్మా చ సృష్ట్యాదికరణాత్పృథక్ ।
బ్రహ్మణోపి శిరశ్ఛేత్తా జనకస్తస్య తత్సుతః ॥
జనకస్తనయశ్చాపి విష్ణోరపి నియామకః ।
బోధకశ్చ తయోర్నిత్యమనుగ్రహకరః ప్రభుః ॥
అండస్యాంతర్బహిర్వర్తీ రుద్రో లోకద్వయాధిపః ।
శివ ప్రియశ్శివాసక్తశ్శివపాదార్చనే రతః ॥
శివస్యాజ్ఞాం పురస్కృత్య స మే దిశతు మంగలమ్ ।

లోకములకు ప్రభువగు హిరణ్యగర్భుడు, విరాట్. పురుషుడు, కాలపురుషుడు (112), సనత్కుమారుడు, సనకుడు, సనందుడు, సనాతనుడు, బ్రహ్మపుత్రులగు దక్షుడు మొదలగు పదకొండుగురు ప్రజాపతులు, వారి భార్యలు, ధర్ముడు, సంకల్పుడు అనే వీరందరు శివునియందు ఏకాంతభక్తి గలవారై శివుని పూజించుటయందు ప్రీతి గలవారు (113, 114). శివుని ఆజ్ఞకు వశవర్తులై ఉండే వీరందరు నాకు మంగళమును కలిగించు గాక ! నాలుగు వేదములు, ఇతిహాసములు, పురాణములు (115), వైదికవిద్యలతో కూడిన ధర్మశాస్త్రములు అనునవి శివతత్త్వమును ప్రతిపాదించునవి అగుటచే వాటియందు ఒకదానితో మరియొక దానికి విరోధము లేదు (116). ఇవి శివుని ఆజ్ఞను మన్నించి నాకు మంగళమునిచ్చుగాక! మరియు మహాదేవుడగు రుద్రుడు శంభుని సర్వోత్తమమగు మూర్తి (117). సర్వసమర్థుడు, పౌరుషము మరియు ఐశ్వర్యము గల వాడు అగు ఆయన అగ్నిమండలమునకు అధ్యక్షుడు. ఆయనకు శివునియందు ఏకాంతమగు భక్తి గలదు. ఆయన నిర్గుణుడే అయిననూ సత్త్వరజస్తమోగుణముల ఉపాధులను స్వీకరించును (118). ఆయన కేవలసాత్త్వికోపాధిని మాత్రమే గాక, రాజసతామస ప్రధానములగు ఉపాధులను కూడ స్వీకరించును. ఆయన స్వరూపముచే వికారములు లేనివాడే అయిననూ, సృష్టికార్యమును బట్టి వికారమును పొందుచుండును. ఈ విధముగా పరమేశ్వరుడు సృష్టికి పూర్వము నందు ప్రకృతియొక్క సామ్యస్థితికి అధిష్ఠానము కాగా, సృష్టియందు ప్రకృతిలోని వికారమునకు అధిష్ఠానమగుచున్నాడు (119). సృష్టి మొదలగు జగత్కార్యములను చేయుట మాత్రమే గాక, ఆయన అసామాన్యమగు కర్మలను చేసినాడు. ఆయన బ్రహ్మకు తండ్రి అయిననూ, ఆయనకు పుత్రుడైనాడు (120). ఆయన విష్ణువునకు కూడ తండ్రి మరియు పుత్రుడు అయి ఆయనను శాసించుచున్నాడు. నిత్యము

అనుగ్రహమును చేయువాడు, సర్వసమర్థుడు అగు ఆ రుద్రుడు వారిద్దరికి జ్ఞానమును కూడా బోధించినాడు (121). బ్రహ్మాండమునకు లోపల మరియు బయట కూడ ఉండే రుద్రుడు ఇహలోక పరలోకములకు రెండింటికి ప్రభువు. శివునకు ప్రియుడు, పార్వతి యందు భక్తి గలవాడు, శివుని పాదములను పూజించుటయందు శ్రద్ధ గలవాడు అగు ఆ రుద్రుడు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను పురస్కరించుకొని, నాకు మంగళమునిచ్చును గాక !

తస్య బ్రహ్మ షడంగాని విద్యేశానాం తథాష్టకమ్ ॥

చత్వారో మూర్తిభేదాశ్చ శివపూర్వాశ్శివార్చకాః ।

శివో భవో హరశ్చైవ మృడశ్చైవ తథాపరః ।

శివస్యాజ్ఞాం పురస్కృత్య మంగలం ప్రదిశంతు మే ॥

అథ విష్ణుర్మ హేశస్య శివస్యైవ పరా తనుః ।

వారితత్త్వాధిపస్సాక్షాదవ్యక్తపదసంస్థితః ॥

నిర్గుణస్సత్త్వబహులస్తథైవ గుణకేవలః ।

అవికారాభిమానీ చ త్రిసాధారణవిక్రియః ॥

అసాధారణకర్మా చ సృష్ట్యాదికరణాత్పృథక్ ।

దక్షిణాంగభవేనాపి స్పర్ధమానస్స్వయంభువా ॥

ఆద్యేన బ్రహ్మణా సాక్షాత్సృష్టస్స్రష్టా చ తస్య తు ।

అండస్యాంతర్బహిర్వర్తీ విష్ణుర్లోకద్వయాధిపః ॥

అసురాంతకరశ్చక్రీ శక్రస్యాపి తథానుజః।

ప్రాదుర్భూతశ్చ దశధా భృగుశాపచ్ఛలాదిహ ॥

భూభారనిగ్రహార్థాయ స్వేచ్ఛయావాతరత్ క్షితౌ ।

అప్రమేయబలో మాయీ మాయయా మోహయన్ జగత్ ॥

మూర్తిం కృత్వా మహావిష్ణుం సదావిష్ణుమథాపి వా।

వైష్ణవైః పూజితో నిత్యం మూర్తిత్రయమయాసనే ॥

శివప్రియశ్శివాసక్తశ్శివపాదార్చనే రతః ।

శివస్యాజ్ఞాం పురస్కృత్య స మే దిశతు మంగలమ్ ॥

ఆ శివుని యొక్క స్వరూపమే అయిన పంచబ్రహ్మలు, హృదయము మొదలగు ఆరు అంగములు, ఎనమండుగురు విద్యేశ్వరులు (123), శివుడు భవుడు హరుడు మరియు మృడుడు అనే నాలుగు రకముల మూర్తులు అనే వీరందరు శివునినుండి ఉద్భవించి, శివుని పూజించెదరు. వీరు శివుని ఆజ్ఞను పురస్కరించుకొని, నాకు మంగళమునిచ్చెదరు గాక ! (124) తరువాత విష్ణువు సర్వేశ్వరుడగు శివుని ఉత్కృష్టమగు స్వరూపము. జలతత్త్వమునకు అధిపతియగు విష్ణువు సాక్షాత్తుగా అవ్యక్తపదమును అధిష్ఠించి యున్నాడు (125). ఆయన నిర్గుణుడే అయిననూ, సత్త్వగుణ ప్రధానమగు ఉపాధి గలవాడై కేవలము సద్గుణస్వరూపుడై ఉన్నాడు. ఆయనకు తాను వికారములు లేనివాడననే అభిమానము ఉన్ననూ, త్రిగుణాత్మకమగు అవ్యక్తములోని వికారములు ఆయనకు

కూడ వర్ణించును (126). సృష్టి మొదలగు జగత్కార్యములు మాత్రమే గాక, ఆయన అసామాన్యమగు కర్మలనాచరించినాడు. శివుని కుడి భాగమునుండి ఉదయించిన బ్రహ్మతో ఆయన పోటీ పడుచుండును (127). ప్రథమజీవుడగు బ్రహ్మచే సృష్టించబడిన ఆయన బ్రహ్మకు తండ్రి కూడ అయినాడు. బ్రహ్మాండమునకు లోపల మరియు బయట కూడ ఉండే విష్ణువు ఇహలోక పరలోకములకు రెండింటికీ ప్రభువు (128). చక్రధారియగు విష్ణువు రాక్షసులను సంహరించును. ఆయన ఇంద్రునకు తమ్ముడు కూడా అయినాడు. భృగుమహర్షియొక్క శాపము అనే మిషతో ఆయన ఈ లోకములో పది రకములుగా అవతరించినాడు (129). ఆయన భూమియొక్క భారమును తొలగించుట కొరకై స్వీయసంకల్పముచే భూమి యందు అవతరించినాడు. ఊహకు అందని బలము గల మాయావి యగు విష్ణువు తన మాయ జగత్తును మోహింప జేయుచున్నాడు (130). వైష్ణవులు త్రిమూర్తుల స్వరూపమగు ఆసనమునందు మహావిష్ణువుయొక్క, లేదా సదావిష్ణువుయొక్క మూర్తిని ప్రతిష్ఠించి నిత్యము పూజించెదరు (131). శివునకు ప్రియుడు, పార్వతియందు భక్తి గలవాడు, శివుని పాదములను పూజించుటయందు శ్రద్ధ గలవాడు అగు ఆ విష్ణువు శివుని ఆజ్ఞను పురస్కరించుకొని, నాకు మంగళమునిచ్చును గాక !

వాసుదేవోఽ నిరుద్ధశ్చ ప్రద్యుమ్నశ్చ తతః పరః ।
సంకర్షణస్సమాఖ్యాతాశ్చతస్రో మూర్తయే హరేః ॥
మత్స్యః కూర్మో వరాహశ్చ నారసింహోఽథ వామనః ।
రామత్రయం తథా కృష్ణో విష్ణుస్తురగవక్త్రకః ॥
చక్రం నారాయణస్యాస్త్రం పాంచజన్యం చ శార్ఙ్గకమ్ ।
సత్కృత్య శివయోరాజ్ఞాం మంగలం ప్రదిశంతు మే ॥
ప్రభా సరస్వతీ గౌరీ లక్ష్మీశ్చ శివభావితా ।
శివయోశ్శాసనాదేతా మంగలం ప్రదిశంతు మే ॥
ఇంద్రోఽగ్నిశ్చ యమశ్చైవ నిరృతిర్వరుణస్తథా।
వాయుస్సోమః కుబేరశ్చ తథేశానస్త్రిశూలధృక్ ॥
సర్వే శివార్చనరతాశివసద్భావ భావితాః।
సత్కృత్య శివయోరాజ్ఞాం మంగలం ప్రదిశంతు మే ॥
త్రిశూలమథ వజ్రం చ తథా పరశుసాయకౌ ।
ఖడ్గపాశాంకుశాశ్చైవ పినాకశ్చాయుధోత్తమః ॥
దివ్యాయుధాని దేవస్య దేవ్యాశ్చైతాని నిత్యశః ।
సత్కృత్య శివయోరాజ్ఞాం రక్షాం కుర్వంతు మే సదా ॥
వృషరూపధరో దేవస్సౌరభేయో మహాబలః ।
వడవాఖ్యానలస్పర్ధీ పంచగోమాతృభిర్వృతః ॥
వాహనత్వమనుప్రాప్తస్తపసా పరమేశయోః ।
తయోరాజ్ఞాం పురస్కృత్య స మే కామం ప్రయచ్ఛతు ॥

వాసుదేవుడు, అనిరుద్ధుడు, ప్రద్యుమ్నుడు మరియు సంకర్షణుడు అను వారలు శ్రీహరి యొక్క నాలుగు మూర్తులు (వ్యూహములు) అని చెప్పబడుచున్నారు (133). మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, బలరామ, పరశురామ, శ్రీరామ, శ్రీకృష్ణ హయగ్రీవ అనునవి విష్ణుని అవతారములు (134). వీరు మాత్రమే గాక, చక్రము, నారాయణాస్త్రము, పాంచజన్యము, శార్ఙ్గము అనే ధనస్సు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను శిరసా వహించి, నాకు మంగళము నిచ్చు గాక ! (135) ప్రభాదేవి, సరస్వతి, గౌరి మరియు శివభక్తురాలగు లక్ష్మి అనే ఈ తల్లులు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞచే నాకు శుభమునిచ్చెదరు గాక ! (136) ఇంద్రుడు, అగ్ని, యముడు, నిర్పతి, వరుణుడు, వాయువు, చంద్రుడు, కుబేరుడు మరియు త్రిశూలమును ధరించే ఈశానుడు (137) అనే వీరందరు శివుని పూజించుటయందు ప్రీతి గలవారే. శివునియందు సద్భక్తితో నిండిన హృదయములు గల వీరు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను శిరసా వహించి, నాకు మంగళమునిచ్చు గాక ! (138) త్రిశూలము, వజ్రము, పరశువు, బాణము, ఖడ్గము, పాశము, అంకుశము మరియు ఆయుధములలో శ్రేష్ఠమగు పినాకమనే ధనుస్సు (139) అనునవి ఆ శివుని దివ్యములగు ఆయుధములు. ఇవి నిత్యము ఆయనతో ఉండును. ఇవి మాత్రమే గాక, దేవి యొక్క ఆయుధములు కూడ పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను శిరసా వహించి, సర్వకాలములలో నన్ను రక్షించు గాక ! (140) సురభి (కామధేనువు) యొక్క మహాబలశాలియగు పుత్రుడు వృషభరూపములోనున్న దేవుడు. ఆయన బడబాగ్నితో కూడపోటీ పడుచుండును. ఆయన చుట్టూ అయిదు గోమాతలు ఉండును (141). ఆయన తపస్సు చేసి, పార్వతీపరమేశ్వరుల వాహనము అనే పదవిని పొందినాడు. ఆయన వారిద్దరి ఆజ్ఞను పురస్కరించుకొని నా మనో రథమునీడేర్చు గాక !

నందా సునందా సురభిస్సుశీలా సుమనాస్తథా ।
పంచ గోమాతరస్త్వేతాశ్శివలోకే వ్యవస్థితాః ।
శివభక్తిపరా నిత్యం శివార్చనపరాయణాః ।
శివయోశ్శాసనాదేవ దిశంతు మమ వాంఛితమ్ ॥
క్షేత్రపాలో మహాతేజా నీలజీమూతసన్నిభః ।
దంష్ట్రాకరాల వదనస్స్ఫురద్రక్తాధరోజ్జ్వలః ॥
రక్తోర్ధ్వమూర్ధజః శ్రీమాన్ భ్రుకుటీకుటిలేక్షణః ।
రక్తవృత్త త్రినయనశ్శశిపన్నగ భూషణః ॥
నగ్నస్త్రి శూలపాశాసికపాలోద్యత పాణికః ।
భైరవో భైరవైస్సిద్ధైర్యోగినీభిశ్చ సంవృతః ॥
క్షేత్రే క్షేత్రే సమాసీనః స్థితో యో రక్షకస్సతామ్ ।
శివప్రణామ పరమశ్శివ సద్భావభావితః ॥
శివా శ్రితాన్ విశేషేణ రక్షన్ పుత్రానివౌరసాన్।
సత్కృత్య శివయోరాజ్ఞాం స మే దిశతు మంగలమ్ ॥

తాలజంఘాదయస్తస్య ప్రథమావరణేర్చితాః ।

సత్కృత్య శివయోరాజ్ఞాం చత్వారస్సమవంతు మామ్ ॥

భైరవాద్యాశ్చ యే చాన్యే సమంతాత్తస్య వేష్టితాః ।

తేఽపి మామనుగృహ్ణాంతు శివశాసనగౌరవాత్ ॥

నంద, సునంద, సురభి, సుశీల మరియు సుమనస్సు అనే ఈ అయిదుగురు గోమాతలు శివలోకములో స్థిరముగా నుండెదరు (143). శివభక్తిపరాయణులగు వీరు నిత్యము శివుని పూజించుటయందు తత్పరత గలవారు. వీరు పార్వతీపరమేశ్వరుల శాసనముచే మాత్రమే నాకు మనోరథమునీడేర్చెదరు గాక ! (14 4) క్షేత్రపాలుడు, గొప్ప తేజశ్శాలి, నల్లని మేఘమును పోలియుండువాడు, కోరలతో భయంకరమగు ముఖము గలవాడు, కంపించే ఎర్రని క్రింది పెదవితో ప్రకాశించువాడు (145), పైకి లేచియున్న ఎర్రని శిరోజములతో శోభిల్లువోడు, ముడివడిన కనుబొమలతో వక్రముగా చూచువాడు, ఎర్రని గిరగిర తిరిగే మూడు కన్నులు గలవాడు, చంద్రవంక మరియు పాములు ఆభరణములుగా గలవాడు (146), దిగంబరుడు, చేతులలో త్రిశూలమును పాశమును కత్తిని మరియు కపాలమును ఎత్తి పట్టుకున్నవాడు, భైరవులతో సిద్ధులతో మరియు యోగినులతో చుట్టువారబడి యున్నవాడు, ప్రతి క్షేత్రమునందు కూర్చుని ఉండువాడు, నిలబడి సత్పురుషులను రక్షించువాడు, శివుని నమస్కరించుటయందు తత్పరుడు, శివుని యందలి సద్భక్తితో నిండిన హృదయము గలవాడు, శివభక్తులను విశేషించి కన్న కొడుకులను వలె రక్షించువాడు అగు ఆ భైరవుడు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను శిరసా వహించి నాకు మంగళమార్గమును చూపుగాక ! (147-149) శివుని మొదటి ఆవరణములో తాలజంఘుడు మొదలగు వారు పూజించ బడినారు. వారు నలుగురు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞను శిరసా వహించి నన్ను చక్కగా రక్షించెదరు గాక ! (150) శివుని చుట్టువారియున్న భైరవుడు మొదలగు వారు అందరు కూడ శివుని ఆజ్ఞయందలి గౌరవముచే నన్ను అనుగ్రహించెదరు గాక !

నారదాద్యాశ్చ మునయో దివ్యా దేవైశ్చ పూజితాః ।

సాధ్యా నాగాశ్చ యే దేవా జనలోకనివాసినః ॥

వినిర్వృత్తాధికారాశ్చ మహర్లోకనివాసినః ।

సప్తర్షయస్తథాన్యే వై వైమానికగణైస్సహ ॥

సర్వే శివార్చనరతాశ్శివా జ్ఞావశవర్తినః ।

శివయోరాజ్ఞయా మహ్యం దిశంతు మమ కాంక్షితమ్ ॥

గంధర్వాద్యాః పిశాచాంతాశ్చతస్రో దేవయోనయః ।

సిద్ధా విద్యాధరాద్యాశ్చ యేఽపి చాన్యే నభశ్చరాః ॥

అసురా రాక్షసాశ్చైవ పాతాలతలవాసినః ।

అనంతాద్యాశ్చ నాగేంద్ర వైనతేయాదయో ద్విజాః ॥

కూష్మాండాః ప్రేతవేతాలా గ్రహా భూతగణాః పరే ।

డాకిన్యశ్చాపి యోగిన్యశ్శాకిన్యశ్చాపి తాదృశాః ॥

క్షేత్రారామగృహాదీని తీర్థాన్యాయతనాని చ।

ద్వీపాస్సముద్రా నద్యశ్చ సదాశ్చాన్యే సరాంసి చ ॥

గిరయశ్చ సుమేర్వాద్యాః కాననాని సమంతతః।

పశవః పక్షిణో వృక్షాః కృమికీటాదయో మృగాః ॥

భువనాన్యపి సర్వాణి భువనానామధీశ్వరాః ।

అండాన్యావరణైస్సార్ధం మాసాశ్చ దశ దిగ్గజాః ॥

వర్ణాః పదాని మంత్రాశ్చ తత్త్వాన్యపి సహాధిపైః ।

బ్రహ్మాండాధారకా రుద్రా రుద్రాశ్చాన్యే సశక్తికాః ॥

యచ్చ కించిజ్జగత్యస్మిన్ దృష్టం చానుమితం శ్రుతమ్ ।

సర్వే కామం ప్రయచ్ఛంతు శివయోరేవ శాసనాత్ ॥

దేవతలచే కూడ పూజించబడే నారదుడు మొదలగు దేవర్షులు, సాధ్యులు, నాగులు, జనలోకమునందు నివసించే దేవతలు (152), చక్కగా నిర్వహించబడిన విశేషాధికారములు గల మహర్లోకమునందలి దేవతలు, సప్తర్షులు, ఇతరులు, మరియు విమానములలో సంచరించే దేవగణములు (153) అనే వీరందరు శివుని పూజించుటయందు ప్రీతి గలవారే. శివుని ఆజ్ఞకు లోబడి పని చేసే వీరు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞచే నాకు నా మనోరథమునీడేర్చెదరు గాక ! (154) గంధర్వులతో మొదలిడి పిశాచముల వరకు గల నాలుగు దేవయోనులు, సిద్ధులు, విద్యాధరులు మొదలగు వారు, ఆకాశములో సంచరించే ఇతర దేవగణములు (155), అసురులు, రాక్షసులు, పాతాళలోకమునందు నివసించే అనంతుడు మొదలగు నాగరాజులు, గరుత్మంతుడు మొదలగు పక్షులు (156), కూష్మాండులు, ప్రేతములు, వేతాళులు, గ్రహములు, ఇతర భూతగణములు, డాకినులు, యోగినులు, శాకినులు, మరియు ఆ కోవకు చెందినవారు (157), పొలములు తోటలు. ఇళ్లు మొదలగునవి, తీర్థములు, దేవాలయములు, ద్వీపములు, సముద్రములు, నదులు, నదములు, ఇతరములగు జలాశయములు (158), సుమేరువు మొదలగు పర్వతములు, అంతటా వ్యాపించియున్న అడవులు, పశువులు, పక్షులు, చెట్లు, క్రిములు, కీటకములు మొదలగునవి, మృగములు (159), సకలభువనములు, భువనేశ్వరులు, ఆవరణములతో. (చుట్టువారియుండు నీరు మొదలైనవి) కూడియున్న బ్రహ్మాండములు, మాసములు, పది దిగ్గజములు (160), అక్షరములు, పదములు, మంత్రములు, తత్త్వములు, వాటి అధిష్ఠాన దేవతలు, బ్రహ్మాండములను నిలబెట్టే రుద్రులు, ఇతరులగు రుద్రులు, వారి వారి శక్తులు మాత్రమే గాక (161), ఈ జగత్తులో ఏదైతే చూడబడునో ఊహించబడునో వినికిడికి వచ్చునో ఆ సర్వము పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞచే నాకు నా మనోరథమునీడేర్చెదరు గాక !

అథ విద్యా పరా శైవీ పశుపాశవిమోచినీ ।

పంచార్థసంజ్ఞితా దివ్యా పశువిద్యాబహిష్కృతా ॥

శాస్త్రం చ శివధర్మాఖ్యం ధర్మాఖ్యం చ తదుత్తరమ్ ।

శైవాఖ్యం శివధర్మాఖ్యం పురాణం శ్రుతిసంమితమ్ ॥

శైవాగమాశ్చ యే చాన్యే కామికాద్యాశ్చతుర్విధాః ।
శివాభ్యామవిశేషేణ సత్కృత్యేహ సమర్చితాః ॥
తాభ్యామేవ సమాజ్ఞాతా మమాభిప్రేతసిద్ధయే ।
కర్మేదమనుమన్యంతాం సఫలం సాధ్వనుష్ఠితమ్ ॥
శ్వేతాద్యా నకులీశాంతాస్సశిష్యాశ్చాపి దేశికాః।
తత్సంతతీయా గురవో విశేషాద్గురవో మమ ॥
శైవా మాహేశ్వరాశ్చైవ జ్ఞానకర్మపరాయణాః।
కర్మేదమనుమన్యంతాం సఫలం సాధ్వనుష్ఠితమ్ ॥
లౌకికా బ్రాహ్మణాస్సర్వే క్షత్రియాశ్చ విశః క్రమాత్।
వేదవేదాంగ తత్త్వజ్ఞాస్సర్వశాస్త్ర విశారదాః ॥
సాంఖ్యా వైశేషికాశ్చైవ యౌగా నైయాయికా నరాః ।
సౌరా బ్రహ్మాస్తథా రౌద్రా వైష్ణవాశ్చాపరే నరాః ॥
శిష్టాస్సర్వే విశిష్టాశ్చ శివశాసనయంత్రితాః।
కర్మేదమనుమన్యంతాం మమాభిప్రేతసాధకమ్ ॥
శైవాస్సిద్ధాంతమార్గస్థాశ్శైవాః పాశుపతాస్తథా।
శైవా మహావ్రతధరాశ్శైవాః కాపాలికాః పరే ॥
శివాజ్ఞాపాలకాః పూజ్యా మమాపి శివశాసనాత్ ।
సర్వే మామనుగృహ్ణాంతు శంసంతు సఫలక్రియామ్ ॥

తరువాత శివునకు సంబంధించినది, జీవులకు సంసారబంధమునుండి వి ముక్తిని కలిగించునది, పంచార్థా అను పేరు గలది, దివ్యమైనది, అజ్ఞానరూపములగు విద్యలకు అతీతమైనది అగు పరావిద్య (163), శివధర్మము అను పేరు గల శాస్త్రము, ధర్మశాస్త్రము, శివధర్మము అనే పేరు కలిగి వేదములతో సమానమగు స్థాయి గల శివపురాణము (164), ఇతరములగు శైవాగమములు, పార్వతీపరమేశ్వరులతో సమానముగా ఈ లోకములో సత్కారపూర్వకముగా ఆరాధించబడే ధర్మార్థకామమోక్షములనే నాలుగు పురుషార్థములు (165) అనునవి వారిద్దరిచే అనుమతించ బడినవై, నా అభీష్టము సిద్ధించుట కొరకై ఈ కర్మను చక్కగా అనుష్ఠించ బడినదిగా ఆమోదించి సఫలము చేయు గాక ! (1.66) శ్వేతునితో మొదలిడి నకులీశుని వరకు గల గురువులు, వారి సంతతికి చెందిన గురువులు, వారి శిష్యులు, విశేషించి నా గురువులు (167), శైవజ్ఞానమునందు మరియు కర్మయందు తత్పరులై ఉండే శైవులు, మాహేశ్వరులు ఈ కర్మను చక్కగా అనుష్ఠించ బడినదిగా ఆమోదించి సఫలము చేయుదురు గాక ! (168) ఈ లోకములోని జనులు అందరు, క్రమముగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు, వేదముల మరియు వేదాంగముల సారమును తెలిసిన విద్వాంసులు, సర్వశాస్త్ర పండితులు (169), సాంఖ్యులు, వైశేషికులు, యోగులు, తార్కికులగు జనులు, సూర్యుని బ్రహ్మను రుద్రుని మరియు విష్ణువును ఉపాసించువారు, ఇతర జనులు (170), శిష్టపురుషులు (ధర్మాత్ములు), విశిష్ట (అధికారిక) పురుషులు అందరు శివుని శాసనముచే నియంత్రించ బడినవారై, నా అభీష్టమును నెరవేర్చే ఈ కర్మను

అనుమోదించెదరు గాక ! (171) సిద్ధాంతమార్గముననుసరించే శైవులు, పాశుపత శైవులు, మహావ్రతముననుష్ఠించే శైవులు, మరియు కాపాలికులగు ఇతరశైవులు (172) శివుని ఆజ్ఞను పాలించుచుందురు. వారు నాకు కూడ పూజ్యులు. వారందరు శివుని శాసనముచే నన్ను అనుగ్రహించి, నా కర్మ సఫలమగునని ఆశీర్వదించెదరు గాక!

దక్షిణజ్ఞాననిష్ఠాశ్చ దక్షిణోత్తమార్గగాః ।
అవిరోధేన వర్తంతాం మంత్రశ్రేయోఽర్థినో మమ ॥
నాస్తికాశ్చ శఠాశ్చైవ కృతఘ్నాశ్చైవ తామసాః ।
పాషండాశ్చాతిపాపాశ్చ వర్తంతాం దూరతో మమ ॥
బహుభిః కిం స్తుతైరత్ర యేఽపి కేఽపి చిదాస్తికాః।
సర్వే మామనుగృహ్ణంతు సంతశ్శంసంతు మంగలమ్ ॥
నమశ్శివాయ సాంబాయ ససుతాయాది హేతవే ।
పంచావరణరూపేణ ప్రపంచేనావృతాయ తే ॥
ఇత్యుక్త్వా దండవద్భూమౌ ప్రణిపత్య శివం శివామ్ ।
జపేత్పంచాక్షరీం విద్యామష్టోత్తరశతావరామ్ ॥
తథైవ శక్తివిద్యాం చ జప్త్వా తత్సమర్పణమ్ ।
కృత్వా తం క్షమయిత్వేశం పూజా శేషం సమాపయేత్ ॥
ఏతత్పుణ్య తమం స్తోత్రం శివయోర్హృదయంగమమ్ ।
సర్వాభీష్టప్రదం సాక్షాద్భుక్తిముక్త్యేక సాధనమ్ ॥
య ఇదం కీర్తయేన్నిత్యం శృణుయాద్వా సమాహితః ।
స విధూయాశు పాపాని శివసాయుజ్యమాప్నుయాత్ ॥
గోఘ్నశ్చైవ కృతఘ్నశ్చ వీరహా భ్రూణహాపి వా ।
శరణాగతఘాతీ చ మిత్రవిశ్రంభఘాతకః ॥
దుష్టపాపసమాచారో మాతృహా పితృహాపి వా।
స్తవేనానేన జప్తేన తత్తత్పాపాత్ప్రముచ్యతే ॥

దక్షిణాచారమునందు నిష్ఠ గలవారు, దక్షిణాచారముకు అతీతమైన జ్ఞానమార్గ్గము నందు పయనించువారు మంత్రము ద్వారా శ్రేయస్సును కోరే నాయందు విరోధభావము లేకుండగా నుండెదరు గాక ! (174) నాస్తికులు, రహస్యముగా మోసము చేయువారు, కృతఘ్నులు, తమోగుణ ప్రధానులు, వేదబాహ్యులు మరియు మహాపాపాత్ములు నాకు దూరముగా నుందురు గాక ! అనేకస్తోత్రములతో పని యేమి? ఎవరైతే ఆస్తికులు గలరో, అట్టి సత్పురుషులందరు నన్ను అనుగ్రహించి, నాకు మంగళాశీస్సులను పలికెదరు గాక ! (176) జగన్మాతతో మరియు కుమారులతో కూడియున్నవాడు, ఆది కారణుడు, అయిదు ఆవరణముల రూపములో నున్న ప్రపంచముచే చుట్టువారబడి యున్నవాడు అగు ఓ శివా! నీకు నమస్కారము (177). ఇట్లు పలికి పార్వతీపరమేశ్వరులకు సాష్టాంగ నమస్కారమును చేసి, కనీసము నూట

యెనిమిది సార్లు పంచాక్షరమంత్రమును జపించవలెను (178). అదే విధముగా శక్తిమంత్రమును జపించి, ఆ జపమును ఈశ్వరునకు సమర్పించి, క్షమాపణను కోరి, మిగిలిన పూజను ముగించవలెను (179). పార్వతీపరమేశ్వరుల మనస్సునకు ఆహ్లాదమును కలిగించే ఈ పరమపవిత్రమగు స్తోత్రము సకలములగు కామనలను ఈడేర్చును. ఇది భుక్తికి మాత్రమే గాక, ముక్తికి కూడ సాక్షాత్తుగా ఏకైక సాధనము (180), ఎవడైతే నిత్యము దీనిని కీర్తించునో, లేదా ఏకాగ్రచిత్తముతో వినునో, అట్టివాని పాపములు శీఘ్రమే పటాపంచలై శివుని సాయుజ్యమును పొందును (181). గోహత్యను చేసినవాడు, చేసిన మేలు మరచినవాడు, అన్యాయముగా వీరుని సంహరించినవాడు, గర్భస్థశిశువును చంపినవాడు, శరణు జొచ్చినవానిని చంపినవాడు, మిత్రునకు నమ్మకద్రోహమును చేసినవాడు (182), దుష్టుడై పాపములనాచరించినవాడు, తల్లిదండ్రులను హింసించినవాడు ఈ స్తోత్రమును పారాయణ చేసినచో, అయా పాపములనుండి విముక్తుడగును .

దుఃస్వప్నాది మహానర్థసూచకేషు భయేషు చ ।
యది సంకీర్తయేదేతన్న తతోఽనసర్థభాగ్భవేత్ ॥
అయురారోగ్యమైశ్వర్యం యచ్చాన్య దపి వాంఛితమ్ ।
స్తోత్రస్యాస్య జపే తిష్ఠంస్తత్సర్వం లభతే నరః ॥
అసంపూజ్య శివం స్తోత్రజపాత్ఫల ముదాహృతమ్ ।
సంపూజ్య చ జపే తస్య ఫలం వక్తుం న శక్యతే ॥
ఆస్తామియం ఫలావాప్తిరస్మిన్ సంకీర్తితే సతి ।
సార్ధమంబికయా దేవః శ్రుత్వైవం దివి తిష్ఠతి ॥
తస్మాన్నభసి సంపూజ్య దేవదేవం సహోమయా ।
కృతాంజలి పుటస్తిష్ఠంస్తోత్రమేత దుదీరయేత్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే
శివమహాస్తోత్ర వర్ణనం నామ ఏకత్రింశోఽధ్యాయః ॥

దుస్స్వప్నము మొదలగునవి రాబోయే గొప్ప ఆపదను సూచించే సందర్భములలో మరియు భయమును కలిగించే సందర్భములలో దీనిని పఠించినచో, మానవుడు దాని ప్రభావము వలన అనర్థమును పొందడు (184). ఆయుర్దాయము, ఆరోగ్యము, ఐశ్వర్యము మొదలగు వాటిని వేటిని మానవుడు కోరునో, అవి అన్నీ ఈ స్తోత్రమును పారాయణ చేయుట వలన లభించును (185). శివుని పూజించకుండగా కేవలము స్తోత్రపారాయణ వలన లభించే ఫలము పైన చెప్పబడినది. శివుని చక్కగా పూజించి పారాయణ చేసినచో దాని ఫలమును చెప్పుట సంభవము కాదు (186). ఈ స్తోత్రమును పారాయణ చేయుటవలన లభించే ఫలమును గురించి చర్చను అటులనే ఉంచుడు. దీనిని వింటూనే శివుడు పార్వతితో కూడి వచ్చి ఆకాశములో నిలిచి యుండును (187). కావున, మానవుడు ఆకాశమునందు ఉమాదేవితో కూడియున్న ఆ దేవదేవుని చక్కగా పూజించి, చేతులను జోడించి నిలబడి, ఈ స్తోత్రమును పారాయణ చేయవలెను (188).

32 - శివపూజా ఫలము

ఉపమన్యురువాచః

ఏతత్తే కథితం కృష్ణ కర్మేహాముత్ర సిద్ధిదమ్ ।
క్రియాతపజపధ్యాన సముచ్చయమయం పరమ్ ॥
అథ వక్ష్యామి శైవనామిహైవ ఫలదం నృణామ్ ।
పూజాహోమజపధ్యానతపోదానమయం మహత్ ॥
తత్ర సంసాధయేత్పూర్వం మంత్రం మంత్రార్థవిత్తమః ।
ఇష్టసిద్ధికరం కర్మ నాన్యథా ఫలదం యతః ॥
సిద్ధమంత్రోఽప్య దృష్టేన ప్రబలేన తు కేనచిత్ ।
ప్రతిబంధఫలం కర్మ న కుర్యాత్సహసా బుధః ॥
తస్య తు ప్రతిబంధస్య కర్తుం శక్యేహ నిష్కృతిః ।
పరీక్ష్య శకునాద్యైస్త దాదౌ నిష్కృతిమాచరేత్ ॥
యోఽన్యథా కురుతే మోహాత్కర్మైహికఫలం నరః ।
న తేన ఫలభాక్స స్యాత్ప్రాప్నుయాచ్చోపహాస్యతామ్ ॥
అవిస్రబ్ధో న కుర్వీత కర్మ దృష్టఫలం క్వచిత్ ।
స ఖల్వశ్రద్దధానస్స్యాన్నాశ్రాద్ధః ఫలమృచ్ఛతి ॥
నాపరాధోస్తి దేవస్య కర్మణ్యపి తు నిష్ఫలే ।
యథోక్తకారిణాం పుంసామిహైవ ఫలదర్శనాత్ ॥
సాధకస్సిద్ధమంత్రశ్చ నిరస్తప్రతిబంధకః ।
విశ్వస్తః శ్రద్దధానశ్చ కుర్వన్నాప్నోతి తత్ఫలమ్ ॥
అథవా తత్ఫలావాప్త్యై బ్రహ్మచర్యరతో భవేత్ ।
రాత్రౌ హవిష్యమశ్నీయాత్పాయసం వా ఫలాని వా ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను -

ఓ కృష్ణా! ఇహపరలోకములలో సిద్ధిని ఇచ్చే ఈ శివార్చన అనే కర్మను గురించి నీకు చెప్పితిని. క్రియ, తపస్సు, జపము, ధ్యానము అనువాటి సమాహారము అగు ఈ కర్మ సర్వశ్రేష్ఠమైనది (1). దీని తరువాత శివభక్తులగు మానవులకు ఇహలోకము లోననే ఫలమునిచ్చే గొప్ప కర్మను గురించి చెప్పెదను. ఈ కర్మ పూజ, హోమము, జపము, ధ్యానము, తపస్సు మరియు దానము అనువాటి సమాహారము (2). మంత్రముయొక్క అర్థము నెరింగిన వారిలో శ్రేష్ఠుడగు సాధకుడు ముందుగా మంత్రము తనకు సిద్ధిని ఇచ్చునట్లు చేసుకొనవలెను. సాధన చేయవలెను. ఏలయనగా, అట్లు గానిచో, అభీష్టములను సిద్ధింపజేసే కర్మయైననూ ఫలమునీయదు (3) మంత్రము సిద్ధించిన విద్వాంసుడైననూ కంటికి కానరాని బలమైన ఏదో ఒక ఆటంకముచే అడ్డుకొనబడిన ఫలము గల కర్మను తొందరపడి చేయరాదు (4), అట్టి ఆటంకమునకు నివారణోపాయమును ఇహలోకములోననే చేయుట సంభవమే.

కావున, శకునము మొదలగు వాటిచే దానిని పరీక్షించి తెలుసుకొని, ముందుగా దానికి నిష్కృతిని చేయవలెను (5). ఇహలోకమునకు సంబంధించిన ఫలమునిచ్చే కర్మను అజ్ఞానముచే దీనికి భిన్నముగా కంగారు పడి చేసే మానవుడు దాని ఫలమును పొందజాలక నవ్వుల పాలగును (6). కంటికి కనబడే ఫలమునిచ్చే కర్మను ఏ కాలమునందైననూ నమ్మకము. లేకుండగా చేయరాదు. ఏలయన, వానికి దానియందు శ్రద్ధ ఉండదు. శ్రద్ధ లేనివానికి ఫలము లభించదు (7). కర్మ ఫలమునీయక పోయిననూ, అది దేవుని అపరాధము కాదు. ఏలయనగా, చెప్పినట్లు చేసిన మానవులకు ఇహలోకములోననే ఫలము లభించుట ప్రత్యక్షముగా కనబడుచునే యున్నది (8). సిద్ధించిన మంత్రము గలవాడు, ఆటంకములు లేనివాడు, శ్రద్ధావిశ్వాసములు గలవాడు అగు సాధకుడు కర్మను చేసి, దాని ఫలమును పొందును (9). ఫలము లభించని పక్షములో, అది లభించుట కొరకై బ్రహ్మచర్యమును పాటిస్తూ రాత్రియందు హవిస్సును గాని, పాయసమును గాని, ఫలములను గాని తినవలెను .

హింసాది యన్నిషిద్ధం స్యాన్న కుర్యాన్మనసాపి తత్ ।
సదా భస్మానులిప్తాంగస్సువేషశ్చ శుచిర్భవేత్ ॥
ఇత్థమాచారవాన్ భూత్వా స్వానుకూలే శుభేఽహని ।
పూర్వోక్తలక్షణే దేశే పుష్పదామాద్యలంకృతే ॥
ఆలిప్య శకృతా భూమిం హస్తమానావరాం యథా ।
విలిఖేత్కమలం భద్రే దీప్యమానం స్వతేజసా ॥
తప్తజాంబూనదమయమష్టపత్రం సకేసరమ్ ।
మధ్యే కర్ణికయా యుక్తం సర్వరత్నైరలంకృతమ్ ॥
స్వాకారసదృశేనైవ నాలేన చ సమన్వితమ్ ।
తాదృశే స్వర్ణనిర్మాణే కందే సమ్యగ్విధానతః ॥
తత్రాణిమాదికం సర్వం సంకల్ప్య మనసా పునః ।
రత్నజం వాథ సౌవర్ణం స్ఫాటికం వా సలక్షణమ్ ।
లింగం సవేదికం చైవ స్థాపయిత్వా విధానతః ॥
తత్రావాహ్య యజేద్దేవం సాంబం సగణమవ్యయమ్ ।
తత్ర మాహేశ్వరీ కల్ప్యా మూర్తిర్మూర్తిమతః ప్రభోః ॥
చతుర్భుజా చతుర్వక్త్రా సర్వాభరణభూషితా ।
శార్దూలచర్మవసనా కించిద్విహసితాననా ॥
వరదాభయహస్తా చ మృగటంకధర తథా ।
అథవాష్టభుజా చింత్యా చింతకస్య యథారుచి ॥

ప్రాణిహింస మొదలగు శాస్త్ర నిషిద్ధములగు కర్మలను మనస్సుచేనైననూ ఆచరించరాదు. సాధకుడు సర్వకాలములలో భస్మ పూయబడిన అవయవములు గలవాడు, చక్కని వస్త్రములను ధరించినవాడు మరియు పరిశుద్ధుడు అయి ఉండవలెను (11). ఈ విధముగా సాధకుడు సచ్ఛీలము గలవాడై, తనకు అనుకూలమైన శుభదినము నాడు పూర్వము చెప్పబడిన లక్షణములు గలది,

పుష్పమాలలు మొదలగువాటిచే అలంకరించ బడినది అగు స్థానమునందు (12), కనీసము ఒక హస్తము పరిమాణము గల నేలను గోమయముతో అలికి, దానిపై భద్రాసనమునందు, తన తేజస్సుచే పుటము పెట్టిన బంగారముతో (వలె) ప్రకాశించునది, ఎనిమిది రేకులు మరియు కింజల్కములు గలది, మధ్యలో దుద్దు గలది, సకలరత్నములతో (శ్రేష్ఠవస్తువులతో) అలంకరించ బడినది, తన ఆకారమునకు తగిన తూడు గలది అగు పద్మమును తయారు చేయవలెను. ఆ విధమైన పద్మమునందు బంగారముతో చేసిన దుంపయందు యథావిధిగా (13-15), భావనారూపముగా అణిమాది సిద్ధులు మొదలగు వాటిని కల్పించి, రత్నముతో గాని, బంగారముతో గాని, స్ఫటికముతో గాని చేసిన చక్కని లక్షణములు గల లింగమును వేదికతో సహా యథావిధిగా స్థాపించి (16), దానియందు జగన్మాతతో మరియు గణములతో కూడియున్నవాడు మరియు వినాశము లేనివాడు అగు శివుని ఆవాహన చేసి పూజించవలెను. దానియందు జగన్నాథుడగు మహేశ్వరుని సగుణరూపమును ధ్యానించవలెను (17). నాలుగు భుజములు మరియు నాలుగు మోములు గలది, సకలాభరణములచే అలంకరించ బడినదీ, పెద్దపులి చర్మమును ధరించినది, చిరునవ్వుతో కూడిన ముఖము గలది (18), చేతులలో వరదముద్రను అభయముద్రను దాల్చినది, మృగమును పరశువును ధరించినది అగు మూర్తిని గాని, లేదా ఎనిమిది భుజముల మూర్తిని గాని సాధకుడు తన అభిరుచికి అనురూపముగా ధ్యానించవలెను .

తదా త్రిశూలపరశుఖడ్గవజ్రాణి దక్షిణే ।

వామే పాశాంకుశౌ తద్వత్ఖేటం నాగం చ బిభ్రతీ ॥

బాలార్కసదృశ ప్రఖ్యా ప్రతివక్త్రం త్రిలోచనా ।

తస్యాః పూర్వముఖం సౌమ్యం స్వాకారసదృశ ప్రభమ్ ॥

దక్షిణం నీలజీమూతసదృశం ఘోరదర్శనమ్ ।

ఉత్తరం విద్రుమ ప్రఖ్యం నీలాలకవిభూషితమ్ ॥

పశ్చిమం పూర్ణచంద్రాభం సౌమ్యమిందుకలాధరమ్ ।

తదంకమండలారూఢా శక్తిర్మాహేశ్వరీ పరా ॥

మహాలక్ష్మీ రితి ఖ్యాతా శ్యామా సర్వమనోహరా ।

మూర్తిం కృత్వైవమాకారాం సకలీకృత్య చ క్రమాత్ ॥

మూర్తిమంతమథావాహ్య యజేత్పరమకారణమ్ ।

స్నానార్థే కల్పయేత్తత్ర పంచగవ్యం తు కాపిలమ్ ॥

పంచామృతం చ చూర్ణాని బీజాని చ విశేషతః ।

పురస్తాన్మండలం కృత్వా రత్నచూర్ణాద్యలంకృతమ్ ॥

కర్ణికాయాం ప్రవిన్యస్యే దీశానకలశం పునః ।

సద్యాదికలశాన్ పశ్చాత్పరితస్తస్య కల్పయేత్ ॥

తతో విద్యేశకలశానష్టౌ పూర్వాదివత్క్ర మాత్।

తీర్థాంబుపూరితాన్ కృత్వా సూత్రేణావేష్ట్య పూర్వవత్ ॥

పుణ్య ద్రవ్యాణి నిక్షిప్య సమంత్రం సవిధానకమ్ ।
దుకూలాద్యేన వస్త్రేణ సమాచ్ఛాద్య సమంతతః ॥
సర్వత్ర మంత్రం విన్యస్య తత్తన్మంత్రపురస్సరమ్।
స్నానకాలే తు సంప్రాప్తే సర్వమంగలనిస్స్వనైః ॥
పంచగవ్యాదిభిశ్చైవ స్నాపయేత్పరమేశ్వరమ్ ।

ఆ విధముగా అష్టభుజమూర్తిని ధ్యానించే సందర్భములో ఆ మూర్తి కుడి చేతులయందు త్రిశూలము, పరశువు, ఖడ్గము మరియు వజ్రము ఉండగా, ఎడమ చేతులయందు పాశము, అంకుశము, డాలు మరియు సర్పము అనువాటిని ధరించియుండును (20). ఉదయించే సూర్యుని వలె ప్రకాశించే ఆ మూర్తియొక్క ప్రతిముఖమునకు మూడు కన్నులు ఉండును. ఆ మూర్తియొక్క తూర్పు ముఖము ప్రసన్నముగా, తన ఆకారమునకు తగిన కాంతి గలదై ఉండును (21). దక్షిణముఖము నల్లని మేఘమును బోలి చూచువారలకు భయమును గొల్పును. ఉత్తరముఖము పగడము వలె ప్రకాశిస్తూ నల్లని ముంగురులతో విరాజిల్లును (22). పశ్చిమ ముఖము పూర్ణచంద్రుని వలె ప్రకాశిస్తూ ప్రసన్నముగా నుండి, చంద్రవంకను దాల్చియుండును. ఆ మూర్తియొక్క మండలాకారములోనున్న అంకమునందు పరాశక్తియగు మాహేశ్వరి అధిష్ఠించి యుండును (23). సర్వాంగసుందరి, నల్లని వర్ణము గలది అగు ఆమెకు మహాలక్ష్మీ అని పేరు. ఈ విధమగు ఆకారముగల మూర్తిని భావన చేసి, క్రమముగా దానికి సకలీకరణమును చేసి (24), తరువాత అట్టి రూపము గలవాడు, సర్వజగత్కారణకారణుడు అగు శివుని ఆవాహన చేసి, పూజించవలెను. అచట స్నానము కొరకై కపిలగోవునకు చెందిన పంచగవ్యమును, పంచామృతములను , విశేషించి కుంకుమాది చూర్ణము (పొడి) లను, బీజము (గింజ) లను ఏర్పాటు చేయవలెను. తూర్పు దిక్కునందు మండలమును చేసి, దానిని రత్నములతో మరియు చూర్ణములతో అలంకరించి (25, 26), పద్మకర్ణికయందు ఈశానకలశమును స్థాపించి, తరువాత మరల దాని చుట్టూ సద్యోజాతాది కలశములను స్థాపించవలెను (27). తరువాత తూర్పుదిక్కుతో మొదలిడి ఎనిమిది విద్యేశ్వరుల కలశములను వరుసగా ఏర్పాటు చేసి, వాటియందు తీర్థజలమును నింపి, పూర్వమునందు వలెనే దారమును చుట్టి (28), వాటియందు మంత్రపూర్వకముగా యథావిధిగా పవిత్రద్రవ్యములను ఉంచి, వాటి చుట్టూ పట్టు వస్త్రమును గాని, ఇతరవస్త్రమును గాని పూర్తిగా కప్పవలెను (29). అంతటా మంత్రన్యాసమును చేసి, స్నానకాలము రాగానే సకలమంగళ ఘోషలను చేస్తూ, ఆయా మంత్రములను పఠిస్తూ (30), పంచగవ్యము మొదలగు వాటితో పరమేశ్వరుని అభిషేకించవలెను.

తతః కుశోదకాద్యాని స్వర్ణరత్నోదకాన్యపి ॥
గంధపుష్పాదిసిద్ధాని మంత్రసిద్ధాని చ క్రమాత్ ।
ఉద్ధృత్యోద్ధృత్య మంత్రేణ తైస్తైస్సంస్నాప్య మహేశ్వరమ్ ॥
గంధపుష్పాది దీపాంశ్చ పూజాకర్మ సమాచరేత్ ।
పలావరస్స్యాదాలేప ఏకాదశపలోత్తరః ॥
సువర్ణరత్నపుష్పాణి శుభాని సురభీణి చ ।
నీలోత్పలాద్యుత్పలాని బిల్వపత్రాణ్యనేకశః ॥
కమలాని చ రక్తాని శ్వేతాన్యపి చ శంభవే ।
కృష్ణాగురూద్భవో ధూపస్సకర్పూరాజ్య గుగ్గులః ॥
కపిలాఘృతసంసిద్ధా దీపాః కర్పూరవర్తిజాః ।
పంచబ్రహ్మ షడంగాని పూజ్యాన్యావరణాని చ ॥
నైవేద్యః పయసా సిద్ధస్స గుడాజ్యో మహాచరుః ।
పాటలోత్పలపద్మాద్యైః పానీయం చ సుగంధితమ్ ॥
పంచసౌగంధికోపేతం తాంబూలం చ సుసంస్కృతమ్ ।
సువర్ణరత్నసిద్ధాని భూషణాని విశేషతః ॥
వాసాంసి చ విచిత్రాణి సూక్ష్మాణి చ నవాని చ।
దర్శనీయాని దేయాని గానవాద్యాదిభిస్సహ ॥
జపశ్చ మూలమంత్రస్య లక్షః పరమసంఖ్యయా ।
ఏకావరా త్ర్యుత్తరా చ పూజా ఫలవశాదిహ ॥
దశసంఖ్యావరో హోమః ప్రతిద్రవ్యం శతోత్తరః ।
ఘోరరూపశ్శివశ్చింత్యో మారణోచ్చాటనాదిషు ॥

తరువాత దర్భజలము (దర్భలను ముంచిన నీరు), స్వర్ణజలము, రత్నజలము ం మొదలగు జలములను (31) గంధము పుష్పములు మొదలగువాటితో పరిమళభరితములుగా చేసి, వాటిని మంత్రపూర్వకముగా పవిత్రములుగా చేసి, వాటిని వరుసగా మంత్రోచ్చారణపూర్వకముగా చేతిలోనికి తీసుకొని మహేశ్వరుని అభిషేకించ వలెను (32). తరువాత గంధము, పుష్పములు, ధూపము, దీపము మొదలగు ఉపచారములతో పూజను చేయవలెను. గంధపు పూతను సమర్పించుటకు ఉపయోగించే సుగంధద్రవ్యము ఒక పలమునకు తగ్గకుండగా, పదకొండు పలములకు మించకుండగా ఉండవలెను (33). బంగరు పువ్వులను, రత్నపుష్పములను, శుభకరములు సుగంధభరితములు అగు నల్ల కలువలను, ఇతరములగు కలువజాతికి చెందిన పుష్పములను, అనేకములగు మారేడు దళములను (34), ఎర్ర కలువలను, తెల్ల కలువలను శంభునకు పూజ చేయవలెను. నల్ల అగురు, కర్పూరము, నెయ్యి కలిపిన గుగ్గులమును ధూపమునకు వినియోగించవలెను (3.5). కపిలగోవు పాలనుండి వచ్చిన నేతితో కర్పూరముతో చేసిన వత్తులతో దీపములను వెలిగించ వలెను. సద్యోజాతుడు మొదలగు అయిదు బ్రహ్మలను, హృదయము మొదలగు ఆరు అంగములను మరియు ఆవరణములను

కూడ పూజించవలెను (36). బెల్లపు పరమాన్నమును పెద్ద మొత్తములో వండి దానిపై నేతిని వేసి నైవేద్యమును పెట్టవలెను. కలిగొట్టు పువ్వు, కలువ మరియు పద్మము అనుపాటి పరిమళముతో గూడిన నీటిని పానీయముగా సమర్పించవలెను (37). అయిదు సుగంధద్రవ్యములతో చక్కగా తయారు చేయబడిన తాంబూలమును, బంగారముతో మరియు రత్నములతో చేసిన అభరణములను విశేషముగా సమర్పించవలెను (38). చూచుటకు ఇంపైన రంగు రంగుల నాజూకు నూతనవస్త్రములను సమర్పించవలెను. ఆ సమయములో పాటలు వాద్యములు మొదలగు వాటిని ఏర్పాటు చేయవలెను (39). లక్షకు మించకుండగా మూలమంత్రమును జపించవలెను. ఈ పూజను సాధకుడు తాను కోరే ఫలమును బట్టి ఒకటి, రెండు లేదా మూడు పర్యాయములకు. మించకుండగా చేయవలెను (40). ప్రతి హోమద్రవ్యమునకు కనీససంఖ్య పది, అత్యధిక సంఖ్య వంద. శత్రుమారణము, భూతోచ్చాటనము మొదలగు ఫలములనపేక్షించు వారు భయంకరాకారుడగు శివుని ధ్యానించవలెను .

శివలింగే శివాగ్నౌ చ హ్యన్యాసు ప్రతిమాసు చ ।
చింత్యస్సౌమ్యతనుశ్శంభుః కార్యే శాంతికపౌష్టికే ॥
ఆయసౌ స్రుక్స్రువౌ కార్యౌ మారణాదిషు కర్మసు ।
తదన్యత్ర చ సౌవర్ణౌ శాంతికాద్యేషు కృత్స్నశః ॥
దూర్వయా ఘృతగోక్షీరమిశ్రయా మధునా తథా ।
చరుణా సుఘృతేనైవ కేవలం పయసాపి వా ॥
జుహుయాన్మృత్యువిజయే తిలై రోగోపశాంతయే ।
ఘృతేన పయసా చైవ కమలైర్వాథ కేవలైః ॥
సమృద్ధికామో జుహుయాన్మహాదారిద్ర్యశాంతయే ।
జాతీపుష్పేణ వశ్యార్థీ జుహుయాత్సుఘృతేన తు ॥
ఘృతేన కరవీరైశ్చ కుర్యాదాకర్షణం ద్విజః ।
తైలేనోచ్చాటనం కుర్యాత్ స్తంభనం మధునా పునః ॥
స్తంభనం సర్షపేణాపి లశునేన తు పాతనమ్ ।
తాడనం రుధిరేణ స్యాత్ఖరస్యోష్ట్రస్య చో భయోః ॥
మారణోచ్చాటనే కుర్యాద్రోహిబీజైస్తిలాన్వితైః ।
విద్వేషణం చ తైలేన కుర్యాల్లాంగలకస్య తు ॥
బంధనం రోహబీజేన సేనాస్తంభనమేవ చ ।
రక్తసర్షపసంమిశ్రైర్హో మద్రవ్యైరశేషతః ॥
హస్తయంత్రోద్భవైస్తైలైర్జుహుయాదాభిచారికే ।
కటుకీతుషసంయుక్తైః కార్పాసాస్థిభిరేవ చ ॥
సర్షపైస్తైలసంమిశ్రైర్జుహుయాదాభిచారికే ।

శాంతికర్మ (క్రూరగ్రహములను ఉపశమింప జేయు కర్మ), లేదా పౌష్టికకర్మమను చేసే సమయములో శివలింగమునందు, శివాగ్నియందు మరియు ఇతరములగు ప్రతిమలయందు సౌమ్యమగు రూపము గల శంభుని ధ్యానము చేయవలెను (42). శత్రుమారణము మొదలగు కర్మలయందు ఇనుముతో చేసిన స్రుక్కును, స్రువమును ఉపయోగించవలెను. దీనికి భిన్నముగా ఇతరములగు శాంతికర్మలు మొదలగు వాటియందు బంగరు సుక్కును మరియు స్రువమును పొడవలెను (43). మృత్యువును జయించగోరు సాధకుడు నేయి ఆవుపాలు కలిసిన దూర్వను గాని, తేనెను గానీ, నేయితో కూడిన అన్నమును గానీ, లేక కేవలము పాలను గాని హోమము చేయవలెను. రోగశాంతిని గోరు సాధకుడు నువ్వులను హోమము చేయవలెను. కటిక దారిద్ర్యము పోయి సంపదలను పొందుటకై సాధకుడు నేతితో, పాలతో లేదా కేవలము పద్మములతో హోమము చేయవలెను. వశీకరణశక్తిని కోరువాడు నేతితో కూడిన మల్లెలను హోమము చేయవలెను. (44-4.6). ద్విజుడు ఫేయి కలిసిన ఎర్రగన్నేరు పుష్పములను. హోమము చేసి ఆకర్షణశక్తిని పొందవచ్చును. నూనెను హోమము చేసినచో భూతప్రేతాదులు తొలగి ఊపును, తేనెను హోమము చేసి శత్రువును స్తంభింప జేయవచ్చును (47). ఆవాలను హోమము చేసి కూడ స్తంభింప జేయవచ్చును. వెల్లుల్లిని హోమము చేసినచో, శత్రువు పతీతుడగును. గాడిద, ఒంటె అనే రెండు జంతువుల రక్తమును హోమము చేసినచో, శత్రువు హింసకు గురి రణము, భూతోచ్చాటనము అనువాటి కొరకు నువ్వులతో కలిసిన మర్రి గింజలను హోమము చేయవలెను. శత్రువును ద్వేషించే సందర్భములో కొబ్బరి నూనెతో హోమమును చేయవలెను (49). శత్రుబంధనము కొరకై మర్రి గింజలను, శత్రుసైన్యము నిలిచి పోవుటను కోరే సందర్భములో ఎర్ర ఆవాలు కలిసిన సకలహోమద్రవ్యములతో హోమమును చేయవలెను (50). ఆభిచారికకర్మయందు చేతితో నడిపిన యంత్రమునుండి వచ్చిన నూనెతో, కారము ఊకలతో కలిసిన పత్తి గింజలను (51), నూనె కలిసిన ఆవాలను హోమము చేయవలెను.

జ్వరోపశాంతిదం క్షీరం సౌభాగ్యఫలదం తథా ॥

పర్వసిద్ధికరో హోమః క్షౌద్రాజ్య దధిభిర్యుతైః ।

క్షీరేణ తండులైశ్చైవ చరుణా కేవలేన వా ॥

శాంతికం పౌష్టికం వాపి సప్తభిస్సమిదాదిభిః ।

ద్రవ్యైర్విశేషతో హోమే వశ్యమాకర్షణం తథా॥

వశ్యమాకర్షణం చైవ శ్రీ ప్రదం చ విశేషతః ।

బిల్వపత్రైస్తు హవనం శత్రోర్విజయదం తథా॥

సమిధశ్శాంతికార్యేషు పాలాశఖదిరాదికాః ।

కరవీరార్కజాః క్రౌర్యే కంటకిన్యశ్చ విగ్రహే ॥

ప్రశాంతశ్శాంతికం కుర్యాత్పౌష్టికం చ విశేషతః ।

నిర్ఘృణః క్రుద్ధచిత్తస్తు ప్రకుర్యాదాభిచారికమ్ ॥

అతీవ దురవస్థాయాం ప్రతీకారాంతరం న చేత్ ।

ఆతతాయినముద్దిశ్య ప్రకుర్యాదాభిచారికమ్ ॥

స్వరాష్ట్రపతిముద్దిశ్య న కుర్యాదాభిచారికమ్ ।

యద్యాస్తికస్సు ధర్మిష్ఠో మాన్యో వా యోఽపి కోపి వా ॥

తముద్దిశ్యాపీ నో కుర్యాదాతనాయినమప్యుత ।

మనసా కర్మణా వాచా యోఽపి కోపి శివాశ్రితః ॥

స్వరాష్ట్రపతిముద్దిశ్య శివాశ్రితమథాపి వా ।

కృత్వాభిచారికం కర్మ సద్యో వినిపతేన్నరః ॥

స్వరాష్ట్రపాలకం తస్మాచ్ఛివభక్తం చ కంచన ।

న హింస్యాదాభిచారాద్యైర్యదీచ్ఛేత్సుఖమాత్మనః ॥

పాలను హోమము చేసినచో జర్వము తగ్గి, సౌభాగ్యము కలుగును (52). తేనె, నెయ్యి, పెరుగు, పాలు, బియ్యములతో కూడిన హోమము గాని, కేవలము అన్నముయొక్క హోమముగాని, సర్వసిద్ధులను కలిగించును (53). ఏడు విశిష్టసమిధలతో శాంతిక, పౌష్టిక (అభ్యుదయమును కలిగించే) కర్మలను చేయవలెను. విశేషద్రవ్యములతో హోమమును చేసినచో, వశీకరణము మరియు ఆకర్షణము అను సిద్దులు లభించును (54)ః మారేడు పత్రములతో హోమమును చేసినచో, వశీకరణము ఆకర్షణము మాత్రమే గాక, విశేషించి సంపద మరియు శత్రువుపై విజయము లభించును (55), శాంతికర్మలయందు మోదుగ, చంద్ర సమిధలను, క్రూరమగు కర్మలయందు ఎర్ర గన్నేరు, జిల్లేడు సమిధలను, యుద్ధసందర్భములో ముళ్లు ఉన్న సమిధలను హోమము చేయవలెను (56). శాంతిక, పౌష్టిక కర్మలను చేయు వ్యక్తి విశేషించి ప్రసన్నమగు మనస్సును కలిగి కర్మను చేయవలెను. ఆభిచారిక కర్మను చేయువాడు దయను విడనాడి, క్రూరమగు చిత్తముతో చేయవలెను (57). మిక్కిలి దురవస్థ కలిగి మరియొక మార్గము లేనప్పుడు ఆతతాయి (ఇంటికి నిప్పుపెట్టుట, విషమును ఇచ్చుట, భార్యను అపహరించుట మొదలగు పాపములను చేసినవాడు) అగు వ్యక్తిని ఉద్దేశించి ఆభిచారిక కర్మను చేయవచ్చును (58). తన దేశపు రాజు, ఆస్తికుడు, గొప్ప ధర్మాత్ముడు, పూజింప దగిన వ్యక్తి ఎవరైననూ, వీరిని ఉద్దేశించి ఆభిచారిక కర్మను చేయరాదు (59). ఎవడైతే మనోవాక్కాయకర్మలచే శివుని శరణు జొచ్చునో, వాడు ఆతతాయి అయిననూ, వానిని ఉద్దేశించి ఆభిచారిక కర్మను చేయరాదు (60). తన దేశపు రాజును గాని, శివభక్తుని గాని ఉద్దేశించి ఆభిచారిక కర్మను చేయు మానవుడు శీఘ్రముగా పతితుడగును (61). కావున, మానవుడు తన సుఖమును కోరువాడైనచో, తన దేశపు ప్రభువును గాని, శివభక్తుడగు ఏ వ్యక్తియైననూ వానిని గాని ఉద్దేశించి ఆభిచారికము మొదలగు వాటిచే హింసకు గురి చేయరాదు .

అన్యం కమపి చోద్దిశ్య కృత్వా వై మారణాదికమ్ ।
పశ్చాత్తాపేన సంయుక్తః ప్రాయశ్చిత్తం సమాచరేత్ ॥
బాణలింగేఽపి వా కుర్యాన్నిర్ధనో ధనవానపి ।
స్వయంభూతేఽథ వా లింగే ఆర్షకే వైదికేఽపి వా ॥
అభావే హేమరత్నానామశక్తౌ చ తదర్చనే ।
మనసైవాచరేదేతద్ద్రవ్యైర్వా ప్రతిరూపకైః ॥
క్వచిదంశే తు యశ్శ క్తస్త్వశక్తః క్వచిదంశకే ।
సోఽపి శక్త్యనుసారేణ కుర్వం శ్చేత్ఫలమృచ్ఛతి ॥
కర్మణ్యనుష్ఠితేఽ ప్యస్మిన్ ఫలం యత్ర న దృశ్యతే ।
ద్విస్త్రిర్వావర్తయేత్తత్ర సర్వథా దృశ్యతే ఫలమ్ ॥
పూజోపయుక్తం యద్ద్రవ్యం హేమరత్నాద్యనుత్తమమ్ ।
తత్సర్వం గురవే దద్యాద్దక్షిణాం చ తతః పృథక్ ॥
స చేన్నేచ్ఛతి తత్సర్వం శివాయ వినివేదయేత్ ।
అథవా శివభక్తేభ్యో నాన్యే భ్యస్తు ప్రదీయతే ॥
యస్స్వయం సాధయేచ్ఛక్త్యా గుర్వాదినిరపేక్షయా ।
సోఽ ప్యేవమాచరేదత్ర న గృహ్ణీయాత్స్వయం పునః ॥
స్వయం గృహ్ణాతి యో లోభాత్పూజాంగ ద్రవ్యముత్తమమ్ ।
కాంక్షితం న లభేన్మూఢో నాత్ర కార్యా విచారణా ॥
అర్చితం యత్తు తల్లింగం గృహ్ణీయాద్వా న వా స్వయమ్ ।
గృహ్ణీయాద్యది తన్నిత్యం స్వయం వాన్యోఽపి వార్చయేత్ ॥

ఇతరులనెవరినైనను ఉద్దేశించి మారణము మొదలగు ప్రయోగమును చేసిన మానవుడు పశ్చాత్తాపమును పొంది ప్రాయశ్చిత్తమును జాగ్రత్తగా చేసుకొనవలెను (63). ధనవంతుడు గాని, ధనము లేనివాడు గాని, బాణలింగమునందు గాని, స్వయం భూలింగమునందు గాని, ఋషులచే స్థాపించబడిన లింగమునందు గాని, వైదిక లింగమునందు గాని శివుని ఆరాధించవలెను (64). ఇవి లభ్యము కానిచో, బంగరు లింగమునందు గాని, రత్నలింగమునందు గాని పూజించవలెను. వాటిని సంపాదించే శక్తి లేనిచో, మానసపూజను చేయవలెను. లేదా, ప్రతి నిధి ద్రవ్యములతో లింగమును చేసి, పూజించవలెను (65). ఒకనికి ఒక అంశములో శక్తి ఉన్ననూ, మరియొక అంశములో శక్తి ఉండక పోవచ్చును. అట్టివాడు కూడ తన శక్తికి తగ్గట్లుగా ఆరాధించినచో, ఫలమును పొందగలడు (66). ఈ విధముగా కర్మను చేసిననూ ఫలము లభించని పక్షములో, అదే కర్మను రెండు మూడు సార్లు ఆవృత్తి చేసినచో, ఫలము తప్పక లభించును (67). పూజలో ఉపయోగించబడే బంగారము, రత్నములు మొదలగు ద్రవ్యములు ఏవి గలవో, వాటిని అన్నింటినీ గురువునకు ఇచ్చి, వాటికంటే వేరుగా దక్షిణను కూడ ఈయవలెను (68). ఆయన స్వీకరించుటకు అంగీకరించని పక్షములో, వాటినన్నింటినీ శివునకు గాని, శివభక్తులకు గానీ సమర్పించవలెనే గాని, ఇతరులకు ఈయరాదు (69). ఎవడైతే

గురువు మొదలగు వారి సాహాయ్యము లేకుండగా స్వయముగనే కర్మను ఆచరించునో, అట్టివాడు కూడ ఇటులనే చేయవలెనే గాని, ఆ వస్తువులను తాను ఉంచుకొనరాదు (70). ఎవడైతే లోభియై పూజలో వినియోగించబడిన ద్రవ్యములను తానే ఉంచుకొనునో, అట్టి మూడుడు తాను కోరే ఫలమును పొందలేడనుటలో సందేహము లేదు (71). ఒకడు ఇతరునిచే పూజించబడిన శివలింగమును తీసుకొనవచ్చునా, లేదా అనునది అతని ఇచ్ఛపై ఆధారపడి యుండును. తీసుకున్న పక్షములో దానిని నిత్యము తాను స్వయముగా ఆరాధించ వలెను. లేదా, ఇతరులచే ఆరాధింప జేయవలెను.

యథోక్తమేవ కర్మైతదాచరేద్యోఽనపాయతః ।
ఫలం వ్యభిచరేన్నైవమిత్యతః కిం ప్రరోచకమ్ ॥
తథాప్యుద్దేశతో వక్ష్యే కర్మణస్సిద్ధిముత్తమామ్ ।
అపి శత్రుభిరాక్రాంతో వ్యాధిభిర్వ్యాప్యనేకశః ॥
మృత్యోరాస్యగతశ్చాపి ముచ్యతే నిరపాయతః ।
పూజాయతే ఽతికృపణో రిక్తో వైశ్రవణాయతే ॥
కామాయతే విరూపోఽపి వృద్ధోఽపి తరుణాయతే ।
శత్రుర్మిత్రాయతే సద్యో విరోధీ కింకరాయతే ॥
విషాయతే యదమృతం విషమప్యమృతాయతే ।
స్థలాయతే సముద్రోఽపి స్థలమప్యర్ణవాయతే ॥
మహీధరాయతే శ్వభ్రం స చ శ్వభ్రాయతే గిరిః ।
పద్మాకరాయతే వహ్నిస్సరో వైశ్వానరాయతే ॥
వనాయతే యదుద్యానం తదుద్యానాయతే వనమ్ ।
సింహాయతే మృగః క్షుద్రస్సింహః క్రీడామృగాయతే ॥
స్త్రియోఽభిసారికాయంతే లక్ష్మీస్సుచరితాయతే ।
స్వైరప్రేష్యాయతే వాణీ కీర్తిస్తు గణికాయతే ॥
స్వైరాచారాయతే మేధా వజ్రసూచీయతే మనః।
మహావాతాయతే శక్తిర్బలం మత్తగజాయతే ॥
స్తంభాయతే సముద్యోగశ్శత్రుపక్షే స్థితా క్రియా ।
శత్రుపక్షాయతేఽరీణాం సర్వ ఏవ సుహృజ్జనః ॥

ఎవడైతే శాస్త్రమునతిక్రమించకుండగా పైన చెప్పబడిన విధముగా మాత్రమే కర్మను ఆచరించునో, వానికి ఫలము లభించకపోయే ప్రసక్తి లేదు. ఈ కర్మలో సాధకుని ప్రేరేపించుటకు ఈ మాటను మీంచి మరియేమి కావలెను? (73) అయినప్పటికీ ఈ కర్మ వలన కలిగే ఉత్తమమగు సిద్ధిని గురించి నేను సంక్షేపముగా చెప్పెదను. శత్రువులచే ముట్టడించబడినవాడైననూ, అనే కవిధముల వ్యాధులచే పీడించబడువాడైననూ (74), మృత్యువుయొక్క కోరలలో చిక్కినవాడైననూ విఘ్నములు లేకుండగా విముక్తుడగును. పరమలోభి కూడ పూజారుడగును. దరిద్రుడు కుబేరుడగును (75). కురూపి మన్మథునివంటి వాడగును. ముదుసలి

యువకునివంటి వాడగును. శత్రువు మిత్రుడగును. విరోధము తలపెట్టినవాడు వెనువెంటనే సేవకుని వలెనగును (76). అమృతము విషముగను, విషము అమృతముగను అగును. సముద్రము మెట్టగను, మెట్ట సముద్రముగను అగును (77). గొయ్యి పర్వతముగను, పర్వతము గొయ్యిగను అగును. అగ్ని సరస్సు వలె చల్లగను, సరస్సు అగ్నివలె కాల్చునదిగను అగును (78). ఉద్యానము అడవిగను, అడవి ఉద్యానముగను, అల్పమగు మృగము సింహమువలె శౌర్యము కలదిగను, సింహము ఆటలాడుకునే మృగముగను అగును (79). స్త్రీలు అభిసారికలు (అధికముగా ప్రేమించువారు) గను, లక్ష్మి సుస్థిరచిత్తము కలదిగను అగును. సరస్వతి తన కనుసన్నలలో మెలిగే దాసి యగును. కీర్తి గణిక (అంతటా వ్యాపించునది) అగును (80). బుద్ధి యథేచ్ఛాసంచారిణిగను, మనస్సు వజ్రములకు బెజ్జమును చేసే సూదివలె అత్యంతసూక్ష్మముగను అగును. శక్తి తుఫాను వలె ప్రబలమగును. బలము మదించిన ఏనుగుయొక్క బలముతో సమానమగును (81). శత్రుపక్షము వారు పూర్ణ ప్రయత్నముతో చేసే కార్యములన్నియు స్తంభించి పోవును. శత్రువుల మిత్రవర్గము వారు అందరు వారికి శత్రువులుగా మారిపోవుదురు .

శత్రవః కుణపాయంతే జీవంతోపి సబాంధవాః ।

ఆపన్నోఽపి గతారిష్టస్స్వయం ఖల్వమృతాయతే ॥

రసాయనాయతే నిత్యమపథ్యమపి సేవితమ్ ।

అనిశం క్రియమాణాపి రతిస్త్వభినవాయతే ॥

అనాగతాదికం సర్వం కరస్థామలకాయతే ।

యాదృచ్ఛికఫలాయంతే సిద్ధయోఽప్యణిమాదయః ॥

బహునాత్ర కిము క్తేన సర్వకామార్థసిద్ధిషు ।

అస్మిన్ కర్మణి నిర్వృత్తే త్వనవాప్యం న విద్యతే ॥

ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే శివపూజా ఫలవర్ణనం నామ ద్వాత్రింశోఽధ్యాయః ॥

శత్రువులు తమ బంధువులతో సహా జీవించియే యున్ననూ శవముల వలె నగుదురు. సాధకుడు ఆపదను పొందియున్ననూ, వాని ఆపద తొలగిపోయి తాను అమృతస్వరూపుడగును (83). అతడు నిత్యము అపథ్యము.(ఆరోగ్యదృష్టితో తినకూడని ఆహారము) ను తిన్ననూ, అది అతనికి మందు వలెనే పని చేయును. నిత్యము చేయబడే ప్రేమాదికము కూడ నిత్యనూతనముగ నుండును (84). ఇంకనూ చేతికి అందని సర్వము చేతిలోని ఉసిరిక వలె నగును. అణిమాది సిద్ధులు కూడ కోరిన వెంటనే ఫలముల నిచ్చుచుండును (85). ఈ విషయములో ఇన్ని మాటలేల? ఈ కర్మను చేసినచో, కోరదగిన సకలములగు వస్తువుల విషయములో పొందబడనిది ఏదీయు ఉండదు; అనగా సర్వము సిద్ధించును (86).

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శివపూజాఫలవర్ణనమనే ముప్పది రెండవ అధ్యాయము ముగిసినది .

33 – శివలింగ మహోవ్రతము

ఉపమన్యురువాచ।

అతః పరం ప్రవక్ష్యామి కేవలాముష్మికం విధిమ్ ।
నైతేన సదృశం కించిత్కర్మాస్తి భువనత్రయే ॥
పుణ్యాతిశయసంయుక్తస్సర్వైర్దేవైరనుష్ఠితః।
బ్రహ్మణా విష్ణునా చైవ రుద్రేణ చ విశేషతః ॥
ఇంద్రాదిలోకపాలైశ్చ సూర్యాద్యైర్నవభిర్గ్రహైః ।
విశ్వామిత్రవసిష్ఠాద్యైర్బ్రహ్మవిద్భిర్మహర్షిభిః ॥
శ్వేతాగస్త్యదధీచాద్యైరస్మాభిశ్చ శివాశ్రితైః ।
నందీశ్వర మహాకాలభృంగీశాద్యైర్గణేశ్వరైః ॥
పాతాల వాసిభిర్దైత్యైశ్శేషాద్యైశ్చ మహోరగైః।
సిద్ధైర్యక్షైశ్చ గంధర్వై రక్షో భూతపిశాచకైః ॥
స్వం స్వం పదమను ప్రాప్తం సర్వైరయమనుష్ఠితః ।
అనేన విధినా సర్వే దేవా దేవత్వమాగతాః ॥
బ్రహ్మా బ్రహ్మత్వమాపన్నో విష్ణుర్విష్ణుత్వమాగతః ।
రుద్రో రుద్రత్వమాపన్న ఇంద్రశ్చేంద్రత్వమాగతః ॥
గణేశశ్చ గణేశత్వమనేన విధినాగతః ।
సితచందనతోయేన లింగం స్నాప్య శివం శివామ్ ।
శ్వేతైర్వికసితైః పద్మైస్సంపూజ్య ప్రణిపత్య చ ॥
తత్ర పద్మాసనం రమ్యం కృత్వా లక్షణసంయుతమ్ ।
విభవే సతి హేమాద్యై రత్నా ద్యైర్వా స్వశక్తితః ॥
మధ్యే కేసరజాలస్య స్థాప్య లింగం కనీయసమ్ ।
అంగుష్ఠప్రతిమం రమ్యం సర్వగంధమయం శుభమ్ ॥
దక్షిణే స్థాపయిత్వా తు బిల్వపత్రైస్సమర్చయేత్ ।

ఉపమన్యువు ఇట్లు పలికెను -

కేవలము పరలోకమును మాత్రమే సాధించి పెట్టే కర్మయొక్క వీధిని ఈ పైన చెప్పెదను. ముల్లోకములలో దీనితో పోల్చదగిన కర్మ మరియొకటి లేదు (1). మహాపుణ్యమునిచ్చే ఈ కర్మను దేవతలు అందరు, విశేషించి బ్రహ్మ విష్ణు రుద్రులు, ఇంద్రుడు మొదలగు లోకపాలకులు, సూర్యుడు మొదలగు తొమ్మిది గ్రహములు, విశ్వామిత్రుడు వసిష్ఠుడు మొదలగు బ్రహ్మవేత్తలగు మహర్షులు, శ్వేతుడు అగస్త్యుడు దధీచి మొదలగువారు, శివభక్తులమగు మేము, నందీశ్వరుడు మహాకాలుడు భృంగీశ్వరుడు మొదలగు గణాధ్యక్షులు, పాతాళమునందు నివసించే దైత్యులు, శేషుడు మొదలగు మహాసర్పములు, సిద్ధులు, యక్షులు, గంధర్వులు, రాక్షసులు, భూతములు, పిశాచములు అనుష్ఠించిరి (2-5). దీనిని అనుష్ఠించి అందరు తమ తమ పదవులను పొందిరి. ఈ కర్మానుష్ఠానముచే దేవతలందరు దేవపదవిని, బ్రహ్మ బ్రహ్మపదవిని, విష్ణువు విష్ణుత్వమును, రుద్రుడు రుద్రత్వమును, ఇంద్రుడు ఇంద్రపదవిని, విఘ్నేశ్వరుడు గణాధ్యక్షపదవిని పొందిరి. లింగరూపములోనున్న పార్వతీపరమేశ్వరులను గంధము కలిసిన స్వచ్ఛమగు జలములతో అభిషేకించి, వికసించిన తెల్లని పద్మములతో చక్కగా పూజించి, నమస్కరించి (6-8), అచట సకలలక్షణములతో కూడిన సుందరమగు పద్మాసనమును ఏర్పాటు చేయవలెను. సాధకుడు సంపన్నుడైనచో బంగారము, రత్నములు మొదలగు వాటిని యథాశక్తిగా ఉపయోగించి ఆసనమును కల్పించవలెను (9). దానియొక్క కింజల్కముల నడుమ బొటన వేలు పరిమాణము గల చిన్న అందమైన లింగమును స్థాపించవలెను. శుభకరమగు ఆ లింగము సకలసుగంధద్రవ్యముల పరిమళమును కలిగి యుండవలెను. దానిని దక్షిణ భాగమునందు స్థాపించి, మారేడు దళములతో పూజించవలెను.

అగురుం దక్షిణే పార్శ్వే పశ్చిమే తు మనశ్శిలామ్ ॥
ఉత్తరే చందనం దద్యాద్ధరితాలం తు పూర్వతః ।
సుగంధైః కుసుమై రమ్యైర్విచిత్రైశ్చాపి పూజయేత్ ॥
ధూపం కృష్ణా గురుం దద్యాత్సర్వతశ్చ సగుగ్గులుమ్ ।
వాసాంసి చాతి సూక్ష్మాణి వికాశాని నివేదయేత్ ॥
పాయసం ఘృతసంమిశ్రం ఘృతదీపాంశ్చ దాపయేత్ ।
సర్వం నివేద్య మంత్రేణ తతో గచ్ఛేత్ప్రదక్షిణామ్ ॥
ప్రణమ్య భక్త్యా దేవేశం స్తుత్వా చాంతే క్షమాపయేత్ ।
సర్వోపహారసంమిశ్రం తతో లింగం నివేదయేత్ ॥
శివాయ శివమంత్రేణ దక్షిణామూర్తిమాశ్రితః ।
ఏవం యోఽర్చయతే నిత్యం పంచగంధమయం శుభమ్ ॥
సర్వపాప వినిర్ముక్తశ్శివలోకే మహీయతే ।
ఏతద్వ్రతోత్తమం గుహ్యం శివలింగమహావ్రతమ్ ॥
భక్తస్యతే సమాఖ్యాతం న దేయం యస్య కస్యచిత్ ।
దేయం చ శివభక్తే భ్యశ్శివేన కథితం పురా ॥
ఇతి శ్రీశివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే ఆముష్మిక
కర్మవిధివర్ణనం నామ త్రయస్త్రింశోఽధ్యాయః ॥

ఆ లింగమునకు దక్షిణపార్శ్వమునందు అగురును, పశ్చిమమునందు మనశ్శిలను (11), ఉత్తరమునందు చందనమును, తూర్పునందు పసుపును సమర్పించవలెను. పరిమళభరితములైన సుందరములగు రంగు రంగుల పుష్పములతో పూజించవలెను (12). అన్ని వైపులా కృష్ణాగురు ధూపమును, సాంబ్రాణి పొగను వేయవలెను. మిక్కిలి నాజూకైన స్వచ్ఛమగు వస్త్రములను సమర్పించవలెను (13). నేతితో కలిసిన పాయసమును నైవేద్యము పెట్టవలెను. నేతి దీపములను వెలిగించ వలెను. ఉపచారములనన్నింటినీ మంత్రపూర్వకముగా చేసి, తరువాత ప్రదక్షిణమును చేయవలెను (14). దేవదేవునకు భక్తితో నమస్కరించి, స్తుతించి, క్షమాపణలు చెప్పవలెను. తరువాత సకలములగు బహుమానములతో సహా ఆ లింగమును శివస్వరూపుడగు గురువునకు శివమంత్రమును జపిస్తూ సమర్పించి, దక్షిణామూర్తిని శరణు పొందవలెను. ఎవడైతే ఈ విధముగా నిత్యము అయిదు సుగంధద్రవ్యములతో కూడిన శుభకరమగు లింగమును పూజించునో (15, 16), వాడు సకలపాపములనుండి విడుదలను పొంది, శివలోకములో మహిమను గాంచును. ఈ శివలింగమహావ్రతము రహస్యమైనది, మరియు వ్రతములలో ఉత్తమమైనది (17). నీవు భక్తుడవు గనుక, నీకు చెప్పితిని. ఎవనికి పడితే వానికి దీనిని చెప్పరాదు. దీనిని శివభక్తులకు మాత్రమే చెప్పవలెను. దీనిని పూర్వము శివుడే స్వయముగా చెప్పినాడు.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితలో ఉత్తరఖండమునందు శివలింగమహావ్రతమును బోధించే ముప్పది మూడవ అధ్యాయము ముగిసినది.

34 – బ్రహ్మ విష్ణువుల వివాదము

ఉపమన్యురువాచ।

నిత్యాన్నైమిత్తికాత్కామ్యాద్యా సిద్ధిరిహ కీర్తితా ।
సా సర్వా లభ్యతే సద్యో లింగబేరప్రతిష్ఠయా ॥
సర్వో లింగమయో లోకస్సర్వం లింగే ప్రతిష్ఠితమ్ ।
తస్మాత్ప్రతిష్ఠితే లింగే భవేత్సర్వం ప్రతిష్ఠితమ్ ॥
బ్రహ్మణా విష్ణునా వాపి రుద్రేణాన్యేన కేన వా ।
లింగప్రతిష్ఠాముత్సృజ్య క్రియతే స్వపదస్థితిః ॥
కిమన్యదిహ వక్తవ్యం ప్రతిష్ఠాం ప్రతి కారణమ్ ।
ప్రతిష్ఠితం శివేనాపి లింగం వైశ్వేశ్వరం యతః ॥
తస్మాత్సర్వ ప్రయత్నేన పరత్రేహ చ శర్మణే ।
స్థాపయేత్పరమేశస్య లింగం బేరమథాపి వా ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను –

ఈ లోకములో నిత్య నైమిత్తిక కామ్యకర్మలను చేయుట వలన ఏ సిద్ధి లభించునని కీర్తించబడినదో, ఆ సర్వము లింగమును, శివమూర్తిని ప్రతిష్ఠించుట వలన వెనువెంటనే లభించును (1). ఈ లోకమంతయు లింగరూపుడగు శివునిచే నిండియున్నది. సర్వము లింగముచే ప్రతిపాద్యమగు శివునియందు ప్రతిష్ఠను కలిగియున్నది. కావున, లింగమును ప్రతిష్ఠించినచో, సర్వమును ప్రతిష్ఠించినట్లే యగును (2). బ్రహ్మ గాని, విష్ణువు గాని, రుద్రుడు గాని, ఇతరదేవతలు గానీ లింగప్రతిష్ఠను నిర్వహించి మాత్రమే తమ తమ పదవులను నిర్వహించుచున్నారు (3). శివుడు కూడ విశ్వేశ్వర లింగమును ప్రతిష్ఠించినాడన్నచో, లింగమును ప్రతిష్ఠించి తీరవలెనని చెప్పుటకు మరియొక హేతువును దేనిని చెప్పవలయును? (4) కావున, ఇహపరలోకములలో సుఖమును పొందుట కొరకై మానవుడు సకలవిధముల ప్రయత్నములను చేసి, లింగమును గాని, లేదా శివుని మూర్తిని గాని ప్రతిష్ఠించవలెను.

శ్రీకృష్ణ ఉవాచః

కిమిదం లింగమాఖ్యాతం కథం లింగీ మహేశ్వరః ।
కథం చ లింగభావోఽస్య కస్మాదస్మిన్ శివోఽర్చ్యతే ॥

శ్రీకృష్ణుడు ఇట్లు పలికెను –

లింగమనగా నేమి? మహేశ్వరుడు లింగి అగుటకు కారణమేమి? ఈ శివునకు లింగభావము ఎట్లు కలిగినది? శివుని లింగమునందు పూజించుటకు కారణమేమి?

ఉపమన్యురువాచ।

అవ్యక్తం లింగమాఖ్యాతం త్రిగుణప్రభావావ్యయమ్ ।
అనాద్యనంతం విశ్వస్య యదుపాదానకారణమ్ ॥
తదేవ మూలప్రకృతిర్మాయా చ గగనాత్మికా ।
తత ఏవ సముత్పన్నం జగదేతచ్చరాచరమ్ ॥
అశుద్ధం చైవ శుద్ధం యచ్ఛుద్ధాశుద్ధం చ తత్త్రిధా ।
తతశ్శివో మహేశశ్చ రుద్రో విష్ణుః పితామహః ॥
భూతాని చేంద్రియైర్జాతా లీయంతేఽత్ర శివాజ్ఞయా ।
అత ఏవ శివో లింగో లింగమాజ్ఞాయేద్యతః ॥
యతో న తదనాజ్ఞాతం కార్యాయ ప్రభవేత్స్వతః।
తతో జాతస్య విశ్వస్య తత్రైవ విలయో మతః ॥
అనేన లింగతా తస్య భవేన్నాన్యేన కేనచిత్ ।
లింగం చ శివయోర్దేహస్తాభ్యాం యస్మాదధిష్ఠితమ్ ॥
అతస్తత్ర శివస్సాంబో నిత్యమేవ సమర్చ్యతే ।
లింగవేదీ మహాదేవీ లింగం సాక్షాన్మ హేశ్వరః ॥
తయోస్సంపూజనాదేవ స చ సా చ సమర్చితౌ ।
న తయోర్లింగదేహత్వం విద్యతే పరమార్థతః ॥
యతస్త్యేతౌ విశుద్ధౌ తౌ దేహస్తదుపచారతః।
తదేవ పరమా శక్తిశ్శివస్య పరమాత్మనః ॥
శక్తిరాజ్ఞాం యదాదత్తే ప్రసూతే తచ్చరాచరమ్ ।
న తస్య మహిమా శక్యో వక్తుం వర్షశతైరపి ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను –

దేనినుండి జగత్తు పుట్టి, దేనియందు విలీనమగునో అట్టి సత్త్వరజస్తమోగుణా◌ాత్మకమగు ప్రకృతికి లింగమని పేరు. ఆద్యంతములు లేని ఆ ప్రకృతియే జగత్తునకు ఉపాదాన కారణమగుచున్నది (7). దానికే మూలప్రకృతి మరియు మాయ అనీ పేర్లు. ఆకాశము వలె సర్వవ్యాపకమగు ఆ ప్రకృతినుండియే ఈ స్థావరజంగమాత్మకమగు జగత్తు పుట్టినది (8). అది అశుద్ధము, శుద్ధము, మరియు శుద్ధాశుద్ధము అని మూడు విధములుగా నున్నది. ఆ లింగమునుండియే శివుడు (సగుణ సాకారుడు?), మహేశ్వరుడు, రుద్రుడు, విష్ణువు, బ్రహ్మ (9), ఇంద్రియములతో కూడిన ప్రాణులు పుట్టి, శివుని (నిర్గుణ నిరాకారుని) అజ్ఞచే దానియందే లయమగుచున్నవి. కావున, ఈ విధముగా లింగమును (ప్రకృతిని) శాసించుటచే, శివుడే లింగము అగుచున్నాడు (10). శివుని ఆజ్ఞ లేనిదే ప్రకృతి స్వతంత్రముగా ఏ పనిని చేయుటకైననూ సమర్థము కాదు. మరియు దానినుండి పుట్టిన జగత్తు దానియందే విలీనమగును (11). ఈ కారణము వలననే శివునకు లింగత్వము వచ్చినది. దీనికి మరియొక కారణము లేదు. లింగమనగా పార్వతీపరమేశ్వరుల దేహమే. ఏలయనగా, దానికి అధిష్టానము వారే (12).

కావుననే, దానియందు పార్వతీసమేతుడగు శివుడు పూజించబడు చున్నాడు. లింగము యొక్క వేదికయే మహాదేవియగు పార్వతి. లింగము సాక్షాత్తుగా మహేశ్వరుడే (13). వేదితో కూడిన లింగమును పూజించుట వలన మాత్రమే ఆ పార్వతీపరమేశ్వరులను పూజించినట్లగును. వారికి వాస్తవముగా లింగమే దేహము అనే స్థితి లేదు (14). ఏలయనగా, వారిద్దరు విశుద్ధులు. కావున, వ్యావహారికస్థాయిలో మాత్రమే లింగము వారికి దేహము అగును. శివపరమాత్మయొక్క సర్వోత్కృష్టమగు శక్తి అదియే (15). ఎవని ఆజ్ఞను స్వీకరించి మాయాశక్తి చరాచరజగత్తును సృష్టించుచున్నదో, అట్టి శివుని మహిమను చెప్పుటకు వంద సంవత్సరముల కాలమైననూ చాలదు .

యేనాదౌ మోహితౌ స్యాతాం బ్రహ్మనారాయణావపి ।

పురా త్రిభువనస్యాస్య ప్రలయే సముపస్థితే ॥

వారిశయ్యాగతో విష్ణుస్సుష్వాపానాకులస్సుఖమ్ ।

యదృచ్ఛయా గతస్తత్ర బ్రహ్మా లోకపితామహః ॥

దదర్శ పుండరీకాక్షం స్వపంతం తమనాకులమ్ ।

మాయయా మోహితశ్శంభోర్విష్ణుమాహ పితామహః ॥

కస్త్వం వదేత్యమర్షేణ ప్రహృత్యోత్థాప్య మాధవమ్ ।

స తు హస్త ప్రహారేణ తీవ్రేణాభిహతః క్షణాత్ ॥

ప్రబుద్ధోత్థాయ శయనాద్దదర్శ పరమేష్ఠినమ్ ।

తమాహ చాంతస్సంక్రుద్ధస్స్వయమ క్రుద్ధవద్ధరిః ॥

కుతస్త్వమాగతో వత్స కస్మాత్త్వం వ్యాకులో వద ।

ఇతి విష్ణువచః శ్రుత్వా ప్రభుత్వగుణసూచకమ్ ॥

రజసా బద్ధవైరస్తం బ్రహ్మా పునరభాషత ।

వత్సేతి మాం కుతో బ్రూషే గురుశ్శిష్యమివాత్మనః ॥

మాం న జానాసి కిం నాథం ప్రపంచో యస్య మే కృతిః ।

త్రిధాత్మానం విభజ్యేదం సృష్ట్వాథ పరిపాల్యతే ॥

సంహరామి న మే కశ్చిత్స్రష్టా జగతి విద్యతే ।

ఇత్యుక్తే సతి సోఽప్యాహ బ్రహ్మాణం విష్ణురవ్యయః ॥

అహమేవాదికర్తాస్య హర్తా చ పరిపాలకః ।

భవానపి మమైవాంగాదవతీర్ణః పురావ్యయాత్ ॥

సృష్టికి పూర్వము ఈ ముల్లోకములకు ప్రళయము వచ్చినప్పుడు బ్రహ్మవిష్ణువు◌లు కూడ ఆ మాయాశక్తిచే మోహింప జేయబడిరి (17). విష్ణువు సముద్రమునే శయ్యగా చేసుకొని, ప్రశాంతముగా సుఖముగా నిద్రించెను. లోకములకు పితామహుడగు బ్రహ్మ అనుకోకుండగా అచటకు వెళ్లాను (18). అచట ఆయన ప్రశాంతముగా నిద్రపోవుచున్న పద్మము వంటి కన్నులు గల విష్ణువును చూచెను. శంభుని మాయచే మోహింప జేయబడిన బ్రహ్మ విష్ణువుతో నిట్లనెను

(19). నీవు ఎవడివి? అని చికాకుతో పలికి, మాధవుని కొట్టి నిద్ర లేపెను. తీవ్రమగు ఆ చేతి దెబ్బ విష్ణువునకు గట్టిగా తగిలెను. ఆయన క్షణములో (20) శయ్యనుండి లేచి, బ్రహ్మను చూచెను. ఆ శ్రీహరికి లోపల చాల కోపము కలిగిననూ, పైకి కోపము లేనివాని వలె బ్రహ్మతో నిట్లనెను (21). ఓ వత్సా! నీవు ఎక్కడనుండి వచ్చితివి? నీ కంగారునకు కారణమేమి? చెప్పుము. విష్ణువుయొక్క ఆ మాటను విని, రజోగుణ ప్రభావముచే విష్ణువునందు తీవ్రమగు వైరము గల బ్రహ్మ తాను సర్వసమర్థుడను అనే విషయమును సూచించే విధముగా ఆయనతో మరల నిట్లనెను. గురువు తన శిష్యునితో పలికినట్లు, నీవు నన్ను వత్సా! అని సంబోధించుటకు కారణమేమి ? (22,23) నేను జగన్నాథుడను. నీవు నన్ను యెరుగవా యేమి? ఈ ప్రపంచమును నేనే సృష్టించినాను. నేను నన్ను మూడు మూర్తులుగా విభాగము చేసి, ఈ జగత్తును సృష్టించి పాలించి (24), సంహరించుచున్నాను. ఈ జగత్తులో నాకు తండ్రి మరియొకడు లేడు. బ్రహ్మ ఇట్లు పలుకగా, వినాశము లేని ఆ విష్ణువు కూడ బ్రహ్మతో ఇట్లు పలికెను (25), ఈ జగత్తును ఆదిలో సృష్టించి, పాలించి, సంహరించువాడను నేనే. నీవు కూడ అవినాశినగు నా దేహము నుండి మాత్రమే పూర్వము జన్మించితివి .

మన్నియోగాత్త్వమాత్మానం త్రిధా కృత్వా జగత్త్రయమ్ ।
సృజస్యవసి చాంతే తత్పునః ప్రతిసృజస్యపి ॥
విస్మృతోఽసి జగన్నాథం నారాయణమనామయమ్ ।
తవాపి జనకం సాక్షాన్మామేవమవమన్యసే ॥
తవాపరాధో నాస్త్యత్ర భ్రాంతోఽసి మమ మాయయా ।
మత్ప్రసాదాదియం భ్రాంతిరపైష్యతి తవాచిరాత్ ॥
శృణు సత్యం చతుర్వక్త్ర సర్వదేవేశ్వరో హ్యహమ్ ।
కర్తా భర్తా చ హర్తా చ న మయాస్తి సమో విభుః ॥
ఏవమేవ వివాదోఽభూద్బ్రహ్మవిష్ణ్వోః పరస్పరమ్ ।
అభవచ్చ మహాయుద్ధం భైరవం రోమహర్షణమ్ ॥
ముష్టిభిర్నిఘ్నతోస్తీవ్రం రజసా బద్ధవైరయోః।
తయోర్దర్పాపహారాయ ప్రబోధాయ చ దేవయోః ॥
మధ్యే సమావిరభవల్లింగమైశ్వరమద్భుతమ్ ।
జ్వాలామాలాసహస్రాఢ్యమ ప్రమేయమనౌపమమ్ ॥
క్షయవృద్ధి వినిర్ముక్తమాదిమధ్యాంత వర్జితమ్ ।
తస్య జ్వాలాసహస్రేణ బ్రహ్మా విష్ణూ విమోహితౌ ॥
విసృజ్య యుద్ధం కిం త్వేతదిత్యచింతయతాం తదా ।
నతయోస్తస్య యాథాత్మ్యం ప్రబుద్ధమభవద్యదా ॥
తదా సముద్యతౌ స్యాతాం తస్యాద్యంతం పరీక్షితుమ్ ॥

నా ఆజ్ఞచే నీవు నిన్ను మూడు భాగములుగా చేసుకొని, ముల్లోకములను సృష్టించి, పాలించి, మరల ప్రళయకాలమునందు వాటిని ఉపసంహరించుచున్నావు (27). జగన్నాథుడను, నారాయణుడను, దోషరహితుడను, సాక్షాత్తుగా నీకు కూడ తండ్రిని అగు నన్ను విస్మరించి, ఈ విధముగా అవమానించు చున్నావు (28). దీనిలో నీ తప్పు లేదు. నా మాయచే నీవు మోహమును పొందియుంటివి. నా అనుగ్రహముచే నీ ఈ భ్రాంతి తొందరలోనే దూరము కాగలదు (29). ఓ చతుర్ముఖ బ్రహ్మా! . సత్యమును వినుము. సకలదేవతలకు ప్రభువును నేనే. సృష్టిస్థితిలయములను చేయువాడను నేనే. నాతో సముడగు సర్వవ్యాపకుడగు ప్రభువు మరియొకడు లేడు (30). ఇదే తీరున పరస్పరము వాదులాడుచున్న బ్రహ్మవిష్ణువులకు వివాదము పెద్దదయ్యేను. భయంకరమైనది, శరీరమునకు గగుర్పాటును కలిగించునది అగు మహాయుద్ధము జరిగెను (31). రజోగుణ ప్రభావముచే పట్టుదలతో వైరమును సాధించే వారిద్దరు పిడికిళ్లతో గట్టిగా గుద్దుకొనిరి. వారి పొగరును అడంచి, దేవతలగు వారిద్దరికి సత్యమును బోధించుట కొరకై (32), వారి మధ్యలో వేలాది అగ్నిజ్వాలల మాలికలతో విరాజిల్లునది, పరిమాణమును కనిపెట్టుట అసంభవమైనది, సాటి లేనిది, తగుట గాని పెరుగుట గాని లేనిది, మొదలు మధ్య భాగము మరియు అగ్రము లేనిది అగు ఈశ్వరుని అద్భుతమగు లింగము ఆవిర్భవించెను. దాని అసంఖ్యాకములగు జ్వాలలచే బ్రహ్మవిష్ణువులు మోహమును పొందిరి (33,34). వారు యుద్ధమును ఆపివేసి, ఇది ఏమై యుండును? అని ఆలోచించ డొడగిరి. కాని, వారికి ఆ సమయములో దాని యథార్థస్వరూపము తెలియ రాలేదు (35). అపుడు వారిద్దరు దాని తుది, మొదలులను పరీక్షించుటకై సంసిద్ధులైరి .

తత్ర హంసాకృతిర్బ్రహ్మా విశ్వతః పక్షసంయుతః ।

మనోనిలజవో భూత్వా గతస్తూర్ధ్వం ప్రయత్నతః ॥

నారాయణోపి విశ్వాత్మా లీలాంజనచయోపమమ్ ।

వారాహమమితం రూపమాస్థాయ గతవానధః ॥

ఏవం వర్షసహస్రం తు త్వరన్ విష్ణురధోగతః ।

నాపశ్యదల్పమప్యస్య మూలం లింగస్య సూకరః ॥

తావత్కాలం గతశ్చోర్ధ్వం తస్యాంతం జ్ఞాతు మిచ్ఛయా ।

శ్రాంతోత్యంతమ దృష్ట్వాంతం ప్రాపతాధః పితామహః ॥

తథైవ భగవాన్ విష్ణుః శ్రాంతస్సంవిగ్నలోచనః ।

క్లేశేన మహతా తూర్ణమధస్తాదుత్థితోఽ భవత్ ॥

సమాగతావథాన్యోన్యం విస్మయస్మేరవీక్షణౌ ।

మాయయా మోహితౌ శంభోః కృత్యాకృత్యం న జగ్మతుః ॥

పృష్ఠతః పార్శ్వతస్తస్య చాగ్రతశ్చ స్థితావుభౌ।

ప్రణిపత్య కిమాత్మేదమిత్యచింతయతాం తదా ॥

ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే బ్రహ్మావిష్ణు వివాదవర్ణనం నామ చతుస్త్రింశోఽ ధ్యాయః ॥

ఆ సమయములో బ్రహ్మ అంతటా వ్యాపించియున్న రెక్కలు గల హంస యొక్క ఆకారమును దాల్చి, మనోవేగ వాయువేగముతో ప్రయత్నపూర్వకముగా పైకి వెళ్లెను (37). సర్వజగత్స్వరూపుడగు నారాయణుడు కూడ లీలచే కాటుక కొండను పోలియున్న హద్దులు లేని వరాహరూపమును ధరించి, క్రిందకు వెళ్లెను (38). విష్ణువు వరాహరూపముతో ఈ విధముగా వేయి సంవత్సరములు వేగముతో క్రిందకు పయనించిననూ, ఆ లింగముయొక్క మూలమును చూచాయగానైననూ కనుగొన లేకపోయెను (39). అదే కాలములో దాని అగ్రమును కనుగొనగోరి పైకి వెళ్లిన బ్రహ్మ దానిని కనుగొనలేక అలసి పోయి క్రిందకు తిరిగి వచ్చెను (40). అదే విధముగా విష్ణుభగవానుడు కళ్లు తిరుగుచుండగా అలిసి చాల కష్టము మీద వేగముగా క్రిందనుండి పైకి లేచి వచ్చినాడు (41). శంభుని మాయచే మోహితులై యున్న వారు ఇద్దరు ఒకరినొకరు కలుసుకొని ఆశ్చర్యముతో సిగ్గుతో చిరునవ్వు నవ్వుతూ, ఏది కర్తవ్యము, ఏది కాదు? అను విషయము తెలియనివారై ఉండిరి (42). వారిద్దరు ఆ లింగమునకు వెనుక ప్రక్కన, ఎదుట నిలబడిరి. ఆ సమయములో వారు దానికి నమస్కరించి, దీని స్వరూపమేమి ? అని చింతిల్ల దొడగిరి .

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితలో ఉత్తరఖండలో బ్రహ్మావిష్ణు వివాదవర్ణనమనే ముప్పది నాలుగవ అధ్యాయము ముగిసినది.

35 - శివలింగము ఆవిర్భవించుట

ఉపమన్యురువాచః

అథావిరభవత్తత్ర సనాదం శబ్దలక్షణమ్।
ఓమిత్యేకాక్షరం బ్రహ్మ బ్రహ్మణః ప్రతిపాదకమ్ ॥
తదప్య విదితం తావద్బ్రహ్మణా విష్ణునా తథా ।
రజసా తమసా చిత్తం తయోర్యస్మాత్తిరస్కృతమ్ ॥
తదా విభక్తమభవచ్చతుర్ధైకం తదక్షరమ్ ।
అ ఉ మేతి త్రిమాత్రాభిః పరస్తాచ్చార్ధమాత్రయా ॥
తత్రాకారః శ్రితో భాగే జ్వలల్లింగస్య దక్షిణే।
ఉకారశ్చోత్తరే తద్వన్మకారస్తస్య మధ్యతః ॥
అర్ధమాత్రాత్మకో నాదః శ్రూయతే లింగమూర్ధని ।
విభక్తేఽపి తదా తస్మిన్ ప్రణవే పరమాక్షరే ॥
విభాగార్థం చ తౌ దేవౌ న కించిదవజగ్మతుః ।
వేదాత్మనా తదావ్యక్తః ప్రణవో వికృతిం గతః ॥
తత్రాకారో ఋగభవదుకారో యజురవ్యయః ।
మకారస్సామ సంజాతో నాదస్త్వాథర్వణీ శ్రుతిః ॥
ఋగయం స్థాపయామాస సమాసాత్త్వర్థమాత్మనః।
రజో గుణేషు బ్రహ్మాణం మూర్తిష్వాద్యం క్రియాస్వపి ॥
సృష్టిం లోకేషు పృథివీం తత్త్వేష్వాత్మానమవ్యయమ్ ।
కలాద్వని నివృత్తిం చ సద్యం బ్రహ్మసు పంచసు ॥
లింగభాగేష్వధో భాగం బీజాఖ్యం కారణత్రయే ।
చతుఃషష్టిగుణైశ్వర్యం బౌద్ధం యదణిమాదిషు ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను -

అపుడచట నాదముతో కూడిన శబ్దము అవిర్భవించెను. అదియే ఓంకారము. అది ఒకే అక్షరము గల పరబ్రహ్మ ప్రతిపాదకమంత్రము (1). బ్రహ్మవిష్ణువులిద్దరి మనస్సులు రజస్తమోగుణములచే పరాభూతములై ఉండుట వలన వారికి అది కూడ తెలియదాయెను (2). అపుడు ఆ ఒకే ఒక అక్షరము అ ఉ మ్ అనే మూడు మాత్రలు మరియు వాటిపై ఒక సగము మాత్ర అనే నాలుగు భాగములుగా విడిపోయెను (3). అప్పుడు మండుచున్న ఆ లింగము యొక్క దక్షిణభాగమును అకారము, ఉత్తరమును ఉకారము, మధ్యభోగమును మకారము ఆశ్రయించేను (4). లింగముయొక్క అగ్రభాగమునందు సగము మాత్ర రూపములోనుండే నాదము వినవచ్చుచుండెను. ఆ గొప్ప అక్షరమగు ఓంకారము ఈ విధముగా విడి పోయిననూ (5), ఆ బ్రహ్మవిష్ణువులిద్దరు ఈ విభాగముయొక్క అర్థమును కొంచెమైననూ తెలియ జాలకుండిరి. అపుడు అవ్యాకృత రూపమగు ఆ ఓంకారము వేదముల రూపముగా వ్యాకృతమయ్యెను (6). దానిలోని అకారము

ఋగ్వేదము, ఉకారము వినాశము లేని యజుర్వేదము, మకారము సామవేదము, నాదము అథర్వణవేదము అయినవి (7). ఈ ఋగ్వేదము తన స్వరూపములో సంగ్రహముగా గుణములలో రజోగుణమును, త్రిమూర్తులలో మొదటి వాడగు బ్రహ్మను, జగత్కార్యములలో మొదటిది అగు సృష్టిని, లోకములలో పృథివీలోకమును, తత్త్వములలో అవినాశియగు ఆత్మతత్త్వమును, కళామార్గమునందు నివృత్తి కళను, పంచబ్రహ్మలయందు, సద్యోజాతుని, లింగభాగముల యందు క్రింది భాగమును, మూడు కారణములలో బీజము అనే కారణమును, అణిమ మొదలగు అష్ట సిద్ధులయందు సమష్టిబుద్ధి శక్తికి సంబంధించిన అరువది నాలుగు గుణములతో కూడిన ఈశ్వరభావమును స్థాపించుకొనెను .

తదిత్థమర్థైర్దశభిర్వ్యాప్తం విశ్వమృచా జగత్ ।
అథోపస్థాపయామాస స్వార్థం దశవిధం యజుః ॥
సత్త్వం గుణేషు విష్ణుం చ మూర్తిష్వాద్యం క్రియాస్వపి ।
స్థితిం లోకేష్వంతరిక్షం విద్యాం తత్త్వేషు చ త్రిషు ॥
కలాధ్వసు ప్రతిష్ఠాం చ వామం బ్రహ్మసు పంచసు ।
మధ్యం తు లింగభాగేషు యోనిం చ త్రిషు హేతుడు ॥
ప్రాకృతం చ యథైశ్వర్యం తస్మాద్విశ్వం యజుర్మయమ్ ।
తతో పస్థాపయామాస సామార్థం దశధాత్మనః ॥
తమో గుణేష్వథో రుద్రం మూర్తిష్వాద్యం క్రియాసు చ ।
సంహృతిం త్రిషు లోకేషు తత్త్వేషు శివముత్తమమ్ ॥
విద్యాకలాస్వఘోరం చ తథా బ్రహ్మసు పంచసు ।
లింగభాగేషు పీఠోర్ధ్వం బీజినం కారణత్రయే ॥
పౌరుషం చ తథైశ్వర్యమిత్థం సామ్నా తతం జగత్ ।
అథాథర్వాహ నైర్గుణ్య మర్థం ప్రథమమాత్మనః ॥
తతో మాహేశ్వరం సాక్షాన్మూర్తిష్వపి సదాశివమ్ ।
క్రియాసు నిష్క్రియస్యాపి శివస్య పరమాత్మనః ॥
భూతాను గ్రహణం చైవ ముచ్యంతే యేన జంతవః ।
లోకేష్వపి యతో వాచో నివృత్తా మనసా సహ ॥
తదూర్ధ్వమున్మనా లోకాత్సోమలోకమలౌకికమ్ ।
సోమస్సహోమయా యత్ర నిత్యం నివసతీశ్వరః ॥

కావున, ఈ విధముగా ఋగ్వేదము పది అంశములతో జగత్తునంతనూ వ్యాపించినది. తరువాత యజుర్వేదము తన అర్థమును పది విధములుగా స్థాపించేను (11). గుణములలో సత్త్వగుణమును, త్రిమూర్తులలో మొదటివానినిగా విష్ణువును, జగత్కార్యములు మూడింటిలో రక్షణను, లోకములలో అంతరిక్షలోకమును, మూడు తత్త్వములలో విద్యాతత్త్వమును (12), కళామార్గములలో ప్రతిష్టాకళను, అయిదుగురు బ్రహ్మలలో వామదేవుని, లింగభాగములలో మధ్య భాగమును, మూడు కారణములలో యోనిని (13),

ప్రకృతికి సంబంధించిన ఈశ్వరభావమును స్థాపించేను. కావున, జగత్తు యజుర్వేదముతో నిండి యున్నది. తరువాత సామవేదము తన అర్థమును పది విధములుగా స్థాపించెను (14). గుణములలో తమోగుణమును, త్రిమూర్తులలో మొదటి వానినిగా రుద్రుని, జగత్కార్యములలో సంహారక్రియను, మూడు లోకములలో స్వర్గమును, తత్త్వములలో ఉత్తమమగు శివతత్త్వమును (15), కళలలో విద్యాకళను, అయిదుగురు బ్రహ్మలలో అఘోరుని, లింగభాగములలో పీఠము యొక్క పైభాగమును, మూడు కారణములలో బీజి (బీజము గలవాడు) ని (16), పురుషునకు సంబంధించిన ఈశ్వరభావమును స్థాపించేను. ఈ విధముగా జగత్తు సామవేదముచే వ్యాప్తమై యున్నది. తరువాత అథర్వవేదము తన అర్థమును ఈ క్రింది విధముగా ప్రకటించి స్థాపించేను. మొదటి అర్థము గుణాతీతమగు పరమాత్మతత్త్వము. మూర్తులలో సాక్షాత్తు మహేశ్వరుడగు సదాశివుడు తరువాతిది. క్రియలు లేని శివపరమాత్మ ప్రాణుల సృష్టిని అనుగ్రహించుటయే క్రియలలో అథర్వవేదముయొక్క అర్థము. ఈ అనుగ్రహము వలననే ప్రాణులు మోక్షమును పొందును. లోకములకు అతీతముగా మనస్సునకు గాని, వాక్కునకు గాని గోచరము కానీ ఉన్మనా లోకము గలదు. దానికి పైన దివ్యమగు. సోమలోకము గలదు. అచట ఈశ్వరుడు చంద్రరూపములో పార్వతితో కలిసి నిత్యము నివసించును. అదియే లోకములలో అథర్వవేదముయొక్క అర్థము.

తదూర్ధ్వమున్మనా లోకాద్యం ప్రాప్తో న నివర్తతే ।
శాంతిం చ శాంత్యతీతాం చ వ్యాపికాం వై కలాస్వపి ॥
తత్పురుషం తథేశానం బ్రహ్మ బ్రహ్మసు పంచసు ।
మూర్ధానమపి లింగస్య నాదభాగేష్వనుత్తమమ్ ॥
యత్రావాహ్య సమారాధ్యః కేవలో నిష్కలశ్శివః ।
తత్త్వేష్వపి తదా బిందోర్నాదాచ్ఛక్తేస్తతః పరాత్ ॥
తత్త్వాదపి పరం తత్త్వమతత్త్వం పరమార్థతః ।
కారణేషు త్రయాతీతాన్మాయావిక్షోభ కారణాత్ ॥
అనంతాచ్ఛుద్ధవిద్యాయాః పరస్తాచ్చ మహేశ్వరాత్ ।
సర్వవిద్యేశ్వరాధీశాన్న పరాచ్చ సదాశివాత్ ॥
సర్వమంత్రతనోర్దేవాచ్ఛక్తిత్రయ సమన్వితాత్ ।
పంచవక్త్రాద్దశ భుజాత్సాక్షాత్సకలనిష్కలాత్ ॥
తస్మాదపి పరాద్బిందో రర్ధేందోశ్చ తతః పరాత్ ।
తతః పరాన్నిశాధీశాన్నాదాఖ్యాచ్చ తతః పరాత్ ॥
తతః పరాత్సుషుమ్నేశా ద్బ్రహ్మరంధ్రేశ్వరాదపి ।
తతః పరస్మాచ్చ శ్రేశ్చ పరస్తాచ్ఛివతత్త్వతః ॥
పరమం కారణం సాక్షాత్స్వయం నిష్కారణం శివమ్ ।
కారణానాం చ ధాతారం ధ్యాతారం ధ్యేయమవ్యయమ్ ॥
పరమాకాశమధ్యస్థం పరమాత్మోపరి స్థితమ్ ।
సర్వైశ్వర్యేణ సంపన్నం సర్వేశ్వరమనీశ్వరమ్ ॥

ఉన్మనా లోకమునకు పైన ఉండే ఆ సోమలోకమును చేరినవారికి మరల జన్మ లేదు. కళలలో శాంతి కళ, సర్వకళలలో వ్యాపించి ఉండే శాంత్యతీత కళ అథర్వవేదమునకు సారభూతమగు అర్థములు (21). అయిదుగురు బ్రహ్మలలో తత్పురుషుడు మరియు ఈశానుడు, లింగముయొక్క భాగములలో శిరస్సు, ఓంకారములో సర్వోత్తమమగు నాదము అథర్వవేదమునకు అర్థములు (22). అద్వితీయుడు, నిర్గుణనిరాకారుడు అగు శివుని దానియందు (లింగమునకు ఊర్ధ్వ భాగమునందు, ఓంకారము యొక్క నాదమునందు) ఆవాహన చేసి చక్కగా ఆరాధించవలెను. తత్త్వములలో బిందువుకంటే, నాదము కంటే అతీతమగు శివతత్త్వము అథర్వవేదమునకు అర్థము. ఈ శివతత్త్వము తత్త్వములన్నింటికీ అతీతమైనది. మరియు తాను వాస్తవముగా ఒక తత్త్వము కాదు. మాయాశక్తిలో సంక్షోభము కలిగి ఈ సృష్టి జరుగును. దానికి మూలములో మూడు కారణములు గలవు. ఈ తత్త్వము ఆ మూడు కారణములకు కూడ అతీతమైనది (23, 24). అది అనంతుడు, శుద్ధవిద్య, మహేశ్వర అను తత్త్వములకు కూడ అతీతమైనది. కాని, అది సకలవిద్యలకు అధీశ్వరుడగు సదాశివుని కంటే అతీతమైనది కాదు (25). ఈ సదాశివుడు సకలమంత్రములు దేహముగా గలవాడు. ఆయనయందు మూడు శక్తులు (ఇచ్ఛ, జ్ఞానము, క్రియ) కలిసి యున్నవి. ఆయన నిర్గుణ నిరాకారుడు మాత్రమే గాక, అయిదు ముఖములు పది చేతులు గల సగుణ సాకారుడు కూడా అగుచున్నాడు (26). ఓంకారములోని అకార ఉకార మకారములకు అతీతముగా బిందువు, దానికి అతీతముగా అర్ధచంద్రుడు, దానికి అతీతముగా నాదము అనబడే చంద్రతత్త్వము (27), దానికి పైన సుషుమ్నానాడికి అధిపతియగు ఈశ్వరుడు, దానికి పైన బ్రహ్మరంధ్రమునకు అధిపతియగు ఈశ్వరుడు, దానికి పైన శక్తి, దానికి పైన శివతత్త్వము గలవు (2 8). సర్వకారణమగు ఆ శివతత్త్వమే ఇతర కారణములను సృష్టించును. కాని పరమార్థ దృష్టికోణములో శివతత్త్వము స్వయముగా కారణము కాదు. దానికి మరియొక కారణము లేదు. వినాశము లేని ఆ శివతత్త్వము ధ్యాతృ - ధ్యేయముల సమాహార స్వరూపము. ఆ శివతత్త్వము భూతో కోశ చిత్తాకాశముల కంటే ఉత్కృష్టమగు హృదయాకాశమునకు మధ్యలో నుండును. సర్వమునకు అతీతముగా నుండే పరమాత్మ అదియే. సకలైశ్వర్యములతో గూడి సర్వమునకు అధీశ్వరమైన ఆ శివతత్త్వమునకు పైన మరియొక ఈశ్వరుడు లేడు.

ఐశ్వర్యాచ్చాపి మాయేయోదశుద్ధాన్మానుషాదికాత్ ।
అపరాచ్చ పరాత్త్యాజ్యాదధిశుద్ధాధ్వ గోచరాత్ ॥
తత్పరాచ్ఛుద్ధవిద్యాద్యాదనంతాత్పరాత్పరాత్ ।
పరమం పరమైశ్వర్యమున్మనాద్యమనాది చ ॥
అపారమపరాధీనం నిరస్తాతిశయం స్థిరమ్ ।
ఇత్థమద్వైర్దశ విధైరియమాథర్వణీశ్రుతిః ॥
యస్మాద్గరీయసీ తస్మాద్విశ్వం వ్యాప్తమథర్వణాత్ ।
ఋగ్వేదః పునరాహేదం జాగ్రద్రూపం మయోచ్యతే ॥

యేనాహమాత్మతత్త్వస్య నిత్యమస్మ్యభిధాయకః ।
యజుర్వేదోऽవదత్తద్వత్స్వప్నావస్థా మయోచ్యతే ॥
భోగ్యాత్మనా పరిణతా విద్యా వేద్యా యతో మయి ।
సామ చాహ సుషుప్త్యాఖ్యమేవం సర్వం మయోచ్యతే ॥
మమార్థేన శివేనేదం తామసేనాభిధీయతే ।
అథర్వాహ తురీయాఖ్యం తురీయాతీత మేవ చ ॥
మయాభిధీయతే తస్మాదధ్వాతీతపదోస్మ్యహమ్ ।
అధ్వాత్మకం తు త్రితయం శివవిద్యాత్మసంజ్ఞితమ్ ॥
తత్త్రైగుణ్యం త్రయీసాధ్యం సంశో ధ్యం చ పదైషిణా ।
అధ్వాతీతం తురీయాఖ్యం నిర్వాణం పరమం పదమ్ ॥
తదతీతం చ నైర్గుణ్యాదధ్వనోస్య విశోధకమ్ ।
ద్వయోః ప్రమాపకో నాదో నాదాంతశ్చ మదాత్మకః ॥

మాయాసంబంధమగు ఐశ్వర్యము కంటే, మనుష్యలోకసంబంధి మొదలైన అపవిత్రమగు ఐశ్వర్యము కంటే, విడువదగిన తక్కువ స్థాయికి చెందిన ఐశ్వర్యము కంటే, శుద్ధమార్గము నందు ఉండే పరమ-ఐశ్వర్యము కంటే (31), శుద్ధవిద్య మొదలగువాటికంటే, అన్నింటికంటే గొప్పదియగు ఉన్మనా లోకము కంటే ఉత్కృష్టమైనది. ఆద్యంతములు లేనిది, పరాధీనత లేనిది, తనకంటే గొప్పది మరియొకటి లేనిది, స్థిరమైనది అగు పరమైశ్వర్యము అథర్వవేదమునకు అర్థము అగుచున్నది. ఈ విధముగా పది విధముల అర్థములతో ఈ అధర్వణవేదము ప్రకాశించు చున్నది (32,33). ఈ అధర్వణవేదము చాల గొప్పది. కావుననే, దీనిచే జగత్తు వ్యాపించబడి యున్నది. ఋగ్వేదము మరల ఇట్లు పలికెనుః నేనే సర్వదా ఆత్మతత్త్వమును ప్రతిపాదించు చున్నాను గనుక, జాగ్రదవస్థయొక్క స్వరూపమును నేను బోధించుచున్నాను. అదే విధముగా యజుర్వేదము కూడ ఇట్లు పలికెనుః నేను స్వప్నావస్థను బోధించుచున్నాను (34, 35). ఏలయనగా నాయందు భోగ్యరూపముగా పరిణతిని చెందే విద్య (కర్మోపాసనలు) తెలియబడుచున్నది. అపుడు సామవేదము ఇట్లు పలికెనుః నేను సుషుప్తి అనే అవస్థను పూర్ణముగా బోధించుచున్నాను (36). నాచే అర్థరూపముగా బోధించబడే తమోగుణ ప్రధానుడగు శివుని ద్వారా నేను ఈ అవస్థను బోధించుచున్నాను. అపుడు అథర్వవేదము ఇట్లు పలికెనుః నేను తురీయము (జాగ్రత్- స్వప్న-సుషుప్తులకు అతీతమగు నాల్గవది) అనబడే ఆత్మతత్త్వమును, తురీయమునకు అతీతమగు శివతత్త్వమును (37) బోధించుచున్నాను. కావున, నేను అధ్వలకు అతీతమగు పదమునందున్నాను. శివుడు, విద్య, ఆత్మ అనబడే మూడు తత్త్వములు కలిసి అధ్వ మార్గము) అనబడుచున్నవి (38). పరమపదము (మోక్షము) ను కోరువాడు ఆ త్రిగుణాత్మకము, వేదవిహితకర్మానుష్ఠానముచే పొందదగినది అగు స్వర్గాదిలక్ష్యములను శోధించవలెను (అనగా, వాటి స్వరూపమును పరిశీలించవలెను). తురీయము అనబడే పరమపదము ఈ అధ్వకు అతీతమైనది, మరియు మోక్షరూపమైనది. (39). అధ్వకు అతీతమైన శివతత్త్వము

గుణసంబంధము లేనిదగుటచే ఈ అధ్వను శోధన చేయును. నాదము రెండింటికి (విద్య, ఆత్మ) కొలబద్ద. నాదము అంతమైన చోట నా (అథర్వణముయొక్క) స్వరూపము గలదు .

తస్మాన్మమార్థస్స్వాంతంత్ర్యాత్ప్రధానః పరమేశ్వరః ।
యదస్తి వస్తు తత్సర్వం గుణప్రాధాన్యయోగతః ॥
సమస్తం వ్యస్తమపి చ ప్రణవార్థం ప్రచక్షతే ।
సర్వార్థవాచకం తస్మాదేకం బ్రహ్మైతదక్షరమ్ ॥
తేనోమితి జగత్కృత్స్నం కురుతే ప్రథమం శివః ।
శివో హి ప్రణవో హ్యేష ప్రణవో హి శివస్స్మృతః ॥
వాచ్యవాచకయోర్భేదో నాత్యంతం విద్యతే యతః ।
చింతయా రహితో రుద్రో వాచో యన్మనసా సహ ॥
అప్రాప్య తన్నివర్తంతే వాచ్యస్త్వేకాక్షరేణ సః।
ఏకాక్షరాదకారాఖ్యాదాత్మా బ్రహ్మాభిధీయతే ॥
ఏకాక్షరాదుకారాఖ్యాద్విధా విష్ణురుదీర్యతే ।
ఏకాక్షరాన్మకారాఖ్యాచ్ఛివో రుద్ర ఉదాహృతః ॥
దక్షిణాంగాన్మహేశస్య జాతో బ్రహ్మాత్మసంజ్ఞికః।
వామాంగాదభవద్విష్ణుస్తతో విద్యేతి సంజ్ఞితః ॥
హృదయాన్నీలరుద్రో భూచ్ఛివస్య శివసంజ్ఞికః ।
సృష్టేః ప్రవర్తకో బ్రహ్మా స్థి తేర్విష్ణుర్విమోహకః ॥
సంహారస్య తథా రుద్రస్తయోర్నిత్యం నియామకః ।
తస్మాత్త్రయస్తే కథ్యంతే జగతః కారణాని చ ।
కారణత్రయ హేతుశ్చ శివః పరమకారణమ్ ॥

కావున, స్వతంత్రుడగుటచే తత్త్వములన్నింటిలో ప్రధానుడు పరమేశ్వరుడేనని నా తాత్పర్యము. సత్త్వరజస్తమోగుణముల హెచ్చుతగ్గుల పాళ్ల కలయికచేతనే ఈ జగత్తులోని సకలపదార్థములు నిర్మాణమైనవి (41). ఈ సర్వము కలిసి గాని, లేక విడివిడిగా గాని, ఓంకారము యొక్క అర్థమేనని పండితులు చెప్పుచున్నారు. ఓంకారము సకలములగు అర్థములను బోధించే శబ్దము. కావుననే, ఇది ఏకాక్షర పరంబ్రహ్మ (42). శివుడు ముందుగా ఓంకారమునుచ్చరించి, దాని ప్రభావముచే జగత్తునంతనూ సృష్టించును. ఈ ఓంకారమే శివుడు, శివుడే ఓంకారమని మహర్షులు చెప్పుచున్నారు. (43). ఏలయనగా, వాచ్యము (చెప్పబడునది), వాచకము (చెప్పే శబ్దము) అను వాటికి భేదము సుతరాము లేదు. సంకల్పవికల్పములు లేనివాడే రుద్రుడు. వాక్కులు మనస్సుతో సహా ఆ పరబ్రహ్మను బోధించగోరి, ఆ తత్త్వమును అందుకొన లేక వెనుకకు తిరిగినవి. కాని, ఆ శివుడు ఏకాక్షరమగు ఓంకారముచే బోధించబడుచున్నాడు. అకారము అనే ఒక అక్షరము ఆత్మ అనబడే బ్రహ్మను బోధించును (44,45), ఉకారము అనే రెండవ ఏకాక్షరము విష్ణువును, మకారమనే

ఏకాక్షరము మంగళస్వరూపుడగు రుద్రుని బోధించును (46). మహేశ్వరుని కుడి భాగమునుండి ఆత్మ అనే పేరు గల బ్రహ్మ, ఎడమభాగము నుండి విద్య అనే పేరుగల విష్ణువు పుట్టినారు (47). శివుని హృదయమునుండి శివుడు అనే పేరుగల నల్లని రుద్రుడు ప్రకటమైనాడు. బ్రహ్మ సృష్టిని చేయగా, విష్ణువు దానికి స్థితిని కల్పించి, మోహింపజేయును (48). రుద్రుడు సంహారమును చేయుటయే గాక, సర్వదా వారిద్దరిని నియంత్రించుచుండును (49). కావుననే, వారు ముగ్గురు జగత్తునకు కారణమని చెప్పబడుచున్నారు. వారి ముగ్గురికి కారణుడగు శివుడు పరమకారణమగుచున్నాడు.

అర్థమేతమవిజ్ఞాయ రజసా బద్ధవైరయోః ।
యువయోః ప్రతిబోధాయ మధ్యే లింగముపస్థితమ్ ॥
ఏవమోమితి మాం ప్రాహుర్యదిహోక్తమథర్వణా ।
ఋచో యజూంషి సామాని శాఖాశ్చాన్యా స్సహస్రశః ॥
వేదేష్వేవం స్వయం వక్త్రైర్వ్యక్తమిత్యవదత్స్వపి ।
స్వప్నానుభూతమివ తత్తా భ్యాం నాధ్యవసీయతే ॥
తయోస్తత్ర ప్రబోధాయ తమోపనయనాయ చ।
లింగేపి ముద్రితం సర్వం యథా వేదైరుదాహృతమ్ ॥
తద్దృష్ట్వా ముద్రితం లింగే ప్రసాదాల్లింగినస్తదా ।
ప్రశాంతమానసౌ దేవౌ ప్రబుద్ధౌ సంబభూవతుః ॥
ఉత్పత్తిం విలయం చైవ యాథాత్మ్యం చ షడధ్వనామ్ ।
తతః పరతరం ధామ ధామవంతం చ పూరుషమ్ ॥
నిరుత్తరతరం బ్రహ్మ నిష్కలం శివమీశ్వరమ్ ।
పశుపాశమయస్యాస్య ప్రపంచస్య సదా పతిమ్ ॥
అకుతో భయమత్యంతమవృద్ధి క్షయమవ్యయమ్ ।
బాహ్యమాభ్యంతరం వ్యాప్తం బాహ్యాభ్యంతర వర్జితమ్ ॥
నిరస్తాతిశయం శశ్వద్విశ్వలోకవిలక్షణమ్ ।
అలక్షణమనిర్దేశ్యమవాఙ్మన సగోచరమ్ ॥
ప్రకాశైకరసం శాంతం ప్రసన్నం సతతో దితమ్ ।
సర్వకల్యాణనిలయం శక్త్యా తాదృశయాన్వితమ్ ॥
జ్ఞాత్వా దేవం విరూపాక్షం బ్రహ్మనారాయణౌ తదా ।
రచయిత్వాంజలిం మూర్ధ్ని భీతౌ తౌ వాచమూచతుః ॥

ఈ సత్యము నెరుంగక రజోగుణప్రభావముచే గట్టిగా వైరమును పూనియున్న మీ◌ిరిద్దరికి జ్ఞానమును బోధించుట కొరకై మధ్యలో లింగము ఆవిర్భవించినది (51). ఈ విధముగా నన్ను ఓంకార స్వరూపముగా అభివర్ణించుచున్నారు అని అథర్వణ వేదము చెప్పెను. అథర్వణ వేదము చెప్పిన విషయమును ఋగ్యజుస్సామ వేదములలోని వేలాది శాఖలు మరియు ఇతర విజ్ఞాన శాఖలు కూడ సమర్థించినవి (52). వేదములు ఈ విధముగా రూపు

దార్ఢ్యస్వయముగా చెప్పుచున్ననూ, వారిద్దరు ఆ సత్యమును స్వప్నములో దర్శించబడిన పదార్థములను వలె నిశ్చయముగా తెలుసుకొన లేకపోయిరి (53). వారిద్దరి అజ్ఞానమును పొగొట్టి, జ్ఞానమును బోధించుట కొరకై వేదములలో చెప్పబడిన విధముగా సర్వము లింగమునందు కూడ ముద్రితమయ్యెను (54). అపుడు ఆ విధముగా శివుని అనుగ్రహముచే లింగమునందు ముద్రించబడిన సర్వజ్ఞానమును చూచి, వారిద్దరు దేవతలు జ్ఞానమును పొంది ప్రసన్నమగు మనస్సులు గలవారు అయిరీ (55). ఉత్పత్తి ప్రళయములను, ఆరు మార్గముల యథార్థస్వరూపమును, వాటికి అతీతముగానుండే పరమధామమును, ఆ ధామమును అధిష్ఠించి ఉండే పురుషుని వారు తెలుసుకొనిరి (56). సర్వాతిశాయి, నిరుణ పరబ్రహ్మ స్వరూపుడు, ఈశ్వరుడు, అజ్ఞానులగు జీవులకు మరియు సంసారబంధములో నిండియున్న ఈ ప్రపంచమునకు సర్వకాలములలో ప్రభువు, దేనివలనైననూ సుతరాము భయము లేనివాడు, పెరుగుదల తగ్గుదల లేనివాడు, వినాశము లేనివాడు, బయట లోపల వ్యాపించి యుండువాడు, లోపల బయట అనే భేదము లేనివాడు, తనకంటే అధికుడు లేనివాడు, శాశ్వతకాలము జగత్తుకంటే జీవులకంటే విలక్షణునిగా నుండువాడు, ఆకారము లేనివాడు, ఇదమిత్థముగా నిర్దేశించ శక్యము కానివాడు, వాక్కులకు మనస్సునకు కూడ గోచరించని వాడు, చైతన్యఘనుడు, శాంతస్వరూపుడు, ప్రసన్నుడు, సర్వదా అభివృద్ధి గలవాడు, సకలమంగళములకు నిలయమైనవాడు, అవే గుణములు గల శక్తితో కూడియున్నవాడు, ప్రకాశస్వరూపుడు, ముక్కంటి అగు శివుని అపుడు ఆ బ్రహ్మవిష్ణువులు గుర్తెరింగినవారై, తలపై చేతులను జోడించి, భయపడుతూ ఇట్లు పలికిరి .

బ్రహ్మోవాచ:

అజ్ఞోవాహమభిజ్ఞో వా త్వయాదౌ దేవ నిర్మితః ।

ఈదృశీం భ్రాంతిమాపన్న ఇతి కోఽత్రాపరాధ్యతి ॥

ఆస్తాం మమేదమజ్ఞానం త్వయి సన్నిహితే ప్రభో ।

నిర్భయః కోఽభిభాషేత కృత్యం స్వస్య పరస్య వా ॥

ఆవయోర్దేవదేవస్య వివాదోఽపి హి శోభనః ।

పాదప్రణామఫలదో నాథస్య భవతో యతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ దేవా! నేను అజ్ఞానినో, జ్ఞానినో! ముందుగా నన్ను సృష్టించినది నీవే. నాకు ఇట్టి భ్రాంతి కలిగినది. దీని తప్పు ఎవరిది? (62) నా అజ్ఞానమునటుండనిమ్ము. ఓ ప్రభూ! ఒక పనిని చేసినవాడు తానే గాని, మరియొకడు గాని అగు గాక! నీవు సన్నిధిలో నుండగా భయమును విడనాడి ఎవడు మాటలాడగలడు? (63) మా ఇద్దరి వివాదము దేవదేవుడవగు నీకు శోభయే అగుచున్నది. దానివలన మాకు నాథుడవగు నీ పాదములకు మొక్కే ఫలము లభించినది .

విష్ణురువాచః

స్తోతుం దేవ న వాగస్తి మహిమ్నస్సదృశీ తవ ।

ప్రభోరగ్రే విధేయానాం తూష్ణీంభావో వ్యతిక్రమః ॥

కిమత్ర సంఘటేత్కృత్యమిత్యేవాత్ర సరోచితమ్ ।

అజానన్నపి యత్కించిత్ప్రలప్య త్వాం నతోఽస్మ్యహమ్ ॥

కారణత్వం త్వయా దత్తం విస్మృతం తవ మాయయా ।

మోహితోఽహంకృతశ్చాపి పునరేవాస్మి శాసితః ॥

విజ్ఞాపితైః కిం బహుభిర్భీతోస్మి భృశమీశ్వర।

యతోఽహమపరిచ్ఛేద్యం త్వాం పరిచ్ఛేత్తుముద్యతః ॥

త్వాముశంతి మహాదేవం భీతానామార్తినాశనమ్ ।

అతో వ్యతిక్రమం మేఽద్య క్షంతుమర్హసి శంకర ॥

ఇతి విజ్ఞాపితస్తాభ్యామీశ్వరాభ్యాం మహేశ్వరః ।

ప్రీతోఽనుగృహ్య తౌ దేవౌ స్మితపూర్వమభాషత ॥

విష్ణువు ఇట్లు పలికెను –

ఓ దేవా! నీ మహిమకు తగ్గ విధముగా నిన్ను స్తుతించుటకు నోటినుండి మాట వచ్చుట లేదు. ప్రభువు యెదుట సేవకులు మిన్నకుండుట అపరాధమే యగును (65). ఇట్టి స్థితిలో కర్తవ్యమేమి? అను విషయము మాత్రమే ఈ సందర్భములో గమనించ తగియున్నది. నేను అజ్ఞానముచే ఏదో ఒకటి వాగినాను. నీకు నేను నమస్కరించుచున్నాను (66). నీవు నాకు జగత్కారణత్వము అనే స్థాయిని ఇచ్చినావు. కాని, నీ మాయచే నేను దానిని మరచి, మోహమును పొంది, అహంకారమును పొందినాను. అట్టి నన్ను మరల నీవు దారిలో పెట్టితివి (67). ఓ ప్రభూ! ఇన్ని విన్నపములతో పని యేమి? నాకు చాల భయము వేయుచున్నది. ఏలయనగా, నేను దేశకాలవస్తుపరిచ్ఛేదములు లేని నీ ప్రమాణమును నిర్ధారించుటకు సంసిద్ధుడనైనాను (68). నీవు మహాదేవుడవనియు, భయపడి యున్న వారి దుఃఖమును పోగొట్టెదవనియు నిన్ను వేదములు స్తుతించుచున్నవి. ఓ శంకరా! కావున, నీవు నా అపరాధమును మన్నించ తగుదువు (69). వారిద్దరు దేవనాయకులు ఈ విధముగా విన్నవించగా, మహేశ్వరుడు సంతసిల్లి, దేవతలగు వారిద్దరినీ అనుగ్రహించి, చిరునవ్వుతో నిట్లు పలికెను .

ఈశ్వర ఉవాచః

వత్స వత్స విధే విష్ణో మాయయా మమ మోహితౌ ।

యువాం ప్రభుత్వేఽహంకృత్య బద్ధవైరౌ పరస్పరమ్ ॥

వివాదం యుద్ధపర్యంతం కృత్వా నోపరతౌ కిల।

తతశ్ఛిన్నా ప్రజాసృష్టిర్జగత్కారణభూతయోః ॥

అజ్ఞానమానప్రభవాద్వైమత్యాద్యువయోరపి ।

తన్నివర్తయితుం యుష్మద్దర్పమోహౌ మయైవ తు ॥

ఏవం నివారితావద్య లింగావిర్భావలీలయా ।
తస్మాద్భూయో వివాదం చ వ్రీడాం చోత్సృజ్య కృత్స్నశః ॥
యథాస్వం కర్మ కుర్యాతాం భవంతౌ వీతమత్సరౌ ।
పురా మమాజ్ఞయా సార్ధం సమస్త జ్ఞానసంహితాః ॥
యువాభ్యాం హి మయా దత్తా కారణత్వ ప్రసిద్ధయే ।
మంత్రరత్నం చ సూత్రాఖ్యం పంచాక్షరమయం పరమ్ ॥
యమోపదిష్టం సర్వం తద్యువయోరద్య విస్మృతమ్ ।
దదామి చ పునస్సర్వం యథాపూర్వం మమాజ్ఞయా ॥
యతో వినా యువాం తేన న క్షమౌ సృష్టిరక్షణే ।
ఏవముక్త్వా మహాదేవో నారాయణపితామహౌ॥
మంత్రరాజం దదౌ తాభ్యాం జ్ఞానసంహితయా సహ ।
తౌ లబ్ధ్వా మహతీం దివ్యామజ్ఞాం మాహేశ్వరీం పరామ్ ॥
మహార్థం మంత్రరత్నం చ తథైవ సకలాః కలాః ।
దండవత్ప్రణతిం కృత్వా దేవదేవస్య పాదయోః ॥
అతిష్ఠతాం వీతభయావానందాస్తిమితౌ తదా ।
ఏతస్మిన్నంతరే చిత్రమింద్రజాలవదైశ్వరమ్ ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

ఓ కుమారా! బ్రహ్మా! కుమారా ! విష్ణూ ! మీరిద్దరు నా మాయచే మోహమును పొందితిరి. మీరిద్దరు అధికారమును పొంది దాని వలననే అహంకారమును పెంచుకొని, ఒకరితోనొకరు వైరమునకు పూనుకొనిరి (71). యుద్ధమును చేసే స్థాయి వరకు కలహమును పెంచుకొని, అప్పటికి కూడ మీరు విరమించ లేదు. మీరిద్దరు జగత్తునకు కారణమైనవారు. మీ వివాదము కారణముగా జగత్కార్యము భగ్నమైనది (72). మీ ఇద్దరి మధ్యలో అజ్ఞానము వలన మరియు అహంకారము వలన వివాదము చెలరేగినది. దానిని నివారించుటకు, మరియు మీ ఇద్దరి గర్వమును మోహమును అడంచుటకు నేను (73) ఈ విధముగా ఈనాడు లీలచే లింగరూపముగా ఆవిర్భవించి, మీ యుద్ధమును ఆపితిని. కావున, మీరు మరల వివాదమునకు ఒడిగట్టకుడు. ఆ విషయమై కలిగిన లజ్జను పూర్తిగా విడిచి పెట్టుడు (74). పరస్పరము మాత్సర్యమును విడనాడి మీరిద్దరు మీ మీ కర్తవ్యములను నెరవేర్చుడు. పూర్వము నేను మీకు మీ కార్యములను గురించి ఆజ్ఞలను జారీ చేయుటతో బాటు, మీలో జగత్కారణత్వము సక్రమముగా సిద్ధించుట కొరకై సకలజ్ఞానసంహితలను, సూత్రము అనబడే సకలమంత్ర రాజమగు పంచాక్షరమంత్రమును కూడ మీకు ఇచ్చియుంటిని (75,76). కాని, నేను చేసిన ఉపదేశమునంతనూ మీరిద్దరు మరచితిరి. నేనే మరల పూర్వములో చేసిన విధముగానే నా ఆజ్ఞతో బాటు ఆ సర్వమును కూడ ఇచ్చెదను (77). అవి లేనిదే మీరిద్దరు సృష్టికార్యమును, స్థితికార్యమును చేయజాలరు. మహాదేవుడు బ్రహ్మవిష్ణువులతో ఈ విధముగా పలికి (78), వారిద్దరికి గొప్ప అర్థము గల మంత్రరాజమును, జ్ఞానసంహితను ఇచ్చెను. వారిద్దరు గొప్పది, దివ్యమైనది,

సర్వ శ్రేష్ఠమైనది అగు మహేశ్వరుని ఆజ్ఞను, మహార్థము గల మంత్రరాజమును, అదే విధముగా సకలకళలను స్వీకరించి, ఆ దేవదేవుని పాదములకు సాష్టాంగనమస్కారమును చేసి (79, 80), అప్పుడు తొలగిన భయము గలవారై, ఆనందముతో ప్రసన్నమైన మనస్సులు గలవారై నిలబడిరి. ఇంతలో ఈశ్వరుడు అచట ఇంద్రజాలమువంటి విచిత్రమునొక దానిని చేసెను .

లింగం క్వాపి తిరోభూతం న తాభ్యాముపలభ్యతే ।

తతో విలప్య హాహేతి సద్యః ప్రణయ భంగతః ॥

కిమసత్యమిదం వృత్తమితి చోక్త్వా పరస్పరమ్ ।

అచింత్యవైభవం శంభోర్విచింత్య చ గతవ్యథౌ ॥

అభ్యుపేత్య పరాం మైత్రీమాలింగ్య చ పరస్పరమ్ ।

జగద్వ్యాపారముద్దిశ్య జగ్మతుర్దేవపుంగవౌ ॥

తతః ప్రభృతి శక్రాద్యాస్సర్వ ఏవ సురాసురాః ।

ఋషయశ్చ నరా నాగా నార్యశ్చాపి విధానతః ।

లింగప్రతిష్ఠాం కుర్వంతి లింగే తం పూజయంతి చ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే

శివలింగావిర్భావవర్ణనం నామ పంచత్రింశోఽధ్యాయః ॥

ఆ లింగము ఎక్కడనో మాయమయ్యెను. వారిద్దరికి అది దొరకలేదు. అపుడు వారు వెనువెంటనే వారి ప్రీతికి భంగము కలుగుట వలన, అయ్యో! అయ్యో! అని విలపించిరి (82). ఎంతటి దురదృష్టము దాపురించినది ! అని వారు ఒకరితో నొకరు చర్చించుకొనిరి. వారు ఊహకు అందని శంభుని వైభవమును తలపోసి దుఃఖమును విడనాడిరి (83). వారిద్దరు దేవనాయకులు పరమమైత్రిని పొందినవారై, ఒకరినొకరు కౌగిలించుకొని, జగత్కార్యమును చేయుట కొరకై వెళ్లిరి (84). ఆ నాటినుండియు ఇంద్రుడు మొదలగు దేవతలు, రాక్షసులు, ఋషులు, మానవులు, నాగులు, స్త్రీలతో సహా అందరు యథావిధిగా లింగమును ప్రతిష్ఠించి, ఆ లింగమునందు శివుని ఆరాధించుచున్నారు.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శివలింగావిర్భావమును వర్ణించే ముప్పది అయిదవ అధ్యాయము ముగిసినది.

36 – శివలింగమును ప్రతిష్ఠించే విధానము

శ్రీకృష్ణ ఉవాచః

భగవన్ఛ్రోతుమిచ్ఛామి ప్రతిష్ఠావిధిముత్తమమ్ ।

లింగస్యాపి చ బేరస్య శివేన విహితం యథా ॥

శ్రీకృష్ణుడు ఇట్లు పలికెను –

ఓ పూజ్యా! లింగమును మరియు శివుని మూర్తిని ప్రతిష్ఠించే వి◌ిధానమును శివుడు ఏ విధముగా విధించియున్నాడో, ఆ ఉత్తమమగు విధానమును గురించి నేను వినగోరుచున్నాను .

ఉపమన్యు రువాచః

అనాత్మ ప్రతికూలే తు దివసే శుక్లపక్షకే ।

శివశాస్త్రోక్తమార్గేణ కుర్యాల్లింగం ప్రమాణవత్ ॥

స్వీకృత్యాథ శుభస్థానం భూపరీక్షాం విధాయ చ ।

దశోపచారాన్ కుర్వీత లక్షణోద్ధారపూర్వకాన్ ॥

తేషాం దశోపచారాణాం పూర్వం పూజ్య వినాయకమ్।

స్థానశుద్ధ్యాదికం కృత్వా లింగం స్నానాలయం నయేత్ ॥

శలాకయా కాంచనయా కుంకుమాది రసాక్తయా ।

లక్షితం లక్షణం శిల్పశాస్త్రేణ విలిఖేత్ తతః ॥

అష్టమృత్సలిలైర్వాథ పంచమృత్సలిలైస్తథా ।

లింగం పిండికయా సార్ధం పంచగవ్యైశ్చ శోధయేత్ ॥

సవేదికం సమభ్యర్చ్య దివ్యార్ఘ్యం తు జలాశయమ్ ।

నీత్వాధివాసయేత్తత్ర లింగం పిండికయా సహ ॥

అధివాసాలయే శుభే సర్వశోభా సమన్వితే ।

సతోరణే సావరణే దర్భమాలాసమావృతే ॥

దిగ్గజాష్టకసంపన్నే దిక్పాలాష్టఘటాన్వితే ।

అష్టమంగలకైర్యుక్తే కృతదిక్పాలకార్చితే ॥

తైజసం దారవం వాపి కృత్వా పద్మాసనాంకితమ్ ।

విన్యసేన్మధ్యతస్తత్ర విపులం పీఠికాలయమ్ ॥

ద్వారపాలాన్ సమభ్యర్చ్య భద్రాదీంశ్చతురః క్రమాత్।

సముద్రశ్చ విభద్రశ్చ సునందశ్చ వినందకః ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను –

సాధకుడు శుక్లపక్షమునందు తనకు ప్రతికూలము కాని రోజున శివశాస్త్ర◌ిములో చెప్పిన పద్ధతిలో సరియగు ప్రమాణముతో లింగమును చేయవలెను (2), తరువాత శుభమగు స్థలమును ఎంచుకొని భూమిని పరీక్షించి, భూమియందలి మంచి లక్షణములు ప్రకటమగునట్లు చేసే పది ఉపచారములను

చేయవలెను (3). ఆ పది ఉపచారములకు పూర్వమునందే వినాయకుని పూజించి, స్థానశుద్ధి మొదలగు వాటిని చేసి, లింగమును స్నానమును చేయించే గదిలోనికి తీసుకు వెళ్లవలెను (4). తరువాత కుంకుమ మొదలగు చూర్ణములతో తయారు చేసిన ద్రవములో బంగరు పుల్లను ముంచి దానితో శిల్పశాస్త్రములో చెప్పిన విధముగా గుర్తులను పెట్టవలెను (5). ఎనిమిది లేక అయిదు రకముల మట్టిని కలిపిన నీళ్లతో మరియు పంచగవ్యములతో లింగమును పీఠముతో సహా శుద్ధి చేయవలెను (6). లింగమును వేదికతో సహా చక్కగా పూజించి, దానిని వేదికతో సహా, సహజముగా ఏర్పడినది గాని, లేక ఇతరమగు జలాశయము వద్దకు తీసుకువెళ్లి, దానిలో అధివాసము (ముంచి ఉంచుట) ను చేయవలెను (7), పరిశుద్ధమైనది, సకలశోభలతో కూడినది, తోరణములు గలదీ, పై కప్పు మరియు తెరలు గలది, దర్భమాలలతో చుట్టువారబడి యున్నది. ఎనిమిది దిక్కులలో ఏనుగుల బొమ్మలతో అలంకరించ బడినది, ఎనిమిది దిక్పాలకుల కలశములతో కూడియున్నది, ఎనిమిది మంగళద్రవ్యములతో కూడియున్నది, చేయబడిన దిక్పాలకపూజ గలది అగు అధివాసపు గదియందు (8,9), పద్మపు ఆసనము చిత్రించబడిన విశాలమైన బంగరు లేక చెక్క పీటను చేసి, దాని మధ్యలో లింగపీఠమును ఉంచవలెను (10). సముద్రుడు, విభద్రుడు, సునందుడు, వినందకుడు అనే నలుగురు ద్వారపాలకులను, వీరభద్రుడు మొదలగు నలుగురిని వరుసగా చక్కగా పూజించవలెను .

స్నాపయిత్వా సమభ్యర్చ్య లింగం వేదికయా సహ ।
సకూర్చాభ్యాం తు వస్త్రాభ్యాం సమావేష్ట్య సమంతతః ॥
ప్రాపయ్య శనకైస్తోయం పీఠికోపరి శాయయేత్ ।
ప్రాక్శిరస్కమధస్సూత్రం పిండికాం చాస్య పశ్చిమే ॥
సర్వమంగలసంయుక్తం లింగం తత్రాధివాసయేత్ ।
పంచరాత్రం త్రిరాత్రం వాప్యేకరాత్రమథాపి వా ॥
విసృజ్య పూజితం తత్ర శోధయిత్వా చ పూర్వవత్ ।
సంపూజ్యోత్సవమార్గేణ శయనాలయమానయేత్ ॥
తత్రాపి శయనస్థానం కుర్యాన్మండలమధ్యతః ।
శుద్ధైర్జలైస్స్నాపయిత్వా లింగమభ్యర్చయేత్క్రమాత్ ॥
ఐశాన్యాం పద్మమాలిఖ్య శుద్ధలిప్తే మహీతలే ।
శివకుంభం శోధయిత్వా తత్రావాహ్య శివం యజేత్ ॥
వేదిమధ్యే సితం పద్మం పరికల్ప్య విధానతః ।
తస్య పశ్చిమతశ్చాపి చండికాపద్మమాలిఖేత్ ॥
క్షౌమాద్యైర్వ్యాహతైర్వస్త్రైః పుష్పైర్దర్భైరథాపి వా ।
ప్రకల్ప్య శయనం తస్మిన్ హేమపుష్పం వినిక్షిపేత్ ॥
తత్ర లింగం సమానీయ సర్వమంగలనిస్స్వనైః ।
రక్తేన వస్త్రయుగ్మేన సకూర్చేన సమంతతః ॥

సహ పిండికయావేష్ట్య శాయయేచ్చ యథా పురా ।
పురస్తాత్పద్మమాలిఖ్య తద్దలేషు యథాక్రమమ్ ॥
విద్యేశకలశాన్న్యస్యేన్మధ్యే శైవీం చ వర్ధనీమ్ ।
పరీత్య పద్మ త్రితయం జుహుయుర్ద్విజసత్తమాః ॥

లింగమును వేదికతో సహా అభిషేకించి చక్కగా పూజించి, చుట్టూ దర్భ పిడికి◌ళ్లతో కూడిన రెండు వస్త్రములతో అందముగా చుట్టి (12), మెల్లగా నీటిపాత్రలోని నీటిలో ఉంచి, పీటపై అధివాసము కొరకు ఉంచవలెను. లింగముయొక్క శిరస్సు తూర్పువైపు, దాని క్రింద సూత్రము, పీఠము పశ్చిమము వైపు ఉండునట్లుగా (13), సకలమంగళ ద్రవ్యములతో కూడియున్న లింగమును అచట అయిదు, లేక మూడు, లేక ఒక రాత్రి అధివాసము కొరకై ఉంచవలేను (14). నిర్మాల్యమును అక్కడనే విడిచి పెట్టి లింగమును పూర్వమునందు వలెనే శుద్ధి చేసి, చక్కగా పూజించి, ఊరేగింపు మార్గము గుండా శయనగృహమునకు తీసుకు రావలెను (15), అక్కడ మండలమునకు మధ్యలో శయనస్థానమును ఏర్పాటు చేయవలెను. లింగమును పరిశుద్ధమగు నీటితో అభిషేకించి, క్రమముగా పూజించవలెను (16). ఈశాన్య దిక్కునందు పరిశుద్ధమగు స్థానమును తుడిచి శుభ్రము చేసి, పద్మమును ముగ్గు వేసి, శివకలశమును శుద్ధి చేసి, దానియందు శివుని ఆవాహన చేసి పూజించవలెను (17). వేదిమధ్యలో యథావిధిగా తెల్లని పద్మమును ముగ్గు వేసి, దానికి పశ్చిమమునందు చండీకాపద్మమును ముగ్గు వేయవలెను (18). పట్టు మొదలగు వస్త్రములతో గాని, లేక ఉతికిన వస్త్రములతో గాని, పుష్పములతో గాని, లేదా దర్భలతో గాని శయ్యను ఏర్పాటు చేసి, దానిపై బంగరు పుష్పమును ఉంచవలేను (19). అచటకు సకలమంగళవాద్యములతో లింగమును తీసుకువచ్చి, దర్భ పిడికిలితో గూడిన ఎర్రని వస్త్రములతో పీఠముతో సహా అంతటా చుట్టి, పూర్వమునందు వలెనే శయనింప జేయవలెను. తూర్పునందు పద్మమును ముగ్గు వేసి, దాని దళములయందు వరుసగా (20, 21) విద్యేశ్వరుల కలశములను ఉంచి, మధ్యలో శివునకు సంబంధించిన వర్ధనీ అనే కలశమును ఉంచవలెను. బ్రాహ్మణోత్తములు మూడు పద్మముల చుట్టూ హోమములను చేయవలెను .

తే చాష్టమూర్తయః కల్ప్యాః పూర్వాదిపరతః స్థితాః ।
చత్వారశ్చాథ వా దిక్షు స్వద్యేతారస్సు జాపకాః ॥
జుహుయుస్తే విరించ్యాద్యాశ్చతస్రో మూర్తయస్స్మృతాః।
దైశికః ప్రథమం తేషామైశాన్యాం పశ్చిమేఽథ వా ॥
ప్రధానహోమం కుర్వీత సప్త ద్రవ్యైర్యథాక్రమమ్ ।
ఆచార్యాత్పాదమర్ధం వా జుహుయుశ్చాపరే ద్విజాః ॥
ప్రధానమేకమేవాత్ర జుహుయాదథ వా గురుః ।
పూర్ణం పూర్ణాహుతిం హుత్వా ఘృతేనాష్టోత్తరం శతమ్ ॥
మూర్ధ్ని మూలేన లింగస్య శివహస్తం ప్రవిన్యసేత్ ।
శతమర్ధం తదర్ధం వా క్రమాద్ద్వైశ్చ సప్తభిః ॥

హుత్వా హుత్వా స్పృశేల్లింగం వేదికాం చ పునః పునః ।
పూర్ణాహుతిం తతో హుత్వా క్రమాద్దద్యాచ్చ దక్షిణామ్ ॥
ఆచార్యాత్పాదమర్ధం వా హోతౄణాం స్థపతేరపి ।
తదర్ధం దేయమన్యే భ్యస్సదసేభ్యశ్చ శక్తితః ॥
తతశ్శ్వభ్రే వృషం హైమం కూర్చం వాపి నివేశ్య చ ।
మృదంభసా పంచగవ్యైః పునశ్శుద్ధజలేన చ ॥
శోధితాం చందనాలిప్తాం శ్వభ్రే బ్రహ్మశిలాం క్షిపేత్ ।
కరన్యాసం తతః కృత్వా నవభిశ్శక్తినామభిః ॥
హరితాలాది ధాతూంశ్చ బీజగంధౌషధైరపి ।
శివశాస్త్రోక్తవిధినా క్షిపేద్బ్రహ్మ శిలోపరి ॥

చక్కని వేదాధ్యయనసంపన్నులు, జపనిష్ఠాపరులు అగు ఋత్విక్కులను తూర్పుతో మొదలిడి వరుసగా అష్టమూర్తులుగా (పంచభూతములు, సూర్యచంద్రులు, సోమయాజి) కల్పించవలెను. లేదా, నాలుగు మూర్తులను నాలుగు దిక్కులయందు కల్పించ వలెను (23). ఆ మూర్తుల స్థానములోనున్న ఋత్విక్కులు హోమములను చేయుదురు. బ్రహ్మవిష్ణురుద్రులు మరియు సదాశివుడు నాలుగు మూర్తులు అగుదురు. వారిలో బ్రహ్మ స్థానమునందు గురువు ఈశాన్యమునందు (ఎనిమిది మూర్తులు ఉన్నపుడు) గాని, లేదా పశ్చిమమునందు (నలుగురు మూర్తులు ఉన్నపుడు) ఉన్నవాడై (24), ఏడు ద్రవ్యములతో క్రమముగా ప్రధానహోమమును చేయవలెను. మిగిలిన ఋత్విక్కులు ఆచార్యుడు చేసిన హోమసంఖ్యలో సగము గాని, నాల్గవ వంతు గాని హోమము చేయవలెను (25), లేదో, గురువు కేవలము ప్రధానహోమమును చేసిన చాలును. ఆయన ముందుగా పూర్ణాహుతిని చేసి, తరువాత నేతితో నూట యెనిమిది పర్యాయములు హోమము చేయవలెను (26). లింగము యొక్క శిరస్సుపై మూలమంత్రమునుచ్చరిస్తూ శివహస్తము (గురువుయొక్క హస్తమే శివహస్తముగా భావన చేయబడును) ను ఉంచవలెను. ఆయన మరల వరుసగా ఏడు ద్రవ్యములతో వంద, లేక ఏభై, లేక ఇరవై అయిదు ఆహుతులను హోమము చేసి, హోమము చేసిన ప్రతి పర్యాయము మరల మరల లింగమును మరియు పీఠమును చేతితో స్పృశించుచుండవలెను. తరువాత పూర్ణాహుతిని చేసి, వరుసగా దక్షిణలనీయవలెను (27, 28). ఆచార్యునకు ఇచ్చే దక్షిణలో సగము గానీ, నాల్గవ వంతు గానీ హోమమును చేసిన ఋత్విక్కులకు మరియు శిల్పికి ఈయవలెను. యథాశక్తిగా దానిలో సగమును ఇతరసభాసదులగు విద్వాంసులకు ఈయవలెను (29), తరువాత గోతిలో బంగారముతో గానీ, దర్భలతో గాని చేసిన వృషభమును ఉంచి, మట్టినీటితో, పంచగవ్యములతో మరియు శుద్ధజలముతో దానిని (30) శుద్ధి చేసి, గంధమును పూసి, గోతిలో బ్రహ్మశిల (శివలింగమును ఉంచుటకు తగిన రాయి) ను ఉంచవలెను. తరువాత తొమ్మిది శక్తినామములతో కరన్యాసమును చేసి (31), పసుపు మొదలగు పవిత్రద్రవ్యములను, బంగారము మొదలగు లోహములను, నవధాన్యములను, సుగంధద్రవ్యములను శివశాస్త్రములో చెప్పబడిన విధముగా బ్రహ్మశిలపై వేయవలెను.

ప్రతిలింగం తు సంస్థాప్య క్షీరం వృక్షసముద్భవమ్ ।

స్థితం బుద్ధ్వా తదుత్సృజ్య లింగం బ్రహ్మశిలోపరి ॥

ప్రాగుదక్ప్రవరాం కించిత్ స్థాపయేన్మూలవిద్యయా ।

పిండికాం చాథ సంయోజ్య శాక్తం మూలమనుస్మరన్ ॥

బంధనం బంధకద్రవ్యైః కృత్వా స్థానం విశోధ్య చ।

దత్త్వా చార్ఘ్యం చ పుష్పాణి కుర్యుర్యవనికాం పునః ॥

యథాయోగ్యం నిషేకాది లింగస్య పురతస్తదా ।

ఆనీయ శయనస్థానాత్కలశాన్విన్న్యసేత్క్రమాత్ ॥

మహాపూజామథారభ్య సంపూజ్య కలశాన్ దశ ।

శివమంత్రమనుస్మృత్య శివకుంభజలాంతరే ॥

అంగుష్ఠానామికాయోగా దాదాయ తముదీరయేత్ ।

న్యసేదీశానభాగస్య మధ్యే లింగస్య మంత్రవిత్ ॥

శక్తిం న్యసేత్తథా విద్యాం విద్యేశాంశ్చ యథాక్రమమ్ ।

లింగమూలే శివజలైస్తతో లింగం నిషేచయేత్ ॥

వర్ధన్యాం పిండికాలింగం విద్యేశ కలశైః పునః ।

అభిషిచ్యాసనం పశ్చాదాధారాద్యం ప్రకల్పయేత్ ॥

కృత్వా పంచకలాన్యాసం దీప్తం లింగమనుస్మరన్ ।

ఆవాహయేచ్ఛివౌ సాక్షాత్ప్రాంజలిః ప్రాగుదఙ్ముఖః ॥

ఆ లింగముపై మర్రి మొదలగు చెట్ల పాలను చల్లి, దానియందు శివుడు స్థిరముగా నున్నాడని భావన చేసి, దానిని పైకి లేపి బ్రహ్మ శిలపై (33) ఈశాన్యము వైపునకు కొంచెము అధికముగా నుండునట్లు మూలమంత్రమునుచ్చరిస్తూ నిలబెట్టవలెను. తరువాత శక్తియొక్క మూలమంత్రమును జపిస్తూ పీఠమును జతగూర్చి (34), బిగించి ఉంచే ద్రవ్యము (సిమెంటు?) లతో వాటిని గట్టిగా తాపడము చేసి, ఆ స్థానమును శుద్ధి చేసి, అర్ఘ్యమును పుష్పములను సమర్పించి, తెరను మూసి, మరల (35) యథావిధిగా అభిషేకము మొదలగు ఉపచారములను చేసి, తరువాత అధివాసస్థానమునుండి కలశములను తీసుకువచ్చి, వరుసగా లింగమునకు ఎదుట పెట్టవలెను (36). తరువాత మంత్రవేత్తయగు బ్రహ్మ మహాపూజను ఆరంభించి, పది కలశములను చక్కగా పూజించి, శివమంత్రమును జపిస్తూ శివకలశము లోపల బొటనవ్రేలిని అనామికను కలిపి ముంచి జలమును ఆ వేళ్ల ముద్రతో పైకి తీసి చల్లి, లింగమునకు ఈశాన్యమునందు మధ్యలో న్యాసమును చేయవలెను (అనగా, మంత్రమునుచ్చరిస్తూ స్పృశించవలెను) (37,38). అదే విధముగా లింగమునకు మూలమునందు శక్తిన్యాసమును, విద్యాన్యాసమును, విద్యేశన్యాసమును వరుసగా చేయవలెను. తరువాత శివకలశము, వర్ధని మరియు విద్యేశకలశములలోని నీటితో లింగపీఠమును అభిషేకించి, తరువాత ఆసనము, ఆధారము మొదలగు వాటిని ఏర్పాటు చేయవలెను (39,40), అయిదు కళల న్యాసమును చేసి, ప్రజ్వరిల్లుచున్న లింగమును భావన చేయవలెను. ఈశాన్యము వైపునకు తిరిగి చేతులను జోడించి, సాక్షాత్తుగా పార్వతీపరమేశ్వరులను ఆవాహన చేయవలెను .

వృషాధిరాజమారుహ్య విమానం వా నభస్స్థలాత్ ।
అలంకృతం సహాయాంతం దేవ్యా దేవమనుస్మరన్ ।
సర్వాభరణశోభాఢ్యం సర్వమంగలనిస్స్వనైః ॥
బ్రహ్మవిష్ణుమహేశార్క శక్రాద్యైర్దేవదానవైః ।
ఆనందక్లిన్నసర్వాం గైర్విన్యస్తాంజలిమస్తకైః ॥
స్తువద్భి రేవ నృత్యద్భిర్నమద్భిరభితో వృతమ్ ।
తతః పంచోపచారాంశ్చ కృత్వా పూజాం సమాపయేత్ ॥
నాతః పరతరః కశ్చిద్విధిః పంచోపచారకాత్।
ప్రతిష్ఠా లింగవత్కుర్యాత్ప్రతిమాస్వపి సర్వతః ॥
లక్షణోద్ధారసమయే కార్యం నయనమోచనమ్ ।
జలాధివాసే శయనే శాయయేత్తాం త్వధోముఖీమ్ ॥
కుంభోదశాయితాం మంత్రైర్హృది తాం సన్నియోజయేత్ ।
కృతాలయాం పరామహుః ప్రతిష్ఠామకృతాలయాత్ ॥
శక్తః కృతాలయః పశ్చాత్ప్రతిష్ఠావిధిమాచరేత్ ।
అశక్తశ్చేత్ప్రతిష్ఠాప్య లింగం బేరమథాపి వా ॥
శక్తేరనుగుణం పశ్చాత్ప్రకుర్వీత శివాలయమ్ ।
గృహార్చాం చ పునర్వక్ష్యే ప్రతిష్ఠావిధిముత్తమమ్ ॥

శివుడు పార్వతితో గూడి నందీశ్వరుని లేదా, విమానమును అధిష్ఠించి ఆకాశమునుండి వచ్చుచున్నాడు. ఆయన సకలాభరణములతో అలంకరించుకొని శోభిల్లుచున్నాడు. సకలమంగళవాద్యములు మ్రోగుచున్నవి. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడు, సూర్యుడు, ఇంద్రుడు మొదలగు దేవతలు, రాక్షసులు ఆనందాశ్రువులతో తడిసిన సకలావయవములు గలవారై, తలలపై చేతులను జోడించినవారై, స్తోత్రములను పఠిస్తూ, నాట్యమును చేస్తూ, నమస్కరిస్తూ చుట్టువారి నడువగా ఆయన విచ్చేసినాడు. ఈ విధముగా మనస్సులో భావన చేయవలెను. తరువాత అయిదు ఉపచారములను చేసి, పూజను ముగించవలెను (42-44). అయిదు ఉపచారముల కంటే గొప్ప పూజావిధి మరియొకటీ లేదు. ప్రతిమలను ప్రతిష్ఠించే సందర్భములో కూడ విధి పూర్తిగా లింగమునకు వలెనే యుండును (45). ప్రతిమకు లక్షణములను పైకి ప్రకటించే సమయములో కళ్లను విప్పవలెను. ప్రతిమను జలాధివాసమునందు శయనముపై ముఖము క్రిందకు ఉండునట్లుగా పరుండబెట్టవలెను (46). శివకలశమునందలి జలములో అధివాసము చేసియున్న ప్రతిమను హృదయమునందు మంత్రములనుచ్చరిస్తూ స్పృశించవలెను. ఆలయమును నిర్మించకుండగా ప్రతిష్ఠను చేయుట కంటే, ఆలయమును నిర్మించి ప్రతిష్ఠను చేయుట శ్రేష్ఠము (47). శక్తి గలవాడు ఆలయమును నిర్మించి, తరువాత ప్రతిష్ఠావిధిని నిర్వర్తించవలెను. శక్తి లేనివాడైనచో, లింగమును గాని, ప్రతిమను గాని ముందుగా ప్రతిష్ఠించి (48), తరువాత శక్తికి తగ్గట్లుగా శివాలయమును కట్టవలెను. మరల నేను ఇంటిలో చేసే పూజను, ఉత్తమమగు ప్రతిష్ఠావిధిని చెప్పెదను .

కృత్వా కనీయసం బేరం లింగం వా లక్షణాన్వితమ్ ।
అయనే చోత్తరే ప్రాప్తే శుక్లపక్షే శుభే దినే ॥
వేదిం కృత్వా శుభే దేశే తత్రాబ్జం పూర్వవల్లిఖేత్ ।
వికీర్య పత్రపుష్పాద్యైర్మధ్యే కుంభం నిధాయ చ ॥
పరితస్తస్య చతురః కలశాన్ దిక్షు విన్యసేత్ ।
పంచ బ్రహ్మాణి తద్బీజైస్తేషు పంచసు పంచభిః ॥
న్యస్య సంపూజ్య ముద్రాది దర్శయిత్వాభిరక్ష్య చ।
విశోధ్య లింగం బేరం వా మృత్తోయాద్యైర్యథాపురా ॥
స్థాపయేత్పుష్పసంఛన్నముత్తరస్థే వరాసనే ।
నిధాయ పుష్పం శిరసి ప్రోక్షయేత్ప్రోక్షణీజలైః ॥
సమభ్యర్చ్య పునః పుష్పైర్జయశబ్దాది పూర్వకమ్ ।
కుంభైరీశానవిద్యాంతైస్స్నాపయేన్మూలవిద్యయా ॥
తతః పంచకలాన్యాసం కృత్వా పూజాం చ పూర్వవత్ ।
నిత్యమారాధయేత్తత్ర దేవ్యా దేవం త్రిలోచనమ్ ॥
ఏకమేవాథ వా కుంభం మూలమంత్రసమన్వితమ్ ।
న్యస్య పద్మాంతరే సర్వం శేషం పూర్వవదాచరేత్ ॥
అత్యంతోపహతం లింగం విశో ధ్య స్థాపయేత్పునః ।
సంప్రోక్షయేదుపహతం మనాగుహాపతం యజేత్ ॥
లింగాని బాణసంజ్ఞాని స్థాపనీయాని వా న వా ।
తాని పూర్వం శివేనైవ సంస్కృతాని యతస్తతః ॥
శేషాణి స్థాపనీయాని యాని దృష్టాని బాణవత్ ।
స్వయముద్భూతలింగే చ దివ్యే చార్షే తథైవ చ ॥
అపీఠే పీఠమావేశ్య కృత్వా సంప్రోక్షణం విధిమ్ ।
యజేత్తత్ర శివం తేషాం ప్రతిష్ఠా న విధీయతే ॥

చిన్న మూర్తిని చేసి, లేదా సకలలక్షణములతో కూడిన లింగమును ప్రతిష్ఠిం◌ించవలెను. ఉత్తరాయణము రాగానే శుక్లపక్షములో శుభదినమునాడు (50), శుభస్థానమునందు వేదికను నిర్మించి, అచట ఇదివరలో చెప్పిన విధముగా పద్మమును ముగ్గు వేయవలెను. ఆకులు, పువ్వులు మొదలగువాటిని చల్లి, మధ్యలో కలశమును పెట్టి (51), దానికి చుట్టూ నాలుగు దిక్కులయందు నాలుగు కలశములను పెట్టవలెను. ఆ అయిదు కలశములయందు సద్యోజాత మొదలగు అయిదుగురు బ్రహ్మలను ఆయా అయిదు బీజాక్షరములతో (52) న్యాసము చేసి, చక్కగా పూజించి, ముద్రలు మొదలగు వాటిని ప్రదర్శించి, కవచమంత్రముతో చుట్టూ రక్షణను కల్పించి, లింగమును లేదా ప్రతిమను ఇదివరలో చెప్పిన విధముగా మట్టి కలిపిన నీరు మొదలగు వాటితో శుద్ధి చేసి (53), ఉత్తరమునందున్న, పుష్పములను దట్టముగా పేర్చిన శ్రేష్ఠమగు ఆసనము నందు స్థాపించవలెను. దాని శిరస్సుపై పుష్పమునుంచి, ప్రోక్షణిపాత్రయందలి నీటిని చల్లవలెను (54). మరల జయధ్యానములను చేయుచూ పుష్పములతో చక్కగా పూజించి, శివకలశముతో మొదలిడి విద్యేశకలశముల వరకు గల కలశములలోని నీటితో మూలమంత్రమునుచ్చరిస్తూ అభిషేకమును చేయవలెను (55). తరువాత అయిదు కళల న్యాసమును చేసి, ఇదివరలో చేసిన విధముగానే పూజను చేయవలెను. ఆ స్థానములో నిత్యము పార్వతితో కూడియున్న ముక్కంటి దైవమును ఆరాధించవలెను (56). ఈ ప్రయోగములో ఒక వికల్పము గలదు. మూలమంత్రముతో ఒకే కలశమును పద్మమునకు మధ్యలో పెట్టి, మిగిలిన విధానమునంతనూ పైన చెప్పిన విధముగా చేయవలెను (57). బాగా పాడైపోయిన లింగమును పైకి తీసి సరిచేసి మరల ప్రతిష్ఠించ వలెను. కొద్దిగా పాడైన లింగమునకు సంప్రోక్షణమును చేయవలెను. చాల తక్కువగా దెబ్బ తిన్న లింగమునకు పూజను చేసిన చాలును (58). బాణలింగములు పూర్వమే శివునిచే సంస్కరింపబడి యున్నవి. కావున, వాటి ప్రతిష్ఠ విషయములో మనకు స్వేచ్ఛ గలదు. అనగా, ప్రతిష్ఠావిధిని చేసినా, మానినా పరవాలేదు (59). బాణలింగమును పోలియున్న ఇతర లింగములను ప్రతిష్ఠించవలెను. స్వయంభూలింగము, దేవతలచే మరియు ఋషులచే ప్రతిష్టించబడిన లింగముల విషయములో కూడ వ్యవస్థ ఇదియే (60). పీఠము లేనిచో, పీఠమునమర్చి , సంప్రోక్షణమును చేసి, వాటియందు శివుని ఆరాధించవలెను. వాటికి ప్రతిష్ఠ అక్కరలేదని శాస్త్రము .

దగ్ధం శ్లథం క్షతాంగం చ క్షిపేల్లింగం జలాశయే ।
సంధానయోగ్యం సంధాయ ప్రతిష్ఠావిధిమాచరేత్ ॥
బేరాద్వా వికలాల్లింగాద్దేవం పూజాపురస్సరమ్ ।
ఉద్వాస్య హృది సంధానం త్యాగం వా యుక్తమాచరేత్ ॥
ఏకాహపూజావిహతౌ కుర్యాద్ద్విగుణమర్చనమ్ ।
ద్విరాత్రే చ మహాపూజాం సంప్రోక్షణమతః పరమ్ ॥
మాసాదూర్ధ్వమనేకాహం పూజా యది విహన్యతే ।
ప్రతిష్ఠా ప్రోచ్యతే కైశ్చిత్కైశ్చిత్సంప్రోక్షణక్రమః ॥
సంప్రోక్షణే తు లింగాదేర్దేవముద్వాస్య పూర్వవత్ ।
అష్టపంచక్రమేణైవ స్నాపయిత్వా మృదంభసా ॥
గవాం రసైశ్చ సంస్నాప్య దర్భతోయైర్విశోధ్య చ।
ప్రోక్షయేత్ప్రోక్షణీతో యైర్మూలేనాష్టోత్తరం శతమ్ ॥
సపుష్పం సకుశం పాణిం న్యస్య లింగస్య మస్తకే ।
పంచవారం జపేన్మూలమష్టోత్తరశతం తతః ॥
తతో మూలేన మూర్ధాదిపీఠాంతం సంస్పృశేదపి ।
పూజాం చ మహతీం కుర్యాద్దేవమావాహ్య పూర్వవత్ ॥
అలబ్ధే స్థాపితే లింగే శివస్థానే జలేఽథ వా ।
వహ్నౌ రవౌ తథా వ్యోమ్ని భగవంతం శివం యజేత్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే శివలింగ
ప్రతిష్ఠావిధివర్ణనం నామ షట్త్రింశోఽ ధ్యాయః ॥

లింగము తగులబడినచో, లేదా శిథిలమై ముక్కలు విడిపోయినచో, దానిని చెరువులో పారవేయవలెను. మరల దానిని బాగుగా చేసే అవకాశమున్నచో బాగు చేసి, ప్రతిష్ఠావిధిని చేయవలెను (62). విరిగిపోయిన ప్రతిమనుండీ గానీ, లింగమునుండి గానీ శివుని పూజ చేసిన తరువాత ఉద్వాసన చెప్పి, హృదయమునందు సంధానము చేసుకొనవలెను. లేదో, యోగ్యమగు విధానములో దానిని పారవేయవలెను (63). ఒక రోజు పూజ ఆగిపోయినచో రెట్టింపు పూజను, రెండు రోజులు ఆగిపోయిన మహాపూజను, అంతకంటే ఎక్కువ కాలము ఆగిపోయినచో, సంప్రోక్షణమును చేయవలెను (64). ఒక నెల కంటే ఎక్కువ కాలము పూజ ఆగిపోయినచో, మరల ప్రతిష్ఠను చేయవలెనని కొందరు మహర్షులు చెప్పగా, మరికొందరు సంప్రోక్షణమును విధించిరి (65). లింగము మొదలగు వాటికి సంప్రోక్షణమును చేసే సందర్భములో, పైన చెప్పిన విధముగా దేవునకు ఉద్వాసనను చెప్పి, ఎనిమిది కలశముల క్రమములో గానీ, అయిదు కలశముల క్రమములో గాని, మట్టిని కలిపిన నీటితో అభిషేకించి (66), పాలతో కూడ చక్కగా అభిషేకించి, దర్భజలముతో శుద్ధి చేసి, ప్రోక్షణిపాత్రయందలి నీటిని మూలమంత్రముతో నూటయెనిమిది సార్లు చల్లి (67), పుష్పములు దర్భలు గల చేతిని లింగముపై ఉంచి, మూలమంత్రమును ముందు అయిదు సార్లు, తరువాత నూట యెనిమిది సార్లు జపించవలెను (68). తరువాత శిరస్సుతో మొదలు పెట్టి పీఠము వరకు స్పృశించవలెను. తరువాత ఇదివరలో చెప్పిన విధముగా దేవుని ఆవాహన చేసి, మహాపూజను చేయవలెను (69). ప్రతిష్ఠ చేయబడిన లింగము లభించనిచో సాధకుడు శివుని స్థానములగు నీటియందు గాని, అగ్నియందు గాని, సూర్యునియందు గాని, ఆకాశమునందు గాని శివభగవానుని ఆరాధించవలెను (70).

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితలో ఉత్తరఖండ యందు శివలింగ ప్రతిష్ఠావిధిని వర్ణించే ముప్పది ఆరవ అధ్యాయము ముగిసినది .

37 – అష్టాంగ యోగము

శ్రీకృష్ణ ఉవాచః

జ్ఞానే క్రియాయాం చర్యాయాం సారముద్ధృత్య సంగ్రహాత్ ।
ఉక్తం భగవతా సర్వం శ్రుతం శ్రుతిసమం మయా ॥
ఇదానీం శ్రోతుమిచ్ఛామి యోగం పరమదుర్లభమ్ ।
సాధికారం చ సాంగం చ సవిధిం సప్రయోజనమ్ ॥
యద్యస్తి మరణం పూర్వం యోగాద్యనుపమర్దతః ।
సద్యస్సాధయితుం శక్యం యేన స్యాన్నాత్మహా నరః ॥
తచ్చ తత్కారణం చైవ తత్కాలకరణాని చ ।
తద్భేదతారతమ్యం చ వక్తుమర్హసి తత్త్వతః ॥

శ్రీకృష్ణుడు ఇట్లు పలికెను -

పూజ్యులగు మీరు జ్ఞానము, విహితకర్మలు, జీవితములోని ఇతరచర్యలు అనువాటి ి సారమును పైకి తీసి సంగ్రహముగా చెప్పితిరి. వేదముతో సమానమగు ఈ విషయమునంతనూ నేను వింటిని (1). ఇప్పుడు అధికారి, అంగములు, విధి, ఫలము అనువాటితో కూడిన మిక్కిలి దుర్లభమగు యోగమును నేను వినగోరుచున్నాను (2). యోగము మొదలగు వాటి అభ్యాసము పూర్తి కాకముందే మానవుడు మరణించ వచ్చును. కావున, ఆత్మఘాతి కాకుండా కాపాడే, శీఘ్రముగా సిద్ధించే యోగవిధానమును చెప్పుము (3). యోగము, దాని మూలము, దాని కాలము, సాధనము, వాటిలోని భేదములు, హెచ్చుతగ్గులు అనువాటిని యథాతథముగా చెప్ప తగుదువు .

ఉపమన్యురువాచ।

స్థానే పృష్టం త్వయా కృష్ణ సర్వ ప్రశ్నార్థవేదినా ।
తతః క్రమేణ తత్సర్వం వక్ష్యే శృణు సమాహితః ॥
నిరుద్ధవృత్త్యంతరస్య శివే చిత్తస్య నిశ్చలా ।
యా వృత్తిస్స సమాసేన యోగస్స ఖలు పంచధా ॥
మంత్రయోగస్స్పర్శయోగో భావయోగస్తథాపరః ।
అభావయోగస్సర్వేభ్యో మహాయోగః పరో మతః ॥
మంత్రాభ్యాసవశేనైవ మంత్రవాచ్యార్థగోచరా ।
అవ్యాక్షేపా మనోవృత్తిర్మంత్రయోగ ఉదాహృతః ॥
ప్రాణాయామముఖా సైవ స్పర్శయోగో ఖిధీయతే ।
సమంత్రస్పర్శనిర్ముక్తో భావయోగః ప్రకీర్తితః ॥
విలీనావయవం విశ్వం రూపం సంభావ్యతే యతః ।
అభావయోగస్సంప్రోక్తోఽనాభాసాద్వస్తునస్సతః ॥

శివస్వభావ ఏవైకశ్చింత్యతే నిరుపాధికః ।

యయా శైవమనోవృత్తిర్మహాయోగ ఇహోచ్యతే ॥

దృష్టే తథానుశ్రవికే విరక్తం విషయే మనః ।

యస్య తస్యాధికారోస్తి యోగే నాన్యస్య కస్యచిత్ ॥

విషయద్వయదోషాణాం గుణానామీశ్వరస్య చ ।

దర్శనాదేవ సతతం విరక్తం జాయతే మనః ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను -

ఓ కృష్ణా! సకలప్రశ్నలసారము నెరింగిన నీవు చక్కగా ప్రశ్నించితివి. కావున, నేను వరుసగా ఆ సర్వమును చెప్పెదను. సావధానముగా -వినుము (5). ఇతరములగు వృత్తులన్నియు నిరోధింపబడిన మనస్సు శివునియందు నిశ్చలముగా లగ్నమై యున్నప్పుడు, ఆ వృత్తికి యోగమని పేరు. ఇది సంగ్రహముగా యోగనిర్వచనము. అది మంత్రయోగము, స్పర్శయోగము, భావయోగము, అభావయోగము మరియు మహాయోగము అని అయిదు విధములుగా నున్నది. మహాయోగము ఇతరయోగములన్నింటి కంటే (6,7). మంత్రమును అభ్యసించుట (జపించుట వలన మంత్రముచే బోధించబడే వస్తువునందు మనోవృత్తి విక్షేపము (చలనము) లేకుండగా నిలిచియుండును. దానికి మంత్రయోగమని పేరు (8). ఇట్టి మనోవృత్తి ప్రాణాయామము ప్రధానముగా గలదైనచో, దానికే స్పర్శయోగమని పేరు. దానియందు మంత్రముయొక్క స్పర్శ లేనిచో, అదియే భావయోగమనబడును (9), జగత్తులోని సమస్తరూపము విలీనమై యున్న మనోవృత్తికి అభవయోగమని పేరు. దానియందు ఉనికి గల వస్తుమాత్రముయొక్క భావము ఉండదు గనుక, దానికి ఆ పేరు వచ్చినది (10). ఏ మనోవృత్తిచే నిర్గుణశివస్వరూపము భావన చేయబడునో, అట్టి శివమయమగు మనోవృత్తికి మహాయోగమని పేరు (11). ఎవని మనసు కంటికి కనబడే మరియు చెవులకు వినబడే విషయభోగములయందు వైరాగ్యమును కలిగియుండునో, వానికి మాత్రమే యోగమునందు అధికారము గలదు. ఇతరులెవ్వరికీ లేదు (12). ఈ రెండు రకముల విషయభోగములలోని దోషములను మరియు ఈశ్వరుని గుణములను సర్వకాలములలో దర్శించుట వలన మాత్రమే మనస్సునకు వైరాగ్యము కలుగును .

అష్టాంగో వా షడంగో వా సర్వయోగస్సమాసతః ।

యమశ్చ నియమశ్చైవ స్వస్తికాద్యం తథాసనమ్ ॥

ప్రాణాయామః ప్రత్యాహారో ధారణా ధ్యానమేవ చ ।

సమాధిరిత యోగాంగాన్యష్టావుక్తాని సూరిభిః ॥

ఆసనం ప్రాణసంరోధః ప్రత్యాహారోథ ధారణా ।

ధ్యానం సమాధిర్యోగస్య షడంగాని సమాసతః ॥

పృథగ్లక్షణమేతేషాం శివశాస్త్రే సమీరితమ్ ।

శివాగమేషు చాన్యేషు విశేషాత్కామికాదిషు ॥

యోగశాస్త్రేష్వపి తథా పురాణేష్వపి కేషు చ ।
అహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యాపరిగ్రహః ।
యమ ఇత్యుచ్యతే సద్భిః పంచావయవయోగతః ॥
శౌచం తుష్టిస్తపశ్చైవ జపః ప్రణిధిరేవ చ।
ఇతి పంచ ప్రభేదస్స్యాన్నియమస్స్వాంశభేదతః ॥
స్వస్తికం పద్మమర్ధేందుం వీరం యోగం ప్రసాదితమ్ ।
పర్యంకం చ యథేష్టం చ ప్రోక్తమాసనమష్టధా ॥
ప్రాణస్స్వదేహజో వాయుస్తస్యాయామో నిరోధనమ్ ।
తద్రేచకం పూరకం చ కుంభకం చ త్రిధోచ్యతే ॥
నాసికాపుటమంగుల్యా పీడ్యైకమపరేణ తు ।
ఔదరం రేచయేద్వాయుం తథాయం రేచకస్స్మృతః ॥
బాహ్యేన మరుతా దేహం దృతివత్పరిపూరయేత్ ।
నాసాపుటేనాపరేణ పూరణాత్పూరకం మతమ్ ॥
న ముంచతి న గృహ్ణాతి వాయుమంతర్బహిః స్థితమ్ ।
సంపూర్ణం కుంభవత్తిష్ఠేదచలస్స తు కుంభకమ్ ॥

సంపూర్ణయోగములో ఎనిమిది అంగములు గలవు. సంక్షేపముగా చెప్పాలంటే, ఆరు అంగములు ఉండును. యమములు, నియమములు, స్వస్తికము మొదలగు ఆసనములు (14), ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి అనే ఎనిమిది యోగమునకు అంగములని పండితులు చెప్పుచున్నారు (15). ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి అనే ఆరు సంక్షేపముగా యోగమునకు అంగములు (16). వీటికి వేర్వురుగా లక్షణములు శివశాస్త్రములో, శివాగమములయందు, ఇతరములగు ఆగమములయందు, విశేషించి కామీక మొదలగువాటియందు, యోగశాస్త్రములయందు, మరియు కొన్ని పురాణములయందు చెప్పబడినవి. అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము అనే అయిదు కలిసి యమము అనబడుననీ మహాత్ములు చెప్పుచున్నారు (17, 18), శౌచము, సంతోషము, తపస్సు, జపము, ఈశ్వరశరణాగతి అనే అయిదు అంశములు కలిసి నియమమగును (19). స్వస్తిక, పద్మ, అర్ధచంద్ర, వీర, యోగ, ప్రసాధిత, పర్యంక మరియు యథేష్ట (తనకు నచ్చిన) అని ఆసనములు ఎనిమిది రకములు గలవు (20). స్వీయదేహము లోపల ఉండే వాయువునకు ప్రాణమని పేరు. ఆయామమనగా దానిని నియంత్రించుట. అది రేచకము, పూరకము, కుంభకము అని మూడు విధములుగా నున్నది (21). ఒక ముక్కు రంధ్రమును వ్రేలితో నొక్కి పెట్టి, మరియొక రంధ్రముతో ఉదరము (ఊపిరితిత్తులు) నందలి వాయువును బయటకు గెంటి వేయుట అను ప్రక్రియకు రేచకము అని పేరు (22). బయటనుండే గాలితో దేహము (ఊపిరితిత్తులు) ను గాలితిత్తిని వలె నిండుగా రెండవ ముక్కు రంధ్రముతో పూరించవలెను. ఇట్లు నింపుట వలన దీనికి పూరకము అని పేరు వచ్చినది (23). లోపలి వాయువును విడిచి పెట్టకుండగా, బయటి

వాయువును లోపలికి పీల్చకుండగా, నిండుకుండవలె కదలిక లేకుండగా నుండే స్థితికి కుంభకమని పేరు .

రేచకాద్యం త్రయమిదం న ద్రుతం న విలంబితమ్ ।
తద్యతః క్రమయోగేన త్వభ్యసేద్యోగసాధకః ॥
రేచకాదిషు యోఽభ్యాసో నాడీశోధనపూర్వకః ।
స్వేచ్ఛోత్క్రమణపర్యంతః ప్రోక్తో యోగానుశాసనే ॥
కన్యకాదిక్రమవశాత్ప్రాణాయామ నిరోధనమ్ ।
తచ్చతుర్ధోపదిష్టం స్యాన్మాత్రాగుణవిభాగతః ॥
కన్యకస్తు చతుర్ధా స్యాత్స చ ద్వాదశమాత్రకః ।
మధ్యమస్తు ద్విరుద్ఘాతశ్చతుర్వింశతిమాత్రకః ॥
ఉత్తమస్తు త్రిరుద్ఘాతష్షడ్వింశన్మాత్రకః పరః ।
స్వేదకంపాదిజనకః ప్రాణాయామస్తదుత్తరః ॥
ఆనందోద్భవరో మాంచనేత్రాశ్రూణాం విమోచనమ్ ।
జల్ప భ్రమణమూర్ఛాద్యం జాయతే యోగినః పరమ్ ॥
జానుం ప్రదక్షిణీకృత్య న ద్రుతం న విలంబితమ్ ।
అంగులీస్ఫోటనం కుర్యాత్సా మాత్రేతి ప్రకీర్తితా ॥
మాత్రా క్రమేణ విజ్ఞేయాశ్చోద్ఘాత క్రమయోగతః।
నాడీవిశుద్ధిపూర్వం తు ప్రాణాయామం సమాచరేత్ ॥
అగర్భశ్చ సగర్భశ్చ ప్రాణాయామో ద్విధా స్మృతః ।
జపం ధ్యానం వినాఽగర్భస్సగర్భస్తత్సమన్వయాత్ ॥
అగర్భాద్గర్భసంయుక్తః ప్రాణాయామశ్శతాధికః ।
తస్మాత్సగర్భం కుర్వంతి యోగినః ప్రాణసంయమమ్ ॥

యోగసాధకుడు రేచకము మొదలగు ఈ మూడింటిని వాటియందు మనస్సును నిలిపి క్రమముగా కంగారు లేకుండా, అధికమగు విలంబము కూడ లేకుండా, అభ్యసించవలెను (2 5). రేచకము మొదలగు వాటిలో నాడీశోధనముతో మొదలిడి యోగి తన ఇచ్ఛచే దేహమును విడిచిపెట్టే యోగము వరకు గల అభ్యాసమును యోగానుశాసనము (పతంజలివిరచితము) బోధించుచున్నది (26). మాత్ర (కాలము) మరియు గుణము అనే విభాగమును బట్టి ఆ ప్రాణాయామము అనే వాయు నిరోధము కన్యక మొదలైన నాలుగు రకములుగా ఉపదేశించబడినది (27). ఆ నాలుగింటిలో కన్యక (కనిష్ఠ యందు పన్నెండు మాత్రలు ఉండును. మధ్యమప్రాణాయమామములో రెండు ఉద్ఘాతము (నాభినుండి ప్రేరిత మైన వాయువు శిరస్సు వరకు తన్నుట) లు, ఇరవై నాలుగు మాత్రలు ఉండును (28). ఉత్తమప్రాణాయామమునందు మూడు ఉద్ఘాతములు, ఇరవై ఆరు మాత్రలు ఉండును. దానికంటే గొప్పదియగు నాల్గవ ప్రాణాయామము చెమట పట్టుట, శరీరములో వణుకు మొదలగు వాటిని కల్గించును (29). యోగికి పరమానందము కలుగుటచే గగుర్పాటు, కన్నుల వెంబడి నీరు ప్రవహించుట, జల్పము

(అధికభాషణము), తల తిరుగుడు, మూర్ఛ మొదలగునవి కలుగును (30). గురుసాహాయ్యము లేకుండగా వీటిని చేయరాదు--- అనువాదకుడు). ముంజేతిని కంగారు లేకుండగా, మరియు అధికమగు విలంబము చేయకుండగా ఒక ప్రదక్షిణముగా తిప్పి చిటికెను వేయుటకు పట్టే సమయమునకు మాత్ర అని పేరు (31). ప్రాణయామములో మాత్రలను బట్టి మరియు ఉద్ఘాతములను బట్టి పై భేదములు కలిగినవి. వీటిని చేయుటకు ముందు నాడీశుద్ధి ప్రాణాయామమును చేయవలెను (32). అగర్భము, సగర్భము అని ప్రాణాయామము రెండు విధములుగా నున్నది. జపము ధ్యానము లేనిది అగర్భము. వాటితో సమన్వయమును చెందియున్నదీ సగర్భము (33). అగర్భము కంటే సగర్భప్రాణాయామము వంద రెట్లు గొప్పది. కావుననే, యోగులు సగర్భప్రాణాయామమును చేయుచుందురు.

ప్రాణస్య విజయాదేవ జీయంతే దేహవాయవః।
ప్రాణోఽపానస్సమానశ్చ హ్యుదానో వ్యాన ఏవ చ ॥
నాగః కూర్మశ్చ కృకలో దేవదత్తో ధనంజయః।
ప్రయాణం కురుతే యస్మాత్తస్మాత్ప్రాణోఽ భిధీయతే ॥
అర్వాజ్ నయత్యపానాఖ్యో యదాహారాది భుజ్యతే ।
వ్యానో వ్యానశయత్యంగాన్యశేషాణి వివర్ధయన్ ॥
ఉద్వేజయతి మర్మాణీత్యుదానో వాయురీరితః ।
సమం నయతి సర్వాంగం సమానస్తేన గీయతే ॥
ఉద్గారో నాగ ఆఖ్యాతః కూర్మ ఉన్మీలనే స్థితః।
కృకలః క్షవథౌ జ్ఞేయో దేవదత్తో విజృంభణే ॥
న జహాతి మృతం చాపి సర్వవ్యాపీ ధనంజయః ।
క్రమేణా భ్యస్యమానోయం ప్రాణాయామః ప్రమాణవాన్ ॥
నిర్దహత్యఖిలం దోషం కర్తర్దేహం చ రక్షతి ।
ప్రాణే తు విజితే సమ్యక్ తచ్చిహ్నాన్న్యుపలక్షయేత్ ॥
విణ్మూత్రశ్లేష్మణాం తావదల్ప భావః ప్రజాయతే ।
బహుభోజనసామర్థ్యం చిందుచ్ఛ్వాసనం తథా ॥
లఘుత్వం శీఘ్రగామిత్వముత్సాహస్స్వర సౌష్ఠవమ్ ।
సర్వరోగక్షయశ్చైవ బలం తేజస్సురూపతా ॥
ధృతిర్మేధా యువత్వం చ స్థిరతా చ ప్రసన్నతా ।
తపాంసి పాపక్షయతా యజ్ఞదానవ్రతాదయః ॥
ప్రాణాయామస్య తస్యైతే కలాం నార్హంతి షోడశీమ్ ।

ప్రాణాయామమును చేయు వ్యక్తి ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన, నాగ, కూర్మ, కృకల, దేవదత్త, ధనంజయములనే దేహమునందలి వాయువులపై విజయమును పొందును. సర్వదా ప్రయాణమును చేయుచుండుటచే ప్రాణవృత్తికి ఆ పేరు వచ్చినది (35,36). మనము తినే ఆహారము మొదలగు వాటిని అపానము అనే వాయువు క్రిందకు నెట్టును. అన్ని అవయవములయందు వ్యాపించియుండి వాటిని వర్ధిల్లజేయునదీ వ్యానము (37). వర్మస్థానములకు ఉద్వేగమును కలిగించు వాయువునకు ఉదానమని పేరు. అవయవములన్నింటియందు సమానముగా సంచరించే వాయువు సమానము అనబడుచున్నదీ (38). లోపలినుండి పదార్థములు నోటీద్వారా బయటకు వచ్చునట్లు చేయు వాయువు నాగము అనబడును. కళ్లను తెరిచే వ్యాపారమునకు మూలములో గల వాయువు కూర్మము. తుమ్ముటకు, దగ్గుటకు హేతువు అగు వాయువు కృకలము. ఆవులించుటకు హేతువు దేవదత్తము (39). ధనంజయము అనే వాయువు శరీరమునంతనూ వ్యాపించియుండును. మానవుడు మరణించిననూ అది దేహమును విడువదు. అభ్యాసము చేయుచున్నచో, కాలక్రమములో ఈ ప్రాణాయామమునకు ఒక విశిష్టమగు కాలము వరకు చేసే స్థాయి కలుగును (40). అది అపుడు సాధకుని సకలదోషములను దహించివేసి, దేహమును రక్షించును. ప్రాణముపై విజయమును పొందిన సాధకునియందు ఆ చిహ్నములను చూడదగును (41). మలమూత్రములు, శ్లేష్మము తగ్గిపోవును. అధికమగు ఆహారమును తినే సామర్థ్యము కలుగును. శ్వాస మెల్లగా సాగుచుండును (42). శరీరము తేలిక యగును. సాధకుడు వేగముగా నడచును. అతనిలో ఉత్సాహశక్తి పెరుగును. ఆతని మాటలో మాధుర్యము ఒలుకుచుండును. రోగములన్నియు దూరమగును. బలము, బ్రహ్మవర్చస్సు, చక్కని అందమగు రూపము (43), ధైర్యము, జ్ఞాపకశక్తి, యౌవనము, స్థైర్యము, మనస్సు ప్రసన్నముగా నుండుట అను లక్షణములు కలుగును. తపస్సులు, ప్రాయశ్చిత్తములు, యజ్ఞములు, దానములు, వ్రతములు మొదలగునవీ (44) అట్టి ప్రాణాయామముయొక్క పదునారవ కళను కూడ చేరుకోలేవు.

ఇంద్రియాణి ప్రసక్తాని యథాస్వం విషయేష్విహ ॥

ఆహృత్య యన్నిగృహ్ణాతి స ప్రత్యాహార ఉచ్యతే ।

మనః పూర్వాణీంద్రియాణి స్వర్గం నరకమేవ చ ॥

నిగృహీతాని సృష్టాని స్వర్గాయ నరకాయ చ ।

తస్మాత్సుఖార్థీ మతిమాన్ జ్ఞానవైరాగ్యమాశ్రితః ॥

ఇంద్రియాశ్వాన్ని గృహ్యాశు స్వాత్మనాత్మానముద్ధరేత్ ।

ధారణా నామ చిత్తస్య స్థానబంధస్సమాసతః ॥

స్థానం చ శివ ఏవైకో నాన్యద్దోషత్రయం యతః ।

కాలం కం చావధీకృత స్థానేఽవస్థాపితం మనః ॥

న తు ప్రచ్యవతే లక్ష్యాద్ధారణా స్యాన్న చాన్యథా ।

మనసః ప్రథమం స్థైర్యం ధారణాతః ప్రజాయతే ॥

తస్మాద్ధిరం మనః కుర్యాద్ధారణా భ్యాసయోగతః ।
ధ్యై చింతాయాం స్మృతో ధాతుశ్శివచింతా ముహుర్ముహుః ॥
అవ్యాక్షిప్తేన మనసా ధ్యానం నామ తదుచ్యతే ।
ధ్యేయావస్థితచిత్తస్య సదృశః ప్రత్యయశ్చ యః ॥
ప్రత్యయాంతరనిర్ముక్తః ప్రవాహో ధ్యానముచ్యతే ।
సర్వమన్యత్పరిత్యజ్య శివ ఏవ శివంకరః ॥
పరో ధ్యేయోఽధిదేవేశస్సమాప్తాథర్వణీ శ్రుతిః ।
తథా శివా పరా ధ్యేయా సర్వభూతగతౌ శివౌ ॥

ఇంద్రియములు తమ ఇచ్చవచ్చిన తీరున ఈ లోకములోని విషయభోగములయందు పూర్తిగా తగుల్కొని యుండును (45). వాటిని వెనుకకు లాగి నిగ్రహించుట ప్రత్యాహారమనబడును. మనస్సును పురస్కరించుకొని మాత్రమే ప్రవర్తిల్లే ఈ ఇంద్రియములు మనకు స్వర్గమును గాని, నరకమును గాని ఈయగలవు (46). వాటిని నియంత్రించినచో స్వర్గము, నిగ్రహించనిచో నరకము లభించును. కావున, సుఖమును కోరే బుద్ధిమంతుడగు మానవుడు జ్ఞానవైరాగ్యముల యందు స్థిరముగా నున్నవాడై (47), ఇంద్రియములనే గుర్రములను నిగ్రహించి, తన మనస్సుచే తనను శీఘ్రముగా ఉద్ధరించుకొనవలెను. సంక్షేపముగా చెప్పాలంటే, మనస్సును ఒకానొక స్థానమునకు కట్టివేయుటయే ధారణ అనబడును (48). ఆ స్థానము కూడ ఒక్క శివుడు మాత్రమే. మరియొకటి కాదు. ఏలయనగా, ఇతరములయందు మూడు దోషములు గలవు. ఒక నియమితకాలమును హద్దుగా పెట్టుకొని, మనస్సును ఒక స్థానమునకు కట్టివేసి (49), తన లక్ష్యమునుండి అది జారిపోని విధముగా దానిని నిలబెట్టినచో, అది ధారణ సిద్ధించినట్లగును. అట్లు నిలబడనిచో, ధారణ ఇంకనూ సిద్ధించ లేదు. మనస్సులో ముందుగా స్థిరత్వము ధారణ వలన కలుగును (50). కావున, ధారణను అభ్యసించుట ద్వారా యోగసాధకుడు మనస్సును ధీరము చేయవలెను. ధ్యై చింతాయామ్ అని పాణిని మహర్షి ధాతుపాఠములో చెప్పినాడు. ఇటునటు చెదరిపోని మనస్సుతో మరల మరల శివుని గురించి ఆలోచించుట ధ్యానమనబడును. ధ్యేయమగు వస్తువునకు కట్టివేయబడిన మనస్సుయొక్క సమానమగు ఏ వృత్తి గలదో (51, 52), అట్టి ఏ వృత్తియందు ఇతరప్రత్యయములు (ఆలోచనలు) అడ్డు రావో, అట్టి సమానప్రత్యయప్రవాహమునకు ధ్యానమని పేరు. ఇతరమును సర్వమును విడిచి పెట్టి, కేవలము మంగళకరుడు మరియు దేవదేవుడు అగు పరమశివుని మాత్రమే ధ్యానము చేయవలెనని చెప్పి అథర్వణవేదము సమాప్తమైనది. అనగా, అది ఆ వేదము యొక్క పరమనిర్ణయము. అదే విధముగా పరాశక్తియగు పార్వతిని కూడ ధ్యానము చేయవలెను. పార్వతీపరమేశ్వరులు. సర్వభూతముల యందు ఉన్నారు.

తౌ శ్రుతౌ స్మృతిశాస్త్రేభ్యస్సర్వగౌ సర్వదోదితౌ ।
సర్వజ్ఞౌ సతతం ధ్యేయౌ నానారూపవిభేదతః ॥
విముక్తిః ప్రత్యయః పూర్వః ప్రత్యయశ్చాణిమాదికమ్ ।
ఇత్యేతద్ద్వివిధం జ్ఞేయం ధ్యానస్యాస్య ప్రయోజనమ్ ॥
ధ్యాతా ధ్యానం తథా ధ్యేయం యచ్చ ధ్యాన ప్రయోజనమ్ ।
ఏతచ్చతుష్టయం జ్ఞాత్వా యోగం యుంజీత యోగవిత్ ॥
జ్ఞానవైరాగ్యసంపన్నః శ్రద్దధానః క్షమాన్వితః ।
నిర్మమశ్చ సదోత్సాహీ ధ్యాతేత్థంపురుషస్స్మృతః ॥
జపా చ్ఛ్రాంతః పునర్ధ్యాయేద్ధ్యానాచ్ఛ్రాంతః పునర్జపేత్ ।
జపధ్యానాభియుక్తస్య క్షిప్రం యోగః ప్రసిద్ధ్యతి ॥
ధారణా ద్వాదశాయామా ధ్యానం ద్వాదశధారణమ్ ।
ధ్యానద్వాదశకం యావత్సమాధిరభిధీయతే ॥
సమాధిర్నామ యోగాంగమంతిమం పరికీర్తితమ్ ।
సమాధినా చ సర్వత్ర ప్రజ్ఞాలోకః ప్రవర్తతే ॥
యదర్థమాత్రనిర్భాసం స్తిమితో దధివత్ స్థితమ్ ।
స్వరూపశూన్యవద్భానం సమాధిరభిధీయతే ॥
ధ్యేయే మనస్సమావేశ్య పశ్యేదపి చ సుస్థిరమ్ ।
నిర్వాణానలవద్యోగీ సమాధిస్థః ప్రగీయతే ॥
న శృణోతి న చాఘ్రాతి న జల్పతి న పశ్యతి ।
న చ స్పర్శం విజానాతి న సంకల్పయతే మనః ॥
న వాభిమన్యతే కించిద్బుధ్యతే న చ కాష్ఠవత్ ।
ఏవం శివే విలీనాత్మా సమాధిస్థ ఇహోచ్యతే ॥
యథా దీపో నివాతస్థస్స్పందతే న కదాచన।
తథా సమాధినిష్ఠోఽపి తస్మాన్న విచలేత్సుధీః ॥
ఏవమభ్యసతశ్చారం యోగినో యోగముత్తమమ్ ।
తదంతరాయా నశ్యంతి విఘ్నాస్సర్వే శనైశ్శనైః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే అష్టాంగ
యోగవర్ణనం నామ సప్తత్రింశోఽధ్యాయః॥

పార్వతీపరమేశ్వరులు సర్వవ్యాపకులు, సర్వకాలములలో చేతనస్వరూపులు, సర్వమును తెలిసినవారు, అనేకరూపముల భేదమును బట్టి సర్వకాలములలో ధ్యానము చేయదగిన వారు అని వేదములు మరియు స్మృతులు ఘోషించుచున్నవి (55). ఈ ధ్యానమునకు రెండు ప్రయోజనములు గలవని తెలియవలెను. వాటిలో మొదటిది మోక్షము కాగా, రెండవది అణిమ మొదలగు సిద్ధులు (56). ధ్యానమును చేయువాడు, ధ్యానము, ధ్యానములో విషయము అగు వస్తువు, ధ్యానము యొక్క ప్రయోజనము అనే నాలుగింటిని తెలుసుకొని యోగము తెలిసిన సాధకుడు యోగమును అభ్యసించవలెను (57). జ్ఞానము వైరాగ్యము అనునవి సమృద్ధముగా గలవాడు, శ్రద్ధావంతుడు, సహనశక్తి గలవాడు, మమకారము లేనివాడు, సర్వకాలములలో ఉత్సాహముగా నుండువాడు అగు వ్యక్తి సరియగు ధ్యాత (ధ్యానమును చేయువాడు) అని మహర్షులు చెప్పుచున్నారు (58). సాధకుడు జపమును చేసి అలసినప్పుడు ధ్యానమును, ధ్యానమును చేసి అలసినప్పుడు జపమును చేయవలెను. జపము మరియు ధ్యానము అను రెండింటిలో నిష్ణాతుడైన వ్యక్తికి యోగము శీఘ్రముగా సిద్ధించును (59). పన్నెండు ప్రాణాయామములు (అంత సమయము మనస్సు యొక్క ఏకాగ్రత) ధారణ అగును. పన్నెండు ధారణలు ధ్యానము, పన్నెండు ధ్యానములు సమాధి అగును (60). యోగాంగములో ఆఖరుది సమాధి. సమాధిచే యోగికి సర్వత్రా ప్రజ్ఞాదృష్టి ప్రసరించును (61). ధ్యేయవస్తువు మాత్రమే భాసిస్తూ, అనగా పరిచ్ఛిన్నుడగు ధ్యాత విలీనమై, చేతనపురుషుడు నిశ్చలమగు మహాసముద్రము వలె నుండి, ధ్యానక్రియయొక్క స్వరూపము కూడ లేదా యన్నట్లు భాసించే స్థితికి సమాధి అని పేరు (62). సాధకుడు మనస్సును ధ్యేయవస్తువునందు లగ్నము చేసి, సుస్థిరముగా దానిని దర్శించవలెను. యోగి సమాధియందు ఆరిపోయిన నిప్పువలె (నిరుద్ధమైన చిత్తవృత్తులు గల వాడై) ఉండునని కీర్తించబడినది (63). ఆయన వినడు, మూర్కొనడు, మాటలాడడు, చూడడు, ఆయనకు స్పర్శజ్ఞానము ఉండదు. ఆయన మనస్సులో సంకల్పములు ఉండవు (64). ఆయన యందు ఏ విధమైన అభిమానము ఉండదు. ఆయన బుద్ధి ద్వారా దేనినీ తెలియకుండగా, కట్టెవలె స్థిరముగా నుండును. ఈ విధముగా శివునియందు విలీనమైన మనస్సు గలవాడు సమాధి యందున్నవాడని ఈ ప్రకరణములో చెప్పబడినది (65). గాలి లేనిచోట ఉండే దీపములో కదలిక లేశమైననూ ఉండదు. అదే విధముగా యోగనిష్ఠుడగు వ్యక్తి కూడ సమాధిలో నుండగా మనస్సు ఆ స్థితి నుండి కొంచెమైననూ చలించరాదు (66). ఈ విధముగా యోగమును అభ్యసించు యోగికి శీఘ్రముగా ఉత్తమమగు యోగము సిద్ధించును. యోగసిద్ధికి గల అటంకములు, విఘ్నములు అన్నీ మెల్లమెల్లగా నశించును.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో అష్టాంగ యోగమును వర్ణించే ముప్పది ఏడవ అధ్యాయము ముగిసినది.

38 – యోగాభ్యాస నియమములు – యోగసిద్ధులు

ఉపమన్యురువాచః

ఆలస్యం వ్యాధయస్తీవ్రాః ప్రమాదః స్థానసంశయః ।
అనవస్థితచిత్తత్వమశ్రద్ధా భ్రాంతిదర్శనమ్ ॥
దుఃఖాని దౌర్మనస్యం చ విషయేషు చ లోలతా ।
దశైతే యుంజతాం పుంసామంతరాయాః ప్రకీర్తితాః ॥
ఆలస్యమలసత్వం తు యోగినాం దేహచిత్తయోః ।
ధాతువైషమ్యజా దోషా వ్యాధయః కర్మదోషజాః ।
ప్రమాదో నామ యోగస్య సాధనానామభావనా ।
ఇదం వేత్యు భయాక్రాంతం విజ్ఞానం స్థానసంశయః ॥
అప్రతిష్ఠా హి మనసస్త్వనవస్థితి రుచ్యతే ।
అశ్రద్ధా భావరహితా వృత్తిర్వై యోగవర్త్మని ॥
విపర్యస్తా మతిర్యా సా భ్రాంతిరిత్యభిధీయతే ।
దుఃఖమజ్ఞానజం పుంసాం చిత్తస్యా ధ్యాత్మికం విదుః ॥
ఆధిభౌతికమంగోత్థం యచ్చ దుఃఖం పురా కృతైః ।
ఆధిదైవికమాఖ్యాతమశన్యస్త్ర విషాదికమ్ ॥
ఇచ్ఛావిఘాతజం మోక్షం దౌర్మనస్యం ప్రచక్షతే ।
విషయేషు విచిత్రేషు విభ్రమస్తత్ర లోలతా ॥
శాంతేష్వేతేషు విఘ్నేషు యోగాసక్తస్య యోగినః ।
ఉపసర్గాః ప్రవర్తంతే దివ్యాస్తే సిద్ధిసూచకాః ॥

ఉపమన్యువు ఇట్లు పలికెను –

ఆలస్యము, తీవ్రమగు వ్యాధులు, ప్రమాదము, స్థానసంశయము, అనవస్థితచిత్తత్వము, అశ్రద్ధ, భ్రాంతిదర్శనము (1), దుఃఖములు, దౌర్మనస్యము, విషయములయందు లోలత్వము అనే పది యోగమునభ్యసించు సాధకులకు ఆటంకములని చెప్పబడినవి (2). యోగులకు మనస్సునకు మరియు దేహమునకు ఉండే సోమరితనమే ఆలస్యము అనబడును. శరీరములోని ధాతువులలో హెచ్చుతగ్గులు కలుగుట వలన వచ్చే శరీరదోషములు వ్యాధులు. ఇవి చెడుకర్మల వలన కలుగును (3). యోగసాధనములపై మనస్సులో సావధానత లేకపోవుటయే ప్రమాదము అనబడును. ఇది ఇట్లు అవునా, కాదా అనే రెండు వైపులకు ఊగే బుద్ధిస్థితికి స్థానసంశయమనీ పేరు (4). మనస్సు ఒక చోట స్థిరముగా నిలబడ లేకపోవుట అనవస్థితి అనబడును. యోగమార్గమునందు ప్రీతి, ఆసక్తి లేని మానసికస్థితికి అశ్రద్ధ అని పేరు (5). ఒక దానిని చూచి మరియొకటిగా తెలుసుకొనుట భ్రాంతి అనబడును. మానవునకు అజ్ఞానము వలన మనస్సులో

కలిగే కష్టము ఆధ్యాత్మిక దుఃఖమనబడును (6). పూర్వములో చేసిన పాపకర్మల వలన శరీరములో వ్యాధి వచ్చి దాని వలన కలిగే దుఃఖము ఆధిభౌతికమనబడును. పిడుగుపాటు, ఇతరులు ప్రయోగించిన ఆయుధములు, విషము మొదలగు వాటి వలన కలిగే దుఃఖము ఆధిదైవికమనబడును (7). కోరిన కోరిక భగ్నమగుట వలన మనస్సులో కలిగే క్షోభకు దౌర్మనస్యమని పేరు. రకరకముల ఇంద్రియభోగములయందు మనస్సు తిరుగాడుచుండుట లోలత్వమనబడును (8), యోగమునందు ఆసక్తిగల యోగికి ఈ విఘ్నములు తొలగిపోగానే యోగసిద్ధిని సూచించే దివ్యములగు ఉపసర్గములు (మోక్షమునకు విఘ్నములు) ఆరంభమగును.

ప్రతిభా శ్రవణం వార్తా దర్శనాస్వాదవేదనాః ।
ఉపసర్గాష్షడిత్యేతే వ్యయే యోగస్య సిద్ధయః ॥
సూక్ష్మే వ్యవహితేఽతీతే విప్రకృష్టే త్వనా గతే।
ప్రతిభా కథ్యతే యోఽర్థే ప్రతిభాసో యథాతథమ్ ॥
శ్రవణం సర్వశబ్దానాం శ్రవణే చా ప్రయత్నతః ।
వార్తా వార్తాసు విజ్ఞానం సర్వేషామేవ దేహినామ్ ॥
దర్శనం నామ దివ్యానాం దర్శనం చాప్రయత్నతః ।
తథాస్వాదశ్చ దివ్యేషు రసేష్వాస్వాద ఉచ్యతే ॥
స్పర్శనాధిగమస్తద్వద్వేదనా నామ విశ్రుతా ।
గంధాదీనాం చ దివ్యానామాబ్రహ్మా భువనాధిపాః ॥
సంతిష్ఠంతే చ రత్నాని ప్రయచ్ఛంతి బహూని చ ।
స్వచ్ఛందమధురా వాణీ వివిధాస్యాత్ప్రవర్తతే ॥
రసాయనాని సర్వాణి దివ్యాశ్చౌషధయస్తథా ।
సిధ్యంతి ప్రణిపత్యైనం విశంతి సురయోషితః ॥
యోగసిద్ధ్యైకదేశేఽపి దృష్టే మోక్షే భవేన్మతిః ।
దృష్టమేతన్మయా యద్వత్తద్వన్మోక్షో భవేదితి ॥
కృశతా స్థూలతా బాల్యం వార్ధక్యం చైవ యౌవనమ్ ।
నానాచాతిస్వరూపం చ చతుర్ణాం దేహధారణమ్ ॥
పార్థివాంశం వినా నిత్యం సురభిర్గంధసంగ్రహః ।
ఏవమష్టగుణం ప్రాహుః పైశాచం పార్థివం పదమ్ ॥

ప్రతిభ, శ్రవణము, వార్త, దర్శనము, ఆస్వాదనము, వేదనము అనే ఆరు యోగసిద్ధులరూపములోని ఉపసర్గములు యోగము నశించుటకు హేతువులు అగును (10). సూక్ష్మము, మరియొక వస్తువుచే కప్పబడి యున్నది, గడచి పోయినది, చాల దూరములో నున్నది, ఇంకనూ ఉదయించనిది అగు పదార్థమును గురించి ఉన్నది ఉన్నట్లుగా తెలియుచుండుట ప్రతిభ అనబడును (11). వినే ప్రయత్నమును చేయకుండగనే శబ్దములన్నియు వినబడుట శ్రవణమనబడును. సమస్త ప్రాణుల విషయమును గురించిన జ్ఞానమునకు వార్త

అనీ పేరు (12). ప్రయత్నము లేకుండగనే దివ్య (దేవలోకమునందలి) వస్తువులు కనబడుట దర్శనమబడును. అదే విధముగా దివ్యమగు రుచులను ఆస్వాదించుట అస్వాదనమనబడును (13). అదే విధముగా, దివ్యమగు స్పర్శలు తెలియుచుండుట, దివ్యమగు గంధములను ఆఘ్రాణించగలు వేదన అనబడును. బ్రహ్మతో మొదలిడి లోకపాలకుల వరకు అందరు యోగసిద్ధిని పొందిన వ్యక్తి యెదుట నిలబడి అనేకములగు శ్రేష్ఠవస్తువులను ఇచ్చెదరు. యోగికి తన ఇచ్ఛననుసరించి నోటినుండి రకరకముల మధురమగు మాటలు దొర్లుచుండును (14, 15). సకలరసాయనములు, దివ్యములగు ఓషధులు అతనికి సిద్ధించును. దేవతాస్త్రీలు ఈతనికి నమస్కరించి మనోభీష్టములనిచ్చేదరు (16). యోగసిద్ధులలో కొంచెము అనుభవమునకు వచ్చిననూ, అట్టి సాధకునకు మోక్షమునందు శ్రద్ధ కలుగును. ఈ సిద్ధి నాకు ఏ విధముగా కలిగినదో, అదే విధముగా మోక్షము కూడ కలుగుననే విశ్వాసము నిర్మాణమగును (17). చిక్కియుండుట, లావుగా నుండుట, బాల్యము, వృద్ధాప్యము, యౌవనము, అనేకజాతులకు చెందిన రూపములను ధరించుట, పృథివి జలము అగ్ని వాయువు అనే నాలుగు తత్త్వముల దేహమును ధరించుట (18), గంధవతియగు పృథివియొక్క అంశము లేకుండగనే నిత్యము పరిమళభరితమగు గంధమును అఘ్రాణించుట అనే ఈ ఎనిమిది పృథివీ తత్త్వమునకు చెందిన సిద్ధులకు పైశాచపదము అని పేరు.

జలే నివసనం చైవ భూమ్యామేవం వినిర్గమః ।
ఇచ్ఛేచ్ఛక్తస్స్వయం పాతుం సముద్రమపి నాతురః ॥
యత్రేచ్ఛతి జగత్యస్మింస్తత్రైవ జలదర్శనమ్ ।
వినా కుంభాదికం పాణౌ జలసంచయధారణమ్ ॥
యద్వస్తు విరసం చాపి భోక్తుమిచ్ఛతి తత్క్షణాత్ ।
రసాదికం భవేచ్చాన్యత్త్రయాణాం దేహధారణమ్ ॥
నిర్వ్రణత్వం శరీరస్య పార్థివైశ్చ సమన్వితమ్ ।
తదిదం షోడశగుణమాప్యమైశ్వర్యమద్భుతమ్ ॥
శరీరాదగ్నినిర్మాణం తత్తాపభయవర్జితమ్ ।
శక్తిర్జగదిదం దగ్ధుం యదీచ్ఛేద ప్రయత్నతః ॥
స్థాపనం వానలస్యాఽప్సు పాణౌ పావకధారణమ్ ।
దగ్ధే సర్గే యథాపూర్వం ముఖే చాన్నాదిపాచనమ్ ॥
ద్వాభ్యాం దేహవినిర్మాణమాప్యైశ్వర్య సమన్వితమ్ ।
ఏతచ్చతుర్వింశతిధా తైజసం పరిచక్షతే ॥
మనోజవత్వం భూతానాం క్షణాదంతః ప్రవేశనమ్ ।
పర్వతాదిమహాభారధారణం చాప్రయత్నతః ॥
గురుత్వం చ లఘుత్వం చ పాణావనిలధారణమ్ ।
అంగుల్య గ్రనిపాతాద్యైర్భూమేరపి చ కంపనమ్ ॥

ఏకేన దేహనిష్పత్తిర్యుక్తం భోగైశ్చ తైజసైః ।

ద్వాత్రింశద్గుణమైశ్వర్యం మారుతం కవయో విదుః ॥

నీటిలో నివసించుట, నేలయందు నీరు బయటకు వచ్చునట్లు చేయుట, తనకు ఇచ్ఛ కలిగినచో, ఇబ్బంది లేకుండగా సముద్రమునైననూ స్వయముగా త్రాగివేసే శక్తిని కలిగియుండుట (20), ఈ జగత్తులో ఎక్కడ కావాలని కోరుకుంటే అక్కడ నీరు దొరుకునట్లు చేయుట, కడవ మొదలగునవి లేకుండగనే చేతిలో చాల నీటిని ధరించి యుండుట (21), ఏ ఆహారపదార్థమునందు రుచి లేదో దానిని తినాలనే కోరిక కలుగగానే వెంటనే దానియందు రసము మార్దవము మొదలగు గుణములు ఆవిర్భవించునట్లు చేయుట, జలము అగ్ని వాయువు అనే మూడు తత్త్వముల దేహమును ధరించగలుట (22), శరీరమునకు గాయము కాకుండుట, పృథివీతత్త్వమునకు చెందిన ఎనిమిది సిద్ధులను కూడ కలిగియుండుట అనే ఈ అద్భుతమగు పదహారు సిదులకు జలతత్త్వమునకు చెందిన ఐశ్వర్యమనీ పేరు (23). శరీరమునుండి నిప్పును పుట్టించుట, నిప్పు వేడికి భయపడకుండుట, కోరినచో ఈ జగత్తును ప్రయత్నము లేకుండగనే తగులబెట్టే శక్తినిగి యుండుట (24), నీపు నీటియందు కూడ స్థిరముగా నుండునట్లు చేయుట, చేతిలో నీపును ధరించుట, తగులబడిన వస్తువు మరల యథాతథముగా తయారగునట్లు చేయుట, నోటియందు అన్నము మొదలగు వాటినీ వండుట, అగ్ని వాయువు అనే రెండు తత్త్వముల దేహమును ధరించగలుట, వీటికి తోడు జలసంబంధి పదహారు సిదులను కూడ కలిగియుండుట (25) అనే ఈ ఇరువది నాలుగు సిద్ధులు తైజస-ఐశ్వర్యమనబడును. మనస్సుతో సమానమగు వేగమును కలిగియుండుట, క్షణములో ప్రాణుల లోపల ప్రవేశించుట (26), పర్వతము మొదలగు అతి పెద్ద బరువులను సునాయాసముగా ఎత్తగలుట, బరువు అగుట, తేలిక అగుట, చేతితో గాలిని పట్టుకొనుట (27), వ్రేలి కొనతో పొడుచుట మొదలగు స్వల్ప ప్రయత్నముచే భూమిని కంపింప జేయుట, వాయువు అనే ఒకే తత్త్వముయొక్క దేహమును ధరించుట, ఇరువది నాలుగు తైజససిద్ధులను కూడ కలిగియుండుట (28) అనే ఈ ముప్పది రెండు రకముల సిద్ధులు మారుత- ఐశ్వర్యమని విద్వాంసులు చెప్పుచున్నారు.

ఛాయాహీనవినిష్పత్తిరింద్రియాణామ దర్శనమ్ ॥

ఖేచరత్వం యథాకామమింద్రియార్థ సమన్వయః।

ఆకాశలంఘనం చైవ స్వదేహే తన్నివేశనమ్ ॥

ఆకాశపిండీ కరణమశరీరత్వమేవ చ ।

అనిలైశ్వర్యసంయుక్తం చత్వారింశద్గుణం మహత్ ॥

ఐంద్రమైశ్వర్యమాఖ్యాతమాంబరం తత్ప్రచక్షతే ।

యథాకామోపలబ్ధిశ్చ యథాకామవినిర్గమః ॥

సర్వస్యాభిభవశ్చైవ సర్వగుహ్యార్థదర్శనమ్ ।

కర్మానురూపనిర్మాణం వశిత్వం ప్రియదర్శనమ్ ॥

సంసారదర్శనం చైవ భోగైరైంద్రైస్సమన్వితమ్ ।

ఏతచ్చాంద్రమసైశ్వర్యం మానసం గుణతోఽధికమ్ ॥

ఛేదనం తాడనం చైవ బంధనం మోచనం తథా ।

గ్రహణం సర్వభూతానాం సంసారవశ వర్తినామ్ ॥

ప్రసాదశ్చాపి సర్వేషాం మృత్యుకాలజయస్తథా ।

ఆభిమానికమైశ్వర్యం ప్రాజాపత్యం ప్రచక్షతే ॥

ఏతచ్చాంద్రమసైర్భోగైష్షట్పంచాశద్గుణం మహత్ ।

సర్గస్సంకల్పమాత్రేణ త్రాణం సంహరణం తథా ॥

స్వాధికారశ్చ సర్వేషాం భూతచిత్త ప్రవర్తనమ్ ।

అసాదృశ్యం చ సర్వస్య నిర్మాణం జగతః పృథక్ ॥

శుభాశుభస్య కరణం ప్రాజాపత్యైశ్చ సంయుతమ్ ।

చతుష్షష్టిగుణం బ్రాహ్మమైశ్వర్యం చ ప్రచక్షతే ॥

శరీరమునకు నీడ లేకుండట, ఇంద్రియములు ఇతరులకు కానరాకుండుట (29), తనకు ు నచ్చిన చోటికి ఆకాశమార్గమునందు వెళ్లగలుట, ఇంద్రియములకు సమస్తవిషయములతో సమన్వయము కలుగుట, ఆకాశమును లంఘించుట, తన శరీరములో ఆకాశమును నిక్షేపించుట (30), ఆకాశమును ముద్దగా చేయుట, శరీరము లేనివాడుగా అగుట, మారుత- ఐశ్వర్యములను కూడ కలిగియుండుట అనే నలభై సిద్ధులు గల ఈ గొప్ప ఐశ్వర్యము (31) ఐంద్ర (ఇంద్రునకు చెందిన)- ఐశ్వర్యమనియు, ఆంబర (ఆకాశమునకు చెందిన)--

షోడశారస్య పత్రాణి స్వరాష్షోడశ తాని వై ।
పూర్వాదీని క్రమాదేతత్పద్మం కందస్య మూలతః ॥
కకారాదిటకారాంతాం వర్ణాః పర్ణాన్యను క్రమాత్।
భానువర్ణస్య పద్మస్య ధ్యేయం తద్ధృదయాంతరే ॥
గోక్షీరధవలస్యోక్తా డాదిఫాంతా యథాక్రమమ్ ।
అధో దలస్యాంబుజస్య ఏతస్య చ దలాని షట్॥
విధూమాంగారవర్ణస్య వర్ణా వాద్యాశ్చ లాంతిమాః।
మూలాధారారవిందస్య హేమాభస్య యథాక్రమమ్ ।
వకారాదిసకారాంతా వర్ణాః పర్ణమయాః స్థితాః ॥
ఏతేష్వథారవిందేషు యత్రైవాభిరతం మనః।
తత్రైవ దేవం దేవీం చ చింతయేద్ధీరయా ధియా ॥

మూలాధారమునందు గాని, ముక్కు కొనయందు గాని, నాభి◌ియందు గాని, కంఠమునందు గాని, అంగుడియొక్క రెండు రంధ్రములయందు గాని (61), కనుబొమ్మల మధ్యలో గాని, ముక్కుపుటముల వద్ద గాని, లలాటమునందు గాని, శిరస్సునందు గాని శివుని స్మరించవలెను. యథావిధిగా పార్వతీపరమేశ్వరులకు శ్రేష్ఠమగు ఆసనమును (భావనలో) ఏర్పాటు చేసి (62), ఆవరణసహితముగా గాని, లేదా ఆవరణములు లేకుండగా గాని, శివుని స్మరించవలెను. రెండు, నాలుగు, ఆరు, పది, పన్నెండు, లేదా పదునారు దళముల పద్మమునందు యథావిధిగా శివుని స్మరించవలెను. కనుబొమ్మల మధ్య రెండు దళముల గలది, మెరుపు వలె ప్రకాశించునది అగు పద్మము గలదు (63,64). కనుబొమల మధ్యగల ఈ పద్మమునకు ఉత్తరదక్షిణముల యందు మెరుపుతో సమానమగు కాంతిగల రెండు ఆకులు గలవు. వాటియందు అంతిమవర్ణములగు హ క్ష అనునవి చిహ్నములుగా నున్నవి (65). పదునారు దళముల పద్మమునకు పదునారు ఆకులు గలవు. వాటియందు అ తో మొదలు పెట్టి అః వరకు పదునారు అచ్చులు చిహ్నితములై యున్నవి. ఈ పద్మమునకు మూలములో దుంప గలదు. దానిని అనుసరించి సూర్యుని వలె ప్రకాశించే పద్మము గలదు. దాని ఆకులయందు క తో మొదలు పెట్టి, ట వరకు అక్షరములు వరుసగా చిహించబడి యున్నవి. ఆ పద్మమును హృదయమునకు మధ్యలో ధ్యానించవలెను (66,67) తెల్లనైన పద్మమును భావన చేయవలెను. దీనికి పది దళములు గలవు. ఆ దళములయందు డ తో మొదలు పెట్టి, ఫ వరకు అక్షరములు చిహ్నించబడియున్నవి. తరువాత క్రిందకు వ్రేలాడే ఆరు దళములు గల పద్మము గలదు (68). అది పొగ లేని నిప్పు వలె ప్రకాశించును. దాని దళములయందు వ నుండి ల వరకు గల అక్షరములు గలవు. బంగారము వలె ప్రకాశించే మూలాధారపద్మముయొక్క ఆకులయందు వ నుండి స వరకు అక్షరములు వరుసగా చిహ్నితములై యున్నవి (69). ఈ పద్మములలో సాధకుని మనస్సునకు ఏది బాగా నచ్చితే దానియందే పార్వతీపరమేశ్వరులను స్థిరమగు బుద్ధితో ధ్యానించవలెను.

అంగుష్ఠమాత్రమమలం దీప్యమానం సమంతతః ।
శుద్ధదీపశిఖాకారం స్వశక్త్యా పూర్ణమండితమ్ ॥
ఇందురేఖాసమాకారం తారారూపమథాపి వా ।
నీవారశూకసదృశం బిససూత్రాభమేవ వా ॥
కదంబగోలకాకారం తుషారకణికోపమమ్ ।
క్షిత్యాదితత్త్వవిజయం ధ్యాతా యద్యపి వాంఛతి ॥
తత్త తత్త్వాధిపామేవ మూర్తిం స్థూలాం విచింతయేత్ ।
సదాశివాంతాం బ్రహ్మాద్య భవాద్యాశ్చాష్టమూర్తయః ॥
శివస్య మూర్తయః స్థూలాశ్శివశాస్త్రే వినిశ్చితాః ।
ఘోరా మిశ్రా ప్రశాంతాశ్చ మూర్తయస్తా మునీశ్వరైః ॥
ఫలాభిలాషరహితైశ్చింత్యా శ్చింతావిశారదైః ।
ఘోరాశ్చేచ్చింతితాః కుర్యుః పాపరోగపరిక్షయమ్ ॥
చిరేణ మిశ్రే సౌమ్యే తు న సద్యో న చిరాదపి ।
సౌమ్యే ముక్తిర్విశేషేణ శాంతిః ప్రజ్ఞా ప్రసిధ్యతి ॥
సిధ్యంతి సిద్ధయశ్చాత క్రమశో నాత్ర సంశయః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే యోగాభ్యాస పద్ధతివర్ణనం నామ అష్టత్రింశోఽధ్యాయః॥

బొటన వ్రేలు పరిమాణము కలవాడై అంతటా ప్రకాశించుచున్నవాడు, లేదా స్వచ్ఛమగు దీపజ్వాలను పోలియున్నవాడై స్వీయశక్తితో కూడి పూర్ణముగా అలంకరించబడియున్నవాడు (71), లేదా చంద్రవంకను పోలియున్నవాడు, లేదా నక్షత్రములను పోలియున్నవాడు, లేదా నివ్వెరధాన్యపు ముల్లువలె మిక్కిలి సూక్ష్మమైనవాడు, తామరతూడులోని త్రాటివలె నున్నవాడు (72), లేదా తెల్ల ఆవాలు వలె గుండ్రముగా నున్నవాడు, లేదా మంచు కణము వలె నున్నవాడు అనే శివుని రూపములలో సాధకుడు ఏ రూపము నచ్చితే దానిని ధ్యానించవలెను. పృథివీ మొదలగు తత్త్వములపై విజయమును కోరు సాధకుడు ఆయా తత్త్వములకు అధిపతియగు దేవతయొక్క స్థూలమగు మూర్తిని ధ్యానించవలెను. బ్రహ్మతో మొదలిడి సదాశివుని వరకు గల మూర్తులు, భవుడు మొదలగు ఎనిమిది మూర్తులు (73,74) శివుని సూలమూర్తులని శివశాస్త్రములో విశేషముగా నిర్ధారించబడి యున్నది. ఆ మూర్తులలో ఘోర, మిశ్ర, ప్రశాంత అనే మూడు రకములు గలవని మహర్షులు చెప్పుచున్నారు (75). ధ్యానములో నిష్ణాతులగు సాధకులు ఫలతృష్ణ లేనివారై ఈ మూర్తులను ధ్యానించవలెను. ఘోర (భయంకర) మూర్తులను ధ్యానించినచో, పాపములు రోగములు క్షయమగును (76). మిశ్ర (ఘోరసౌమ్యమూర్తుల కలయిక) మూర్తులను ధ్యానించినచో ఫలసిద్ధి విలంబమగును. ప్రసన్నమగు మూర్తిని ధ్యానించినచో, ఫలము చాల శీఘ్రముగా లేక చాల విలంబముగా కాకుండా, మధ్యవ్యవధిలో సిద్ధించును. సౌమ్యమగు మూర్తిని ధ్యానించినచో, విశేషించి మోక్షఫలము కలుగును. మరియు శాంతి, ప్రజ్ఞ సిద్ధించును (77). ఈ దేహములో నుండగానే క్రమముగా సిద్ధులు లభించుననుటలో సందేహము లేదు.

39 - శివుని ధ్యానించే విధి

ఉపమన్యురువాచః

శ్రీకంఠనాథం స్మరతాం సద్యస్సర్వార్థసిద్ధయః।
ప్రసిధ్యంతీతి మత్వైకం తం వై ధ్యాయంతి యోగినః ॥
స్థిత్యర్థం మనసః కేచిత్ స్థూలధ్యానం ప్రకుర్వతే ।
స్థూలం తు నిశ్చలం చేతో భవేత్సూక్ష్మే తు తత్ స్థిరమ్ ॥
శివే తు చింతితే సాక్షాత్సర్వాస్సిధ్యంతి సిద్ధయః।
మూర్త్యంతరేషు ధ్యాతేషు శివరూపం విచింతయేత్ ॥
లక్షయేన్మనసః స్థైర్యం తత్తద్ధ్యాయేత్పునః పునః ।
ధ్యానమాదౌ సవిషయం తతో నిర్విషయం జగుః ॥
తత్ర నిర్విషయం ధ్యానం నాస్తీత్యేవ సతాం మతమ్ ।
బుద్ధేర్హి సంతతిః కాచిద్ధ్యానమిత్యభిధీయతే ॥
తేన నిర్విషయా బుద్ధిః కేవలేహ ప్రవర్తతే ।
తస్మాత్సవిషయం ధ్యానం బాలార్క కిరణాశ్రయమ్ ॥
సూక్ష్మాశ్రయం నిర్విషయం నాపరం పరమార్థతః ।
యద్వా సవిషయం ధ్యానం తత్సాకారసమాశ్రయమ్ ॥
నిరాకారాత్మసంవిత్తిర్ధ్యానం నిర్విషయం మతమ్ ।
నిర్బీజం చ సబీజం చ తదేవ ధ్యానముచ్యతే ॥
నిరాకారాశ్రయత్వేన సాకారాశ్రయతస్తథా ।
తస్మాత్సవిషయం ధ్యానమాదౌ కృత్వా సబీజకమ్ ॥
అంతే నిర్విషయం కుర్యాన్నిర్బీజం సర్వసిద్ధయే।
ప్రాణాయామేన సిధ్యంతి దివ్యాశ్శాంత్యాదయః క్రమాత్ ॥

శ్రీకంఠనాథుని ధ్యానించువారలకు సకలప్రయోజనములు శీఘ్రముగా సిద్ధించునని తెలుసుకొని, యోగులు అద్వితీయుడగు ఆయనను నిశ్చయముగా ధ్యానించుచున్నారు (1). మనస్సుయొక్క నిలకడ కొరకై కొందరు స్థూలమగు మూర్తిని ధ్యానించెదరు. స్థూలధ్యానము నందు నిశ్చలమైన మనస్సు సూక్ష్మరూపధ్యానమునందు కూడ స్థిరపడును (2). శివుని స్మరించినచో సకలసిద్ధులు ప్రత్యక్షముగా సిద్ధించును. ఇతరములగు మూర్తులను ధ్యానించే సందర్భములో శివరూపమును కూడ ధ్యానించవలెను (3). ఏయే రూపమునందు మనస్సు స్థిరముగా నిలుచునట్లు కొనవచ్చునో, ఆయా రూపమును మరల మరల ధ్యానించవలెను. ధ్యానము ముందులో సవిషయము (ధ్యేయరూపము కలది) అనియు, తరువాత నిర్విషయము (విషయము లేనిది) అగుననియు చెప్పెదరు (4). వీటిలో నిర్విషయధ్యానము అనేది సంభవమే కాదని కొందరు మహాత్ముల అభిప్రాయము. బుద్ధిలోని ఒకానొక విశిష్టమైన వృత్తిప్రవాహమునకు ధ్యానము అని పేరు (5). కావున, నిర్విషయమగు బుద్ధి కేవలము నిర్గుణపరబ్రహ్మ విషయములో మాత్రమే సంభవమగును. కావున, సవిషయధ్యానము ఉదయించే సూర్యుని

కిరణములు వలె ప్రకాశించే జ్యోతిని ఆశ్రయించుకొని ప్రవర్తిల్లును (6). నిర్విషయధ్యానమునకు సూక్ష్మతత్త్వము ఆలంబనమగును. ఈ రెండింటి కంటే అధికముగా మరియొక ధ్యానము వాస్తవముగా లేదు. ఈ రెండింటినీ మరియొక విధముగా వర్ణించవచ్చును. సాకార- ఈశ్వరుని ఆశ్రయించుకొని ఉండేది సవిషయధ్యానము కాగా (7), నిరాకారమగు ఆత్మయొక్క జ్ఞానము నిర్విషయ ధ్యానమని చెప్పబడినది. ఈ రెండింటికీ క్రమముగా సబీజ, నిర్బీజ ధ్యానములు అనే వ్యవహారము కూడ గలదు (8), నిరాకారమును ఆశ్రయించే ధ్యానము నిర్బీజము కాగా, సాకారాశ్రయము సబీజమగును. కావున, సాధకుడు సవిషయ (సబీజ) ధ్యానమును ముందుగా చేసి (9), ఆఖరులో నిర్బీజధ్యానమును చేసినచో, సర్వము సిద్ధించును. శాంతి మొదలగు దివ్యసిద్ధులు ప్రాణాయామముచే క్రమముగా సిద్ధించును.

శాంతిః ప్రశాంతిర్దీప్తిశ్చ ప్రసాదశ్చ తతః పరమ్ ।
శమస్సర్వాపదాం చైవ శాంతిరిత్యభిధీయతే ॥
తమసోఽంతర్బహిర్నాశః ప్రశాంతిః పరిగీయతే ।
బహిరంతః ప్రకాశో యో దీప్తిరిత్యభిధీయతే ॥
స్వస్థతా యా తు సా బుద్ధేః ప్రసాదః పరికీర్తితః ।
కరణాని చ సర్వాణి సబాహ్యాభ్యంతరాణి చ ॥
బుద్ధేః ప్రసాదతః క్షిప్రం ప్రసన్నాని భవంత్యుత।
ధ్యాతా ధ్యానం తథా ధ్యేయం యద్వా ధ్యాన ప్రయోజనమ్ ॥
ఏతచ్చతుష్టయం జ్ఞాత్వా ధ్యాతా ధ్యానం సమాచరేత్ ॥
జ్ఞానవైరాగ్యసంపన్నో నిత్యమవ్య గ్రమానసః ।
శ్రద్ధధానః ప్రసన్నాత్మా ధ్యాతా సద్భిరుదాహృతః ॥
ధ్యై చింతాయాం స్మృతో ధాతుశ్శివచింతా ముహుర్ముహుః ॥
యోగాభ్యాసస్తథాల్పోఽపి యథా పాపం వినాశయేత్ ।
ధ్యాయతః క్షణమాత్రం వా శ్రద్ధయా పరమేశ్వరమ్ ॥
అవ్యాక్షిప్తేన మనసా ధ్యానమిత్యభిధీయతే ॥
బుద్ధిప్రవాహరూపస్య ధ్యానస్యాస్యావలంబనమ్।
ధ్యేయమిత్యుచ్యతే సద్భిస్తచ్చ సాంబస్స్వయం శివః ॥
విముక్తి ప్రత్యయం పూర్ణమైశ్వర్యం చాణిమాదికమ్ ।
శివధ్యానస్య పూర్ణస్య సాక్షాదుక్తం ప్రయోజనమ్ ॥

ఆ సిద్ధులకు శాంతి, ప్రశాంతి, దీప్తి మరియు ప్రసాదము అని పేర్లు. సకలములగు ఆపదలు తొలగిపోవుటకు శాంతి అని పేరు (11). లోపల, బయట తమోగుణము (అజ్ఞానము) నశించుటకు ప్రశాంతి అని పేరు. లోపల, బయట ప్రకాశము (జ్ఞానము) నకు దీప్తి అని పేరు (12). బుద్ధియందు నెలకొనే స్వస్థత (స్వరూపస్థితి) కు ప్రసాదము అని పేరు. బుద్ధియొక్క ప్రసాదము వలన బాహ్యేంద్రియములు మరియు అంతరింద్రియమగు మనస్సు కూడ

ప్రసన్నములగును. ధ్యానము చేయువాడు ధ్యాత, ధ్యానము, ధ్యేయము మరియు ధ్యాన ప్రయోజనము అనే నాలుగు అంశములను తెలుసుకొని ధ్యానమును చేయవలెను (13, 14). జ్ఞానవైరాగ్యములు గలవాడు, సర్వకాలములలో ఆందోళనను చేందని మనస్సు గలవాడు, శ్రద్ధావంతుడు, ప్రసన్నమగు మనస్సు గలవాడు అగు వ్యక్తి ధ్యాత అగునని మహాత్ములు చెప్పుచున్నారు (15). ధ్యై చింతాయాం అనే ధాతువును పాణిని మహర్షి పఠించియున్నాడు. కావున, నిరంతరమగు శివచింతయే ధ్యానమగును (16). యోగాభ్యాసము అల్పమైననూ పాపమును పోగొట్టును. అదే విధముగా, శ్రద్ధతో పరమేశ్వరుని క్షణకాలము విక్షిప్తము కాని (ఇటునటు చెదిరిపోని) మనస్సుతో భావన చేసిననూ, అది ధ్యానమనబడును (17, 18). బుద్ధిప్రవాహరూపమగు ఈ ధ్యానమునకు ఏది ఆలంబనమగునో, దానికి ధ్యేయమని పేరు. ఆ ధ్యేయము స్వయముగా పార్వతీసమేతుడగు శివుడేనని మహాత్ములు చెప్పుచున్నారు (19). పూర్ణమగు శివధ్యానమునకు సాక్షాత్తుగా పూర్ణమగు మోక్షానుభవము మరియు అణిమ మొదలగు అష్టసిద్ధులతో కూడిన ఈశ్వరభావము అనునవి ప్రయోజనము.

యస్మాత్సౌఖ్యం చ మోక్షం చ ధ్యానాదభయమాప్నుయాత్ ।
తస్మాత్సర్వం పరిత్యజ్య ధ్యానయుక్తో భవేన్నరః ॥
నాస్తి ధ్యానం వినా జ్ఞానం నాస్తి ధ్యానమయోగినః ।
ధ్యానం జ్ఞానం చ యస్యాస్తి తీర్ణస్తేన భవార్ణవః ॥
జ్ఞానం ప్రసన్నమేకాగ్రమశేషోపాధి వర్జితమ్ ।
యోగాభ్యాసేన యుక్తస్య యోగినస్త్వేవ సిధ్యతి ॥
ప్రక్షీణాశేషపాపానాం జ్ఞానే ధ్యానే భవేన్మనః ।
పాపోపహతబుద్ధీనాం తద్వార్తాపి సుదుర్లభా ॥
యథా వహ్నిర్మహాదీప్తశ్శుష్కమార్ద్రం చ నిర్దహేత్ ।
తథా శుభాశుభం కర్మ ధ్యానాగ్నిర్దహతే క్షణాత్ ॥
అత్యల్పోఽపి యథా దీపస్సుమహన్నాశయేత్తమః ।
యోగాభ్యాసథాల్పోఽపి మహాపాపం వినాశయేత్ ॥
ధ్యాయతః క్షణమాత్రం వా శ్రద్ధయా పరమేశ్వరమ్ ।
యద్భవేత్సుమహచ్ఛ్రేయస్తస్యాంతో నైవ విద్యతే ॥
నాస్తి ధ్యానసమం తీర్థం నాస్తి ధ్యానసమం తపః ।
నాస్తి ధ్యానసమో యజ్ఞస్తస్మాద్ధ్యానం సమాచరేత్ ॥
తీర్థాని తోయపూర్ణాని దేవాన్ పాషాణమృన్మయాన్ ।
యోగినో న ప్రపద్యంతే స్వాత్మ ప్రత్యయకారణాత్ ॥
యోగినాం చ వపుసూక్ష్మం భవేత్ప్రత్యక్షమైశ్వరమ్ ।
యథా స్థూలమయుక్తానాం మృత్కాష్ఠాద్యైః ప్రకల్పితమ్ ॥

ధ్యానము వలన సౌఖ్యము, మోక్షము మరియు అభయము లభించును. కావున, మానవుడు సర్వమును ప్రక్కన బెట్టి ధ్యానమునందు నిమగ్నుడు కావలెను (21). ధ్యానము లేనిదే జ్ఞానము లేదు. యోగి కానివానికి ధ్యానము లేదు. ఎవనికైతే ధ్యానము మరియు జ్ఞానము కూడ గలవో, వాడు సంసారసముద్రమును దాటివేయును (22). యోగమును అభ్యసించే యోగికి మాత్రమే ప్రసన్నము, ఏకాగ్రము, సమస్తములగు ఉపాధులనుండి వినిర్ముక్తము అగు జ్ఞానము సిద్ధించును (23), నశించిన సకలపాపములు గలవారికి మాత్రమే ధ్యానమునందు, జ్ఞానమునందు మనస్సు లగ్నమగును. పాపముచే వినష్టము చేయబడిన బుద్ధి గలవారికి వాటి మాట కూడ దరికి చేరదు (24). ప్రజ్వరిల్లే పెద్ద మంట ఎండు కట్టెలను మాత్రమే గాక, పచ్చి కట్టెలను కూడ తగుల బెట్టును. అదే విధముగా, ధ్యానము అనే అగ్ని పుణ్యపాపకర్మలను రెండింటినీ క్షణములో తగులబెట్టును (25). ఏ విధముగానైతే మిక్కిలి చిన్న దీపమైననూ అతి దట్టమగు చీకటిని పోగొట్టునో, అదే విధముగా యోగాభ్యాసము అల్పమైననూ మహాపాపమును నశింపజేయును (26). శ్రద్ధతో పరమేశ్వరుని క్షణకాలము ధ్యానము చేసిననూ, దాని వలన కలిగే గొప్ప శ్రేయస్సునకు అంతము లేనే లేదు (27). ధ్యానముతో సమానమగు పవిత్రతీర్థము లేదు. ధ్యానముతో సమానమగు తపస్సు లేదు. ధ్యానముతో సమానమగు యజ్ఞము లేదు. కావున, మానవుడు చక్కగా ధ్యానమును చేయవలెను (28). యోగులు తమ ఆత్మయొక్క జ్ఞానమునందు నిష్ఠ గలవారగుటచే, జలరూపములో నుండే తీర్థముల జోలికి, రాతితో మట్టితో చేసిన దేవతా ప్రతిమల జోలికి పోరు (29). ఏ విధముగానైతే యోగులు కానివారికి మట్టి, చెక్క మొదలగు వాటితో చేసిన స్థూలమగు దేవతామూర్తి ప్రత్యక్షమగుచుండునో, అదే విధముగా యోగులకు ఈశ్వరుని సూక్ష్మరూపము ప్రత్యక్షమగును.

యథేహాంతశ్చరా రాజ్ఞః ప్రియాస్స్యుర్న బహిశ్చరాః ।

తథాంతర్ధ్యాననిరతాః ప్రియాశ్శంభోర్న కర్మిణః ॥

బహిస్కరా యథా లోకే నాతీవ ఫలభోగినః ।

దృష్టా నరేంద్రభవనే తద్వదత్రాపి కర్మిణః ॥

యద్యంతం విపద్యంతే జ్ఞానయోగార్థముద్యతః ।

యోగస్యోద్యోగమాత్రేణ రుద్రలోకం గమిష్యతి ॥

అనుభూయ సుఖం తత్ర స జాతో యోగినాం కులే ।

జ్ఞానయోగం పునర్లబ్ధ్వా సంసారమతివర్తతే ॥

జిజ్ఞాసురపి యోగస్య యాం గతిం లభతే నరః ।

న తాం గతిమవాప్నోతి సర్వైరపి మహామఖైః ॥

ద్విజానాం వేదవిదుషాం కోటిం సంపూజ్య యత్ఫలమ్ ।

భిక్షా మాత్రప్రదానేన తత్ఫలం శివయోగినే ॥

యజ్ఞాగ్నిహోత్రదానేన తీర్థహోమేషు యత్ఫలమ్ ।

యోగినామన్నదానేన తత్సమస్తం ఫలం లభేత్ ॥

యే చాపవాదం కుర్వంతి విమూఢాశ్శివయోగినామ్ ।
శ్రోతృభిస్తే ప్రపద్యంతే నరకేష్వామహీక్షయాత్ ॥
సతి శ్రోతరి వక్తా స్యాదపవాదస్య యోగినామ్ ।
తస్మాచ్ఛ్రోతా చ పాపీయాన్ దండ్యస్సుమహతాం మతః ।
యే పునస్సతతం భక్త్యా భజంతి శివయోగినః ॥
తే విదంతి మహాభోగానంతే యోగం చ శాంకరమ్ ।
భోగార్థిభిర్నరైస్తస్మాత్సంపూజ్యాశ్శివయోగినః ॥
ప్రతిశ్రయాన్నపానాద్యైశ్శయ్యా ప్రావరణాదిభిః ।

ఈ లోకములో రాజుయొక్క అంతఃపురములో సంచరించే వ్యక్తులు మాత్రమే రాజునకు ప్రీతిపాత్రులగుదురే గాని, బయట తిరుగాడువారు కాదు. అదే విధముగా, అంతర్ముఖులై ధ్యానమును చేయువారు శంభునకు ప్రీతిపాత్రులగుదురే గానీ, కర్మఠులు కాదు (31). రాజుయొక్క భవనములోని పరిచారకులు అనుభవించే భోగములు రాజాంతఃపురమునకు బయట పనులను చేసుకొనే వారికి లభించవను సంగతి మనకు తెలిసినదే. కర్మఠుల పరిస్థితి కూడ అట్టిదియే. ధ్యానయోగులకు లభించే మహాఫలమునకు వారు దూరముగా నుందురు (32). జ్ఞానయోగమును సాధించుటకు పూనుకున్న వ్యక్తి అది పూర్తి కాకుండగనే మరణించినచో, ఆ విధముగా యోగము కొరకు చేసిన ప్రయత్నముయొక్క ప్రభావముచే ఆతడు రుద్రలోకమును పొందగలడు (33). ఆతడు అచట సుఖమునను భవించి, యోగుల కులములో జన్మించి, మరల జ్ఞానయోగమును పొంది సంసారసముద్రమును తరించును (34). కేవలము యోగమును తెలియగోరిన మానవునకు ఏ ఉత్తమమగు గతి లభించునో, అది గొప్ప యజ్ఞములను అన్నింటినీ చేసిననూ లభించదు (35). కోటిమంది వేదవేత్తలగు బ్రాహ్మణులను చక్కగా పూజించినచో ఏ ఫలము లభించునో, శివయోగికి భిక్షను ఇచ్చినంత మాత్రాన ఆ ఫలము లభించును (36). యజ్ఞము, అగ్నిహోత్రము, దానము, తీర్థాటనము, హోమము అను వాటియందు ఏ ఫలము గలదో, యోగులకు అన్నదానము చేయుట వలన ఆ ఫలమంతయు లభించును (37). ఏ పరమమూర్ఖులు శివయోగులను నిందించెదరో, వారు ఆ నిందను విన్నవారితో సహా ఈ లోకములో ప్రళయము సంభవించునంత వరకు నరకముల ననుభవించెదరు (38). వినేవాడు ఉన్నప్పుడు మాత్రమే ఒకడు యోగులను నిందించగలును. కావున, వినేవాడు కూడ పాపియే గనుక శిక్షకు అర్హుడని మహాత్ముల అభిప్రాయము. దీనికి భిన్నముగా ఎవరైతే శివయోగులను సర్వకాలములలో భక్తితో సేవించెదరో (39), వారు మహాభోగములను పొందుటయే గాక, అంతమునందు శివయోగమును కూడ పొందెదరు. కావున, భోగములను కోరు మానవులు శివయోగులకు (40) మకాము నిచ్చి ఆహారము, త్రాగే నీరు, శయ్య, కంబళి మొదలగు వాటిని ఇచ్చి పూజించవలెను.

యోగధర్మస్సుసారత్వాదభేద్యః పాపముద్గరైః॥
వజ్రతండులవద్ జ్ఞేయం తథా పాపేన యోగినః।
న లిప్యంతే చ తాపౌఘైః పద్మపత్రం యథాంభసా॥
యస్మిన్ దేశే వసేన్నిత్యం శివయోగరతో మునిః।
సోఽపి దేశో భవేత్పూతస్స పూత ఇతి కిం పునః॥
తస్మాత్సర్వం పరిత్యజ్య కృత్యమన్యద్విచక్షణః।
సర్వదుఃఖప్రహాణాయ శివయోగం సమభ్యసేత్॥
సిద్ధయోగఫలో యోగీ లోకానాం హితకామ్యయా।
భోగాన్ భుక్త్వా యథాకామం విహరేద్వాత్ర వర్తతామ్॥
అథవా క్షుద్రమిత్యేవ మత్వా వైషయికం సుఖమ్।
త్యక్త్వా విరాగయోగేన స్వేచ్ఛయా కర్మ ముచ్యతామ్॥
యస్త్వాసన్నాం మృతిం మర్త్యో దృష్ట్వారిష్టం చ భూయసా।
స యోగారంభనిరతశ్శివక్షేత్రం సమాశ్రయేత్॥
స తత్ర నివసన్నేవ యది ధీరమనా నరః।
ప్రాణాన్ వినాపి రోగాద్యైస్స్వయమేవ పరిత్యజేత్॥
కృత్వాప్యనశనం చైవ హుత్వా చాంగం శివానలే।
క్షిప్త్వా వా శివతీర్థేషు స్వదేహమవగాహనాత్॥
శివశాస్త్రోక్తవిధివత్ప్రాణాన్యస్తు పరిత్యజేత్।
సద్య ఏవ విముచ్యేత నాత్ర కార్యా విచారణా॥

యోగధర్మము గొప్ప సారము గల ధర్మము. పాపములు అనే రోకళ్లు దానిని భేదించలేవు (41). యోగికి, పాపమునకు మధ్యలో వజ్రమునకు, బియ్యపు గింజకు గల తేడా గలదని తెలియవలెను. తామరాకును నీరు తడి చేయలేదు. అటులనే, యోగులను తాపముల సమూహములు స్పృశించలేవు (42). శివయోగమునందు నిష్ఠ గల యోగి ఏ స్థానమునందు నిత్యము నివసించునో, ఆ స్థానము కూడ పవిత్రమగునన్నచో, ఆ యోగి పవిత్రుడని వేరే చెప్పవలయునా ? (43) కావున, వివేకియగు వ్యక్తి ఇతరములగు సర్వకార్యములను ప్రక్కనబెట్టి, సకల దుఃఖముల నివృత్తి కొరకై శివయోగమును అభ్యసించవలెను (44). యోగఫలము సిద్ధించిన యోగి జనుల హితమును కోరి భోగములననుభవించి యథేచ్ఛగా విహరించ వచ్చును. లేదా, తన స్థానమునందు స్థిరముగా నుండవచ్చును (45). లేదా, విషయభోగములు తుచ్ఛమైనవి యని భావించి వాటిని విడిచిపెట్టి, వైరాగ్యమనే మోక్షోపాయమును చేపట్టినవాడై తన ఇచ్ఛచే కర్మను పరిత్యజించవచ్చును (46). ఎవడైతే జీవితములో అధికమగు ఆపదలను అనుభవించి తనకు మరణము సమీపించినదని గ్రహించునో, అట్టి వ్యక్తి యోగాభ్యాసమునందు నిష్ఠ గలవాడై శివక్షేత్రమును ఆశ్రయించి (47), అచటనే నివసించవలెను. ఆతడు ధైర్యముతో నిండిన మనస్సు గలవాడైనచో, రోగము మొదలగు వాటి కొరకు వేచి చూడకుండగా, ఉపవాసమును చేసి గాని, శివాగ్నియందు దేహమును హోమము చేసి గాని, తానే స్వయముగా ప్రాణములను

విడిచి పెట్టవచ్చును (48, 49). ఎవడైతే శివశాస్త్రములో చెప్పబడిన విధానములో ప్రాణములను విడిచిపెట్టునో, అట్టి వాడు వెనువెంటనే మోక్షమును పొందుననుటలో సందేహము లేదు.

రోగాద్యైర్వాథ వివశశ్శివక్షేత్రం సమాశ్రితః ।
ఖ్రియతే యది సోప్యేవం ముచ్యతే నాత్ర సంశయః ।
యథా హి మరణం శ్రేష్ఠముశంత్యనశనాదిభిః ।
శాస్త్రవిశ్రంభధీరేణ మనసా క్రియతే యతః ॥
శివనిందారతం హత్వా పీడితస్స్వయమేవ వా ।
యస్త్యజేద్దుస్త్యజాన్ ప్రాణాన్న స భూయః ప్రజాయతే ॥
శివనిందారతం హంతుమశక్తో యస్స్వయం మృతః ।
సద్య ఏవ ప్రముచ్యేత త్రిస్సప్తకులసంయుతః ॥
శివార్థే యస్త్యజేత్ప్రాణాన్ శివభక్తార్థమేవ వా ।
న తేన సదృశః కశ్చిన్ముక్తిమార్గస్థితో నరః ॥
తస్మాచ్ఛీఘ్రతరా ముక్తిస్తస్య సంసారమండలాత్ ।
ఏతేష్వన్య తమోపాయం కథమప్యవలంబ్య వా ॥
షడధ్వశుద్ధిం విధివత్ప్రాప్తో వా ఖ్రియతే యది ।
పశూనామివ తస్యేహ న కుర్యాదౌర్ధ్వదైహికమ్ ॥
నైవాశౌచం ప్రపద్యేత తత్పు త్రాదిర్విశేషతః ।
శివాచారార్థమథవా శివవిద్యార్థమేవ వా ।
ఖనేద్వా భువి తద్దేహం దహేద్వా శుచినాగ్నినా ॥
క్షిపేద్వాప్సు శివాస్వేవ త్యజేద్వా కాష్ఠలోష్ఠవత్ ।
అథైనమపి చోద్దిశ్య కర్మ చేత్కర్తుమీప్సితమ్ ॥
కల్యాణమేవ కుర్వీత శక్త్యా భక్తాంశ్చ తర్పయేత్ ।
ధనం తస్య భజేచ్చైవశ్శైవీ చేత్త స్య సంతతిః ।
నాస్తి చేత్తచ్ఛివే దద్యాన్న దద్యాత్పశుసంతతిః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే ధ్యానవిధి వర్ణనం నామ ఏకోనచత్వారింశోఽధ్యాయః॥

అట్లుగాక, ఎవడైతే శివక్షేత్రమును ఆశ్రయించి జీవించుచుండగా రోగము మొదలగు వాటిచే స్వాధీనత లేనివాడై మరణించునో, అట్టివాడు కూడ ఇదే విధముగా మోక్షమును పొందుననుటలో సందేహము లేదు (51). సాధకుడు ఉపవాసము మొదలగు వాటిని చేసి మరణించినచో, ఆతడు శాస్త్రమునందలి విశ్వాసముచే లభించిన ధైర్యము గల మనస్సుతో అట్లు చేయగల్గినాడు గనుక ఆ మరణము శ్రేష్ఠమని మహర్షులు చెప్పియున్నారు (52). ఎవడైతే శివనిందయందు ప్రీతిగల వ్యక్తిని కొట్టి, లేదా తానే స్వయముగా వానిచే పీడించబడి, విడిచిపెట్ట శక్యము కాని ప్రాణములను విడిచిపెట్టునో, అట్టివానికి పునర్జన్మ లేదు (53). ఎవడైతే శివనిందయందు ప్రీతిగల వ్యక్తిని కొట్టబోయి, కొట్టలేక, తాను మరణించునో, అట్టివాడు తన కులములోని ఇరువది ఒక్క తరముల వారితో సహా వెంటనే మోక్షమును పొందును (54). ఎవడైతే శివుని కొరకు గాని, శివభక్తుని కొరకు గాని ప్రాణములను విడిచిపెట్టునో, మోక్షమార్గమునందు పయనించే అట్టివానితో సమానుడగు మానవుడు మరియొకడు లేడు (55). కావున, అట్టివానికి సంసారమండలము నుండి అత్యంతశీఘ్రముగా మోక్షము లభించును. ఎవడైతే వీటిలో ఏదో ఒక ఉపాయమును ఏదో విధముగా చేపట్టి గాని (5 6), లేదా యథావిధిగా షడధ్వశుద్ధిని పొంది గాని మరణించునో, వానికి అజ్ఞానులకు చేసిన విధముగా మరణానంతర సంస్కారములను చేయరాదు (57). వాని పుత్రులు మొదలగు వారికి ఆశౌచము ఉండదు. వాని దేహమును. శివాచారమును పాటించుట కొరకై నేలలో పాతిపెట్టవచ్చును. లేదా, శివవిద్యయందలి ప్రీతిచే పవిత్రమగు అగ్నితో తగులబెట్టవచ్చును (58). లేదా, పవిత్రమగు జలములలో పారవేయవచ్చును. లేదో, కట్టెను వలె, మట్టిబెడ్డను వలె ఎక్కడైననూ పారవేయవచ్చును. అట్లుగాక, ఆ వ్యక్తిని ఉద్దేశించి అపరకర్మను చేసే ఉద్దేశ్యము ఉన్నచో (59), యథాశక్తి మంగళకరమగు సంస్కారమును మాత్రమే చేసి, శివభక్తులను సంతోషపెట్టవలెను. వాని ధనమును శివభక్తుడు అనుభవించవలెను. కానీ సంతానము శివభక్తులైనచో, వారు అనుభవించ వచ్చును. అట్టి స్థితి లేనిచో, దానిని శివునకు సమర్పించవలెను. కాని శివభక్తి లేని అజ్ఞానులగు వాని సంతతి దానిని తీసుకొనరాదు.

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శివధ్యానవిధిని వర్ణించే ముప్పది తొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

40 – నైమిషీయ మహర్షుల యాత్ర

శ్రీసూత ఉవాచః

ఇతి స విజిత మన్యోర్యాదవేనోపమనోరధిగతమభిధాయ జ్ఞానయోగం
మునిభ్యః ।
ప్రణతిముపగతేభ్యస్తేభ్య ఉద్భావితాత్మా సపది వియతి
వాయుస్సాయమంతర్హితోఽ భూత్॥
తతః ప్రభాతసమయే నైమిషీయాస్తపోధనాః ।
సత్రాంతేఽవభృథం కర్తుం సర్వ ఏవ సముద్యయుః ॥
తదా బ్రహ్మసమాదేశాద్దేవీ సాక్షాత్సరస్వతీ ।
ప్రసన్నా స్వాదుసలిలా ప్రావర్తత నదీ శుభా ॥
సరస్వతీం నదీం దృష్ట్వా మునయో హృష్టమానసాః ।
సమాప్య సత్రం ప్రారబ్ధం చక్రుస్తత్రావగాహనమ్ ॥
అథ సంతర్ప్య దేవాదీంస్తదీయైస్సలిలైశ్శివైః ।
స్మరంతః పూర్వవృత్తాంతం యయుర్వారాణసీం ప్రతి ॥
తదా తే హిమవత్పాదాత్పతంతీం దక్షిణాముఖీమ్ ।
దృష్ట్వా భాగీరథీం తత్ర స్నాత్వా తత్తీరతో యయుః ॥
తతో వారాణసీం ప్రాప్య ముదితాస్సర్వ ఏవ తే ।
తదోత్తర ప్రవాహాయాం గంగాయామవగాహ్య చ ॥
అవిముక్తేశ్వరం లింగం దృష్ట్వాభ్యర్చ్య విధానతః ।
ప్రయాతుముద్యతాస్తత్ర దదృశుర్దివి భాస్వరమ్ ॥
సూర్యకోటీ ప్రతీకాశం తేజో దివ్యం మహాద్భుతమ్ ।
ఆత్మప్రభావితానేన వ్యాప్తసర్వదిగంతరమ్ ॥
అథ పాశుపతాస్సిద్ధా భస్మసంఛన్నవిగ్రహాః ।
మునయోఽ భ్యేత్య శతశో లీనాస్స్యుస్తత్ర తేజసి ॥

శ్రీసూతుడు ఇట్లు పలికెను-

ఈ విధముగా కోపమును జయించిన ఉపమన్యువునుండి యదుకులతిలకుడగు శ్రీకృష్ణుడు పొందిన జ్ఞానయోగమును ఆత్మజ్ఞానియగు ఆ వాయువు తనకు నమస్కరించిన ఆ మునులకు బోధించి, వెంటనే సాయంకాలసమయములో అంతరిక్షమునందు అంతర్ధానమును జెందెను (1). తరువాత మరునాడు ఉదయము నైమిషారణ్య వాసులు, తపస్సే ధనముగా గల వారు అగు ఆ మహర్షులు అందరు సత్రయాగము పూర్తి అయిన తరువాత అవభృథస్నానమునకు సంసిద్ధులైరి (2). అపుడు బ్రహ్మయొక్క ఆదేశముచే సాక్షాత్తుగా సరస్వతీదేవి ప్రసన్నురాలై తియ్యని జలములతో నిండిన నదీరూపములో ప్రవహించెను (3). మునులు సరస్వతీనదిని చూచి ఆనందముతో నిండిన మనస్సులు గలవారై తాము ప్రారంభించిన సత్రయాగమును పూర్తిచేసి,

దానియందు స్నానమును చేసిరి (4). తరువాత వారు ఆ సరస్వతీ నదియొక్క మంగళకరమగు జలములతో దేవతలు మొదలగు వారికి తర్పణములనిచ్చి, పూర్వములో జరిగిన వృత్తాంతమును స్మరిస్తూ, వారాణసీ నగరమునకు బయలుదేరిరి (5). అప్పుడు వారికి హిమవత్పర్వతమునుండి ఉదయించి దక్షిణముఖముగా ప్రవహించుచున్న భాగీరథీనది కనబడినది. వారు దానియందు ఉన్న చెట్ల కొమ్మలలో నక్కియున్న కోకిలల తొందరపాటు కూతలతో ఆ సరస్సు ఎండ వేడికి తాళలేని సర్వప్రాణులను సర్వదో తన వద్దకు ఆహ్వానించుచున్నదో యన్నట్లు ఉండెను (17). ఆ సరస్సు యొక్క ఉత్తరతీరమునందు కల్పవృక్షము క్రింద వజ్రపు రాతితో చేసిన వేదికమీద మెత్తని మృగచర్మముపై (18) శాశ్వతముగా బాల్యదేహమును ధరించి ఉండే సనత్కుమారుడు కూర్చుండియుండెను. ఆయన మనస్సు అచంచలముగా నుండే సమాధిని సరిగా అప్పుడే విరమించియుండెను (19). ఆయనను మునులు ఉపాసించుచుండిరి. యోగివర్యులు పూజించుచుండిరి. ఆ నైమిషారణ్యవాసులగు మునులు ఆయనను చూచి నమస్కరించి, దగ్గరకు వెళ్లి నిలబడిరి (20). ఆయన వారి రాకకు గల కారణమును ప్రశ్నించగా వారు వివరించుచుండిరి. ఇంతలో అంతరిక్షమునందు దుందుభుల సంకులధ్వని వినవచ్చెను.

దదృశే తత్క్షణే తస్మిన్ విమానం భానుసన్నిభమ్ ।
గణేశ్వరైరసంఖ్యే యైస్సంవృతం చ సమంతతః ॥
అప్సరో గణసంకీర్ణం రుద్రకన్యాభిరావృతమ్ ।
మృదంగమురహో ద్ఘుష్టం వేణవీణారవాన్వితమ్ ॥
చిత్రరత్నవితానాఢ్యం ముక్తాదామవిరాజితమ్ ।
మునిభిస్సిద్ధగంధర్వైర్యక్ష చారణకిన్నరైః ॥
నృత్యద్భిశ్చైవ గాయద్భిర్వాదయద్భిశ్చ సంవృతమ్ ।
వీరగోవృషచిహ్నేన విద్రుమద్రుమయష్టినా ॥
కృతగోపురసత్కారం కేతునా మాన్యహేతునా ।
తస్య మధ్యే విమానస్య చామరద్వితయంతరే ॥
ఛత్రస్య మణిదండస్య చంద్రస్యేవ శుచేరధః ।
దివ్యసింహాసనారూఢం దేవ్యా సుయశయా సహ ॥
శ్రియా చ వపుషా చైవ త్రిభిశ్చాపి విలోచనైః ।
ప్రకారైరభికృత్యానాం ప్రత్యభిజ్ఞాపకం విభోః ॥
అవిలంఘ్యం జగత్కర్తురాజ్ఞాపనమివాగతమ్ ।
సర్వానుగ్రహణం శంభోస్సాక్షాదివ పురః స్థితమ్ ॥
శిలాదతనయం సాక్షాద్బి మచ్ఛూలవరాయుధమ్ ।
విశ్వేశ్వరగణాధ్యక్షం విశ్వేశ్వరమివాపరమ్ ॥
విశ్వస్యాపి విధాతృణాం నిగ్రహానుగ్రహక్షమమ్ ।
చతుర్బాహుముదారాంగం చంద్రరేఖావిభూషితమ్ ॥

కంఠే నాగేన మౌలౌ చ శశాంకేనాప్యలంకృతమ్ ।

సవిగ్రహమివైశ్వర్యం సామర్థ్యమివ సక్రియమ్ ॥

సమాప్తమివ నిర్వాణం సర్వజ్ఞమివ సంగతమ్ ।

దృష్ట్వా ప్రహృష్టవదనో బ్రహ్మపుత్రస్సహర్షిభిః ॥

తస్థౌ ప్రాంజలిరుత్థాయ తస్యాత్మానమివార్పయన్।

వెనువెంటనే ఆ అంతరిక్షమునందు సూర్యుని వలె ప్రకాశించునది, లెక్క లేనంతమంది గణాధ్యక్షులచే చుట్టువారబడి యున్నది, అప్సరసల గణములతో రద్దీగా నున్నది, రుద్రకన్యలతో నిండియున్నది, డోళ్లు మద్దెళ్ల గంభీరమగు ధ్వనులతో ఘోషించుచున్నది, వేణువు వీణల శబ్దములతో కూడియున్నది, రంగు రంగుల రత్నములు వ్రేలాడే మేలుకట్టులతో గొప్పగా శోభిల్లుచున్నది, ముత్యాల హారములతో విరాజిల్లుచున్నది, మునులు సిద్ధులు గంధర్వులు యక్షులు చారణులు కిన్నరులతో మరియు నాట్యగాండ్రతో గాయకులతో వాద్యగాళ్లతో నిండియున్నది, పరాక్రమశాలియగు వృషభముయొక్క చిహ్నమును కలిగి పగడాలు పొదిగిన జెండా కర్రను కలిగిన పతాకముతో చక్కగా అలంకరించబడిన గోపురము గలది అగు విమానము కానవచ్చెను. ఆ విమానమునకు మధ్యలో రెండు వింజామరల నడుమ (22-26), మణులు పొదిగిన దండముతో చంద్రునివలె ప్రకాశించే తెల్లని గొడుగు క్రింద, దివ్యమగు సింహాసనమును సుయశాదేవితో గూడి అధిష్ఠించి యున్నవాడు (27), తన శోభాయుక్తమగు దేహముతో మరియు మూడు కన్నులతో ప్రకాశించువాడు, శివప్రభువునకు ఆవశ్యకములగు కార్యములను గురించి సూచనలనిచ్చువాడు (28), జగన్నాథుడగు శివుని ఉల్లంఘింప శక్యము కాని ఆజ్ఞయే మూర్తీభవించి వచ్చినదా యన్నట్లు ఉన్నవాడు, సర్వులను అనుగ్రహించే శంభుని దయ సాక్షాత్తుగా రూపు దాల్చి యెదురుగా వచ్చినదో యన్నట్లు ఉన్నవాడు (29), సాక్షాత్తు శిలాదుని పుత్రుడు, శోభిల్లే గొప్ప శూలము ఆయుధముగా గలవాడు, విశ్వేశ్వరుని గణములకు అధ్యక్షుడు, అపరవిశ్వేశ్వరుడా యన్నట్లు ఉన్నవాడు (30), బ్రహ్మ మొదలగు లోకపాలకులను కూడ అనుగ్రహించుటకు దండించుటకు సమర్థత గలవాడు, నాలుగు బాహువులు గలవాడు, విశాలమగు అవయవములు గలవాడు, చంద్రవంకను అలంకరించుకున్నవాడు (31), కంఠమునందు పామును శిరస్సుపై చంద్రవంకను అలంకరించుకున్నవాడు, రూపు దాల్చిన ఈశ్వరభావము వలె నున్నవాడు, సక్రియమగు సామర్థ్యము వలె నున్నవాడు (32), మోక్షమే రూపమును దాల్చి వచ్చినదో యన్నట్లు ఉన్నవాడు, సర్వజ్ఞుడగు శివుడే వచ్చినాడా అన్నట్లు ఉన్నవాడు అగు నందీశ్వరుని చూచి, మహర్షులతో కూడియున్న బ్రహ్మపుత్రుడగు సనత్కుమారుడు ఆనందముతో నిండిన ముఖము గలవాడై (33), లేచి చేతులను జోడించి తనను తాను ఆయనకు సమర్పించుకున్నాడా యన్నట్లు నిలబడెను.

అథ తత్రాంతరే తస్మిన్ విమానే చావనిం గతే ॥

ప్రణమ్య దండవద్దేవం స్తుత్వా వ్యజ్ఞాపయన్మునీన్ ।

షట్కులీయా ఇమే దీర్ఘం నైమిషే సత్రమాస్థితాః ।

ఆగతా బ్రహ్మణాదిష్టాః పూర్వమేవాభికాంక్షయా ॥

శ్రుత్వా వాక్యం బ్రహ్మపుత్రస్య నందీ ఛిత్త్వా పాశాన్ దృష్టిపాతేన సద్యః ।

శైవం ధర్మం చైశ్వరం జ్ఞానయోగం దత్త్వా భూయో దేవపార్శ్వం జగామ ॥

సనత్కుమారేణ చ తత్సమస్తం వ్యాసాయ సాక్షాద్గురవే మమోక్తమ్ ।

వ్యా సేన చోక్తం మహితేన మహ్యం మయా చ తద్వః కథితం సమాసాత్ ॥

నావేదవిద్భ్యః కథనీయమేతత్పురాణరత్నం పురశాసనస్య ।

నా భక్తశిష్యాయ చ నాస్తికేభ్యో దత్తం హి మోహాన్నిరయం దదాతి ॥

మార్గేణ సేవానుగతేన యైస్తద్దత్తం గృహీతం పఠితం శ్రుతం వా ।

తేభ్యసుఖం ధర్మసుఖం త్రివర్గం నిర్వాణమంతే నియతం దదాతి ॥

పరస్పరస్యోపకృతం భవద్భిర్మయా చ పౌరాణికమార్గయోగాత్।

అతో గమిష్యేఽహమవాప్తకామస్సమస్తమేవాస్తు శివం సదా నః ॥

సూతే కృతాశిషి గతే మునయస్సువృత్తా యాగే చ పర్యవసితే మహతి ప్రయాగే।

కాలే కలౌ చ విషయైః కలుషాయమాణే వారాణసీపరిసరే వసతిం వితేనుః ॥

అథ చ తే పశుపాశముముక్షయాఖిలతయా కృతపాశు పతవ్రతాః ।

అధికృతాఖిలబోధ సమాధయః పరమనిర్వృతిమాపురనిందితాః ॥

తరువాత ఇంతలో ఆ విమానము నేల మీదకు దిగెను (34). ఆయనకు సాష్టాంగనమస్కారమును చేసి, స్తుతించి సనత్కుమారుడు ఆ మునులను గురించి నందీశ్వరునకు ఇట్లు విన్నవించెనుః వీరు ఆరు వంశములకు చెందిన ఋషులు. వీరు నైమిషారణ్యములో దీర్ఘసత్రమును చేసినారు. బ్రహ్మచే ఆదేశించబడి మిమ్ములను దర్శించుటకై ఇంతకు ముందే ఇచటకు వచ్చినారు (35). నందీశ్వరుడు బ్రహ్మపుత్రుడగు సనత్కుమారుని వచనమును విని, వెంటనే తన చూపుతో మాత్రమే వారి పాశములను (కర్మబంధమును) నశింపజేసి, శైవధర్మమును, ఈశ్వరీయమగు జ్ఞానయోగమును బోధించి మరల శివుని సన్నిధికి చేరుకొనెను (36). సనత్కుమారుడు ఆ సర్వమును సాక్షాత్తుగా నా గురువగు వ్యాసునకు చెప్పెను. మహాత్ముడగు వ్యాసుడు నాకు చెప్పగా, నేను దానిని మీకు సంగ్రహముగా చెప్పితిని (37). త్రిపురాసురసంహారకుడగు శివుని బోధించే ఈ గొప్ప పురాణమును వేదవేత్తలు కానివారికి, భక్తి లేనివానికి, శిష్యుడు కానివానికి, నాస్తికులకు బోధించరాదు. అట్లు బోధించినచో, నరకము లభించును (38). గురుశుశ్రూషతో కూడిన బోధనామార్గములో దీనిని ఎవరైతే బోధించెదరో, స్వీకరించెదరో, పఠించెదరో, లేదా వినెదరో, వారికి లౌకికసుఖము, ధర్మాచరణము వలన కలిగే సుఖము, ధర్మార్థకామములనే మూడు పురుషార్థములు, అంతమునందు మోక్షము నిశ్చయముగా లభించును (39). ఈ పురాణమార్గముయొక్క సంబంధముచే మీరు, నేను ఒకరికి మరియొకరు ఉపకరించితిమి. కావున, నా ఆకాంక్ష సఫలమైనది. నేను వెళ్లుచున్నాను. మనకు సర్వకాలములలో సర్వము మంగళకరమగు గాక !

(40) ఈ విధముగా ఆశీర్వదించి సూతుడు వెళ్లాను. ప్రయాగక్షేత్రములో ఆ గొప్ప యాగము పూర్తి అయ్యెను. కలి ప్రవేశముచే కాలము విషయభోగములచే చారులగు ఆ మహరులు వారాణసీనగరమునకు సమీపములో తమ మకామును ఏర్పాటు చేసుకొని ధర్మమును విస్తరిల్లజేసిరి (41). తరువాత దోషము లేని ఆ మహర్షులు సంసారబంధమునుండి విముక్తిని గోరి, పాశుపతవ్రతమును సమగ్రముగా అనుష్ఠించి, సకలమగు జ్ఞానమును, సమాధిని పొందినవారై పరమానందభాజనులైనారు.

వ్యాస ఉవాచః

ఏతచ్ఛివపురాణం హి సమాప్తం హితమాదరాత్ ।

పఠితవ్యం ప్రయత్నేన శ్రోతవ్యం చ తథైవ హి ॥

నాస్తికాయ న వక్తవ్యమశ్రద్ధాయ శఠాయ చ ।

అభక్తాయ మహేశస్య తథా ధర్మధ్వజాయ చ ।

ఏతచ్ఛ్రుతా హ్యేకవారం భవేత్పాపం హి భస్మసాత్ ।

అభక్తో భక్తిమాప్నోతి భకో భక్తిసమృద్ధిభాక్ ॥

పునః శ్రుతే చ సద్భక్తిర్ముక్తిస్స్యాచ్చ శ్రుతే పునః ।

తస్మాత్పునః పునశ్చైవ శ్రోతవ్యం హి ముముక్షుభిః ॥

పంచావృత్తిః ప్రకర్తవ్యా పురాణస్యాస్య సద్ధియా ।

పరం ఫలం సముద్దిశ్య తత్ప్రాప్నోతి న సంశయః ॥

పురాతనాశ్చ రాజానో విప్రా వైశ్యాశ్చ సత్తమాః ।

సప్తకృత్వస్తదావృత్త్యాలభంత శివదర్శనమ్ ॥

శ్రోష్యత్య థాపి యశ్చేదం మానవో భక్తితత్పరః।

ఇహ భుక్త్వాఖిలాన్ భోగానంతే ముక్తిం లభేచ్చ సః ॥

ఏతచ్ఛివపురాణం హి శివస్యాతిప్రియం పరమ్ ।

భుక్తిముక్తి ప్రదం బ్రహ్మసంమితం భక్తివర్ధనమ్ ॥

ఏతచ్ఛివపురాణస్య వక్తుః శ్రోతుశ్చ సర్వదా ।

సగణస్ససుతస్సాంబశ్శం కరోతు స శంకరః ॥

ఇతి శ్రీ శివమహాపురాణే వాయవీయసంహితాయాం ఉత్తరఖండే శ్రీ శివపురాణమాహాత్మ్యవర్ణనం నామ ఏకచత్వారింశోఽ ధ్యాయః॥

వ్యాసుడు ఇట్లు పలికెను-

హితకరమగు ఈ శివపురాణము సమాప్తమైనది. దీనిని ఆదరముతో ప్రయత్నపూర్వకముగా పఠించవలెను, మరియు అదే విధముగా వినవలెను (43). నాస్తికునకు, శ్రద్ధ లేనివానికి, మోసగానికీ, మహేశ్వరుని భక్తుడు కానివానికీ, బడాయి కొరకు ధర్మమును చేయువానికి దీనిని చెప్పరాదు (44). దీనిని ఒకసారి విన్నదో పాపము భస్మమగును. భక్తి లేనివానికి భక్తి కలుగును. భక్తి గలవానికి భక్తి సమృద్ధమగును (45). మరల విన్నచో మంచి భక్తి, ఇంకోసారి విన్నచో ముక్తి కలుగును. కావున మోక్షమును కోరువారు దీనిని పలుమార్లు వినవలెను (46). పరమఫలమగు మోక్షమును ఉద్దేశించి సాధకుడు పవిత్రమగు బుద్ధితో ఈ పురాణమును అయిదు సార్లు ఆవృత్తి చేయవలెను. అట్లు చేసినవానికి ఆ ఫలము నిస్సందేహముగా లభించును (47). పూర్వకాలీనులగు రాజులు, బ్రాహ్మణులు, వైశ్యులు మరియు ఇతరులగు పుణ్యాత్ములు దీనిని ఏడు సార్లు ఆవృత్తి చేసి శివుని దర్శనమును పొందిరి (48). ఇంతేగాక, ఏ మానవుడైతే దీనిని భక్తితో నిండిన హృదయము గలవాడై వినునో, ఆతడు ఇహలోకములో సకలభోగములను అనుభవించి, అంతములో ముక్తిని పొందును (49). భుక్తిని ముక్తిని ఇచ్చునది, వేదముతో సమానమైనది, భక్తినీ వర్ధిల్లజేయునది అగు ఈ శివపురాణము శివునకు పరమప్రియమైనది (50). ఈ శివపురాణమును చెప్పినవానికి మరియు విన్నవానికి, గణములతో పుత్రులతో మరియు పార్వతితో కూడియుండే. శంకరుడు సర్వకాలములలో మంగళమును కలిగించు గాక!

శ్రీ శివమహాపురాణములోని వాయవీయసంహితయందు ఉత్తరఖండలో శ్రీ శివపురాణమాహాత్మ్యమును వర్ణించే నలుబది ఒకటవ అధ్యాయము ముగిసినది.

ఇతి శమ్.

శ్రీ శివమహాపురాణము ముగిసినది.

శ్రీసాంబసదాశివార్పణమస్తు

శ్రీకృష్ణార్పణమస్తు

సర్వే జనాస్సుఖినో భవంతు.